వేగుజుక్క గ్రంథమాల:—

శ్రీ తులసీరామాయణము

పట్టాభిషేకము

(నిర్వచనము)

విజయ విజయ, విచిత్ర వీరబొబ్బిలి, ప్రతిజ్ఞాచాణక్య, అభినవ భర్తృహరి, శృంగారసంధ్య, రసపుత్రజీవనసంధ్య, శ్రీరామ వైరాగ్య, గాంధిశతకాది బహుగ్రంథకర్తలగు

భాగవతుల నృసింహశర్మగారిచే

ప్రణీతము.

Printed and Published by:—

Bh. N. SARMA,

Proprietor,

SRI RAMA PRINTING WORKS,
&
VEGU-JUKKA GRANTHAMALA.
BERHAMPUR (*Ganjam*)

1ST EDITION
1938

Copyright Registered.

☞For copies apply to the Publisher,

వెలువ రు 2—0—0

ఖర్చులు కొనువారే భరించవలెను.

కృతజ్ఞత

ఈక్రిందఁ జేర్కొనఁబడిన భక్త వరుల తోడ్పాటుననే అయోధ్యలోనున్న శ్రీరాముని దర్శించి గ్రంథము సమర్పింపఁ గలిగితిని—శ్రీరాముని కరుణా కటాక్షమునకు సర్హులైన యీ భక్త వరులకు నేనెంతయుఁగృతజ్ఞుఁడను.

తోడ్పడిన భక్తవరుల నామధేయములు:—

శ్రీయుత మూల వెంకటరంగయ్యగారు, హాస్పేట, బళ్ళారి.

2 ,, శ్రీరంగం వేంకట యజ్ఞనారాయణ గారు, రాయగడా.

3 ,, వి. రామచంద్రి రావుగారు, ఉకుమెట్ల!

4 ,, వి. ఎస్. శేషయ్యరు గారు, రాజాం.

5 ,, టి. రాజారామ్ గారు, నైజామాబాద్.

6 ,, ఎస్.ఏ.టి.సింగరాచార్యులయ్యవారలుంగారు,మదరాసు

7 ,, డి. వెంకటనరసయ్య గారు, అసిఫాబాద్.

8 ,, శ్రీ వేంకటేశ్వర గ్రంథాలయం, పెద్దకవకుంట్ల

9 ,, పి నీలాద్రిరాజు గారు, మొఖాసాదారు, కోరిల్లవలస

10 ,, ఏ. నారాయణ స్వామి గారు, అక్యాబ్.

11 ,, కొంచాడ కృష్ణమూర్తి గారు, సోంపేట.

12 ,, ఏ. వి. ఎస్. మూర్తి గారు, బల్లిగుడా.

13 ,, ఎమ్. రామబ్రహ్మమ్ నాయుఁడుగారు, బందర్.

14 ,, సి. హెచ్. కృష్ణమూర్తి గారు, కోరాపుట్టి.

15 ,, పి. రామారావు గారు, జమ్షెడ్పూరు.

16 ,, పాచిపెంట లక్ష్మునాయుఁడు గారు, పాచిపెంట

17 ,, కంసాని నాగభూషణంగారు, మూలుప్పూరు.

18 ,, బొమ్మిసెట్టి లక్ష్మీనరసింహాంగారు, నెల్లూరు,

19 ,, వి. రామదాసు గారు. జయపూర్.

20 ,, సి. వీర వెంకయ్యగారు, గుడారి

21 ,, వేలూరి వేణుగోపాల మూర్తి గారు, భీమవరం.

22 ,, వి. వి. నరసింహారావు గారు, గుంటకల్.

23 ,, భోగిల వేణుగోపాలపట్నాయిక్ మహాశయోగారు, రాయగడ

24 ,, జగ్గాం నీలాచలంగారు,

25 ,, జెహరా గుంపస్వామి గారు.

26 ,, లాడికృష్ణ మూర్తి గారు. } రాయగడా

27 ,, కింతలి చిన జగన్నాథం గారు, రాయగడా.

28 ,, పట్లాం అప్పలస్వామి గారు, రాయగడా.

29 ,, ఏమ్. వెంకట రామయ్యగారు,
కార్యదర్శి, ఆంధ్రగ్రంథాలయం } కర్నూలు

30 ,, కె. చిదంబరంగారు, వకీలు, సత్తెనపల్లి.

31 ,, రాజా లింగంనాయుడుగారు, చితాడపేట, ఉర్లాం

32 ,, వై. సింహాచలంనాయుడు గారు, బందలుప్పి.

33 ,, కాశిమహాంతి నరసింహారావుగారు, నవరంగపురం.

34 ,, ముమ్మడివరపుసత్తిరాజు గారు

35 ,, రామకృష్ణశతపతి గారు } అడ్డతీగెల

36 ,, బి.శంకర శర్మగారు, కె. నాగులాపురం.

37 ,, శ్రీమతి చాగంటి జానకమ్మ గారు, పైడిపాల.

38 ,, మామిళ్లపల్లి శివ శర్మగారు, పార్ల, కర్నూలు

39 ,, వంగా పెరుమాళ్ళరెడ్డిగారు, గోపాలపురం కొవ్వూరు.

40 ,, గుంటూరు శ్రీహరిగారు, వకీల్, ఎలమంచిలి.

(బాపట్ల తా॥ కర్లపాలెంనుండి)

41 ,, కొండముది లక్ష్మీనారాయణగారు,

42 ,, కర్లపాలెం నరసింహా రావుగారి భార్య నరసమ్మగారు

43 ,, కొండిపర్ల రాజలక్ష్మమ్మ గారు

44 ,, పెనుమెచ్చ పెదసుబ్బరాజుగారు

45 ,, యీ. చినవెంకటరామరాజుగారు

46 ,, గుంటూరు రంగాచార్యులుగారు
47 ,, బొడ్డుపల్లి రామకృష్ణయ్య గారు
48 ,, కర్లపాలెంలక్ష్మీ నారాయణప్పగారు.
49 ,, పులిపాక రామ కోటేశ్వర రావుగారు
50 ,, చిలకలపూడినాగేశ్వరావుగారు.
51 ,, గాదిరాజు నరసింహం గారు
52 ,, పరిమి నరసంభొట్లుగారు,
53 ,, మతుకుమల్లి సుబ్బయ్యగారు.
54 ,, బూదరాజు దశరధరామయ్యగారు
55 ,, గుంటూరు తాయమ్మగారు
56 ,, బృందావనం శేషమ్మగారు
57 ,, కొండముది శీతారామమ్మగారు
58 ,, పెనుమెచ్చ చినసుబ్బరాజు గారు
59 ,, యీనుగుంట్ల చలమయ్యగారి కుమారుడు,
జగన్నాధంగారు.
60 ,, గరిగంటి పిచ్చయ్యగారు.
61 ,, యీ. రామయ్యగారు
62 ,, నిష్టల సోమయాజిగారు, కటకం.

NIRJARA

నిర్జర

ధాతువు కారణాంతరములచే క్షీణించినపుడు నరములకు దౌర్బల్యము సంభవించును. మఱియు మిక్కిలి వేడిమి బుట్టి, యందువలన రక్తము చెడిపోవును. పైత్యవికారము, ధాతుదౌర్బల్యము, నిస్సత్తువ మొదలగునవి సంభవించి మగతనమునకు లోపము గలిగించును. ఈ నిర్జర అను ఔషధరత్నము రోగులు, ఆరోగ్యవంతులు సేవింపదగినది. అజీర్ణము తొలగించి, అగ్నిదీప్తి గలిగించి. ఆహార విహారాదుల యందుత్సాహమును, బలమును గలిగించుటలో దీనిని మించినది లేదని, ఆయుర్వేదమహర్షులు ఘోషించియున్నారు. మన పూర్వరాజులు దీనిని సదా సేవించుచుండెడువారు. అన్ని విధములగు జ్వరములపై నిది పిడుగువలె పనిచేయును. ప్రమేహాదిదుర్జయరోగములకు మా నిర్జర వజ్రాయుధమని ఘంటాపథముగ చాటుచున్నారము. ఉడుకులకు, వాంతులకు. పైత్యవికారమునకు, దారుణ మేహ వాతాది రోగములకు, తిమ్మిరులకు, మూలవ్యాధులకు, సెగ సవాయిలకు, ఉబ్బుపాండువులకు, ఈ యౌషధరత్నము నుపయోగింపవలెను. ఇంకొక ఔషధమునుపయోగించి మోసపోకుడు.

దృఢప్రతిజ్ఞ:—ఇందు రసవిషగంధకాదులు లేవు ఈ ఔషధరత్నము గుణహీనమని ప్రమాణపూర్తిగ తెలియజేయ గలిగిన మొదల విలువ వాపసు చేయబడును

20 దినములకు సరిపడు డబ్బా 1కి రు 2-0-0 మాత్రమే. ఖర్చులు కొనువారు భరించుకొనవలెను.

వైద్యవిశారద, వైద్యవిద్వాన్ భిషగ్రత్నశిరోమణి,
శ్రీరంగం వెంకటరత్నము,
ఆర్య వైద్యభవనము—బరంపురం. [గంజాం.]

గీ. సిద్ధముగ నుండుఁ డీ ఘోర । యుద్ధమునకు
అనెడు రాజాజ్ఞ యెల్లెడ । నాక్రమించె
ఆహవోత్సాహ ముదయింప । నఖిల దిశల
ఢమఢమా రావములతోడ । ఢక్క మ్రోఁగె.

చ. దనుజులు నేల యీనిన వి । ధంబున సంగర భేరి మ్రోఁగినం
తనె గుమిగూడి రాయుధ వి । తానముఁ గైకొని; యిప్పుడిట్టి ని
స్వనమున కేమి హేతువని । పౌరులు కొందఱు తల్లడిల్లుచున్
గనుఁగొన సైన్యముల్ నడచె । గంధగజాశ్వ సముత్కరంబుతో.

గీ. జలనిధిఁ దరించి క్రమముగ । సైన్యమెల్ల
సత్వరంబుగ లంక ని । శ్శంకఁ జొచ్చి
ధరణి కంపింప దశదిశల్ । తల్లడిల్ల
నమరులు చలింప మ్రోఁగించె । సమర భేరి.

చ. తనపురికిన్ మహాంబుధి వి । ధంబున వచ్చిన సేనఁ జూచి య
ద్దనుజవిభుండు రావణుఁడు । దైన్యముఁ దక్కి ధృతిన్ వహించి, చ
య్యన నెదురేగి పుత్త్రుని న । రాంతకుఁ గౌఁగిట నాదరించి యి
ట్లనియెను దుఃఖభార నమి । తాననుఁడై పరికంపితాత్ముఁడై.

మ. కడిమిన్ ఖ్యాతిని గాంచినట్టి వరర । క్షస్సంఘ మొక్కుమ్మడిన్
మడసెన్, రాముని నామమున్ బలికినన్ । మన్మానసం బెంతయున్
వడఁకున్; నిల్చినవాఁడ వీ వొకఁడవే । వంశంబుఁ గాపాడఁగాఁ
గొడుకా; యుల్లము తల్లడిల్లుఁగద నిన్ । ఘోరాజికిన్ బంపినన్.

సీ. ఆలింప నెంతయు । నాశ్చర్యముగ నుండు
ఖరదూషణాదులఁ । గసిమసంగె
అంభోనిధుల నన్ను । నలయించి ముంచిన
వాలిని నవలీలఁ । గూలనేసె

వనచర సైన్యంబు । వనధిపై నడపించి
యెట్టకేలకు లంక । ముట్టడించె,
కుంభకర్ణుని భుజా । స్తంభంబులను ద్రుంచె
నింద్రజిఁ జంపించి । యేపుఁజూపె,

గీ. వ్యక్తి కొక్కఁడైన వీరాధి । వీరు లనఁగ
జయముఁ బడసిన దైత్యుల । సంహరించె;
రాముఁ డెవ్వఁడో లయకాల । భీముఁ డేమొ?
భండనంబున కిప్పుడు నిన్ । బంపుటెట్లొ?.

మ. దనుజేశుండు మహా బలాఢ్యుఁడని సు । త్రాముండు భీతిల్లఁగన్
ధనమున్ గైకొని యెల్లలోకముల దో । ర్దర్పంబుఁ జూపించి పే
ర్చిన నా కిప్పుడు వీరరాఘవుల పే । ర్విన్నంత మాత్రంబునన్
తనయా యుల్లము తల్లడిల్లుఁజుమి యు । ద్ధం బెట్లు గావింతువో?

వ. అనిన నరాంతకుండు దర । హాసము మోమున నంకురింప ని
ట్లనియెను, "దుఃఖ భారమున । నట్లనుచుంటివి గాక యక్కటా
మనుజులునన్ జయింతురె? యు । మాధవుఁడున్ ధ్వజమెత్తి వచ్చినన్
నను నెదిరింపఁ జాలఁడని । నన్ నరవానరు లొక్క లెక్కయే.

ఉ. భీమ పరాక్రమంబు గల । వీరుల నెల్లర సంహరించి సం
గ్రామ లయాంతకుండనఁగ । ఖ్యాతినిఁ గాంచితివీవు; రాముఁడన్
నామము వాఁ డొకండు నర । నాయకు గెల్చె నటన్న దానవ
స్తోమము నేఁడు పెంపు భువి । శోభిలునే పలుపల్కు లేటికిన్.

ఉ. నీ తలఁదన్ను వీరుఁడిల । నేటికి లేఁడని విఱ్ఱవీగు మా
కీ తలవంపు నేఁడు ఘటి । యిల్లెఁగదే; తలపోయ మానవా
ధీశుఁడు రాఘవుండతఁడు । దేవుఁడొ దయ్యమొ నే నెఱుంగ, నీ
ఖ్యాతిని బాయఁగొల్పుటకుఁ । గాఁ జనుదెంచితి దానవేశ్వరా.

వనచర సైన్యంబు । వసధిపై నడపించి
యొట్టకేలకు లంక । ముట్టడించె,
కుంభకర్ణుని భుజా । స్తంభంబులను ద్రుంచె
నింద్రజిం జంపించి । యేపుఁజూపె,

గీ. పృథ్వి నెల్లెడ పేరాధి । పేరు లనఁగ
జయముఁ బడసిన దైత్యుల । సంహరించె;
రాముఁడెవ్వఁడో అలుకాల । భీముఁడేమొ?
భండనంబున కిపుడు నిన్ । బంపుటెట్లొ?

మ. దనుజేంద్రుండు మహా బలాఢ్యుఁడని సు । త్రాముండు భీతిల్లఁగన్
ధనువుం గైకొని యెల్లలోకముల దో । ర్దర్పంబుఁ జూపించి పే
ర్చిన నా కిప్పుడు వీరరాఘవుల పే । ర్వన్నంత మాత్రంబునన్
తనయా యుల్లము తల్లడిల్లుఁజుమి యు । ద్ధం బెట్లు గావింతువో?

వ. అనిన నరాంతకుండు దర । హాసము మోమున నంకురింప ని
ట్లనియెను, "దుఃఖ భారమున । నట్లనుచుంటివి గాక యక్కటా
మనుజులునన్ జయింతురె? యుమాధవుఁడున్ ధ్వజమెత్తి వచ్చినన్
నను గికురింపఁ జాలఁడని । నన్ నరవానరు లొక్క లెక్కయే.

ఉ. భీమ పరాక్రమంబు గల । వీరులనెల్లఁ సంహరించి సం
గ్రామ లయాంతకుండనఁగ । ఖ్యాతినిఁ గాంచితివీవు; రాముఁడన్
నామము వాఁ డొకండసుర । నాయకు గెల్చె నటన్న దానవ
స్తోమము పేరు పెంపు భువి । శోభిలునే పలుపల్కు లేటికిన్.

ఉ. నీ తండ్రి దన్ను వీరుఁడిల । నేటికి లేఁడని విఱ్ఱవీగు మా
కీ తలవంపు నేఁడు ఘటి । యిల్లెఁ గదే; తలపోయ మానవా
తీతుఁడు రాఘవుండతఁడు । దేవుఁడొ దయ్యమొ నే నెఱుంగ, నీ
ఖ్యాతిని బాడుకొల్పుటకుఁ । గాఁ జనుదెంచితి దానవేశ్వరా.

చ. నరవరు లెట్టివారయిన । నా కొకలెక్కకు రా రసాధ్యు లే
నరవరులంచు నీదు కథ । నంబున నాకు నెఱుంగనయ్యె; దు
స్తరమగు కార్యభారమును । దాల్చితి నాదల జాక నేటికిన్
హరునకునైన శక్యమె జ । యాప జయంబుల నిర్ణయింపఁగన్.

ఉ. సంద్రముదాటివచ్చి కపి । సైన్యముతోఁ బురిముట్టడించి ధీ
సాంద్రుల సర్వ దైత్యకుల । సత్తములన్ రణరంగ రుద్రులన్
ఇంద్రజిఁ గుంభకర్ణు వధి । యించి మహా బలవంతుఁడైన దై
త్యేంద్రుని ధిక్కరించిన । నరేంద్రుని పుత్త్రులు మర్త్యమాత్రులే?

చ. అలయక పోరి రాముని శ । రాహతిఁ గూలినయట్టి వీరులన్
బలులఁ దృణీకరించు బల । వంతుఁడ నంచుఁ బ్రగల్భవాక్యముల్
పలికిన లాభమేమి రఘు । వర్యులమోఘ బలాఢ్యులంచు లోఁ
దలఁచి విచారభారమున । దైన్యమునన్ కృశియింప నేటికిన్?

మ. తన సంకల్పము సిద్ధిఁబొందు ననుచున్ । ధైర్యంబునన్ నీవు త
మ్మునకున్ బట్టముఁగట్టెము న్నె రఘు । రాముం డెట్టులో యెల్లరన్
దునిమెన్; దైత్యులనెల్లరన్ దునిమి । నన్నున్ నిన్నుఁ బోనిచ్చునే?
వెనుదీయన్ హరుఁడేగుదెంచినను ని । క్కితిన్ విజృంభించెడన్.

మ. జనకా! వాయువిమానముల్ గలిగియున్ । సామ్రాజ్యసంరక్షణం,
బునకున్ మారణయంత్రముల్ గలిగియున్ । పోరాడగన్ వీరులన్
ఘనబాహా బలశాలురన్ గలిగియున్ । కార్యంబిట్టుల్ వ్యర్థమ
య్యెను; చింతించిన లాభమేమి? విజయం । బేరీతిఁ జేకూరునో

గీ. కార్య పర్యవసాన సం । కల్ప ముడిగి
మనము పోరాడవలెఁ గాక । మగిడి చనిన
విడిచి పుత్తురె వైరులు । వెంబడించి
నిన్ను నన్ను వధింతురు । నిశ్చయంబు.

గీ. దధిముఖుఁడు దక్క నితరు లెం । తటి బలాఢ్యు
లయ్యు నను వధింపఁగఁజాల । రసురనాథ;
దధిముఖుఁడు నన్ను రణమునఁ । దాకకుండ
నడ్డగించినఁ గొంత కా । ర్యము ఫలించు.

గీ. హనుమ దంగద ప్రముఖుల । నధిగమించు
నధిక బలవంతు లున్న వా । రస్మదీయ
సైన్యమున వీరసింహుల । సంహరించి
యుద్ధముల నాజి తేజిన । యూథవరులు.

గీ. అతుల హంవీర పరిరక్షి । తాస్మదీయ
సైన్యమున నున్న భటు లహ । మాన్య బలులు
సమర దుర్వార శత్రు హ । చ్ఛల్యసములు
చెలఁగి ఫాలాక్షునైన శి । క్షింపఁగలరు.

క. సుగ్రీవ హనుమదాదులు
ఉగ్రాటవి నుండు మృగము । లోకలెక్కయె కా
ల గ్రీవుని మెచ్చని వీ
రాగ్రేసరులకు దనుజ కు । లాగ్రణి చెపుమా.

మ. పదియార్ కోటుల దైత్యనాయకులతో । భాసిల్లు సైన్యోత్కరం
బెదిరించున్ రఘువర్యులన్ కపుల; దే । వేంద్రాది దిక్పాలురన్
చదియంజేసిన సైన్యమున్ గెలువఁగా । శక్యంబె? యాలోన దో
ర్మదమేపార విభీషణున్ దునిమెదన్ । రక్షఃకుల ద్రోహినిన్.

శా. ఘోరాజిన్ గుమిగూడి దైత్యవితతిన్ । గూల్పంగ భావించు నా
క్రూరారాతి చమూసమూహ భటు లు । ద్ఘోషించి భీతిల్లఁగన్
ఆరావ ప్రతిరావముల్ నిగుడ స । ప్తాంభోధు లల్లాడఁగన్
భేరుల్ మ్రోగఁగఁజేసెదన్ దొలుత, పృ । థ్వీదేవి కంపింపఁగన్.

మ. పులులన్ సింహములన్ మహాజలచరం। బుల్ భీతిం బర్వెత్త సం
చలితారాతి వితాన కర్ణకుహరం। బుల్ బ్రద్దలైనట్లు, ల
క్షలకున్ మించిన సంఖ్యగల్గు రణ ని। స్సాణంబులన్ దిక్తటం
బుల రావంబు ప్రతిధ్వనింప నిపుడే। మ్రోగింతు నొక్కుమ్మడిన్.

గీ. ప్రళయ పర్జన్యగర్జలం। బరిహసించు
సమర దుందుభి ధ్వనులకు। శత్రు సమితి
సగము చచ్చిన యట్లౌను, । క్షణములోన
బిలుకు మార్చరె మనదైత్య। వీరవరులు.

క. అనవిని యహహా యని పు
త్త్రునిఁ గౌఁగిటఁ జేర్చియార్చి। "దుఃఖము తొలఁగన్
తనయా" యని నవ్వుచు ని
ట్లనియెన్ దైత్యాధి నాథుఁ। డత్యాతురతన్.

ఉ. "ఇంతటి బుద్ధిశాలివని। యింతటి యుద్ధవిశారదుండ వం
చింతటి తంత్రవేత్తవని। యింతకు మున్న యెఱింగియున్న నే
నింత విచార భారమున। నీ గతిఁ గుందుదునే? చెలంగి దై
త్యాంతకులన్ జయింపుము న। రాంతక నామము సార్థకంబుగాన్.

మ. దనుజాతీతులు రామలక్ష్మణులు త। థ్యంబౌచు భీతిల్లిరిన్
తనయా! దుఃఖముచే నణంగిన రణో। త్సాహంబు రేకెత్తె నిన్
గనినంతన్; విజయేందిరన్ బడయఁగాఁ। గార్యంబు సాధింప నా
నని ధైర్యంబును బొందుచుంటిఁ దుదకే। మౌనో విచారింపఁగన్.

సీ. వనముల జీవించు। వానరంబులతోడ
నరులకు సఖ్యంబు, । వఱలు టేమి?
కలనైన నేనాడుఁ। గనివిని యెఱుఁగము,
ఱాలు వారాశిపైఁ। దేలుటేమి

సేతువు నిర్మించి । చెలఁగి సంద్రము దాటి
మించి దుర్గము ముట్ట । డించు టేమి
మానవాశనులంచు । మహి ఖ్యాతి కెక్కిన
దనుజుల మనుజులు । దాకు టేమి?

గీ. ఇంద్రజి త్కుంభకర్ణాద్య । హీనబలులు
సమర సింహాలు, రణమునఁ । జచ్చు టేమి?
ఇట్టి విపరీత మవని నెం । దేని గలదె?
తనయ! యెట్లు సాధింతువో । దాశరథుల?

గీ. అనిన విని యన్నరాంతకుం । డసురవిభుని
స్వాంత మలరంగ ననుకూల । సరణిఁబలికి,
జనకుఁ డొనరించినట్టి దో । షములఁ దెలుపఁ
జనవుఁ గైకొని యిట్లనె । జంకు విడిచి.

ఉ. కాలము చెల్లె నీకుఁ బర । కాంతలయందు విరక్తిఁ బొందఁ గాఁ
జాలక సాహసంబునను, । జానకిఁ దెచ్చినవాఁడ వక్కటా
వాలిని గూడినాఁడె రఘు । వర్యుల నిర్వురఁ జంపియున్న నీ
లీల వృథాప్రయాసయునఁ । గ్లేశము లేశముఁ బొందియుందువే?

గీ. తొలుత రాముండు సుగ్రీవు । తోడఁ జెలిమి
సేయుటకు మున్నె తంత్రంబు । సేయనైతి
వైరులు, పయోధి దాటిరన్ । వార్త నాకుఁ
దెలియఁజేసిన దురవస్థ । తొలఁగకున్నె.

సీ. రాక్షసాంతకుఁడైన । రాముండు వనమున
నున్నవాఁడను వార్త । విన్నయపుడె,
శ్రీరాముతోడ సు । గ్రీవుండు మైత్రిఁ గా
వించికొన్నట్టు లా । లించినపుడె,

శ్రీరాముఁడొక్కఁడ । చెలఁగి పెక్కురఁగూల్చె
ననుచు లోకులు చెప్ప । కొనినయపుడె,
రాముండు విడిచిన । ప్రదరంబునకు వాలి
యిలఁగూలె నని నీకుఁ । దెలిసినపుడె,

గీ. శీఘ్రముగ నెవఁరొక్కఁన కుపే । క్షించినావు;
వీర పురుషోచితంబుగఁ । బోని సీతఁ
దెచ్చియుండిన నెల్లరు । మెచ్చియుందు
రింత దనుకను నీచర్య । యెఱుఁగనైతి.

క. అకటా తమ్ముఁడు సీతో
వికటించిన యపుఁడు వాని । విడువందగునే?
ఒకని కతంబున వంశము
సకలంబు నశించెఁగాదె । సామ్రాజ్యముతో."

గీ. అని నరాంతకుఁడిట్లు మా । టాడుచుండ
లంకలోఁబుట్టె నమిత కో । లాహలంబు;
వానరుల దండగములకుఁ । బత్తనమున
స్త్రీల యాక్రందనంబు ప్ర । తి ధ్వనించె.

సీ. అంతః పురస్త్రీల । కవమాన మొనరించి
మదవతులందాకి । మదమణంచి,
విలపించు బాలుర । వృద్ధుల యువకుల
సంరంభమునఁ దాకి । సంహరించి,
వాడవాడల కేగి । మేడల మిద్దెల
నేల మట్టంబుగాఁ । గూలనేసి
జనులను వంచించి । ధనికులార్జించిన
ధనమెల్ల దోచి పే । దల కొసంగి,

గీ. పురము కాల్పింపఁ జేయు వా । నరులఁ గాంచి
అన్నరాంతకుఁ డంత శ । స్త్రాస్త్రములను
వేలు లక్షలుఁ గోటులు । విసువఁజొచ్చె;
మిన్నకుండునె పౌరుష । మున్నవాఁడు.

ఉ. "వానర మూర్ఖులార! బల । వంతుల దైత్యులఁ దాకలేక మా
మానవతీ శిరోమణుల, । మాన్యుల, వృద్ధుల బాధఁబెట్టి య
జ్ఞానము వెల్లడించి రిది । శౌర్యమె, ధైర్యమె, సాహసంబె? మా
దానవులన్ జయింప నల । దాశరథిన్ గొనిరండు పొండిఁకన్.

సీ. యుద్ధంబునన్ దైత్య । యోధుల విడనాడి
స్త్రీలపైఁ బడుటది । సిగ్గుగాదె?
బలవంతులఁ ద్యజించి । బలహీనుల వధించి
సతుల సాధించుట । శౌర్యమగునె?
వృద్ధుల బాలుర । పేదల నెదిరించి
బాధించుటయ్యది । పౌరుషంబె?
వినుఁడు వానరులార । దనుజుల నెదిరింప
సమరంబునకు రండు । జంకు దక్కి

గీ. అని నరాంతకుఁ డెంతయు । నాగ్రహమున
విడిచె నిశితాస్త్ర శస్త్రముల్ । వేనవేలు,
వానరుల్ గృహంబులను క । వాటములను
ఒక్క మొగిఁ బెక్కు భంగుల । నూడబెఱికి.

శా. "ఔరా! వ్యర్థ నరాంతకాఖ్య! సమర । వ్యాపారమున్ దక్కియే
యోరన్ దాఁగితి వింతకాలమును; దై । త్యుల్ ఖ్యాతిఁ గన్నట్టి హం
వీరాగ్రేసరు లెందఱో మడసి రు । ర్విన్ నీవు శేషించినన్
శ్రీరాముండు సహించునా జగతికిన్ । క్షేమంబు చేకూరునా?

సీ. అంభోధిలంఘించి । హనుమంతుఁ డెల్లరం
గూల్చి లంకా పురిఁ । గాల్చినపుడు
అసురుల వంచించి । యంగదుం డేపునై
నీ తండ్రి సభలోన । నిల్చినపుడు
ఆనాఁడు లక్ష్మణుం । డడవిలో డాగిన
యింద్రజిత్తుని వధి । యించినపుడు
రాముండు రణమున । రౌద్రా కృతిందాల్చి
కుంభకర్ణుని నేల । గూల్చినపుడు

గీ. బ్రతికి యున్నావొ లేవొ జీ । వచ్ఛవంబు
భంగి నెచ్చోట నుంటివో? । బలిమి నిన్నుఁ
దండ్రి పిలిపింప వచ్చితో । తగుదు వనుచుఁ
తాళు మా నీతుల వచింపఁ । దగవు నీవు.

శా. పారావార పరీత భూతలమునన్ । ప్రఖ్యాతి భాసిల్లు హం
పీ రాగ్రేసరులైన వానరుల దో । ర్వీర్యంబవార్యంబుగాన్;
హోరాహోరి బెనంగి గెల్చెదము దై । త్యుల్ యోధు లేమాకు? యు
ద్ధారంభంబున కేల వచ్చితి వృథా । హంకార మింకేటికిన్.

ఉ. ఇప్పటికిన్ బెనంగి గతి । యించిన దైత్యులకన్న మిన్నవే
చెప్పుము యాయుధంబులను । జేకొనివచ్చిన యంతమాకుఁ బెన్
ముప్పుఘటిల్లునోకొ? రఘు । ముఖ్యుఁడు జంకునె నీకు? నెప్పుడేన్
కప్పకు భీతిఁ జెందిఁ ఫణి । కాంతుఁడు డాగునె రాక్షసాధమా.

ఉ. భీమ పరాక్రమంబునను । వీరుల దైత్యుల సంహరించి సం
గ్రామమునన్ జయమొందిరను । గైకొనఁజాలిన వీర వానర
స్తోమము నీమదంభమును । జూచి భయంపడు నోకొ మూర్ఖ శ్రీ
రాముఁడు రాక్షసాంతకుఁడు । రా వినురా యనుమాన మేలరా.

ఉ. భూతలమందు వీర వర । పుంగవులంచుఁ బ్రసిద్ధిగన్న మీ
తాతలఁ దండ్రులన్ మనిమి । ధర్మము నిల్పిన విక్రముం డనిన్
నీతలఁ దన్ను వీరుల గ । ణింపని దుర్జయులన్ బలాఢ్యులన్
ప్రేతలఁ జేసెఁ గట్టి రణ । భీముఁడు రాముఁడు మర్త్యమాత్రుఁడే.

గీ. లంక ప్రవేశించి మించి య । హంకరించి
హుంకరించిన యంత నీ । పొంకమణఁచి
సంహరింపక యుండునే । సమరసింహుఁ
డైన శ్రీరాముఁ డఖిల లో । కైక బలుఁడు.

క. అని వానరు లొక్కుమ్మడి
నని సేయఁగ రమ్ము మాన । వాశన యనుచున్
అనిరుద్ధగతిన్ డీకొని
అని వార్య బలంబుఁ జూపి । రద్భుత సరణిన్.

ఉ. చేవయులావుఁ జూపి కపి । శేఖరు లెల్లరు దైత్యకోటిపై
గ్రావములన్ ధరారుహ ని । కాయము వైచి వధించుచుండ నే
త్రోవయుఁ గాన కుద్ధవిడిఁ । గోపము తాపము మట్టు మీఱఁగా
రావణుఁడున్ నరాంతకుఁడు । రాక్షసులన్ బురికొల్పి రెల్లెడన్.

ఉ. ఆ రణరంగ ధుర్యుఁడు న । రాంతకుఁ డెంతకుఁ జాలఁడంచు బృం
దారకులున్ నుతింప భుజ । దర్పమనల్పముగాన్ శరాసన
జ్యారవ మంతకంతకు ది । శావలయంబున మాఱుమ్రోగ దు
ర్వార శరంబులన్ విడిచె । వానరు లెల్లరుఁ దల్లడిల్లగన్.

క. దశదిశల సంచరించుచు
దశకంఠరుఁ డాగ్రహించి । దశరథు పుత్రుల్
మశకములు గాక నాకన
దృశిసింహులె యుండుఁ గపి న । రేణ్యులఁ దాకెన్.

మ. అరచే చూచుచు నుంటిరేమి పటుశౌ । ర్యస్ఫూర్తి దీపింప వా
నరులన్ దాకి వధింపుఁడంచు నిజసై । న్యంబున్ విలోకించి సు
స్థిర ధైర్యంబున హెచ్చరించి వడిఁ బం । క్తిగ్రీవుఁ డత్యుగ్రుఁడై
శరముల్ లక్షలుఁ గోటులున్ విడిచె దో । స్సంరంభ మేపారఁగన్.

మ. జనకుం డుగ్ర రణంబునన్ జెలఁగి దో । స్సారంబుఁ జూపింపఁగన్
దనుజానీకము జంకుఁ దక్కి సమరో । త్సాహంబునన్ భాసిలన్
గని గర్జించి నరాంతకుండు రణశ । క్త్యుల్ వేఁ వేల్ బ్రయోగఁగన్
తన దోర్దర్పము వెల్లడించెఁ గపి సం । తానంబుఁ జెండాడుచున్.

శా. రుద్రాదిత్య మరుద్గణాది రణవీ । రుల్ చూచి భీతిల్లఁగన్
రౌద్రాకారముఁ దాల్చి శత్రువితతిన్ । రక్షఃకులాధ్యక్షుఁ డీ
ర్ష్యోద్రేకంబున సంహరించు నెడ నో । హో నేఁడు దైత్యేశుఁ డ
క్షుద్రుం డాహవరంగ రుద్రుఁడని యా । క్రోశించి రవ్వానరుల్.

శా. దోర్దర్పంబున దర్పకాంతకుఁ గణిన్ । దుర్వారులన్ వైరులన్
మర్దింతున్ వెనుదీయ నన్న దనుజ । ధ్వాంక్షనాథునిన్, దైత్య స
మ్మర్దోద్రేకమణంచుచున్ హనుమ సం । రంభంబునన్ మార్కొనెన్
శార్దూలంబును జూచి డీకొనిన పం । చాస్యంబు చందంబునన్.

శా. శోధింతున్ బలిమిన్ నరాంతకుని న । క్షుద్రప్రతాపాఢ్యుఁడేన్
సాధింతున్ వెనుదీయకుండ నెవఁడేన్ । శౌర్యంబుఁ జూపించినన్.
బాధింతున్ బహుభంగులన్ దనుజులన్ । బాపాత్ములన్ ; భక్తి నా
రాధింతున్ రఘువంశనాయకుని న । శ్రాంతంబు స్వాంతంబునన్.

గీ. అనుచు హనుమంతుఁ డెంతయు । నాగ్రహమున
వానరులఁ జంపుచున్న రా । వణు నెదిర్చి
నేర్పుమై భీకరాయుధ । నిహతి కోర్చి
తాఁకురాయుచు వాని స్యం । దనముఁ గూల్చె.

శా. జ్యావల్లీనినదంబు సర్వ దిశలన్ । వ్యాపింప సంగ్రామ పా
రా వారంబున మంథరాద్రి కరణిన్ । రాజిల్లి క్రోధంబునన్
భావోద్రేకమునన్ నరాంతకుఁ డరి । వ్రాతంబుఁ జెండాడి వీ
రావేశంబున సంచరించె సమర । వ్యాపార మేపారఁగన్.

ఉ. బాహుబలంబుఁ జూపి కపి । వర్యులు నన్ను జయించు వారె ఘో
రాహవ కేళిలో దనుజు । లందఱు మేలన దాన వాన్వయ
ద్రోహిని సంహరింతుఁ దొలు । దొల్త; విభీషణుఁ డేడి యంచు వే
వ్యూహము మోహరించె నపు । డొక్క నరాంతకుఁ డుగ్రమూర్తియై.

సీ. "అన్నతో వాదాడి । యన్యులతోఁ గూడి
ద్రోహంబు గావింపఁ । దొడఁగె నెవఁడు,
ఆత్మీయుల త్యజించి । యసుర సామ్రాజ్యంబుఁ
బడయ దుర్మార్గంబుఁ । బట్టె నెవఁడు
కుంభిలావని దీక్షఁ । గొని యున్నతఱి నింద్ర
జిత్తును వధియింపఁ । జేసె నెవఁడు
ఇంటి గుట్టెఱిఁగించి । యెల్లరఁ జంపించి
కులమున కెగ్గుచే । కూర్చె నెవఁడు

గీ. మానవుల నాశ్రయించిన । బాపిసీడు
ఆప్తులకు ద్రోహ మొనరించి । నట్టి ఖలుఁడు,
ద్వేష చిత్తుండు వాఁడు వి । భీషణుండు
వాని వధియింపకుండఁ జా । పంబు విడువ.

చ. కులమున కెల్ల హాని యొన । గూర్చిన యట్టి విభీషణుండు దై
త్యులకు విరోధి; నేఁడు వినుఁ । డో నర వానర వీరులార యా
ఖలుని వధించెదన్ జలధి । గర్భముఁ జొచ్చిన నేల డాగినన్
వెలమ కుసుంపుడాచుఁ బద । పద్మములన్ బడి మమ్ము వేడినన్.

మ. మరణంబే లభియించుఁ బో, దనుజ సా । మ్రాజ్యంబు చేకూరునే?
నరులన్ గూడిన యంతమాత్రమున వి । న్నావా కులద్రోహి! శ్రీ
హరియైనన్ హరుఁడైన నీరజభవుం । డైనన్ నివారించినన్
కరవాలంబునుబూని నీదు శిరమున్ । ఖండింతు నేడాజిలో.

చ. అనుచు నరాంతకుండు వివి । ధాస్త్ర పరంపర నేసి వైరులన్
దునుముచు నంగద ప్రముఖ । దుర్జయ వీరుల ధిక్కరించుచున్
హనుమ నెదిర్చి మించెఁ బ్రళ । యాంతకుఁడేమొ నరాంతకుండు వీ
నిని నెదిరింప రా దనుచు । నిర్జరు లెల్లరుఁ దల్లడిల్లగన్.

గీ. తనదు సంరంభ మణఁచిన । యనిలసుతుని
దర్పమణఁప వచ్చిన నరాం । తకుని మెచ్చి
రావణుం డుత్సహించి ప । రాక్రమించె
భాను పుత్రాది వీరులు । భయము పడఁగ.

గీ. దైత్య సేనాధి పతు లెల్లఁ । దరుణమరసి
భాను పుత్రాది కపి వీర । వరులఁ దాకి
అడ్డగించిన యంతఁ బో । రధిక మయ్యె
నొక్క హనుమంతుఁ డెల్లర । నోర్చిమించె.

సీ. నాసరి యెవరంచుఁ । గేసరి పుత్త్రుండు
గంధ గజంబులఁ । గసిమసంగె
దనుజుల దునుమాడ । ననిల తనూజుండు
వృక్షసందోహంబు । పెల్లగించె
హనుమంతుఁ డొక్కండ । దనుజనాథుని వాని
తనయుని నెదిరించి । దర్పమణఁచె
జేజేలు కొనియాడ । శ్రీరామ భక్తుండు
దనుజాంతకుండయి । ఘనతఁగాంచె

గీ. మించివచ్చిన ముష్టిఁ ద । ప్పించుకొనుచు
ఎల్లర నెదిర్చి సుంతయుఁ । దల్లడిలక
దనుజ సైన్యాంతరంబున । హనుమ మెలఁగె
జాగిలంబుల నడుమఁ బం । చాస్యమట్లు.

గీ. అప్పుడు నరాంతకుండు దై । త్యాధిపుఁడును
బిట్టు కినుకను హనుమను । ముట్టడించి
దనుజ వీరులఁ బురికొల్పి । యనుప మాన
సమరనైపుణిఁ బ్రకటించి । రమరులడల.

ఉ. భాను సుతాంగద ప్రముఖ । బాహుబలాఢ్యులు సాధ్వసంబునన్
హాని పొసంగు నేమొ,యని । లాత్మజుఁడక్కట చిక్కెనంచు న
ద్దానవ వీరనాయకులఁ । దార్కొనినంత నరాంతకుండు నా
నా నిశితాయుధోత్కరము । నన్ హనుమంతుని నొవ్వ జేసినన్.

క. హనుమంతుఁడు ధీమంతుఁడు
దనుజాంతకుఁడన్న ఖ్యాతిఁ । దనరిన వీరుం
డనఘుఁడు భీతిల్లునె య
ద్దనుజోత్తము నాయుధములఁ । దప్పించుకొనెన్.

క. కుప్పించుచు వైరుల గుఱిఁ
దప్పించుచు ముష్టిఁదక్కి । దనుజుల సేనన్
మెప్పించుచు నోడితిమని
నొప్పించుచు వాయుసుతుఁడు । యుద్ధ మొనర్చెన్.

ఉ. రావణుఁడున్ నరాంతకుఁడు, । రాక్షస వీరుల హెచ్చరించి సు
గ్రీవునిఁ గొట్టి యూఁగఁ జెల । రేగిన యంగదు నడ్డగించి రా
జీవ దళేక్షణుండు రఘు । శేఖరుఁడేడి? విభీషణుండు తాఁ
జావకయుండునా యనుచు । శత్రువులన్ బరిమార్చి రెల్లెడన్.

మ. "సమరారంభమునన్ నరాంతకుఁడు దో। స్సామర్థ్యముం జూపుచున్
సముదాయంబున్ జలిరేఁచెన్ విభీషణుని వంశద్రోహినిన్ గూల్తు నం
చు మహాస్ఫూర్తుల ధిక్కరించెనసి ర। క్షోవైరి రాముండు చా
పము చేఁబూని ధృతిన్ విభీషణుని బ్రో। వన్ నిల్చె సౌమిత్రితోన్.

గీ. సాంద్రమగు వ్యూహమున విభీ। షణుని నిలిపి
రామలక్ష్మణు లిరువురు । రక్షకులయి
కాచుకొనియుంట దనుజులు । గండు మీఱి
దాడు చెండాడఁజొచ్చి రు। ద్దండగతిని.

సీ. ఆగ్రహోదగ్రుఁడై । సుగ్రీవుఁడుగ్రుఁడై
యొక్కమ్మడిఁ జెనంగి । సొక్కిపోలె
రాముండు మెచ్చ హ। రా హరిఁ బోరాడి
యంగదుం డక్కటా । యంగలార్చె
దోషాచరుల కోడి । రోషాగ్ని చల్లార
నీలుండు నిలువున । నీరుగార్చె
వృద్ధుఁడయ్యు నొకింత । క్రుద్ధుఁడై చెలఁగిన
జాంబవంతుని బల్మి । సన్నగిల్లె

గీ. శత్రువన దవానలుఁడు ని। శ్చలుఁడనలుఁడు
చెమ్మటలఁ గ్రిక్కి వెంటనే । సొమ్మసిల్లె
కపి సమూహంబు పంచ బం। గాళమయ్యె
యుద్ధమున నొక్క హనుమంతుఁ । డుక్కుమీఱె.

చ. అలవున నంతకాంతకు న। రాంతకుఁడున్ దనుజేశ్వరుండు వి
చ్చలవిడి సంచరించి కపి । సత్తములన్ గికురించినంత దై
త్యులు చెలరేగి వానరులఁ । దున్మించి దురంబున సాటిలేని దో
ర్బలమును జూపి రెంగయును । రాముఁడు లక్ష్మణుఁడున్ భయంపడన్.

గీ. మించివచ్చిన ముష్టిఁ ద । ప్పించుకొనుచు
ఎల్లర నెదిర్చి సంతయుఁ । దల్లడిలక
దనుజ సైన్యాంతరంబున । హనుమ మెలఁగె
జాగిలంబుల నడుమఁ బం । చాస్యమట్లు.

గీ. అప్పుడు నరాంతకుండు దై । త్యాధిపుఁడును
బిట్టు కినుకను హనుమను । ముట్టడించి
దనుజ వీరులఁ బురికొల్పి । యనుపమాన
సమరనైపుణిఁ బ్రకటించి । రమరులడల.

ఉ. భానుసుతాంగద ప్రముఖ । బాహుబలాఢ్యులు సాధ్వసంబునన్
హాని పొసంగు నేమొ,యని । లాత్మజుఁడక్కట చిక్కెనంచు న
ద్దానవ వీరనాయకులఁ । దార్కొనినంత నరాంతకుండు నా
నా నిశితాయుధోత్కరము । నన్ హనుమంతుని నొవ్వజేసినన్.

క. హనుమంతుఁడు ధీమంతుఁడు
దనుజాంతకుఁడన్న ఖ్యాతిఁ । దనరిన వీరుం
డనఘుఁడు భీతిల్లునె య
ద్దనుజోత్తము నాయుధములఁ । దప్పించుకొనెన్.

క. కుప్పించుచు వైరుల గుఱిఁ
దప్పించుచు ముష్టిఁ దక్కి । దనుజుల సేనన్
మెప్పించుచు నోడితిమని
నొప్పించుచు వాయుసుతుఁడు । యుద్ధ మొనర్చెన్.

ఉ. రావణుఁడున్ నరాంతకుఁడు, । రాక్షస వీరుల హెచ్చరించి సు
గ్రీవునిఁ గొట్టి యాఁగఁ జెల । రేగిన యంగదు నడ్డగించి రా
జీవదళేక్షణుండు రఘు । శేఖరుఁడేడి? విభీషణుండు తాఁ
జావక యుండునా యనుచు । శత్రువులన్ బరిమార్చి రెల్లెడన్.

ఉ. ఆలమొనర్ప వచ్చితె మ । హా బలనాతుఁడనన్న నీకుఁ బోఁ
గాలము దాపరించె నినుఁ । గాలునిఁ బ్రోలికి బంపఁ జాలువా
వాలము సుప్రసిద్ధ కర । వాలము నిత్య జయాల వాలమే
లీల ననున్ జయింతు వన । లీల నణంచెద నీదు దర్పమున్.

గీ. అనుచుఁ బవమాన నందనుం । డతి బలుండు
అన్నరాంతకు మార్కొని । యతని చేతి
యాయుధముఁ గొట్టి డీ యని । యఱచి మల్ల
చఱచి నిల్చె బాహాబాహి । సమరమునకు.

ఉ. హేళన జేయుచున్ భళిర । యొంతటి వీరుఁడవంచుఁ దా భుజా
స్ఫాలన మాచరించుచును । సాగర రంగము తల్లడిల్లఁ గ
ర్గోలాన రించి యద్దనుజ । కుంజరుఁ డెల్లరు హెచ్చరించి మే
ల్మేలన వాయుపుత్త్రుని న । మేయ బలాఢ్యునిఁ దాకె నుగ్రుఁడై.

ఉ. వాయుసుతుండు దైత్యకుల । వర్యుని నేలకుఁ గూలఁ ద్రోయఁగా
డాయుచు హుంకరించి వికి । టంబుగ నవ్వుచు సింహనాదమున్
జేయుచు వాలమెత్తి ముఖ । సీమ కదుంగడు జేవురింపఁగా
డీ యనుచున్ నరాంతకుని । డీకొనియెన్ బ్రళయాంతకాకృతిన్.

శా. ఆ వీరోత్తముఁ డా నరాంతకుఁడు బా । హాబాహియుద్ధంబునన్
లా వొక్కించుక చూపనెంచి యమితో । ల్లాసంబునన్ ద్వేష రో
షా వేశంబున దేహమున్ మఱచి, రౌ । ద్రాకారమున్ దాల్చి క్రో
ధా విష్టుండయి యా వాయుపుత్త్రుని వడిన్ । హస్తద్వయిన్ బట్టినన్.

గీ. తాళురా తాళు ననుఁ బట్టఁ । దరమె యనుచుఁ
దన శరీరంబు సంకుచి । తంబొనర్చి
చంగునన్ దాటి యంగము । ప్పొంగఁ జేసి
గుండియలఁ దన్నె నాతండు । బెండు వడఁగ.

మ. "వనధిన్ దాటి వనంబుఁ జొచ్చి సుభట । వ్రాతంబుఁ బోకార్చి మీ మ.
దనుజ వ్యాఘ్రములన్ వధించి పుర వి।ధ్వంసంబుఁ గావించి నీ
జనకున్ శోక మహాంబుధిన్ మునిచి దో।స్సామర్థ్య మేపార రా
మునిచే మెప్పులఁగొన్న వానిఁ జెనకన్ । ముక్కంటికేన్ శక్యమే.

శా. ఓరీ మూర్ఖ నరాంతకా జనుఁడవో । యున్మత్త దైత్యుండవో ఉ.
హోరాహోరిఁ బెనంగి మొక్కఁ బెనయీ । యుద్ధంబునన్ దైత్యహాం
వీరాగ్రేసరులన్ వధించితిని దో । ర్వీర్యంబ వార్యంబుగాన్
రారా నీవు పరాక్రమంబుఁ జూపి సం । రక్షింతు మా సైన్యమున్.

గీ. అనుచుఁ జెలఁగిన వాయు నం । దనునిఁ గవిసి గీ.
దనుజవిభు నందనుండు దో । ర్దండ బలముఁ
జూపి మల్ల యుద్ధమునకుఁ । జొచ్చెఁగాని
కొండవలె నుండె నాతండు । బెండు వడక.

చ. కదలఁడు మేనఁ జెమ్మటలు । గ్రమ్మ భయంబున నించుకంతయున్ గీ.
మెదలఁడు, నిశ్చలాత్ముఁడయి । మేకొని పట్టినపట్టొకింతయున్
వదలఁడు, దైత్యుఁ డుగ్రుఁడయి । బల్మినిఁగొట్టిన వేడియూర్పులన్
జొదలఁడు మేలు మేలు కపి । ముఖ్యుని విక్రమమింతయొప్పునే.

గీ. అనుచు నందఱు హనుమంతు । నభినుతింప గీ.
అన్నరాంతకుఁ డాలించి । యధికమైన
కోపమున వైరి రొండఁదపై । గుద్దినంత
సంభ్రమించుచు నొక్కింత । సంచలించి.

క. వెఱచఱచి పోరఁజాలక గీ.
పఱచిన సరణిన్ నటించి । పవమాన సుతుం
డఱచి వెనుదిరిగి పైఁబడి
కఱచెన్ దనుజేంద్రు సుతుని । కాలుం జెల్లన్.

మ. భళిరా మెచ్చితి మోసకాఁడ వనుచున్ । వాలంబుచేఁ బట్టి యా
దలపైఁ గొట్టిన యంత నాహనుమ క్రోధస్ఫూర్తి దీపించి ని
శ్చలుఁడై వాని శరీరమున్ బొడిచె ముష్టాముష్టి యుద్ధంబునన్;
బలహీనుండయియన్నరాంతకుఁడిలన్ । వ్రాలెన్ భయభ్రాంతితో.

ఉ. దానవులార రండు భుజ । దర్ప మణంచెదఁ జూడుఁడంచు న
వ్వానర పుంగవుండు నిజ । వాలమొకించుక యెత్తి నిల్చినన్
భానుఁడు నెవ్వడిన్ గగన । భాగమునుండి తొలంగి పశ్చిమాం
భోనిధిలోనఁ గ్రుంకెఁ గపి । భూషణు రోషముఁ గాంచి భీతితో.

గీ. నన్నుఁ బడఁదన్ని యేపుమై । నాదు సుతుని
మూర్ఛఁ బొందించెఁ బవమాన । పుత్త్రుఁడనుచుఁ
గినుకఁ బడసిన దశకంఠు । కనులఁ దోచు
కెంపు దలపింప నెఱసంజ । సొంపునింపె.

గీ. గగనమను దర్పణమున సం । గ్రామ రంగ
రక్త మండల మల్లనఁ । బ్రతిఫలించెఁ
గాక లేకున్నఁ గెంజాయ । యాకసమున
నెట్లు వ్యాపింపవచ్చు నూ । హింపవలదె?

గీ. సంజకెంజాయఁ బరికించి । సంభ్రమమున
వరుసఁ బక్షులు గూండ్లకుఁ । బాఱినట్లు
అలసిసొలసిన భటులెల్ల । నాక్షణంబ
ఎలమి వెడలిరి శమతమ । నెలవులకును.

గీ. ఆలమునఁ బ్రాణవిభులను । గోలుపోయి
గోలుగోలున నేడ్చుచుఁ । గూలబడిన
రాక్షస స్త్రీల కేశ భా । రంబుఁ బోలి,
అంధకారంబు వ్యాపించె । నఖిలదిశల.

గీ. ఆకసంబున పత్రికన్ । నాకవిభుఁడు
వీర హనుమంతు సంగ్రామ । వృత్త మపుడు
వ్రాసెఁ గాబోలు విపులాక్ష । రములఁ బోలు
చుక్కలు రహించె వీక్షింప । శోభ హెచ్చె.

ఉ. వైరములన్ ద్యజించి యిరు । వాగులవారును సేదదేరి యా
హారములన్ భుజించి సమ । రాంగణ వృత్తము జెప్పుకొంచు దు
ర్వార బలాఢ్యులన్ బొగడి । ప్రజ్ఞలఁ బల్కుచు రేపు వీర సం
హార మొనర్ప గావలయు । నంచుఁ బరుండిరి నిశ్చలాత్ములై.

గీ. ఆశలడుగంటె నెమ్మనఁ । బ్రాణమున్న
వసుధ బలుసాకు దినియైన । బ్రదుకవచ్చు
ననుచు నా రాత్రి తఱిఁ జూచి । దనుజ వీర
వరులు కొందఱు పఱచిరి । వనములకును.

ఉ. "వ్యర్థము గా దొకింతయు న । రాంతకు విక్రమ మంతకంతకున్
వర్ధిలుఁగాని తగ్గ"దనిఁ । భావమునన్ దలపోసి లేచి తా
నర్థ నిశీథవేళఁ గపు । లందఱు నిద్రిలుచుండఁ జూచి కా
ర్యార్థి విభీషణుండిన కు । లాఢ్యునితోడ వచించె నీ గతిన్.

గీ. "అధిప! యీ రాత్రి మన వీరు । లాదమఱచి
నిద్రఁబోవుచు నున్నారు । భద్రముగను;
దనుజులు నిశాచరులు నరాం । తకుఁడు రాత్రి
యుద్ధమున నాఱితేఱిన । యోధవరుఁడు.

శా. మాయాయుద్ధమునన్ నరాంతకుఁడ సా । మాన్యుండు పోరాటమం
దాయాసంబును బొంది పంతుకొనఁ బో । డశ్రాంతమున్ సంగర
వ్యాయామంబు విలాసకేళి యని సం । భావించు; నీ రాత్రి వాఁ
డే యామంబున వచ్చి పైఁబడునో? న । న్నేరీతి రక్షింతువో.

ఉ. వేదనఁ బొంది యిచ్చటికి । వేచను వెంచితి, హాని సుంతయున్
లేదని మిన్నకుండిన ఫ । లింపదు కార్యము; తండ్రికంటె మ
ర్యాద నతిక్రమించు కలు । షాత్ముఁడు వాఁడు నరాంతకుండు క్ర
వ్యాదకులాధముం డిఁకను । లాధిప! నిక్కమెఱుంగఁ జెప్పితిన్.

ఉ. జాంబవదంగదాది కపి । సత్తములున్ నిమరించుచున్న వా
రంబ కృపాకటాక్షమున । హాని ఘటిల్లకయున్న రెన్ను; వాఁ
డంబుధివచ్చి పైఁబడిన । యట్టులు సైన్యముతోడవచ్చి యు
ద్ధంబొనరించు చేన్ మనకుఁ । దప్పదు మృత్యువు నిశ్చయంబుగన్.

ఉ. రామ యథార్థమున్ వినుమ । రాత్రి రణంబొనరించుటొప్పదన్
నీమము లేని క్రూరు లవి । నీతిపరుల్ దనుజుల్, నిశీథ మం
దేమఱి యుండరాదు మన । మిప్పుడు సైన్యము మేలుకొల్పినన్
క్షేమము చేకునన్ కడకు । నేగి ఘటిల్లు నుపేక్షసేసినన్.

క. అని యిట్లు విభీషణుఁ డ
య్యినకులునకుఁ దెల్పుచుండ । నెల్లరు నడి మే
ల్కొని విభ్రాంతిన్ గనుఁగొన
వినఁబడియెన్ వీను లులియ । ఘోరరవముల్.

సీ. హుంకార టంకార । ఘీంకార రవములు
దిక్కుల యందు ప్ర । తిధ్వనింప
తమమునకుం దోడు । నట్టంబుగా ధూళి
యఖిల దిగ్వలయంబు । నాక్రమింప
భయవిహ్వలాత్ములై । వణఁకు వానరులకు
సింహ నాదంబులు । చెవుడు పఱుప
రణరంగ నిస్సాణ ఘణ । ఘణ ధ్వానముల్
వీరుల గుండియల్ । వ్రీలఁజేయ

గీ. జీవితాశఁ ద్యజించి గ । ర్జించి మించి
దనుజ కంఠీరవంబులు । తాండవింప
క్రుద్ధులై యేగె నా రాత్రి । యుద్ధమునకు
అఖిల జీవాంతకుండు న । రాంతకుండు.

గీ. నై మఱచి యున్న వానర । స్తోమమునకు
వైరులొక్కుమ్మడిన్ మీఁదఁ । బడిన యంత
అబ్ధి యుప్పొంగి పైఁబడి । నట్టులయ్యె
కపిబలంబెల్ల పంచ బం । గాళమయ్యె.

మ. అనుకొన్నట్టులు కీడు మూడె నని దై । త్యస్వామి తమ్ముండు రా
ముని వీక్షింపఁగ లక్ష్మణుండు శరముల్ । పుంఖానుపుంఖంబుగన్
దనుజవ్రాతము సంహరింప విడిచెన్; । దైత్యుల్ విజృంభించి మా
ర్కొనగన్ వానర సైన్య మొక్క మొగినా । క్రోశించుచున్ బర్విడెన్

గీ. వాయుపుత్త్రాది వీరులు । పఱచుచున్న
వానరబలంబుఁ బురికొల్పి । భయముఁ దక్కి
ఘోరముగఁ బోరి రయ్యంధ । కార వేళ
నెవ్వఁ డెవ్వాని వధియించె । నెవ్వఁ డెఱుఁగు?

మ. అరులంచున్ వధియింపుచుండుఁ బటు రో । షావేశులై శత్రు భీ
కరులై దుర్జయులై స్వపక్ష పరప । క్షజ్ఞాన హీనాత్ములై
పరిఘ ప్రాస కుఠార ఖడ్గములతోఁ । బాషాణబృందమ్ముతో
తరు సంతానముతోఁ బెనంగిరి నిశిన్ । దైత్యుల్ కపుల్ ధీరులై.

గీ. నిర్భరంబయ్యె దనుజుల । దోర్బలంబు
వానరులు తాళఁజాలక । పరితపింప
నినకులుఁడు చూచి విల్లంది । కొని యమోఘ
భల్లముల నేసె దనుజులు । తల్లడిల్ల.

గీ. వానరుల హెచ్చరించుచు । వాయుసుతుఁడు
దనుజ వీరులఁ దాఁకొన । దాశరథులు
చండకోదండ పాండిత్య । సరణిఁజూప
నెల్లదిక్కుల వ్యాపించె । భల్లవితతి.

గీ. దాశరథి దివ్యబాణ సం । తాన మఖిల
దిక్కులఁ గలట్టి దైత్యుల । యుక్కణంచె
కపులఁ గొందఱ బాధించి । కారనుంచి
దానవులు కొంద ఱొంతయుఁ । దనిసిరపుడు.

గీ. దనుజ వరులార తెరుణంబు । తరలె మీకు
హాని చేకూరు భాస్కరుం । డరుగుదెంచు;
సమరమున నింక మీ యాట । సాగ దనుచు
వెలుగు వెదఁజల్లుచున్ దోఁచె । వేగుఁజుక్క.

గీ. వేగుఁజుక్క పొడమిన । వేళయయ్యె,
రాముని శరంబు లెల్లెడ । వ్రాలుచున్నఁ,
వానరులఁబట్టి పల్లార్చి । పరిభవించి
సంచరించిరి దనుజులు । సంగరమున.

మ. నరలోకాంతకుఁ డీ నరాంతకుఁడు స । న్నాహంబు గావించి వా
నరులన్ గాసిలఁజేసెఁ జూడుమని స్వర్ । నాథుండు ప్రార్థింప శ్రీ
హరి చక్రాకృతి వచ్చెఁగాక యని దై । త్యశ్రేణి భావింప భా
స్కరుఁడ వ్వానరు లెల్లరుంబొగడఁ బ్రాక్ । శైలంబునన్ భాసిలెన్

ఉ. నీ దయయున్నఁ జాలు రజ । నీచరులన్ వధియింతుమింక సూ
ర్యోదయమయ్యెఁ జూడుము ర । ఘూద్వహ యంచు జెలంగి వాయుపు
త్రాది మహాబలాఢ్యులు న । రాంతకు పైబడి హుంకరించి క్ర
వ్యాదుల సంహరించి రమ్యు । తాంఘ్రిసు లెల్లరు హెచ్చరింపఁగన్.

గీ. వానరులు వచ్చి పైబడు । వరుసఁ గాంచి
హనుమదంగద ప్రముఖుల । నటుమటించి
ఒకని కొక్కండు తోడ్పడ । కుండఁ గొట్టి
చెలఁగి ప్రాణంబులేసి మూ । ర్ఛిల్లఁ జేసి.

గీ. పెక్కు వానరవీరుల । నుక్కణంచి
సింహ నాదంబుఁ గావించి । శీఘ్ర గతిని
అన్నరాంతకుఁ డమిత సై । న్యంబుతోడ
రాఘవుల నాక్రమించి ప । రాక్రమించె.

మ. కనులన్ గెంపు రహింపలక్ష్మణుఁడు వీ । కన్ చాపమున్ బూని రా
ముని యాజ్ఞం గొని యన్నరాంతకునితోఁ । బోరాడి జృంభించి నం
తనె దైత్యేశుఁడు భీతితో సుతున కు । త్సాహంబు దీపింపఁగా
దనుజానీకము తోడ్పడన్ బనిపి తాఁ । దాకెన్ రఘూత్తంసునిన్.

గీ. రామ రావణ రణ మతి । రమ్యమయ్యె
నెల్లరకుఁ జూచు వేడుక । యినుమడింప
లక్ష్మణ నరాంతకుల పోరు । లక్ష్యమయ్యె
సమర రంగంబు ప్రేక్షయార్థి । సరణిఁ దోచె.

చ. ఇరువుర లక్ష్యశుద్ధి కని । తేషు పరంపర వెల్లడింపఁగన్,
హరిహరులంచు లక్ష్మణ న । రాంతకులన్ వినుతించుచున్ పర
స్పర జయకాంక్షఁ జూచి రిరు । వాగుల వారును; రామరావణుల్
సురయాన నిల్చి తమ్ముని సు । తున్ పరికించుచుండి రయ్యెడన్.

ఉ. ఇద్దరు హుంకరించుచు న । హీనజవంబున విండ్లువంచి దో
ర్దర్పము మేరమీఱఁగ శ । రంబుల నేయుతఱిన్ ధనుష్కళా
ధూర్వహు లెట్టి వీరులకు । దుర్జయు లుగ్రరణాంగణంబునన్
శర్వునికైన వేగెలువఁ । జాలుదు రంచు నుతించి రెల్లరున్.

గీ. లక్ష్మణుని యమోఘంబైన । లక్ష్యశుద్ధి
అంతకంతకు హెచ్చిన । రాంతకునకు
బాధ చేకూర్చె నాతండు । క్రోధమునను
శక్తి సంధించి విడిచి ల । క్ష్మణునిఁ గొట్టె.

గీ. హనుమ సహింపఁజాలక । యాతుణాంబ
అన్నరాంతకు పైఁబడి । యాగ్రహమున
పిడుగు పడినట్లు పిడికిటఁ । బొడిచి పొడిచి
గ్రుద్దినంతనె దైత్యుండు । కూలఁబడియె.

గీ. చూచి సహింపలేక ర । క్షోవిభుండు
చెలఁగినంతనె రాముండు । నిలువరించి
వివిధ గతులను నారాచ । వితతి విడిచె
దైత్యులన్ దైత్య విభుఁడును । తల్లడిల్ల.

గీ. లక్ష్మణుఁడు లేచి వానరు । లఁ బురికొల్పి
హనుమదంగద భాను పు । త్రాది వీర
వరులతో దైత్యులన్ దాకి । పరిభవించి
నేలకుం గూల్చుచుండె ని । ర్నిద్ర గతిని.

గీ. అంతట నరాంతకుఁడు లేచి । యాగ్రహించి
స్యందనం బెక్కి వరశరా । సనముఁ బూని
వానరులు భీతిలఁ ద్యజించె । భల్లములను
సంక్షుభిత సాగరంబయ్యె । సమర భూమి.

శా. వీరాలాపము లాడుచున్ కపులు దో । ర్వీర్యంబునన్ దానవుల్
హోరాహోరిఁ బెనఁగినంత రుధిరం । బు పొంగి మిన్నంటెఁ బో
పారావారముఁ బోలి; భీకరగతిన్ । వాద్యంబులున్ మ్రోగె; హుం
వీరాగ్రేసరుఁ డా నరాంతకుఁడు జృం । భించెన్ ప్రతాపాఢ్యుఁడై.

సీ. ఎన్నఁడో యింద్రుని । యేపణంచెనో లేదో
యింద్రజి యెంత వాఁ । డితని ముందు,
కొండ యంతటి వాఁడు । కుంభకర్ణుఁ డాదు
రెట్టి ప్రజ్ఞానంతుఁ । డితని ముందు
దుర్ధర్ష రాక్షసుల్ । ధూమ్రాక్ష తామ్రాక్షు
లేపాటి రణ ధీరు । లితని ముందు
మహిమాఢ్యుఁడగుఁ గాక । యహిరావణుండెన్న
నెంతటి బలవంతుఁ । డితని ముందు

గీ. కార్తికేయుని మెచ్చని । ఘనబలుండు
వీరభద్రుని మించిన । వీరవరుఁడు
అనుచుఁ గపి ముఖ్యులెల్లరు । నభినుతింప
నన్నరాంతకు విక్రమం । బతిశయించె.

సీ. అంగద వాటిల్లె । నని పల్క యంగదుం
డదవద యెదఁదోప । నొదిగి డాగె
నిట్టూర్పుఁ బుచ్చుచు । నిలిచి చూచుచు నున్న
జాంబవంతుని బల్మి । సన్నగిల్లె
దుష్టదానవ వీర । దుర్ణయంబును గాంచి
నీలుండు నిల్చి క । న్నీరు గార్చె
దనుజవర్యు నెదుర్పఁ । దతిచిక్క దా యంచు
హనుమ యుపాయంబు । నరయుచుండె

గీ. రాముఁ డెదిరింప వలెఁ గాక । రాక్షసేంద్రు
తనయు నోడింప మన కసా । ధ్యంబ యనుచు
వాలి తమ్ముండు వెఱచె; ని । వ్వరుసఁ గాంచి
యల విభీషణుఁ డెచటనో । యణఁగిమణఁగె.

చ. విలయము దాపరించె మన । వీరుల కక్కట మృత్యుదేవికిన్
నిలయము యుద్ధ రంగమని। నిశ్చయమయ్యెను, ప్రాణముండినన్
బలుసు భుజించియేన్ బ్రిదుక । వచ్చును వానరులార! భక్తి వ
ర్ధిల రఘురామచంద్రుని స్మ। రించుచుఁ గాచుకొనుఁడు దేహముల్.

చ. అనుచు నలుండు నీలుఁ డని । లాత్మజు పజ్జకు నేగి నిల్చి యి
ట్లని రెటులేని నీ విపు డ। హంకృతి సారథి బిల్కుమార్చి స్యం
దనముఁను గూల్చి రావణుని। దార్కొనినన్ వినుమా యథార్థమున్
ఇనకులుఁడా నరాంతకుని । యే పణఁగింపఁగఁ జాలు ప్రేల్మిడిన్.

గీ. అనిన విని యట్ల యగుఁగాక । యనుచు హనుమ
తరుణముం జూచి లంఘించి । దైత్య విభుని
రథముఁ గూల్చిన యంతనే । రావణుండు
హనుమ నెదిరించి పోరాడి । యలసిసొలసె.

గీ. అలసి సొలసిన రావణుం । డనిల పుత్రు
భీకరాటోపమును గాంచి । వెఱచిపఱచె;
నంస భాగంబునన్ రాము । నమరఁ జేసి
అన్నరాంతకు నెదిరించె । ననిల సుతుఁడు.

సీ. మధ్యాహ్న మార్తాండ । మండలంబును బోలు
ముఖ మండలంబునఁ । బొలుచు వాని
ఎదిరింపఁ గల వీరుఁ । డెవఁడంచు నెల్లెడ
నసహాయ శూరుఁడై । యెసఁగు వాని
కుండలీకృత చండ కో । దండ నిర్ముక్త
శరముల వైరులఁ । జాపు వాని
సంక్షోభము జనింప । సమర నిస్సాణంబు
లని శంబు మ్రోగించి । యలరు వాని

గీ. అసుర వీరులఁ బురికొల్పి । యతిశయించి
హుంకరించుచు విహరించు । చున్న వాని
నన్నరాంతకు వీక్షించి । యాగ్రహించి
రామచంద్రుండు చెండాడె । రాక్షసులను.

శా. ఆరావప్రతిరావసంక్షుభితమై । హాహారవా క్రాంతమై
పారావారముఁ బోలు సంగరమునన్ । వారించు వారెవ్వరున్
లేరా యంచును సాధ్వసంబునఁ గపుల్ । వెన్నిచ్చి పర్వెత్తఁగన్
రారా రాక్షస రాజపుత్ర యని శ్రీ । రాముండు దాఁకెన్ వెసన్.

ఉ. రామునకున్ రథంబయి వి । రాజిలినట్టి సమీర నందనుం
డా మను జాశనోత్తముని । యస్త్రములన్ వడిఁ దప్పుకొంచు సం
గ్రామమునన్ రహించి నప్పు । డందఱు మెచ్చుకొనంగఁ జొచ్చి రు
ద్దామ బలాఢ్యులై కపులు । దానవులన్ బరిమార్చి రెల్లెడన్.

గీ. వెఱచి వెన్నిచ్చి పఱచిన । వీరవరులు
మగిడి పోరాడి దైత్యుల । పొగరణంప
జాంబవద్భాను పుత్రాది । సమరసింహు
లద్భుతంబుగఁ బోరాడి । రావముఱచి.

గీ. రావణుని సైన్యమత్తఱి । రణమునుండి
విముఖితంబొంది వెల్లఁగ । వెడలఁ జొచ్చె
దానవుల యాగడము నరాం । తకుని బలిమి
సన్నగిల్లిన యంతనే । సన్నగిల్లె.

గీ. దాశరథి బాణములు నరాం । తకుని నాక్ర
మించి సారథిన్ ధనువును । త్రుంచినంత
చేయునది లేక వేఱొక । సింగిణిఁ గొని
రథము నడపించు కొనుచు న । స్త్రముల విడిచె.

గీ. అసురవర్యుండు విడిచిన । యస్త్ర వితతి
రఘుకులేంద్రుని యెడల వ్య । ర్థంబు లయ్యె;
అంతట నరాంతకుండేచి । యాగ్రహించి,
శస్త్రముల నేసె సవ్యాప । సవ్యగతిని.

ఉ. అంతట రాఘవుండు దర । హాసము మోమున నంకురింప నా
వంతయు జంకకప్పుడు న । రాంతకునిన్ నిజబాణసంచ యా
క్రాంతుని జేసినంత భయ । కంపిత గాత్రమునన్ నరాంతకుం
డెంతయు సంచలించి యితఁ । డెక్కడి మానవుఁడంచు నాత్మలోన్.

ఉ. "ఎక్కటి కయ్యమందు నిశి । తేషుపరంపరఁ గ్రుమ్మరించి నే
నొక్కఁడఁ బెక్కు యుద్ధముల । యోధుల నెల్ల జయింపలేదె? నేఁ
డెక్కడ నాకు లొంగుటది । యెక్కడ నే నిటు లెంతపోరినన్
చిక్కనె మచ్ఛరాహతికిఁ । బెక్కు చెమర్పఁ దాకించుకంతయున్.

గీ. వీఁడసాధ్యుఁడు తన ధను । ర్విద్యకలన
నన్ను శుంఠునిఁ జేసె తూ । ణంబులోన
వ్యర్థమయ్యెను నాదు శ । స్త్రాస్త్ర సమితి
ఏమి సేయుదు వీని జ । యించుటెట్లు".

గీ. ఇట్లు చింతించి తుదకు నె । ట్టో పోరి
తరుణము౦ జూచి యన్నరాం । తకుఁడు పఱచె
వెఱచి పఱచిన వైరిని । వెంబడించి
చంపరాదంచు రాముండు । శాంత మూనె.

ఉ. రావణుతోడనే వెడలె । రాణువ కొంత నరాంతకుండహం
భావము దక్కి యాహవముఁ । బాసిన యంతనె దైత్యులెల్లరున్
జీవము నిల్పుకొందమని । శీఘ్రగతిన్ జని రెల్లవారుఁ జే
జే వరదా ముకుంద రఘు । శేఖరయంచు నుతించి రత్తఱిన్.

ఉ. దానవులన్ జయించి భుజ । దర్పముఁ జూపితి మంచు నేకమై
వానరు లెల్లరున్ జెలఁగి । పాటలఁ బాడుచు **నాటలాడగా**
భానుకులోత్తముండు కపి । వర్యులతోడఁ దొలంగు వేళకున్
భానుఁడు పశ్చిమాంబుధిని । భాసిలి క్రుంకెఁ గ్రమక్రమంబుగన్.

శా. తోఁచెన్ ప్రాగ్దిశయందుఁ జంద్రుఁడు మనో । దుఃఖాగ్ని చల్లారగన్
కాచెన్ వెన్నెల సాధుసజ్జన యశః । కాంతిన్ ప్రకాశించుచున్
వీచెన్ చల్లని మందమారుతము హం । సీరుల్ ప్రశంసింపఁగన్
చూచెన్ రాఘవుఁ డవ్విభీషణుని సం । శోధించుచున్ సైన్యమున్.

గీ. సైన్యముఖ్యంబుఁ గన్ విభీ । షణునిఁ జూచి
ఓ విభీషణ యిచ్చోట । నుంటి వేని
రమ్ము రమ్మని వాసి క । రమ్ముఁ బూని
ఆదరమ్మున నిట్లు మా । టాడఁ జొచ్చె.

చ. ఎవఁడు నరాంతకుండు వధి । యింపుడు మెచ్చుటి వాఁడు వీఁడు దా
నవపతి కేమగున్ బహుర । ణంబుల గెల్చినయట్లు దోఁచెడిన్
శివుని వరంబులన్ బడసె । నే జగదేక మహాబలాఢ్యులన్
భువిని జయించె నేమి? తల । పోయఁగ వీని చరిత్ర మెట్టిదో?

గీ. వాయుసుతుఁ డొక్క తక్కిన । వానరులను
పెక్కు తూపుల నొక్కఁడ క్షో । భింపఁజేసె,
దానవాంతక ప్రఖ్యాతిఁ । దనరి నట్టి
హనుమయు వధింపఁజాలఁ డ । య్యసురవరుని.

చ. అనిన విభీషణుండు తన । హస్తములన్ ముకుళింపఁజేసి యి
ట్లనె రఘువంశ నాయక న । రాంతకుఁ డెంతయు దుర్జయుండు వీ
నిని హనుమంతుఁడేని మనుమ । నేరఁడు గెల్చిన గెల్పుఁగాక, మా
రొక్కని వధియింపఁగా దధిము । ఖుండుసమర్థుఁడు నే నెఱుంగుదున్.

శా. శ్వేతాద్రిన్ నివసించియుండు సతమున్ । శ్రీకంఠు సేవించుచున్
ఏ తన్మాత్రుఁడె రాఘవా! దధిముఖుం । డింద్రాదిమలగ్నాపఁగా
నాతండొక్కఁడె వీనినిన్ దునుము శా । ఖా బాహాయుదంబునన్;
ప్రాతఃకాలము గాక పూర్వమతనిన్ । రప్పింపు మింతేటికిన్.

ఉ. అద్రిసుతామనోహరుని । యాత్మనుగొల్చుచు సంతతంబు ని
ద్రిద్రతపః ప్రభావమున । నిన్ వినుతించుచునుండు నాతఁడ
క్షుద్రి బలాఢ్యులన్ దనుజ । శూరుల దాసులఁ జేసినాడు; శ్వే
తాద్రికిఁ బాపు మిప్పుడని । లాత్మజు నింక విలంబ మేటికిన్.

గీ. నీ మఱఁది నరాంతకుఁడని । నీతి పరుఁడు
దాసుఁ బంపి చంపింపఁ । దగును గాక
వానితో నీవు పోరాడ । వలదు పనునె?
దధిముఖుఁడు నీదు పదపద్మ । దాసుఁ డనఘ.

గీ. అంత సుగ్రీవు డిట్లనె । నంబుజాక్ష
దధి ముఖుండచ్యుఁడే నాదు । తనయుఁ డిపుడె
వానిఁ బిలిపింతు హనుమంతుఁ । బంపి యనిన
సంతసించుచు రాముఁడు । సమ్మతించె

గీ. అనిల పుత్రుండు రాముని । యానతిఁ గొని
వనధి మధ్యస్థ ధవళ ప । ర్వతముఁ జేరి
ధ్యాన నిర్మగ్నుఁడైయున్న । దధి ముఖుఁ గని
అతని మేల్కొల్పు టెట్లని । యరయుచుండె.

ఉ. ధ్యాన సమాధిలోనఁ గను । దమ్ముల మోడ్చి తపఃప్రభూత వి
జ్ఞాన కళల్ ముఖాంబుజము । నన్ విలసిల్లగ నిశ్చలాత్ముఁడై
మౌని విధాననున్న కపి । పుంగవు మేల్కొలుపంగ మార్గమున్
గానక వాయుపుత్త్రుఁ డవ । కాశముఁ జాచుచు వేచియుండగన్.

గీ. దధిముఖుఁడంత సేనకు నే । త్రములఁ దెఱచి
అనిల పుత్రుని వీక్షించి । యాదరించి
రామ లక్ష్మణుల నుతించి । క్షేమమడిగి
జనకునిఁ దలఁచి ప్రశ్నించె । సమర సరణి.

గీ. అంత హనుమంతుఁ డాతని । నభినుతించి
సమర వృత్తాంత మంతయు । సంగ్రహముగఁ
జెప్పి శ్రీరాము నానతిఁ । జెప్పినంత
అతఁడు సారంభమున లేచె । నాక్షణంబ.

క. డెందమునఁ గ్రందుకొను నా
నందము దీపింప, వాయు । నందనుఁ డలరన్
ముందుగ దధిముఖుఁడు నడచె
సుందర దరహాస కాంతి । శోభిత ముఖుఁడై.

చ. ఇరువురు శీఘ్ర యానమున । నెల్ల వనంబుల నున్నతావనీ
ధరముల సాగరంబుల న। దంబుల గ్రామములన్ పురంబులన్
వరుస నతిక్రమించి కపి । వర్యులు మేలని సన్నుతింప భా
స్కరుఁడుదయింప కుండఁగ నె। గాంచిరి రాముని సార్వభౌమునిన్.

గీ. దధిముఖుఁడు వచ్చె మిా నరాం । తకుఁడు చచ్చె
అనుచు వానరులెల్లరు । నతిశయించి
లంకలోఁ జేసి రమిత కో। లాహలంబు
దైత్యవల్లభు నుల్లంబు । తల్లడిల్లె.

గీ. దధిముఖుఁడు వచ్చెనని నరాం । తకుఁడొకింత
స్వాంతమున సంచలించి ధై । ర్యము వహించి
ఆజికిన్ సేన వెడలఁగ । నానతిచ్చి
యుద్ధ సన్నద్ధుఁడయ్యెఁ దా । నుత్సహించి.

కం. హతశేషుండైన పుత్త్రుండు
ప్రతగతి దధిముఖు నెదిర్చి । ప్రాణమునో, తుదకున్
సుతుఁడొక్కఁడు దక్కఁడో యని
మతిఁగోల్పడె రావణుఁడను । మానమువలనన్.

గీ. దధిముఖుఁడు వచ్చె నన్నయు । త్సాహమునను
వానరులు, క్రోధమూర్తులై । దానవులును
వ్యూహములఁ బన్ని నిలిచిరి । యాహవమున
భూరి రణభేరి యెప్పుడు । మ్రోగు ననుచు.

ఉ. బీరములాడుచున్ జెలఁగి । బింకముఁ బొంకముఁ జూపుచున్ మహా
వీరుల గెల్చినారమని । పెగ్గెలఁ బల్కుచు శత్రులోక దు
ర్వారులమంచు మించి యిరు । వాగులవారు మహోగ్రమూర్తులై
బారులఁ దీర్చి క్రోల్పులుల । వైఖరిఁ జూచుచు నిల్చి రాజిలో.

ఉ. అంత నరాంతకుండు నయ । నాంతము లించుక జేవురింప న
త్యంత భయంకరాయుధ స । మన్వితదివ్యరథంబు నెక్కె దే
వాంతకుఁడేమొ వానర న । రాంతకుఁడేమొ భయంకరాకృతిన్
అంతకు మించినాడని సు । రాసురు లెన్నఁగ నేగె నాజికిన్.

గీ. స్యందనారూఢుఁడై యాజి । కరిగి నట్టి
యాత్మజునిఁ జూచి యించుక । యతిశయించి
ధైర్యమును బూని శీఘ్రంబ । దనుజవిభుఁడు
అంగరక్షకభట్టులతో । నజికి నేగె.

ఉ. ఆహవమందు నిల్చిన న । రాంతకుసింగని వీర వానర
వ్యూహముసంచలించె నసు । రోత్కర ముత్సుకతన్ మహాహవో
త్సాహమునన్ రహించె దన । సైన్యముఁ జూచి ధృతిన్ వహించియున్
మోహవశంబునన్ దనుజ । పుంగవుఁడున్ విచలించె నాత్మలో.

చ. దధిముఖుఁడున్ రఘూద్వహు | దద్వయ వందనమాచరించి, య
త్యధిక బలాఢ్యుఁడయ్యును న | రాంతకు నిప్పుడ సంహరింతు నే
విధముననైన నిక్కమిది; | వేగమ యానతి యిమ్ము రామ! నా
విధి యొనరించి, వత్తుఁ గపి | వీర వరేణ్యులు సన్నుతింపఁగన్.

గీ. అనిన దధిముఖుఁ బరికించి | యాదరించి
కార్యజ్ఞుల వీరవర్యుల | తోడొసంగి
రాముఁడిట్లనె నింక శీ | ఘ్రముగఁ బొమ్ము
నీకు విజయంబు చేకూరు | నిక్కువంబు.

ఉ. సమ్మతి నానతిచ్చె రఘు | సత్తముఁడింక నరాంతకుండు ని
క్కమ్ముగఁ జచ్చినట్ల యని | కన్నులొకించుక జేవురింపఁగా
హుమ్మని హుంకరించి దను | జోత్తముఁడత్తఱిఁ దత్తఱిల్లఁ సై
న్యమ్ములు భీతిలన్ దధిము | ఖాహ్వయుఁడాహవ సీమ కేగినన్.

గీ. దధిముఖుని జూచినంతనే | దశముఖుండు
షణ్ముఖునిఁ జూచినట్టుల | సంచలించి
సముఖమున నిల్చి పోరాడ | విముఖుఁడగుచు
వ్యూహ మధ్యంబునన్ నిల్చె | నాహవమున.

గీ. దధిముఖుని దివ్యతేజంబు | దనుజభటుల
ముగ్ధులంజేసె, సాధ్వసం | బు నను కొంద
ఱతని దరి కేగఁ జాలక | యఱయుచుండి
రాహవంబున నిశ్శబ్ద | మావహిల్లె.

గీ. కొలిచె రాముని జయము చే | కూరుననుచు
బొలిచె ధీరాతి ధీరుఁడై | భూతలమున
నిలిచె సమరరంగంబున | నిశ్చలుఁడయి
పిలిచె దధిముఖుండసుర హం | వీరవరుని.

చ. పిలిచిన యంతనే దనుజ । వీర వరుండు నరాంతకుండు ని
శ్చలుఁడయి యేఁగుదెంచి కపి। సత్తముఁగాంచి బహూకరించి, దో
ర్బలమున నన్ జయించుటకు । వచ్చితి వేఁతయు నిన్ను మెచ్చితిన్
నిలిచితి, వైరమున్ మఱచి । స్నేహముకోరుచుక లోఁదలంపుమా.

గీ. అనిన ముఖమున దరహాస । మంకురింప
దైత్యవరుఁజూచి యిట్లనె । దధిముఖుండు;
స్నేహితుల మాట హితము వ । చింపఁదలఁచి
వచ్చితిన్ ధర్మము గ్రహింప । వలయు నీవు.

గీ. మానవులు దానవులుఁ దమ । మానసముల
సంతతము దైవము స్మరించి । సత్యమరసి
ధర్మమార్గంబునఁ జరింపఁ । దగును గాదె
అకట నీ తండ్రిచర్య నీ । వరయవైతి.

సీ. బ్రహ్మపౌత్రుఁడనంచు । బహుతపంబులఁ జేసి
వరములఁ గైకొని । ప్రబలినాడు
మూడు లోకంబుల । ముట్టడించి జయించు
వీరుండ నంచు గ । ర్వించినాడు
కొందఱ నొప్పించి । కొందఱఁ జంపించి
యెల్లర సాధింప । నెసఁగినాడు
బలిమిమై బాధించి । భర్తల బంధించి
మించుఁ బోండ్ల బలాత్క । రించినాడు

గీ. పరుల యైశ్వర్యము హరించి । బలిసినాడు
తృప్తివర్జించి పాప మా । ర్జించినాడు
జనని జానకిని హరించి । సర్వనంశ
నాశనముజేసి చావ ను । న్నాడు నేడు.

గీ. అరయ వాతని వఃశ్చాత్ర్య । యసురవర్య
పుత్రమిం బొడమిన యపుడ నిన్ । విడువలేదె?
ఎట్టి సుతుండవుం వాండు నీ । కెట్టి తండ్రి?
వానిం గాపాడం బోరాడ । వచ్చినావె.

శా. ఈవున్ నేనుచు బాల్యమిత్రులమౌనిన్ । హింసింపగా సుంతయున్
భావింపగన్ జుమి; నీదుతండ్రి ఖలుండై । పాపాత్ముండై దోసమున్
గావించెన్; వధియింపకుండఁ జను నే । క్ష్మానాథపుత్రుండు రా
జీవాక్షుండు రఘూద్వహుండు విజయ । శ్రీనాథుండూహింపఁగన్.

గీ. హితముఁ దెలిపెద నీకు స్నే । హితుఁడ నగుట
జరగిన యుదంతమున కింక । చర్చయేల?
జనని రాముని కర్పించి । శాశ్వతముగ
అనుభవింపుము సామ్రాజ్య । మసురవర్య.

గీ. సుతులు చావగ మిగిలిన । సుతుఁడ వీవు
వంశమును నిల్పఁదలఁచిన । వాఁడవేని
తండ్రికి హితంబు దెలిపి యు । ద్ధంబు నుండి
శీఘ్రగతి నీవు వెడలిన । క్షేమమగును.

క. అనవిని దధిముఖు ముఖమున్
గనుఁగొని నిర్లక్ష్య భావ । గర్భిత హాసం
బునఁ గోపము మఱుఁగు పఱచి
జనకుని హర్షింప దైత్య । సత్తముఁడనియెన్.

చ. అవునవు దొడ్డవాఁడవు న । రాధము నొక్కని సన్నుతించుచున్
దివిరి వచించినాఁడవు, వ । ధింపఁగ వచ్చినవాఁడ వీగతిన్
సవినయవాక్కులన్ బలికి । నన్ మననెయ్యము నిల్పునొక్కొ దా
నవవిభునిన్ నరాంతకుని । నన్ను నెఱుంగవొ వానరోత్తమా.

ఉ. పెద్దల ధిక్కరించుటది । పిన్నలకున్ తగవౌనె? యాజిలో
నిద్దఱమున్ బెనంగి నిజ । యేందిరఁ గైకొన నెంచినార మీ
సుద్దులఁ గట్టిపెట్టుము వి । శుద్ధ చరిత్రుని పోల్కి తప్పులన్
దిద్దిన యంతమాత్రమున । ధీరుఁడ వౌదువె మిత్రరత్నమా.

గీ. అనిన విని దధిముఖుఁడిట్టు । లనియె "సఖుఁడ
హితముఁ దెలిపితి మనము స్నే । హితుల మగుట
ధర్మ మరయక పోరాడఁ । దలఁచితేని
ధర్మమును నిల్పఁ బోరాడఁ । దగును నాకు".

గీ. అంతట నరాంతకుఁడు "ధ । ర్మార్థమునకె
వచ్చి నంతనె వెనుదీయు । నాఁడె నేను?
యుద్ధమునకు సిద్ధంబుగ । నుండు మనిన
యంతనే మ్రోగె రణభేరి । యాక్షణంబ.

గీ. "యుద్ధమునకు సిద్ధంబుగ । నుండు మనుచు
భేరి మ్రోగించి నంతనే । భీతిలోడ
జంకు వాఁడెవ్వఁ"డనుచు న । హంకరించి
దనుజవరుని హేళనఁజేసె । దధిముఖుండు.

ఉ. మేలనవచ్చు నన్ గెలుచు । మేటి జగంబున నున్న, బేలవై
హేళన సేయుచున్ నిలువ । నేటికి రమ్మని యుగ్రుఁడై భుజా
స్ఫాలన మాచరించి కపి । సత్తముఁ దార్కొనియెన్ నరాంతకుం
డాలమునందు దైత్యభటు । లందఱు నౌనని హెచ్చరింపఁగన్.

గీ. దధిముఖుఁడు నరాంతకుని యా । ద్ధత్యమణఁచి
జయము చేకూర్తు శ్రీరామ । చంద్రునకని
నెమ్మనంబున దృఢముగ । నిశ్చయించి
సరభసంబున డీకొనె । సమరమునకు.

గీ. దిశల జయజయ ధ్వనులు ప్ర । తిధ్వనింప
దానవులు వానరులు మహో । త్సాహమునను
హెచ్చరింపంగ నేపుమైఁ । జొచ్చిరపుడు
యోధవరు లిర్వురును మల్ల । యుద్ధమునకు.

గీ. ఎవ్వఁ డెవ్వని గెలుచునో । యెవని నెవఁడు
నేలకుం గూల ద్రోయునో । నిరుపమాన
సమర మిదియంచు నెల్లరు । సంభ్రమింప
ద్వంద్వయుద్ధ మద్భుతముగఁ । బరిఢవిల్లె.

చ. దధిముఖుఁ డోడి పోవునని । దానవులున్ దనుజేశుపుత్త్రుఁడె
వ్విధమున గెల్చునంచుఁ గపి । వీరవరేణ్యులుఁ దల్లడిల్ల న
త్యధిక బలప్రతాపముల । నద్భుత వైఖరిఁ జూపి శౌర్య నీ
రధులయి యిర్వురున్ సమర । రంగమునన్ గనుపట్టి రత్తఱిన్.

క. ఆఁకొనుసింగపుఁ గోదమల
పోఁకను,దెబ్బకుఁ గెరలిన । బెబ్బులుల వలెన్
డీకొని యిర్వురుపురుఁ గడు
భీకరగతి జంకుఁదక్క । పెనఁగిరి కినుకన్.

చ. ధరపదఘట్ట నంగదల । దైత్య వరేణ్యుఁడు హుంకరించి యె
వ్వైరవున వైరిఁ గూల్తునని । వేముఖుఁ బైకొన వచ్చుచూడ నే
ర్పరి వగుదంచుఁ దప్పుకొని । వానర పుంగవుఁడీ గతిన్ పర
స్పర జయకాంక్షయిర్వురకు । బాముకొనెన్ హృదయాంతరంబులన్

చ. అకట మహాబలాఢ్యుల ర । ణావనిఁ గూల్చితి మున్ను; వీఁడు నా
తికమకలన్ గ్రహించి వెను । దీయక నిల్చెనయంచు నుగ్రుఁడై
ప్రకటిత బాహుసత్త్వమున । రాక్షస ముఖ్యుఁడు గ్రుద్ది నంతనే
పకపక నవ్వుచున్ నిలిచి । వానర ముఖ్యుఁడు వానిఁ బైకొనెన్.

ఉ. పైకొని యంతనే దనుజ । వర్యుఁడు చూచి ప్రగల్భవాక్యముల్
వాకొని, నిన్నుమించు బల । వంతులఁ జూచితినంచు నేర్పుమై
డీకొని యుద్ధరంగమున । కీవి రహింపఁ బెనంగి వాలమున్
జేకొని వానరుం డిపుడు । చిక్కిన వాఁడని సంతసించుచున్.

గీ. పుడిమిఁ బడద్రోసి పిడికిటఁ । బొడిచినంత
దధిముఖుండోర్చి మెల్లఁగఁ । ధరణి మరసి
ఒడుపుఁ బరికించి హుమ్మని । హుంకరించి
అసురవరు నేలకుంగొట్టి । యదిమిబట్టి.

ఉ. మచ్చరికించి ధర్మమను । మాటఁ దలంపక క్రొవ్వి యాజికిన్
వచ్చిన వాఁడవంచుఁ గపి । వర్యుఁడు వైరి యురమ్ము గ్రుద్దుచున్
వ్రచ్చినయంతనే యకట । రక్తముఁగ్రక్కుచు దైత్యుఁడీల్గె; "హా
చచ్చె నరాంతకుండనుచు । సైనికులెల్లరు నార్చి రత్తఱిన్.

సీ. వానరుండురు తపో । బలమున నధికుఁడై
దనుజేంద్రు సుతుఁగూల్చె । ననియె నొకఁడు
యుద్ధపద్ధతికి వి । రుద్ధం బుగ వధించె
నన్యాయ్యమే యగు । ననియె నొకఁడు
ఏపాటి బలవంతుఁ । డీ పాటి పోటున
కతిశీఘ్రముగఁ గూలె । ననియె నొకఁడు
దధిముఖుం బడఁద్రోసి । దనుజేంద్రు నందనుం
డాలస్యమును జేసె । ననియె నొకఁడు

గీ. దనుజవరు పుత్త్రుఁడల్పుఁడే । దధిముఖుండు
ఒక్క పిడికిటి పోటున । నుక్కణంచె
అధిక బలవంతుఁడన వచ్చు । ననియె నొకఁడు
అంతకున్ కర్మమే మూల । మనియె నొకఁడు.

మ. అనుకొన్నట్టుల సంభవించె నని దై । త్యస్వామి కంపించుచున్
కనులన్ మోడిచి దుఃఖభారమునఁ గిం । కర్తవ్యతా మూఢుఁడై
యని మూర్ఛిల్లిన యాతనే యధిక రో । షావేశ మేపారగన్
దనుజానీకము వీరవానరతతిన్ । దాకెన్ మహోగ్రాకృతిన్.

గీ. రావణుఁడు వాని పుత్త్రుండు । రణమునందు
లేక యుండిన నేమాయె । వీర చెవునె
రెండు రండని దానవుల్ । గండు మీఱి
శత్రువులఁ దాకి పెనఁగిరి । శక్తికొలఁది.

గీ. అపజయము నిశ్చయంబయ్యె । నపయశంబు
బాపుకొనుటకు పోరాడ । వలయు మనము
అనుచు నాయకులెల్లరు । నసుర భటుల
ననికిఁ బురికొల్పి రెంతయు । నాగ్రహమున.

గీ. రామచంద్రుండు లోకైక । రక్షకుండు
ఆతని వరియింప జయలక్ష్మి । యరుగుదెంచె
శుభ ముహూర్తంబు మనకిది । శూరులార
అనుచు వానరుల్ పెనఁగిరి । యాగ్రహమున.

చ. జయము లభించునే యుడుక । శౌర్యముఁ జూపుట వ్యర్థమంచు సం
దియమున సంచలించి వెను । దీయకుఁడీ యెటులైన వైరులన్
రయమున సంహరింపుఁ డని । రాక్షసులన్ బురికొల్పి రాత్మలో
భయము పరిత్యజించి ప్రభు । భక్తిపరాయణులైన నాయకుల్.

గీ. దధిముఖుండు ప్రోత్సహింపంగ । ధైర్యమునను
వానరులు సంహరించిరి । దానవులను
దానవులు పోరి రతి నిరు । త్సాహమునను
అంధకారంబు వ్యాపించి । నంత దనుక.

చ. అకట పెనంగ నేటికి జ । యంబు లభించు నె వ్యర్థమంచు నా
యకులును లోఁ దలంచి సమ । రావని జంకిన యంత నెల్లరున్
వికలిత చిత్తులై యసుర । వీరులు వైరులు వెంబడింపఁగన్
ఒకని గొకండు దెల్పకయ । యుద్ధము నుండి తొలంగి రంతటన్.

గీ. దధిముఖుఁడు శీఘ్రముగ నరాం । తకుని శిరముఁ
గైకొని రఘూద్వహునకుఁ గా । న్కగ నొసంగి
నీవు నానతిఁ బాలించి । నిలిచినావె
అనుచు మ్రొక్కిన రాముఁడి । ట్లనియె నెలమి.

గీ. భయము భక్తియుఁ గలిగిన । భక్తవరుల
శ్రద్ధకున్ నేను బద్ధుండ । సంతతంబు;
నీదు భక్తికి మెచ్చితి । నిరుపమాన
మైన బహుమాన మొసఁగెద । వానరేంద్ర.

శా. సంతోషించితి నద్భుతంబయిన దో । స్సారంబుఁ జూపించి య
త్యంత శ్రద్ధవహించి పోఁతివి ప్రా । ణాశన్ విసర్జించి; మా
వంతన్ గొంత యణంగఁ జేసితివి; దు । ర్వారప్రతాపాఢ్యు దు
స్స్వాంతున్ క్రూరు నరాంతకున్ దునుమ గా । శక్యంబె యెవ్వారికేన్.

క. బాలుఁడవు సమర పశ్య
త్పాలుఁడ వతి నిశ్చలుఁడవు । భక్తుఁడవు తపో
లోలుఁడవు నీ విపుడు భూ
పాలుఁడవై యశముఁ గొమ్ము । ప్రజ వినుతింపన్.

చ. వినుము నరాంతకుం డఖిల । వీర భయంకరుఁ డీల్గె; వాని ప
త్తనమున కేగి రాజ్యమును । ధర్మపథంబున నేలుకొమ్ము; నా
అనుమతిఁ గొమ్ము సైన్యము స । హాయముగా గయికొమ్ము ధూర్తులౌ
దనుజు లెదిర్చిరేన్ భయము । దక్క వధింపుము వానరోత్తమా.

క. భక్తుల కీ శ్రీరాముండను
రక్తిన్ బ్రేమించుచుండు । రాముని యందా
సక్తిన్ గలిగిన వాఁడు వి
రక్తిన్ సంసార సాగ । రంబున మెలఁగున్.

గీ. అఖిలముఁ ద్యజించి శ్రీరాము । నాశ్రయించు
మానవుఁ డొకండ పరతత్త్వ । మహిమ మెఱుఁగు.
పండితులు రామభద్రుని । భక్తవరుని
తత్త్వము గ్రహింపఁ జాలరు । ధరణియందు

గీ. అఖిల నదులును తమకుఁ దా । మబ్ధిఁ బొందు
చందమున రామభక్తుని । సంతతంబు
సౌఖ్యములు జేరుచుండు సం । సారమునను;
రావణుఁ డెఱుంగఁడయ్యెఁ బ । ర్వత తనూజ.

గీ. లలన! తుచ్ఛ భోగవిలాస । లాలసుండు
పండితుండయ్యు నెంతటి । ప్రాజ్ఞుఁడయ్యు
సత్యము గ్రహింపలేక సం । సార మోహా
వనధిలోఁ బడి మూఢుఁడై । మునిగియుండు.

గీ. తనయులు గతించి రొకఁడైనఁ । దక్కకుండ
నన్వయం బక్కటక్కట । యంతరించె
రాముఁ డెవ్వఁడో యెఱుఁగక । రావణుండు
వైరమూనె నహంకార । కారణమున.

క. పురపురఁ బొక్కుచు వెక్కుచు
అరులన్ వధియించు టెట్టు । లంచుఁ దలంచున్
వరుఁడో రాఘవుఁడు పరా
త్పరుఁడో తలపోయఁ డసుర । భర్త లతాంగీ.

చ. తనయులు చచ్చిరెల్లరును । దానవ రాట్కుల మంత్రింపగా
అనుపమ వీరవర్యులు మ।హా బలవంతులు నిల్గి రేపునై
నినకుల వర్యునిన్ గెలుచు । టెట్లని పొక్కుచు రావణుండు బో
రున విలపించుచుండఁ ద్రిశి । రుండరుదెంచి వచించె నీగతిన్.

శా. నానా వీరనికాయ సన్నుతుఁడ నే । నానాయకుండన్ భువిన్
నేనుండన్ నినుదేటి చూడవశమే? । నీవిట్లు దుఃఖంబునన్
దీనా లాపములాడ నేమిటికి? ని । ర్ణిద్ర ప్రతాపాఢ్యుఁడో
శ్రీనాథుండా రఘూద్వహుండువిజయ। శ్రీనాథుఁడో చూచెదన్.

చ. తెలిపెద నాలకింపు రణ । ధీరవరుండు మహోదరుండు; ని
స్తుల పరరాజ మండల వి। ధుంతుద మూర్తి సురాంతకుండు నే,
నలఘు బలాఢ్యులన్ గెలిచి । నట్టి యరాతి భయంకరుండ; నీ
వలిగి శరాసనంబుఁ గొని । నంతనె రాముఁడు సంచలింపఁడే.

శా. ఏ తన్మాత్రుఁడె లోకభీకరుఁడు లం । కేశుండు; దేవాంతకుల్
దైతేయుల్ బలహీనులే? మనుజు లు। ల్లంఘింతురే యాజిలో
ఖ్యాతింగాంచిన వీరదానవుల; వీ। కందక్కె భీతిన్ రిపు
వ్రాతంబున్ బరిమార్పలేక చనిరన్। బ్రాణంబులేన్ దక్కనే?

ఉ. మృత్యువు తప్పదెయ్యెడను । నేగిన భీతిలి శత్రు కోటికిన్
భృత్యులమై చరింతుమె శ।రీరముపై నభిమానమూని; నీ
వత్యధిక ప్రతాపము న। నష్ట దిగీశుల గెల్చినాడ వా
న్నత్యముఁ దక్కి జంకఁదగు। నా యిపుడేమయినన్ రణంబునన్.

చ. రగిలిన క్రోధవహ్నికెద । కాఁగఁగ నోర్చుట యెట్లు చావగా
మిగిలిన వీరులన్ గొని స। మిత్తుల మందు పరాక్రమింపఁ గాఁ
దగు జయమో పరాజయమొ। దయ్యమెఱుంగునుగాక యీగతిన్
పొగిలి కృశించినన్ దనుజ। పుంగవ లాభము లేదొకింతయున్.

ఉ. ఇంచుక లోఁ దలంపు మిపు । డెల్లరు నీలిగిరంచు జంకి జీ
వించిన వందలంచసుర । వీరుల నిట్టదె ముజ్జగంబు? శే
షించిన మేము ఖడ్గములఁ । జేకొని చావక తప్ప దీతకున్
మించినలోతు మృత్యువును । మించిన హానియు నున్నదే భువిన్.

గీ. ఇంద్రజిన్ముఖ్యరణధీరు । లెల్ల నీల్గి
రున్న వారల్పు లని యెంచి । యుద్ధమునకు
జంకెఁ దగదింక మేము ని । శ్శంక తోడఁ
బ్రాణముల సమర్పింతుమః । ప్రభువు కొఱకు.

ఉ. లుంఠిత శాత్రవుండతి బ । లుండు జగన్నుత రక్షకుండు వై
కుంఠుఁడు రామభద్రుఁడని । కోటి విధాల ఖలుల్ నుతింత్రు; శ్రీ
కంఠుని మెప్పుగొన్న దశ । కంఠుఁడకుంఠిత విక్రమాన్వితిన్
కుంఠుని నొక్క మానవుని । కూరునిగాఁ దలఁపోయఁ జెల్లునే?

మ. పతివై దానవ కల్పవృక్షమనఁగా । భాసిల్లు నిన్నిత్తఱిన్
హిత దూరుండవివేకియైన యనుజుం । డెవ్వాఁ డుపేక్షించు? నీ
మతిసందేహముఁదక్కి యుండుమసుర । రక్షోనాథ! సామ్రాజ్యమున్
అతికాయాది మహోవర త్రిశిరు । లన్యాక్రాంతమున్ జేతురే?

సీ. మీకు విధేయుండ । మేయుండ జేయుండు
త్రిశిరుండు ధీరుండు । ధీవరుండు
పటు వజ్రకాయుండు । వాహినీ నాయకుం
డతి కాయుఁ డసమానుఁ । డతి బలుండు
దనుజ హర్యక్షుండు, । మన విరూపాక్షుండు
రాక్షసరాజ్య సం । రక్షకుండు
పర భయంకర వర । శర భాసురకరుండు
శరభుండు నృపసింహ । శరభ సముఁడు

గీ. చన్న వీరులకన్న నే । నున్నవాఁడ
హీన బలులంచుఁ దలఁచితే । దానవేశ?
చండ కోదండ పాండిత్య । సరణియుంక
ఏపు జూపింప మా ఘాటి । కెనఁడు పాటి.

క. అని యిట్లు దుఃఖ వన నిధి
మునిగిన దనుజేంద్రుఁ గూల । ముంజేర్చ మహా
వినయంబున వినతుండై
ఎనలేని విధంబున వచి । యించుచు నుండన్.

మ. అతికాయుండపుడేగుదెంచి నుతిచిం । తాక్రాంతుండైయున్న భూ
పతి నీక్షించి వచించె నీ గతి, మనో । వ్యాధిన్ విచారాగ్ని కా
హుతియైనన్ లభియించునే జయము నీ । వ్వాహించి మా కానతి
మ్మతి శీఘ్రంబ రయొనర్చి వచ్చెదము కా । ర్యంబెట్టిదైనన్ త్రుటిన్.

ఉ. కాలమువచ్చె మాకిపుడు । కాలుని ప్రోలికినేఁగుటో జయ
శ్రీ లలనా కరాంబుజముఁ । జేకొనియేఁగుటో? నిర్ణయింప; భూ
పాలక పుత్త్రులన్ గపులఁ । బట్టి వధింపఁగ శక్యమానె? నే
డాలమునందు సంశయము । లన్నియుఁ దీఱు విచారమేటికిన్?

చ. దనుజులు వీరసంహరణ । దక్షులు మోఘ పరాక్రమంబునన్
మనుజుల సంహరింప నస । మానులు; సంగర వీథి నెల్లెడన్
గనుఁగొన ధర్మరాణ్మహిమ । కంఠ ఘుళంఘుళ కాంస్యకింకిణీ
ధ్వని విననచ్చుచున్న దడి । వైరులకో మనకో యెఱుంగుదున్.

చ. ఎఱిఁగిన లాభమేమి దను । జేశ్వర! కాలము దప్పివచ్చె; నే
డెఱి రిపువీరవర్యుల వ । ధించి జయింపమొ? దైత్యుఁ డెవ్వఁడేన్
వెఱచునె మర్త్యమాత్రునకు? । వేయివిధాలఁ బెనంగులాడి యెం
దఱో మన దైత్యులీల్గిరి; వి । ధాత విధాన మెఱుంగ వచ్చునే?

గీ. అనుచుఁ జింతించి మది సంశ । యంబుఁ దోఁప
వడి విభీషణుఁ బిలిపించి । పలికె నిట్లు
ఆలమత్స్యాగ్ర గతిని మీ । యన్నతోడ
అంతరింపంగ నున్నది । యసురవర్య.

చ. అలఘు బలాఢ్యులైన సుతు । లాదట నీల్గిరి సైన్యమంతయున్
గెలవ నశించె; దుఃఖమున । గాసిలి యుండుట దెబ్బఁదిన్న బె
బ్బులివలె రాకపోఁడసుర । ముఖ్యుఁడు విప్రవరుండు, విశ్వసృ
ట్కులజుఁడసాధ్యుఁడే సరణిఁ । గూల్చెదఁ జెప్పుము దానవోత్తమా.

చ. రణమున యోధపుంగవుల । రాక్షసులన్ వధియింపలేదె? ఈ
క్షణమునఁ గూల్తు నంతటి య । సాధ్య బలాఢ్యుని నైననేను రా
వణుఁడు విరించి వంశజుఁడు । పండిత వర్యుఁడు చేతులార బ్రా
హ్మణు వధియించు టెట్లనుచు । మానసమించుక సంశయించెదన్.

గీ. రావణునిఁ గారఁ బెట్టిన । రాజవరుని
కార్తవీర్యార్జును వధించి । ఖ్యాతిఁ గొన్న
భార్గవుఁడు, జగద్ద్రోహి రా । వణుని విడిచెఁ
గారణము బ్రాహ్మణుండని । గాదె చెపుమ.

గీ. గోవులను భూమిదేవులఁ । బ్రోవఁ గాదె
ప్రతినఁ బూనితి నక్కటా । బ్రహ్మకులుఁడు
రావణుఁడు క్రూరుఁడగుఁ గాక । రఘుకులోద్భ
వుఁడ నేనెట్లు వధియింపఁ । బూనుకొందు.

మ. తొలుతన్ దానిఁ గూల్చినాఁడ ముని సం । తోషింప; స్త్రీహత్యకున్
కలుషాత్ముండను బూనుకొంటినని దుః । ఖం బెంతయున్ బొందితిన్
జలజాతోద్భవు వంశ సంభవుని వి । జ్ఞా శేముషీధుర్యునిన్
ఖలుఁడంచున్ వధియించు టెట్లనుశం । కన్ జాసుచున్నా నెదన్.

చ. ఒకఁడొనరించు దోషమున । కుగ్రుఁడనై వధియించినాఁడ దై
త్యకులము, రావణుండెటులఁగాఁ । డా తననేరము? చేసినట్టి నే
తకు మతి నిష్ఠురైనఁ బరి । తాపముఁ బొందినఁజాలు నాడు మ
స్తకమున వానిపాద జల । జద్వయిఁ ధూళి ధరింతుఁ బ్రీతితోన్.

క. "దిగువన్ గన గోహత్యయు
నెగువన్ గన బ్రహ్మహత్య" । యే గతి నకటా
పగ సాధింపఁగ వలయును
తగుమార్గముఁ జెప్పు మనఘ । దైత్యకులేంద్రా.

క. అటుచూడ బ్రహ్మకులజుఁ
డిటు చూడన్ పండితుండు । మృడుభక్తుఁడున్
కుటిలాత్ముఁడనెడు నెపమునఁ
గటకట వధియింప వలయుఁ । గాదె తలంపన్

చ. అనిన విభీషణుండు దర । హాసము మోమున నంకురింప ని
ట్లనియె; "మహాత్మ నీవు దను । జాధిపు నిప్డు చంపకుండినన్
ఘనులు మునుల్ జనుల్ పిఱికి । గా దలపోయరె నిన్ను? నెట్టులేన్
దనుజవిభున్ వధించుటది । ధర్మ మధర్మ మొనర్పఁ జెల్లునే?

ఉ. కోపము సంహరించి యొక । క్రూరుని జంపఁగ జాకవచ్చునే
పాప మొనర్చు దుర్జనుఁడె । వండయినన్ వెనుదీయు రాము, గో
రూపముఁ గొన్న వ్యాఘ్రమును । ద్రుంపగ జాకినయట్లగున్; మన
స్తాపముఁ బొంది తప్పకువె । క్షాత్రకులోచిత ధర్మమార్గమున్.

ఉ. భవ్యుఁడుగాఁడు రావణుఁడు । పండితుఁడైనను విప్రుఁడైన క్షుం
తవ్యుఁడుగాఁడు, విప్రకుల । ధర్మముఁ దప్పినదుండగీఁడు హం
తవ్యుఁడు; క్షాత్రధర్మమును । దప్పిచరింతువె? "బ్రాహ్మణో న హం
తవ్య" యనంగ నొప్పెసఁగు । తద్బుధ వాక్యము చెల్లదియ్యెడన్.

గీ. దుష్టుల వధించి శిష్టుల । కష్టమరసి
ధరణిఁ బాలించుటయే క్షాత్ర । ధర్మమనఘ;
వంశ ధర్మంబు పాలింప । వలయు నీవు
బ్రాహ్మణుండె జగద్ద్రోహి । రావణుండు.

సీ. ధర్మంబు జగమున । ధ్వంసంబుఁ గావించి
కుటిల స్వభావంబుఁ । గొన్న ఖలుఁడు
బలిమిమై భర్తల । బాధించి బాధించి
యతివలఁ జెఱఁగొన్న । యాతతాయి
సాధుసజ్జన హింస । సతతంబుఁ గావింప
దుష్టులఁ జేర్చిన । దుండగీఁడు
సత్యంబు వంచించు । జగదుపద్రవకారి
కఠిన చిత్తుఁడు జగ । త్కంటకుండు

గీ. అహితమార్గానువర్తి లో । కాపకీర్తి
కించుకంతయు జంకని । వంచకుండు
రావణుఁడు సర్వలోక వి । ద్రావణుండు
వాని వధియింప వెనుదీయ । వలదు వలదు.

గీ. అనఘ! యింద్రజిత్కుంభక । ర్ణాది వీర
వరుల వధియించి యిపుడు రా । వణు వధింప
నేటికీరీతి మది సంశ । యించె దీవు?
నీ తలంపేమొ యూహింప । నా తరంబె.

గీ. రథముపై నిల్చి పోరాడు । రావణుండు
భూతలంబున నిల్చి నేఁ । బోరుటెట్టు
లనుచు మది సంశయింతువో? । యనిల సుతుఁడు
రథమయి రహించు నీ మనో । రథము గతిని.

ఉ. దుష్టనిశాట నాయకుని । ద్రోహినిఁ జంపఁగ జంకితేని నీ
కష్టము వ్యర్థమయ్యెఁజుమి; । కార్య ఫలంబుఁ బరిగ్రహింప నీ
కిష్టములేకయున్న నను । రేంద్రజి ముఖ్యులఁ జంపనేల? వి
స్పష్టముగా వచింపుము కృ । పా మతిఁ దోఁచిన భావమెట్టిదో?

గీ. అనిన రాముండు దరహాసి । తాస్యుఁడగుచు
అవ్విభీషణుఁ జూచి యి । ట్లనియె ననఘ!
నీవు పలికిన దెంతయు । నీతియుక్త
మిపుడు రావణు వధియించు । టవసరంబ.

చ. త్రికరణ శుద్ధిగాఁ బలికి । తిన్ ధనుజేశున కోఁహాటించి యా
జికి వెనుదీయలేను; శశి । శేఖరు నిత్యము సంస్మరించు దై
త్యకుల విభుండు భక్తవరుఁ । డంచుఁ దలఁకితిఁగాక; దైత్య నా
యకుఁడు తనంత తాఁ జెలఁగి । యాజికివచ్చిన నోర్వవచ్చునే?

గీ. ఇపుడు నీ యగ్రజుఁడు బల । హీనుఁడయ్యె
నైన నాయంత నేను బో । రాడఁబోను
అతఁడ ధ్వజమెత్తి వచ్చిన । యపుడు నేను
సంహరింపక సైరింప । శక్యమగునె.

గీ. రథముఁ గవచంబుఁ బద యుగ । త్రాణములును
లేని నేను పోరాడినఁ, । హాని యుండు
ననుచు మదిని సందేహింపఁ । జనదు నీకు
రాక్షస వరేణ్య నాకును । రథము గలదు.

సీ. దృఢ మనోబలమనఁ । దేజరిల్లు నమోఘ
రథమున్న యది దాని । విధము వినుము;
శౌర్య ధైర్యంబులన్ । చక్ర ద్వయంబున
శీలమన్ ధ్వజమునఁ । జెలువుమీఱు

బలము వివేకంబు । పరహితంబు దమంబు
నాఁబడు హయములు । నాల్గు గలవు
సత్య క్షమా దయా । శౌచంబులను మంచి
పగ్గంబులున్న వా । వా రువముల

గీ. కతుల ధీశక్తి సారధి । యై రహించుఁ
త్యాగమన్నది యుత్తమ । ధనువు నాకు
నియమ సంయామంబులు నాదు । నిర్మలమగు
హృదయ శరధిని గల లకో । రీలు; వినుము.

గీ. ధర్మకవచంబు ధరియించి । దనుజ విభుని
సంహరించెదఁ దృటిలోన । సంగరమున;
దైవ విశ్వాసముంగల । ధర్మపరుని
నణఁపఁజాలవు వైరుల । యా యుద్ధములు.

గీ. సగము చచ్చిన వాని రా । క్షసుల రేని
సంహరింపంగ నిప్పుడు । జంక నలెనె
దైత్య సామ్రాజ్య లక్ష్మికిఁ । దగిన పతివి
సిద్ధముగ నుండు పట్టాభి । షేకమునకు.

గీ. అనుచు శ్రీరామచంద్రుండు । దనుజ వరుని
భావముప్పొంగు సరణిని । పలికి నంత
సమర రంగంబు నదు ని । స్సాణ రవము
నలుగడల మ్రోఁగె నఖిల జీ । వులు చలింప.

గీ. అవ్విభీషణుఁ డారవం । బాలకించి
ఇంచు కంత యుల్లంబున । సంచలించి
ఆహవోత్సాహ సంరంభ । మావహిల్ల
ఇనకులేంద్రుని వీక్షించి । యిట్టు లనియె.

లంకాకాండము.

క. "ఇక్కాలపు మానవు లోక
లెక్కా రక్షో విభునకు । లీలన్ దనుజుల్
జక్కాడెద"రను గతి రణ
ఢక్కా నినదంబు దిక్త । టంబుల మ్రోఁగెన్.

గీ. వింటివే రామభద్ర ము । క్కంటి వలని
మెప్పులన్ గొన్న దానవ । మృగ విభుండు
కినుకఁ గెరలిన రుద్రుని । ననుకరించి
భండనంబున కిప్పుడు । బయలు వెడలు.

గీ. అనిన విని రామభద్రుండు । దనుజవరునిఁ
గని భయం పడవలదంచు । ననునయించి
ఎల్లవీరులఁ బిలిపించి । హెచ్చరించి
సిద్ధముగ నుండె నతి ఘోర । యుద్ధమునకు.

సీ. ప్రళయ సంధ్యాకాల । భాను రాగము లీలఁ
గన్నులఁ గెంజాయ । గడలు కొనఁగ
రణరంగ రుద్రుని । రౌద్రి తేజ స్స్ఫూర్తి
దశముఖంబుల యందు । తాండవింప
వింశతి భుజముల । వివిధాయుధంబులు
దినరాజు కరముల । ధిక్కరింప
కంఠీరవస్ఫూర్తి । గర్జించి గావించు
కఘూకహార్భటికి ది । గ్గజము లడల

గీ. ఆకసము దాకు ధ్వజముతో । నతిశయించు
రథమధిష్ఠించి, వంధిమా । గధులు పూర్వ
సమర వృత్తాంత పద్యముల్ । సమువుచుండ
రణతలంబునకే తెంచె । రావణుండు.

గీ. స్యందనముతో హుటాహుటి । సమరమునకు
దనుజ నాయకుఁ డేతెంచు । తరుణమునను,
వివిధ రణవాద్యములు మ్రోఁగె । భీకరముగ;
సకల శాత్రవ సంతతి । సంచలింప.

శా. సారించెన్ సమరాంగణంబున ధను । ర్జ్యావల్లి నత్యుగ్రుఁడై
వారించెన్ సురరాణ్మదోల్బణము దు । ర్వారాస్త్రశస్త్రంబులన్
కారించెన్ పర వీరకోటి చని జోఁ । కన్ సత్కవుల్ పల్కఁగన్
పూరించెన్ దనుజాధి నాథుఁడు దరం । బున్ దిక్కు లల్లాడఁగన్.

సీ. "కరముల నవలీలఁ । గందుకంబనులీలఁ
గైలాసమెత్తిన । ఘన బలుండు,
త్ర్యక్షుని సఖుఁడైన । యక్షేశు శిక్షించి
పుష్పకంబును గొన్న । పురుషవరుఁడు
దేవేంద్రు దండించి । దిక్పాలుర జయించి
దాసులఁ జేసిన । దండిమగఁడు
పుడమి వీరుల నెల్ల । గడగడ లాడించి
యశముఁ గైకొన్న లో । కైక ధన్వి.

గీ. అఖిల దిక్చక్ర విజయ ప్ర । యాణ సమయ
సమర ఢక్కానినాద సం । చలిత శత్రు
రాజ మానినీగర్భ వి । శ్రావణుండు
రావణుఁడు వచ్చె సంగ్రామ । రంగమునకు.

క. విలయమున జీవులట్టుల
నిల నెవ్వని కోప వహ్ని । కే పఱె రిపు రా
ట్కుల డింభంబులున్ సులభంబుగ
శలభంబుల మాడ్కి మాడి । చచ్చిరి కలనన్.

గీ. అట్టి రావణుఁడెవఁడో ఫా । లాక్షుఁడెఱుఁగు
అసుర విభుఁడెట్టి శూరుండొ । యముఁడెఱుంగు
ఇతరు లెఱుఁగరు మానవు । లెఱుఁగఁ గలరె?
రావణుఁడు ముష్టి తాడిత్రై । రావణుండు?

ఉ. శాత్రవులార! సర్వ కపి । సన్నుత మానవ మాతృలార! మీ
త్రాతృము నిల్చునే దనుజ । కాంతుని ముందఱ, గోత్రభూమి భృ
ద్ధాతృని వీర సింహకుల । కానన సంచయ వీతిహోతృనిన్
జైతృని దానవేశ్వరుని । జంప, జయింప, వశంబె యేరికేన్.

ఉ. ఖండిత శాతృవున్ దనుజ। కాంతు నెదుర్చు నె మానవుండు? వే
దండకు నేగుదెంచి పద । దాసుఁడఁ బోవుము దానవేశ్వ రా
దండము దండమంచు భుజ । దండము లెత్తక యుండినన్ గదా
దండముఁ బూని రావణుఁడు। దాశరథిన్ వధియించు నాజిలో.

శా. శుంఠుండో మహనీయుఁడో భువిమహా। శూరుండొ?ధీరుండొ?వై
కుంఠుండో?రఘురామచంద్రుఁడెవఁడో?। కొండంత వాఁడైన; శ్రీ
కంఠున్ మెచ్చని పంక్తి కంఠుఁ డతనిన్। ఖండింప నేతెంచెఁ బో
కంఠం నాదము మాఱుమ్రోగఁగ ధను। ష్టంకారమున్ జేయుచున్.

మ. కుల శైలంబులతో దిశాకరులతో । క్షోణీతలంబెల్ల వ్యా
కులమున్ బొందుచుదిద్దిరందిరుగు; సం। క్షోభించు నంభోధి; నా
కుల లోకంబు దిశాధినాథు లడలన్ । ఘూర్ణిల్లి కంపించు; సం
కుల యుద్ధంబున దైత్య కేసరి కడున్ । కోపించి గర్జించినన్.

క. అని యిట్లు వంధిమాగధ
జనమతి గంభీర సరణి, । సంభాషింపన్
ధనుజు లహంకృతి వాద్య
ధ్వనులను గావించి రంత । దనుజ విభుండున్.

గీ. చక్రవాళ పర్యంత భూ । చక్రమునను
ప్రాణికోటికి నతి భయో । త్పాత మొదవ
దిశల ఢమఢమ ధ్వనులు ప్ర । తి ధ్వనింప
డమరు మ్రోఁగించె భైరవా । డంబరమున.

గీ. రావణుఁ డొనర్చు నాడంబ । రంబుఁ గాంచి,
దనుజవిభు శీవిఁ బరికించి, । స్థైర్యమునను
అతఁ డేతెంచి యని నిల్చు । టరసి రామ
భద్రుఁడు విభీషణునిఁ జూచి । పలికె నిట్లు.

గీ. రావణుని రణారంభ సం । రంభమునకు
కోపమునకును భీకరా । టోపమునకు
శాత్రవుం డెట్టివాఁ డైన । సంగరమున
సగము చచ్చినట్లుండు ని । స్సంశయముగ.

చ. సుతులుజయేందిరాహృదయ। చోరులుశూరులమోఘవిక్రమో
న్నతులు, గతించినన్, సమర । నాయకు లెల్లరు నీల్గినన్ నిజో
న్నతిఁ బ్రకటించుచున్ దనుజ । నాయకుఁడీ గతి నిశ్చలాత్ముఁడై
అతి ధృతి నేగుదెంచుటది। యక్కజమాఁగద నిక్కువంబుగన్.

గీ. అని విభీషణుతోడ న । య్యినకులుఁడు
మాటలాడుచు నుండ ని । శాట కోటి
రావణుని యానతిఁగొని । రాఘవులను
ముట్టడింపంగ వెడలె న । మోఘ గతిని.

ఉ. అంతట రామచంద్రుఁ డసు । రాధిపుఁగాంచి వచించె నిట్లు "వా
క్కాంతునిచే వరంబులను । గైకొని నట్టి మహా బలాఢ్య నీ
వెంతటి వాఁడవయ్యు వధి। యింపక మానను నిన్నుఁ బ్రోవఁ, గా
లాంతకుఁ డేగుదెంచి సమ । రాంగణమందు పరాక్రమించినన్.

క. అని రాముఁడు కపి సైన్యముఁ
గని యిట్లనె మీరు గొన్న । కష్టంబుఁకున్
వినుఁడు ఫలంబు లభించున్
వెనుదీయక యిపుడు చెలఁగి । పెనఁగిన యంతన్.

క. ఇది సమయము విజయముఁ గొనఁ
దుది యుద్ధంబాచు నెల్ల । దోషాచరులున్
కదనమున కేగుదెంచిరి
మది జంకక శాత్రవులను । మర్దింప వలెన్.

గీ. అనిన విని వీరవానరు । లాహవమున
నుత్సహించిరి హుమ్మని । హుంకరించి;
రావణుని యానతిం గొని । రాక్షసులును
ప్రాణముల నాశ విడిచి పో । రాడి రపుడు.

శా. ఘోరాజిన్ జగదేక వీరులను ధి । క్కాలంకప ఖ్యాతికై
క్రూరాస్త్రంబుల సంహరించితిని, యా । క్రోశించె ముల్లోకముల్;
ఏరాజన్యుఁడు నన్ జయించె? వినుమీ । వేపాటి వీరుండవో?
రారా రాజకుమార రామయనుచున్ । రక్షోవిభుండుగ్రుఁడై.

గీ. రథము నడపించి యెదిరించె । రామచంద్రు;
రథము లేకున్న జంకక । రామభద్రుఁ
డసుర విభుఁదాకి విడిచెఁ బుం । ఖాను పుంఖ
బాణములఁ భక్తలోక సం । త్రాణములను.

గీ. వేదశాస్త్రంబులఁ పఠించె, । విద్యలరసి
పండితుల మెప్పులం గాంచెఁ, । బ్రాజ్ఞుఁడయ్యె
రావణుఁ డెఱుంగఁడయ్యె శ్రీ । రామచంద్రుఁ;
చదువు, ఖలులకు నిష్ప్రయో । జనము గిరిజ!

క. దశరథ సుతుఁ దాకిన దు
ర్దశ తనకు ఘటిల్లు ననుచుఁ । దలపోయక య
ద్దశకంఠుఁ డెదిర్చె నసదృశ
దశవేషిన్ సత్యభాషి । దనుజ ద్వేషిన్.

గీ. గరుడ గంధర్వ యక్ష రా । క్షసుల కేని
అతి భయంకరమై యాల । మతిశయించె
రామరావణ సంగ్రామ । రంగమునను
విలయకాలంబు మూర్తీభ । వించె గిరిజ.

గీ. రావణు నెదిర్చి పోరాడు । రాముఁ జూచి
కపులు దనుజులఁ దార్కొని । కసిమసంగి
రిపుకులుని సంగరోత్సాహ । మినుమడించె
నసుర నాథుని కోప మ । త్యధికమయ్యె.

క. దనుజేశుని కోపమునకు
దనుజులు ప్రాణాశ విడిచి । ధైర్యస్ఫూర్తిన్
వెనుఁగిన కొలఁదిన్ కపులన్
వెనుదీయక పోరి రసుర । వీరులు బెగడన్.

చ. దనుజ విభుండు మెచ్చుకొనఁ । దాకిన దైత్యుల యాయుధోత్కర
ధ్వనులకు హుంకరించు వర । వానర వీరుల వక్త్రగహ్వర
ధ్వనులకు, భీకరాస్త్రసము । దాయసముద్గత వహ్నికీలకున్
అనుపమమై రణంబు ప్రళ । యంబు విధంబునఁ దోఁచెఁ బార్వతీ.

గీ. హనుమదంగద ప్రముఖు ల । య్యాహవమున
అసుర వీరులఁ దునుమాడి । రద్భుతముగ
అనిల పుత్త్రుని యుద్రేక । మణఁపఁ జాలు
దానవుండొక్కఁడానాడు । గానరాడు.

ఉ. రాము నితోడఁ బోరుచును । రావణుఁడా హనుమంతుపై శర
స్తోమము నేయు, లక్ష్మణుఁడు । తోడనె తచ్ఛరకోటిఁ ద్రుంచు, ను
ద్దామ బలంబునన్ హనుమ । దానవ వీరుల సంహరించు; సం
గ్రామ తలంబు వేగనులఁ । గాంచి రహించె సురేంద్రుఁ డత్తఱిన్.

శా. క్షోణీమండలి దిగ్గిరం దిరిగి సం । క్షోభింప నొక్కుమ్మడిన్
బాణంబుల్ భటకోటిపై విడిచె సం । భావింపఁగా సంగర
స్థాణుం డీరఘురామచంద్రుఁ డనుచున్ । దైత్యుల్ భయభ్రాంతితోఁ
బ్రాణాశన్ విడనాడి పోరిరి కపి । వ్రాతంబు భీతిల్లఁగాన్.

ఉ. రాముని బాణకోటి తన । రాణువపైఁ బడకుండఁ ద్రుంచి శ్రీ
రామునిపై భయంకర శ । రంబుల నేయుచు రావణుండు సం
గ్రామమునన్ విరోధులకుఁ । గాలునిఁ బోలి మెలంగినంత శ్రీ
రాముఁ డమోఘ బాణముల । రావణుపై విడిచెన్ మహోగ్రుఁడై.

గీ. రాముని యమోఘ బాణ వ । ర్షమున కపుడు
దశశిరఃకిరీటస్థ ర । త్నములు దుల్లె
స్యందనము సంచలించె న । శ్వములు బెదరె
రావణుని భావమున భయం । బావరించె.

ఉ. రివ్వన నేగు ముల్కిగమి । ఱెక్కల వాయు వమోఘ వైఖరిన్
చివ్వన దాకి రావణుని । చేతుల నల్లల నాడఁ జేయఁగా
నవ్వుచు రాఘవుం డసుర । నాయకుఁ గాంచి వచించె నీగతిన్
చివ్వకుఁ గాలు ద్రివ్వితివి । చేకురుఁ దత్ఫలితంబు తాళుమా.

ఉ. నావుడు హుంకరించి వద । నంబు లొకించుక జేవురింపఁగా
రావణుఁ డట్టహాసమున । రాముని నెంతయు ధిక్కరించి నీ
చేవ యెఱుంగుదున్ దనుజ । శేఖరు చేవ యెఱింగెదీ వహం
భావ వశంబునన్ బలుకు । వాదులు బాకులు గావు రాఘవా.

గీ. అనుచు రావణుఁ డత్యాగ్ర । హంబుతోడ
వివిధ సాయక వితతిని । విడిచినంత
ఆ శరంబులు రాముని । నావరించె
పులిని వన దంశములు మూగి । ముసగి నట్లు.

శా. ఆవేళన్ రఘురామచంద్రుఁడు మహా । హంకార మేపార నా
శా వీధిన్ నినదంబు ఘూర్ణిల ధను । ర్జ్యావల్లి సారించి వీ
రావేశంబున దానవేశ్వరుని శస్త్రాస్త్రంబులన్ ద్రుంచి దై
త్యావష్టంభ మణంచె నుగ్రుఁడయి లో । కైక ప్రతాపాఢ్యుఁడై.

గీ. రావణు,వధింపఁ జాలునా । రాఘవుండు?
అనెడు సందేహ మించుక । యంకురింపఁ
దల్లడిల్లిన దేవేంద్రుఁ । డుల్ల సిల్లి
ధైర్యమున్ గొనె నిప్పు డ । హార్య తనయ.

మ. వెనుదీయున్ విలయాంతకుండు కినుకన్ । వేంచేసినన్ రాఘవా
ఘన బాహాబల శక్తిఁ గ్రాలిన మహా । కాండీరులన్ నేర్పుమై
నని లోఁగూల్చితి నీవనంగ నొక లె । క్కా? డింభకా! చూడుమా”
యని బాణంబుల నేసె రావణుఁడు ప్ర । త్యాలీఢ పాదస్థుఁడై.

ఉ. ఏపుమెయిన్ దశాననుఁడ । నేక శరాసనముల్ ధరించి వాల్
దూపుల వాన, వానరులు । తొట్రిలగన్ గురిపించి నంతనే
కోపము మట్టుమీఱ రఘు । కుంజరుఁడున్ చెలరేగి వాని యా
టోపమణంచి దోర్యుగ ప । టుత్వముఁజూపెఁ జగన్నుతంబుగన్.

ఉ. భాను కులోత్తముండు శర । భంబు విధంబున, రావణుండు పం
చానన మట్లుదోపఁ గపి । సైన్యము చూపె భుజప్రతాపమున్
దానవవీరులున్ భయముఁ । దక్క మహాయుధ సంచయంబుతో
భానుసుతాంగద ప్రముఖ । వానర వీరులఁ దాకి రత్తఱిన్.

గీ. కదన తలమున రావణ । మదగజమును
సంహరించుఁ బో రాఘవ । సింహమనుచు
వానర కులంబు జయజయ । ధ్వనులొనర్చి
దైత్యుల వధింపఁ జొచ్చె ను । ద్దండ గతిని.

గీ. సమరమునఁ జచ్చినట్టి రా । క్షసుల యాయు
ధములఁ జేకొని కపులు కొం । దఱు సమాన
విక్రమంబున దానవ । వీరవరులఁ
దునుమఁ దొడఁగిరి సౌమిత్రి । తోడ్పడంగ.

గీ. అంగదుఁడు జాంబవంతుండు । నర్కసుతుఁడు
అంగరక్షక భటులట్టు । లనుసరింప
హనుమ, యుత్తాలవాల వ । జ్రాయుధమున
అసుర కుధరంబులను ద్రుంచె । నాహవమున.

మ. తుదియుద్ధాబిదియుగ్రుఁడై స్వయముఁగా । దోషాచరేంద్రుండు ప
ట్టుదలన్ గైకొనివచ్చె; వానరుల యా । టోపంబు వారించి య
భ్యుదయంబొందుటొ చచ్చుటో యనుచు దై । త్యుల్ ధీరులై క్రూరులై
సదసద్జ్ఞానముఁదక్కి చూపిరి నిరా । శా దోర్బలోద్రేకమున్.

మ. అదియాలంబొ మహాలయంబొ దనుజా । ధ్యక్షుండు రక్తాక్షుఁడై
పదికోదండములన్ ధరించి విడిచెన్ । బాణంబులన్; వానరుల్
సద యా రాఘవ! దైత్యశిక్షక! జగ । త్సంరక్షకా! రావణ
ప్రదరంబుల్ బహుభీకరంబు లనుచున్ । పర్వెత్తి రొక్కుమ్మడిన్.

చ. పరుగిడుచున్న వానరుల । వాయుసుతుండు మఱల్చి నిల్పె; సు
స్థిరగతి లక్ష్మణుం డసుర । సేన కడుంగడుఁ దల్లడిల్లగన్
శరసముదాయమున్ విడిచె; । స్థైర్యము ధైర్యముఁ బాదుకొల్పి భీ
కరగతి వానరుల్ దనుజ । కాంతు పయింబడి రుగ్రమూర్తులై.

గీ. దనుజకాంతుండు వివిధ కో । దండముక్త
శరపరంపర విడిచి వా । నరులఁ దోలె
ముసరి మూగిన వనదంశ । ములను చెలఁగి
వాలమునఁ దోలు వ్యాఘ్రంబు । వరుసఁ దోప.

గీ. ఆగ్రహోదగ్ర విగ్రహుఁడై యమోఘ
బాణములఁ నేయు లక్ష్మణ । స్వామి ఘాటి
కడలి సడలిరి దానవు । లసుర విభుఁడు
వెఱచి పర్వెడ వలదంచు । నఱచుచున్న.

మ. ఒకయోరన్ రఘురామచంద్రుఁ డసుర।వ్యూహంబు చెండాడ; వే
ఱొకచాయన్ చెలరేగి లక్ష్మణుఁడు కో।పోద్రేకమున్ జూప, నిం
కొకపజ్జన్ రవినందనాది కపి ము।ఖ్యుల్ దైత్య సేనాధి నా
యకులన్ దాకి వధింపఁజొచ్చిరి; మహా।హంకార మేపారగన్.

గీ. అసురనాథుండు కర్తవ్య । మరసి యరసి
తొలుత లక్ష్మణుఁదాకి త।ద్దోర్బలంబు
నణఁపకుండిన నిత్తఱి । నసురబలము
నిలుప శక్యంబు గాదని । నిశ్చయించె.

చ. స్థిరముగ వాజిలో నిలిచి । చేకొనుఁడీ జయలక్ష్మి; భీతిచేఁ
బరుగిడె నంతనే బ్రదుక । వచ్చునె దానవులార! యెట్టులేన్
తరుణముఁజూచి లక్ష్మణునిఁ । దాకి యణంచెద వాని విక్రమ
స్ఫురణము; తాల్మిఁదక్కి వెనుఁ।జూపిన దైత్యులసంహరించెదన్.

గీ. అనుచు లక్ష్మణు నెదిరించి । యసుర విభుఁడు
అస్త్రముల శస్త్రముల నేసి । యదనుజూచి
శక్తి సంధించి విడిచె దో । శ్శక్తి మెఱయ;
ఠావు విడనాడి మూర్ఛిల్లె । లక్ష్మణుండు.

గీ. అంత హనుమంతుఁ డచ్చోటి । కరుగు దెంచి
దనుజ నాథుని తూపులఁ । దప్పుకొనుచుఁ
జెలఁగి లక్ష్మణుఁ గొంపోయె । శీఘ్రగతిని;
రాముఁడే తెంచి యెదిరించె । రాక్షసేంద్రు.

శా. వీరావేశమునన్ భయంకరగతిన్ । వీరాధికుండై మహా
క్రూరాస్త్రంబులనేయుచున్ జెలఁగు రక్షోనాథువీక్షించి యా
రారా రాక్షస రాజయంచు నరసింహ స్ఫూర్తి దీపించుచున్
శ్రీరాముండు ధనుర్ధరుండయి యెది । ర్చెన్ వేల్పులగ్గింపఁగన్.

గీ. అంత సౌమిత్రి క్రోధ తా । మ్రాక్షుఁడగుచు
లేచి సంగ్రామ రంగంబుఁ । జూచి రామ
చంద్రుఁ డసురేశుఁ బోరు । సరణిఁ గాంచి
యాడు గలుచుచు నచ్చోటి । కరుగుదెంచి.

శా. అన్నాళీకభవ ప్రదత్తమగు శక్త్యస్త్రంబునన్ నేలతున్
నన్నున్ గూలఁగఁద్రోసె నెవ్వఁ డతనిన్ । దండింప కెట్లోర్చెదన్
మన్నారాచ పరంపరన్ దనుజునిన్ । మర్దింతు నొక్కండనే
అన్నా! తాళుమ యంచుఁ దాఁ గవిసె దైత్యాధీశునత్యుగ్రుఁడై

మ. కినుకన్ గన్నులు కెంపులన్ దెగడ, "శిక్షింతున్ పరీక్షింతు ని
ద్దనుజాధీశుని" నంచు జ్యారవమునన్ । ధర్షించుచున్ లక్ష్మణుం
డని వార్యుండయి సారథిన్ దునిమి రథ్యవ్రాతముఁన్ జంపి స్యం
దనమున్ గూల్చినయంత రావణుఁడు నూత్నస్యందనారూఢుఁడై

గీ. లక్ష్మణు నెదిర్చి "చూడు నా । లక్ష్యశుద్ధి
యనుచు దశహస్తముల శరా । సనము లూని
వివిధభంగులఁ దన ధను । ర్విద్యఁ జూపి
బాణవర్షంబు గురిపించె । భయదగతిని.

గీ. రాక్షస విభుండు విడిచిన । ప్రదరములను
నేర్పు దీపింప ఖండించి । నిరుపమాన
నిశిత నారాచముల నేసి । నిలువరించి
రావణుసిఁ జూచి యిట్లనె । రాజసుతుఁడు.

మ. అరి లోకాంతకులైన యీ రఘువరుల్ । హంవీరకంఠీరవుల్
ధరణిన్ బుట్టని నాఁడు చూపితివి దో । ర్దర్పంబమోఘంబుగన్
సురలున్ సాధువులున్ మునీశ్వరులు సం। క్షోభింప; నీనాడు నీ
శరసంధాన విధాన చాతురిని మె। చ్చున్ యాతుధానాగ్రణీ."

గీ. అనిన విని మాఱుమాటాడ। కసుర విభుఁడు
పెక్కు తూపుల నేపుమై । విడిచి విడిచి
నేను పీఁడసాధ్యుండయి । నెగడ ననుచు
సమర విముఖుఁడై యించుక । సంచలించె.

ఉ. శుంభదమోఘ విక్రముల । శూరుల ధీరుల సంహరించి సం
రంభమునన్ జయేందిరఁ గ । రంబనురక్తి గ్రహించినాఁడ నీ
డింభకుఁ డక్కటక్కట క । డింది మగంటిమిఁ జూపెనంచుఁ దా
స్తంభిత గాత్రుఁడై నిలిచె । దైత్యవిభుండు ప్రకంపితాత్ముఁడై.

గీ. అంత సౌమిత్రి భాస్కరం । డస్తమించె
స్నాన సంధ్యాద్య నుష్ఠాన । సమయ మనుచుఁ
గదన రంగంబు విడిచె; రా। క్షస విభుఁడు
సదనమున కేగె సంతప్త । వదనుఁ డగుచు.

గీ. వైరుల జయింప నాతనో । పాయ మరసి
బహువిధంబులఁదర్కించి । పట్టుదలను
దశముఖుండు చైత్ర బహుళ । దశమినాఁడు
వెలఁగి పాతాళ హోమంబు । సేయఁజొచ్చె.

గీ. యాగములకు హోమములకు । యజ్ఞములకు
ప్రభువరుఁడెవండు ఫలమిచ్చు । వాఁడెవండు
రామచంద్రుండు గాక; యా । రావణుండు
మూర్ఖుఁడు గ్రహింపఁ జాలక । మోసపోయె.

ఉ. దీమసమాత్మ నెక్కొనఁగ । దీక్షవహించి "పరాక్రమించి సం
గ్రామమునన్ జయింతు రఘు । రాముని" నంచు దృఢప్రతిజ్ఞతో
హోమ మొనర్చుచున్న దను । జోత్తము యత్నము వ్యక్తమయ్యెఁ బో
ధూమము చే నభంబునను । తోయజ మిత్రుఁడ గోచరుండుగాన్.

గీ. అమిత ధూమంబు దిక్కుల । నాక్రమింప
నెల్లర కెఱుంగనయ్యె దై । త్యేశు యత్న
మంతట విభీషణుండు భ । యప్రకంపి
తాత్ముఁడై రామునిం జూచి । యనియె నిట్లు.

శా. భావింపన్ గడు భీకరంబగు మహా । పాతాళ హోమంబు వే
గావింపంగఁ దెలంగె నేడు దృఢ సం । కల్పంబుతోడన్ దశ
గ్రీవుండద్భుతమైన కార్యమిది ని । ర్విఘ్నంబుగాఁ జేసెనేన్
దేవా! వాని వధింపఁజాలఁడు మహా । దేవుండు నిక్కంబుగాన్.

ఉ. ఊహాకతీతమైన మహి । మోజ్జ్వల హోమము పూర్తిఁ జేసి పూ
ర్ణాహుతి యిచ్చెనేని విల । యాంతక తేజముతో మహా హవో
త్సాహముతో రణంబునకు । దానవనాథుఁడు వచ్చెనేని సం
దేహము లేదు వాఁడలిక । నేత్రునినైన జయించు వ్రేల్మిడిన్.

గీ. నాడు దక్షాధ్వరంబును । పాడుజేసి
నట్టి వీరభద్రునిఁబోలు । దిట్టరులను
హనుమదంగద ప్రముఖులఁ । బనిపి వాని
యధ్వరము ధ్వంసముం జేయ । నగునుమనకు

చ. అనవిని రామచంద్రు డపు డాతని యానతి యిచ్చినంతనే
హనుమయు, వాలిపుత్త్రుఁడు రయంబున వానర వీరకోటితోఁ
జని రభసంబునన్ దనుజ సంఘముఁ గూల్చుచు యజ్ఞవాటికన్
గనుఁగొనియందు రావణుని గాంచిరి హోమ మొనర్చుచుండఁగన్.

క. క్షేమము తనకున్ రిపులకు
క్షామము వాటిల్లు ననెడు సంకల్పముతో
ధూమము వ్యోమముఁ దాఁకగ
హోమముఁ గావించె దాన వోత్తముఁ డెలమిన్.

ఉ. మౌనముఁ బూని దీక్షఁ గొని మౌనివిధంబున నిచ్చటన్ బక
ధ్యానమొనర్చినన్ విడువ మంచు నెఱుంగవె? దక్షయజ్ఞమే
మైనది నీవెఱుంగవలె నంచు నహంకృతి హుంకరించుచున్
వానరవీరు లధ్వరము ధ్వంస మొనర్పఁ గడంగి రత్తఱిన్.

క. "దానవకుల నాశన యో
మానవ మాంసాశన రిపు మార్గణ కాంక్షున్
ధ్యానముఁ జేసిన విడుతురె
వానరు"లని వాని యజ్ఞ వాటిక నకటా.

గీ. ధ్వంసమును జేసి నంతనే దాన వేశుఁ
డాగ్రహావేశమునను మ హోగ్ర గతిని
వైరుల వధించుచుండ న వ్వాలి సుతుఁడు
అంతి పురిమున్న కాంతల నగడు పఱచె.

గీ. అంతిపురిఁ జొచ్చి యంగదుం డంగనలను
బట్టి యవమాన మొనరింప బిట్టుకినుక
నసుర నాయకుఁ డచ్చోటి కరిగినంత
వెంబడించిరి వానర వీరవరులు.

గీ. కోపమున దుఃఖమునను ర । క్షోవిభుండు
హనుమదంగద ప్రముఖుల । యాగడంబు
అణఁపఁ జాలక పురికొల్పె । నసురభటుల
రావణుని యంతిపురి యుద్ధ । రంగమయ్యె.

ఉ. దానవ వీరులున్ జెలఁగి । దానవ కాంతలు నాయుధంబులన్
బూని యెదిర్చి నంత కపి । పుంగవు లంగనలన్ వధింపఁగా
నానతి యీయలే దినకు । లాధిపుఁడంచుఁ దొలంగి శేరికిన్
హాని యునర్పలేక యసు । రాధిపునింగని యీసడించుచున్.

గీ. దనుజపతి వైరులంజూతి । తలల నూచి
దనుజ వీరులఁ గాంచి చే । యునది లేక
యోర్పు వహియించి వేడి ని । ట్టూర్పు పుచ్చి
ఆలమున సేన నిలుపంగ । నానతిచ్చి.

ఉ. "అక్కట నే నొనర్చిన ప్ర । యత్నము సర్వము వ్యర్థమయ్యె నిం
కెక్కుడియుద్ధమేగతి జ । యించెద రాముని? యోధసింహులన్
పెక్కుర సంహరించి పృథి । విన్ నిరపాయగతిన్ చరించి పెం
పెక్కిన నన్ను నేడు బల । హీనుఁడు మర్త్యుఁడు సంహరించునే?

గీ. హేయమనియైనఁ దలఁపక । యీ యవస్థ
అధమవిధి నాకు ఘటియించె । నక్కటకట,
మనుజ భుక్కుల మనుజులు । దునుముటేమి?
అధమ విధి సేయలేని కా । ర్యంబు గలదె.

గీ. అని విచారించి హాని లే । దని తలంచి
అత్యధిక ధైర్యము వహించి । దైత్య విభుఁడు
రధమధిష్ఠించి వెడలె సం । గ్రామమునకు
దిశల దుందుభి ధ్వనులు ప్ర । తిధ్వనింప.

ఉ. రావణుఁ డేగుదెంచె సమ । రంబునకున్ వెనుదీయకుండఁ దా
జావగ వచ్చెనో చెలఁగి । శాత్రవులన్ బరిమార్పవచ్చెనో
దైవమెఱుంగు; భీతిలక । దానవులన్ బరిమార్ప లెండు సు
శ్రీ విజయాభి రాముఁడగు శ్రీ రఘురాముని సంస్మరించుచున్.

క. ఇది తుది యుద్ధము రావణుఁ
డెద లేని ధృతిన్ వహించి । యేతెంచెఁజూడీ
కదనంబునకున్, వెనుదీయక
సదమద మొనరింప వలయు । శాత్రవకోటిన్."

గీ. అనుచు హనుమంతుఁడు వచించి । నంత కపులు
అతని యానతి నాదల । నవధరించి
సమరమున నిల్చి నంతనే । యమర విభుఁడు
తరుణమిది యంచు నూతనో । త్సాహమునను.

గీ. మతి విచారించి యెంతయు । ధృతి వహించి
"రామచంద్రునకున్ దివ్య । రథముఁబంపఁ
దగిన తఱి"యంచుఁ దలఁచి స్యం।దనము తోడ
సారథిన్ మాతలిన్ బంపె । సత్వరముగ.

గీ. అమర నాథుని సారథి । నాదరించి
రథమును పరిగ్రహించె శ్రీ । రఘువరుండు
అసురనాథుఁ డీ వృత్తాంత । మాలకించి
అమరనాథుని దూషించె । నాగ్రహమున.

గీ. లోకులకు హర్షమిగు రాత్రి । లోకబాంధ
వుఁడు పూర్వాద్రి భాసిల్లు । పౌలుపుదోప
శ్రీరఘువరుండు రథమధి । ష్ఠించి నంత
అంబరమునుండి పుష్ప వ । ర్షంబు గురిసె.

గీ. శీర్షము సుమంబులన్ గ్రాల | హర్షమునను
రామచంద్రుండు పుష్పవ | ర్షంబు వలన
ఆహావోత్సాహమున్ బొందె | నమరకోటి
జయజయా రావములఁ జేసి | సంభ్రమింప.

సీ. ముని పుంగవ వ్రాత | పూజ నీయంబయి
వరజటా ముకుటంబు | భాసిలంగ
కోమల జలధర | శ్యామలాంగంబుపై
రమణీయ పీతాంబ | రము రహింప
ఆశ్రితకోటికి | నభయ ప్రదంబులై
యాజానుబాహువు | లతిశయింప
పంచానన స్ఫూర్తి | ప్రకటించు మధ్యంబు
తూణీర యుగళంబు | తోడఁగ్రాల

గీ. శ్రీ మనోహరో రస్థలిన్ | భృగుమహర్షి
పాద చిహ్నంబు నేత్రోత్స | వంబుగాగ
శార్ఙ్గ కోదండ హస్తుఁడై | స్యందనమున
నలరె రాముండు బ్రహ్మాదు | లభినుతింప.

సీ. నందనోద్యాన వ | నపరిభూత లతాంత
గంధంబు వహియించి | గాలి వీవ
సంతోష పారవ | శ్యంబున దేవతా
నాళీ శిరోమణుల్ | నాట్యమాడ
అఖిల వానరకోటి | కావేశ ముదయింప
దేవ దుందుభు లెల్ల | దిశల మ్రోగ
విజయంబు చేకూరు | వీరరాఘవ యంచు
నమర గురుండు శ్లో | కములఁ జదువ

గీ. వినయ మిగురొత్త స్వామితో । యనుసరింప
హనుమదంగద ప్రముఖ వీ । రాధి వీరు
లంగ రక్షక భటులయి । యరుగు దేర
రఘుకుల వరుండు వెడలె సం । గ్రామమునకు.

గీ. దివ్యమంగళ విగ్రహా । మవ్యయ గతి
స్యందనంబున దీపింప । నమరు లెల్ల
కుసుమములఁ జల్లి జయము చే । కూరు నీకు
విజయ రాఘవ యంచు దీ । వించి రపుడు.

సీ. భూకంపము జనింప । నాకంబు విచలింప
బ్రహ్మాది దేవతల్ । ప్రస్తుతింప
సప్తాంబునిధు లందు । సంక్షోభ ముదయింప
సప్తాశ్వుని రథంబు । సంభ్రమింప
వీరులు వినుతింప । విజయలక్ష్మి వరింప
నసురకోటికి భీతి । యావరింప
సత్త్వసంతతి సాధ్వ । సమునఁ బ్రధావింప
దిశల నాదంబు ప్ర । తిధ్వనింప

గీ. సప్తకుల పర్వతంబులు । సంచలింప
జానకీదేవి యెంతయు । సంతసింప
రామచంద్రుండు త్రిభువన । రక్షకుండు
ధనువు బ్రయోగించెఁ దనదు స్యం । దనము నడుప.

గీ. రామచంద్రునిఁ బరికించి । రావణుండు
అట్టహాసంబు గావించి । యసుర కోటిఁ
గపులఁ దాకంగఁ బురికొల్పెఁ । గదన సీమ
ప్రళయ కాలంబుఁ బోలెఁ బ । ర్వత తనూజ.

ఉ. ఇంక జయింప శక్యమగు । నే రణ భీముఁడు గాక రాముఁడన్
శంక జనించియున్ దనుజ । సత్తముఁ డత్తఱి నించుకంతయున్
జంకక జ్యానినాదము దిఁ । శావలయంబున మాఱుమ్రోఁగఁ దా
బింకమునన్ జెలంగి నడ । పించె రథంబుఁ గడున్ రయంబునన్.

ఉ. సైన్యము మధ్యభాగమున । స్యందనముల్ నడువన్ జిగీష య
న్యోన్యజిఘాంస యాస్యముల । యందుఁ గనంబడ రామరావణుల్
జన్యము సల్పఁ జొచ్చిరి ని । శాత శరంబులు యుద్ధరంగ మం
దన్యుఁ దాకి ప్రాణముల । శోషద వాటిలఁ జేయ నెల్లెడన్.

గీ. వానరులు దానవులఁ దాకి । జయముఁ దక్కి
సంహరింపంగఁ దొడగిరు । త్సాహమునను;
యాతుధానాయుధ సమూహ । మాహవమున
శాత్రవుల నొడ నిష్ప్రయో । జనములయ్యె.

ఉ. ఇంతకు మున్ను యుద్ధముల । నెల్ల విరోధుల సంహరించి ప్రా
ణాంతకముల్ మహాహవజ । యప్రదముల్ బహుభీకరంబులం
చెంతయుఁ ఖ్యాతిఁ గొన్న శిత । హేతిసమూహము వ్యర్థమయ్యె; దై
త్యాంతకుఁడైన రాముని మ । హాత్మ్యమదెట్టిదొ మానినీమణీ

గీ. దనుజనాయకు భీతిచే । నసురభటులు
సంగరమున నిల్చిరి విరు । త్సాహమునను
అంతకంతకు రణరంగ । మసురకోటి
కంతకుని పట్టణంబయ్యె । వద్రి పుత్రి.

శా. ఏమైనన్ వెనుదీయరాదు వినుఁడీ । యీవేళ యుద్ధంబునన్
రామాస్త్రాగ్నికి మృత్యుదేవికి శరీ । రంబుల్ సమర్పించి మీ
స్వామిన్ బ్రోచి యశశ్శరీరులయి యా । చంద్రార్కమున్ నిల్పుఁడీ.
సామర్థ్యంబును జూపుఁడీ వసుధ మీ । సామ్రాజ్యమున్ నిల్పుఁడీ.

గీ. అనుచునాయకు లెల్లరు । నసురభటుల
నరుల నెదిరింపఁ బురికొల్పి । యాయుధములఁ
దగినరీతిఁబ్రయోగించి । దనుజ విభుఁడు
మేలు మేలని మెచ్చంగ । మెలఁగిరపుడు.

గీ. దైత్యవీరులు నూతనో । త్సాహమునను
ఆహవోద్రేకమును జూపి । యవనియందు
వీరలను మించు వీరులు । లేరనంగ
నహమహమికను పోరాడి । రద్భుతముగ.

సీ. క్రిమశిక్షఁబడసిన । రాక్షససైన్యంబు
ప్రళయకాలాంబుద । ప్రతతిఁబోల
అసురవీరుల భీక । రాయుధ దీప్తులు
తరళ విద్యుల్లతా । తతులఁబోల
సమద సామజ హయ । స్యందనస్వనములు
సంవర్త మేఘ గ । ర్జనలఁబోల
అరులపై దుముకు వా । నరుల మహోత్తాల
వాలంబు లిందధ్రిచా । పములఁబోల.

గీ. కుండలీకృత చండ కో । దండ ముక్త
శరశమూహాంబు భయద వ । ర్షంబుఁ బోలఁ
బిడుగులంబోలి పైఁబడె । వీరవరుల
పర్వతంబులు పర్వత । ప్రభు తనూజ.

గీ. సంగరంబున నుభయ ప । క్షములవారు
శిరములుగాగ విఱిగిన । శిరములెల్ల
ఇసుక దిబ్బలు గాగ సొం । పెసఁగనపుడు
రక్తనది ప్రవహించెఁ బ । ర్వత తనూజ.

మ. పుడమిన్ గూలిన దైత్యవీరతనువుల్ । భూజంబులంబోలె నె
వ్వెడఁజూడన్ జలజంతుసంచయముమ । త్తేభాశ్వబృందంబుగాన్
సుడిగుండంబులఁబోలి చక్రములు సం । శోభిల్ల నొక్కుమ్మడిన్
కడు వేగంబునఁ బాఱె రక్తనది సం । గ్రామాటవిన్ బార్వతీ.

ఉ. ఆ నదిలోఁబి శాచనిచ । యంబతి హర్షముతోడఁ బ్రీతితో
దానవ వీరదేహములఁ । దాండవమాడుచు నీదులాడుచున్
గానమొనర్చున్ పలల । ఖండములన్ దనివోవ మెక్కుచున్
స్నానముఁ జేయుచుండె రభ । సంబున మున్గుచుఁ దేలియాడుచున్.

గీ. ఆప్రవాహంబునను దేలి । యాడుచున్న
శవములను నావలను పక్షి । సంచయంబు
ఎలమిఁ గూర్చుండి సంచరి । యింపఁజొచ్చె
నావికా విహా రోత్సాహ । మావహిల్ల

శా. భూతప్రేత పిశాచ సంతతికి స । మ్మోదంబునిండన్ ఖగ
వ్రాతోత్సాహము మేరమీఱ ననిలో । రక్తంబువర్షింపగా
భీతింబొందిన యట్టి దైత్యులుఁ గపుల్ । వెన్నిచ్చి పర్వెత్తఁగన్
ప్రీతిన్ తాండవమాడె మృత్యువు మహా । బీభత్సరూపంబునన్.

శా. వ్యక్తావక్తము రామభద్రునిప్రభా । వంబుంచు భావించుమన్
భక్తానీకము నాకలోకము నుతిం । పన్ రామ కోదండ ని
ర్ముక్తాస్త్రక్షత దైత్యవీర తనువుల్ । పోతంబులన్ బోలగన్
రక్తాంభోధితరంగ సంఘము సమి । ద్రంగంబునన్ శోభిలెన్.

శా. హోరాహోరిఁ బెనంగి నిశ్చలధృతిన్ । యుద్ధంబునన్ జచ్చినన్
వీరస్వర్గముఁ బొందవచ్చు ననుచున్ । నిర్భీతితోఁ బోరి హాం
వీరుల్ కొందఱు రామబాణనిహతిన్ । పృథ్వీస్థలిన్ గూలి రా
శ్రీరామున్ త్రిగుణాభిరాము విజయ । శ్రీధామునిన్ జూచుచున్

శా. వీరావేశమునన్ జెగించి దనుజుల్ । బీభత్సరూపంబునన్
పోరాడన్ బరికించి వానరులకా । మోదంబు నిండారఁగన్
జ్యారావంబు ప్రతిధ్వనింప దిశలన్ । సంరంభమే పారఁగన్
శ్రీరాముండు వధింపఁజొచ్చె దనుజ । శ్రేష్ఠుందుభ్రష్టుండుగాన్.

మ. అరుణాబ్జంబులఁ బోలునేత్రముల సం । ధ్యాకాంతి దీపింపఁగన్
దురహంకారము మేరమీఱ వనిలో । దుర్వారకోదండియై
నరసింహాకృతి రాఘవుండసురసే । నన్ జెండుచుండఁగ న
స్థిరుఁడై చూచుచు నిల్చియుండె దనుజ । శ్రేష్ఠుండు విశ్చేష్టుఁడై.

శా. ఏరా రావణ నీవొనర్చినయఘం । బీనాటికిన్ నిండెఁ బో
రారా రాక్షసరాజ రాక్షసుల సం । రక్షింప దక్షుండవేన్
పోరాటంబున నిల్చియుండఁ దగునే । మూఢుండ వచ్చుగ్రుఁడై
శ్రీరాముండు పరాక్రమించె విజయ । శ్రీకామినీ కాముఁడై.

కం. క్రొవ్వాడివాలుఁ దూపుల
రివ్వున వెడలంగ విడిచి । శ్రీరాముఁడనిన్
మువ్వంతుల ముప్పాతిక
మువ్వీసము దైత్యసైన్య । మును వధియించెన్.

గీ. కలనఁ బ్రవహించుచున్న ర । క్తనదిలోన
శైల శిఖరోపమాన శీ । ర్షములు రాల
జూచి సహియింపలేక ర । క్షోవిభుండు
రథము వోనిచ్చె నధిక సం । రంభమునను.

శా. రామా! జంకక సంహరింపుమనుచున్ । ప్రార్థించి కీర్తించి సు
త్రామాద్యష్టదిగీశులేకమయి ప్రో । త్సాహింపనుత్సాహియై
సామాన్యుండగు మానవాకృతిని ర । క్షస్సేనఁ జెండాడు శ్రీ
రామున్ సంగరరంగ భీముఁగనియెన్ । రక్షోవిభుండుగ్రుఁడై.

శా. త్రుంతున్ వాసరవీరకోటి నమరేం । ద్రున్ బట్టి బంధించి శి
క్షింతున్ చూడుడు భాస్కరాన్వయముని । శ్శేషంబు గావించి ర
క్షింతున్ దైత్యులనంచు వేవిడిచె నా । గ్నేయాస్త్రమున్ మాంస భ
క్ష్యాంతుండాగ్రహవిగ్రహోగ్రుఁడగుచున్ । గర్జించి తర్జింపుచున్

ఉ. రాక్షసనాయకుండు రఘు । రాముని మించి తృణీకరించి ఫా
లాక్షుని నన్ స్మరించి యన । లాస్త్రము నేసినయంతఁ బుండరీ
కాక్షుడు వారుణాస్త్రమున । నయ్యనలాస్త్రము సంహరించి హ
ర్యక్షముభంగి దైత్యకరి । రాజు పయింబడె హుంకరించుచున్

ఉ. రాణువఁద్రుంచి యద్భుత శ । రంబుల నేయుచు దైత్యరాట్తను
త్రాణముఁజించి యున్నత గ । ధంబును నేలకుఁ గూల్చి తజ్జహా
రాణములన్ వధించి సమ । రంబున నిల్చి పరాక్రమించెఁ గ
ళ్యాణ గుణాభిరాముఁడగు । నారఘురాముఁడు మానినీమణీ.

గీ. రథముఁ గూల్చిన వేఱొండు । రథము నిలిచె
శిరముఁద్రుంచిన నింకొక । శిరము మొలిచె
అహమహమికను పోలిచె డీ । యనుచుఁ బిలిచె
రావణు వధింపఁ జాలునే । రాఘవుండు.

ఉ. గోత్రభిదాది దిక్పతులు । కోటివిధంబుల హెచ్చరింపఁగా
క్షాత్రకులావతంస నుత । సద్గుణధాముఁడు రాముఁడే దహో
రాత్రిము లేకరీతి సమ । రంబు నిల్చి పెనంగెఁ బో జగ
చ్ఛాత్రవుఁడైన రావణునిఁ । జంపగ లోకము నుద్ధరింపఁగన్

శా. సప్తాంభోనిధి వేష్టితావని మన । స్సంక్షోభమున్ బొంద సం
తృప్తానేక పిశాచ జంతు ఖగముల్ । క్రీడించి హర్షింపఁగా
సప్తాహంబులు రావణాసురుని తో । సంగ్రామమున్ జేసె సం
ప్రాప్త శ్రీవిజయాభిరాముఁ డగు శ్రీ । రాముండు ఘోరాకృతిన్

గీ. శార్ఙ్గకోదండ ముక్త ని । శాతకాండ
ఖండితంబులై త్రెళ్ళిన । కంధరములు
బాహువులు నాకసంబున । రాహువులను
కేతువులఁబోలె దేవతల్ । భీతిలంగ.

శా. హోరాహోరిఁబెనంగి రావణుఁడుమా । యోపాయముల్ బన్నిదా
ర్వారాస్త్రంబుల నేసి వానరభట । వ్రాతంబు బోకార్చఁగన్
శ్రీరాముండసురేంద్రుఁబట్టుకొన సు । గ్రీవాదులన్ యోధులన్
బ్రేరేపించి యమోఘవైఖరిని జూ । పెన్ యుద్ధనైపుణ్యమున్.

శా. సుగ్రీవాంగద వాయుపుత్త్రులు మహా । క్షోభంబుఁబుట్టించెఁబం
క్తిగ్రీవుండని ముట్టడింపఁ జనినన్ । కీడ్పాటు వాటిల్లు నం
చు నుగ్రుండై దశకంధరుండు నిజమా । యోపాయమే పారగన్
వ్యగ్రుండై కపిముఖ్యుపై విడిచె శ । స్త్రాస్త్రంబులొక్కుమ్మడిన్.

గీ. భానుపుత్త్రుండు మూర్ఛిల్లెఁ । బవనసుతుఁడు
రావణుండేడి యనుచు ది । గ్భ్రమను బొందె
అంగదుఁడు జాంబవంతుండు । నక్కజమున
దిశలఁజూచుచు నిలిచిరి । తెలివిఁ దక్కి.

ఉ. బొబ్బమెకంబు పోల్కి భట । ముఖ్యులదాకివధించి వెంటనే
మబ్బుమఱుంగునన్ నిలిచి । మార్తురనెల్లర మోసపుచ్చి త
బ్బిబ్బులఁబెట్టి యొక్క మొగిఁ । బెక్కు శరంబులనేసి యేపుమై
గబ్బి మగండు రావణుఁడు । కాచుకొనుండని బొబ్బరించుచున్.

గీ. ముప్పువాటిల్ల నిప్పుల । నుప్పి యుప్పి
మంటలంబెట్టి వైరుల । మాడ్చిమాడ్చి
రావణుండార్చి నంతనె । ప్రళయకాల
సంక్షుభిత సాగరముఁ బోలె । సంగరంబు.

ఉ. బంటుతనంబుఁ దక్కి యొక । పంద విధంబున నక్కియుండెనో
కంటికిఁ గానరాఁడు దశ । కంధరుఁ డెచ్చట నున్న వాని వె
న్నంటి వధింపఁ గావలయు । నంచు నహాంకృతి వాయునందను
డొంటరియై చెలంగె దను । జోత్తము చిత్తము తత్తరిల్లఁగన్.

గీ. అసురమాయ నణంపక । యాలసించి
హానిఁ జేకూర్చినాడ సై । న్యమున కనుచుఁ
జెలఁగి యని లాస్త్రమున మేఘ । ములఁ జెదర్చి
రావణు నెదుర్పఁ గాఁ బోయె । రాఘవుఁడు..

మ. అవకాశంబు లభించె నేని వెనుదీ । యంబోల దెట్లేని రా
ఘవులన్ బట్టుఁడు కొట్టుఁడంచు దనుజ । క్ష్మానాథుఁడన్నంత నే
అవివేకంబున దైత్యసైన్యమని వా । ర్యస్ఫూర్తి జృంభించె; దా
నవసంరంభమణంచె రాముఁడు మహా । నారాయణాస్త్రంబునన్.

గీ. వెడలె నారాయణాస్త్రంబు । వెనుక కేగె
దైత్య సైన్యంబు కోపించి । దైత్య విభుఁడు
సత్వరంబ సమ్మోహనా । స్త్రంబు విడిచె
రామచంద్రుండు మూర్ఛిల్లె । రాజవదన.

మ. అదిరా రాముఁడు నేలఁ గూలెనని దై । త్యస్వామి జృంభింపగన్
హృద్భీతిల్లుచు లక్ష్మణుండు నిలిచెన్ । శ్రీరాముఁగాపాడ; వం
గద వాటిల్లిన దంచు నెంచి కపిలో । కం బెల్ల దుఃఖింపఁగన్
గదచేఁ బూని విభీషణుండు వెడలెన్ । కాలాంతకుండో యనన్.

శా. చిచ్చుంబోలిన కిన్కతోడను గదన్ । చేబూని రౌద్రాకృతిన్
వచ్చెన్ వచ్చె విభీషణుండు దనుజ । స్వామిన్ నిరోధింప నం
చచ్చో దానవు లవ్విభీషణుని రో । షావేశసంరంభమున్
మెచ్చన్ పోరు ఘటిల్లె సోదరులకున్ । నీరేజపత్రేక్షణా.

ఉ. సిద్ధుల సాధ్వులన్ విబుధ । శేఖరు జే యనిపించి మించె ది
గ్విద్ధ యశోధ్వజాండసుర । నాయకుఁ డంతటివాని గెల్చునే
బుద్ధి విహీనుఁడై వెసలెఁ । బోయని యెంచకుమా భువిన్ గదా
యుద్ధమునన్ విభీషణుని । నోర్వఁగ శక్యమె యెట్టివానికేన్

గీ. చండ దోర్దండ ధృత గదా । దండ నిహత
శాత్రవుండయి యవ్విభీ । షణుఁడు దనుజ
నాయకు నెదిర్చి యాతని । సాయకములఁ
దప్పుకొనుచుఁ బోరాడె ను । ద్దండ గతిని.

ఉ. భీకరుఁ డా విభీషణుఁడు । పెన్ గదఁబూని యురమ్ముఁ గొట్టి "సు
శ్లోకుని రామభద్రుఁబుయి । లోడక మూర్ఛిలఁ జేసినంతనే
నీకు జయంబుచేకురునె । నే వెనుదీయక నిన్ వధించెదం
గాక గధాయుధంబునను । గాకులు గ్రద్దలు సంతసింపఁగన్.

గీ. అనిన విని విభీషణుని గ । దాయుధంబుఁ
దునుమ వలె నన్నదలపున । దనుజవిభుఁడు
వివిధ నిశితేషు వితతిని । విడిచి విడిచి
వాని దేహంబు నొప్పించి । పలికె నిట్లు.

ఉ. నీ సము లెవ్వరిట్టి యవి । నీతికిఁ జొచ్చిన నీచులందు? నీ
కోసము చూచుచుంటి నినుఁ । గూల్చికులంబు సముద్ధరించి సం
తోసముఁబొందనుంటిననుఁ । దుర్మించెదొచ్చెదొరమ్ముతమ్ముఁడా
మోసము సంభవించె నిను । మున్నె వధింపక మిన్నకుండుటన్

గీ. అని విరోధించి తమ్ముని । నాక్రమించి
శరపరంపరఁ గురిపించి । క్షణములోన
నాయుధ విహీనుఁ గావించి । యసురవిభుఁడు
అనుజుని వధింప ఖడ్గంబుఁ । గొనినయంత.

గీ. అక్కజంబుగ నొకబాణ । మసురవిభుని
చేతి ఖడ్గంబుఁ దునియలఁ । జేసియరిగె
మెఱవు మెఱసిన యట్టుల । క్కఱకుటమ్ము
ఎట్టు లేతెంచె నెటకేగె । నెవ్వఁ డెఱుఁగు.

ఉ. ఎచ్చటినుండి వచ్చె నొకో । యీ నిశితేషు వమోఘవైఖరిన్
ఎచ్చటికేగె నంచు దను । జేశ్వరుఁ డచ్చెరువొంది చూచుచున్
హెచ్చిన కిన్కతో రఘుకు । లేంద్రుని బాణమయంచు నెంచి, లో
మచ్చరికించుచున్ దురభి । మానమునన్ ధనువూని చెచ్చెరన్

గీ. అనుజునిన్ దాకి నంతనె । యవ్విభీష
ణుండు ఖండన భీముఁడు । ద్దండ బలుఁడు
వడి గదాదండ మూని రా । వణు నెదిర్చి
పెక్కు విధములఁ బోరాడి । ధిక్కరించె.

మ. అనుజున్ జంపెదనంచు రావణుఁడు శ । క్త్యస్త్రంబు సంధించినం
తనె శ్రీ రాముఁడు వచ్చి ముందు నిలిచెన్ దైత్యేంద్రుఁ డాశ్చర్యసం
జనిత స్వేద కణప్రపూర్ణ ముఖుఁడై । స్తంభించి యత్యుగ్రుఁడై
కనులన్ నిప్పుల రాల్చి పేర్చి యఱచెన్ । కంఠీరవస్ఫూర్తితోన్

గీ. అఱచి వింట సంధించిన । యస్త్ర మసుర
విభుఁడు శ్రీరామభద్రుపై । విడిచినంత
నిర్వికారుండు రాముండు । నిలిచి నవ్వి
జృంభకాస్త్రంబు విడిచె సం । రంభ గతిని.

గీ. అతిభయంకరమైన య । య్యస్త్రమునకు
ఆవులించుచు రావణుం । డా క్షణంబ
సహజచేష్టావిహీనుఁడై । శవముఁబోలె;
సత్వరమ సారధి మరల్చె । స్యందనమును.

గీ. పౌలస్త్యుస్సమ్మోహ నాస్త్రమ । మోఘముగుట
మూర్ఛిలిన యట్లు త్రిగుణధా । ముఁడు నటించి
మాటి మాటికి శక్త్యస్త్ర । మహిమఁ జూపి
గొందుమీఱిన రావణు । గర్వమణఁచె.

గీ. తరుణ మిహిరయుంచుఁ గపుల సం । తాప మణఁచి
ఆయుధా ఘాతములకు గా । యములఁ గొన్న
కాయములకు నారోగ్యంబుఁ । గలుగఁ జేసి
వీర రాఘవుఁ డించుక । విశ్రమించె.

ఉ. అంత విభీషణుండినకు । లాధిపుఁ జూచి వచించె నిట్లు" దు
ర్దాంతమహాబలాఢ్యుఁడగు । రావణుతోడఁ బెనంగుచుంతయున్
వింతగనున్న దేమొ? రణ వీర । భయంకరుఁడైన వైరితో
నొంత వినోదమున్ జఱుపఁ । గోరిక బుట్టెనొ జానకీ వరా.

గీ. రావణుని యస్త్ర విద్య శ । స్త్ర ప్రయోగ
సరణిఁ బరికించు తలఁపునఁ । జంప కుండ
నాలసించుచు నుంటివ । బ్జాయతాక్ష
సేగి ఘటియిల్లు నాలసిం । చిన కొలంది.

ఉ. దుష్టుఁడు రావణుండకట । దుమ్ములు చిల్లులు వోవఁ గొట్టె నా
కష్ట మెఱుంగవై తనఘ । కాయముఁ జూడుము గాయమయ్యె; వా
డష్ట దిగీశులన్ గెలిచి । నట్టి బలాఢ్యుఁడు వానిఁ జంప నీ
కిష్టము లేక యున్నయది; । యింత విలంబ మొనర్ప వచ్చునే?

శా. శ్రీరామా రిపులోకభీకరరణ । క్రీడాభిరాముండవై
ప్రారంభించిన దాది దుర్భరమహా । బాణాగ్నిచే సత్రుసే
నారామంబు దహింపఁ జేసితివి దై । త్యాధీశు ఛేదించి యీ
పోరాటంబుముగింపఁ జేయుము కరం । బుల్ మోడ్చి ప్రార్థించెదన్

శా. ఎన్నాళ్ళిట్లు వినోదమున్ జఱపెదో । యీయుద్ధరంగంబునన్
గన్నారన్ గనుఁగొన్నచో నెఱుఁగనో । కష్టంబులన్ గుందియె
ట్లున్నారో మనవీరులెల్లరును లో । నూహింపుమా రాఘవా
అన్నారీమణి సీత యేమగునొ యి । ట్లాలస్యమున్ జేసినన్.

శా. రామా! జంకకు మాలసింపకుము హో । రాహోరిఁబోరాడిసు
త్రామాద్యష్ట దిగీశులెల్లరు మహో । త్సాహంబునన్ నీదు సం
గ్రామంబున్ గని సన్నుతింప గరుడుల్ । గంధర్వు లగ్గింపఁగా
భీమాస్త్రక్షతగాత్రుఁ జేయుము జగ । ద్విద్రావణున్ రావణున్

ఉ. ఆర్తికిఁ జిక్కియున్నదచ । లాత్మజ రావణుఁడెట్టి వీరుఁడో
పూర్తిగఁ జూతుఁగాకయని । బుద్ధిఁదలంచి పెనంగుచున్నచో
నోర్తురె లాతివారకట । యుద్ధము దుస్సహమయ్యె నెట్టులేన్
మార్తురఁగూల్చి గెల్పుగొను । మార్గముఁజూడుము సత్వరంబుగన్.

గీ. రామ! లోకసంక్షోభకా । రణము రణము
వ్రణము చందాన జనులకు । బాధఁ గూర్చు
క్షామము ఘటించు నక్కటా । క్షేమ మగునె
కీడు వాటిల్ల కున్నె? ము । గింపకున్న.

మ. అణుమాత్రంబును సంశయింపకుము బ్ర । హ్మాస్త్రంబు సంధించి రా
వణు శీఘ్రంబుగ సంహరింపుము జగ । త్ప్రఖ్యాతిఁ గైకొమ్ము; బ్రా
హ్మణు నేరీతి వధింపవచ్చునని యి । ట్లాలస్యమున్ జేసినన్
రణభూభాగమునంద యెల్లరకు । వార్ధక్యంబు ప్రాప్తించెడున్.

గీ. వినుము శ్రీరామ! బ్రహ్మాస్త్ర । మునను దొలుత
హృదయ పుటభేద నంబొన । రింప వలయుఁ
బిదప శీఘ్రంబ యొక్కొక్క । ప్రదరమునను
వాని శిరములఁదును మాడ । వలయు నీవు.

గీ. అపుడు లక్ష్మణుడప్పల్కు । లాలకించి
సంచలించిన వీరుల । సరణిఁ గాంచి
నయనముల మోడ్చి వినుచు మా । నంబుఁగొన్న
ఇనకుల వరేణ్యుఁబల్కించి । యిట్టులనియె.

గీ. చాలునాలస్య మక్కటా । కాలమెల్ల
సమర భూమిని వెచ్చింపఁ । జనునె మనకు
అంతకంతకు సంక్షోభ । మధిక మయ్యె
నెల్లరు సహింప నేర్తురే । యికను లేంద?

గీ. సత్యముఁ దలంపుమా విభీ । షణుని తోడ
రావణుని సంహరించి సా । మ్రాజ్యలక్ష్మి
నీకొసంగెద ననలేదె । నిర్మలాత్మ
సత్త్వహీనుని కైవడి । జంకెదేల.

చం. అనఘ!మహాత్మ! నీ వమృత । మాడెదువాడవె?సత్యవాక్యపా
లన మొనరింపఁగాదె పుర । లక్ష్మిఁ ద్యజించి వినిశ్చలుండవై
వనముల కేఁగుదెంచితివి । పల్కిన పల్కులఁ దప్పిపోదురే
ఇనకులసంభవుల్ ధృతి వ । హింపుమ రావణు సంహరింపుమా

కం. అనుపమ బలవంతులలో
అనిరుద్ధ మహాపరాక్ర । మాఢ్యుఁడ వగుటన్
మనమునఁ జింతించిన నీ
వొనరింపఁగ రాని కార్య । మున్నదె జగతిన్.

కం. అన్నా! నిను మించిన వా
డున్నాఁడా లోకమందు? । నొక త్రుటి లోనన్
ఇన్నా కాఁటినిఁ దునుమక
ఇన్నాళ్ళు పెనంగు చుంటి । వేటికిఁ జెపుమా.

మ. అనఘా! వాక్కులుపెక్కులేల? సమర । వ్యాపారమింకేల? నే
డినుఁ డస్తాంబుధి నస్తమించుటకు ము । న్నే జానకీ దేవిలో
నను మోదింపఁగ రావణాఖ్యదనుజ । వ్యాఘ్రంబు శీఘ్రంబుగా
ననిలో నెమ్మెయి సంహరించి నృపసిం । హ ఖ్యాతి స్థాపింపుమా.

కం. అనవిని తల పంకించుచు
నినకుల వరుఁడపుడ లేచి । హెచ్చిన కినుకన్
ధనువున్ గైకొని వంతనె
హనుమాతుండే గుదెంచె । నతి రభసమునన్.

గీ. అతి రయంబున వచ్చిన । యనిలసుతుని
సరణిఁ బరికించె రాముఁ డా । శ్చర్యమునను;
ఆత్మఁ బుట్టిన యుద్రేక । మణఁచుకొనుచు
ఇనకులునిఁ జూచి హనుమంతుఁ । డిట్టులనియె.

ఉ. చిచ్చఱకన్ను దాచి యొక । చేతఁ ద్రిశూలముఁ దాల్చి యాజికిన్
వచ్చెను కాల కంఠుఁడని । వానర వీరులు తల్లడిల్లఁగా
జెచ్చెఱ నేగుదెంచె రణ । సీమకు రావణుఁడుగ్ర మూర్తియై
ఎచ్చట మన్నవాఁడినకు । లేంద్రునిఁ గూల్చెదనంచుఁ బ్రేలుచున్.

ఉ. తెచ్చె త్రిశూలమున్ దురిగ । తిన్ గరవాలము భిండివాలమున్
ఎచ్చటికేగినన్ విడువ । నెమ్మెయి రాముని పేరురంబునన్
గ్రుచ్చి వధించెదన్ ప్రతిశయ । రుద్రుఁడె దిద్దిన జంకనంచు వే
వచ్చిన వాఁడు దైత్యకుల । వర్యుఁడవార్య మహాబలాఢ్యుఁడై.

ఉ. అందఱ సంహరింప విల । యాంతకుఁడై వివిధాయుధాన్విత
స్యందనుఁడై దశాస్యుఁడు భ । యంకరుఁ డిప్పుడు గ్రీష్మకాల మ
ధ్యందిన భానుబింబము వి । ధంబున భాసిలుచున్నవాఁడు; నీ
ముందఱ కాలిప్రుంబోఁడఁ । బోలదు విక్రముఁ జెప్పవచ్చితిన్.

ఉ. వందనమాచరించి యొక । వాక్యముఁ బల్కెద రామచంద్ర; మే
మందఱమున్ దెగించి దను । జాధిపుఁ దాకెద మోర్చియుండుమ
స్పందధృతిన్ వహించి రభ । సంబున వచ్చిన వైరి నిత్తఱిన్
దొందఱపాటు గైకొని యె । దుర్పగరాదని నాకుఁ దోఁచెడిన్.

తే. దుర్జయులు వీరవానరుల్ । తోడు పడఁగ
ఏకనెదిరించి వైరి యు । ద్రేకమణఁతు;
వంతవనుకను శాంతింపు । మంబుజాక్ష
తరుణముంగని యెదిరింపఁ । దగును నీకు.

గీ. అనిన ననిలాత్మజుని గని । యినకులుండు
ఇంచుక హసించి వినుమని । యిట్టులనియె;
"శాత్రవునిఁ జూచి యుత్తమ । క్షత్రియుండు
తలఁకి యోర్చునె యనుకూల । తరుణమునకు.

ఉ. వానర ముఖ్య నేఁ బిఱికి । పందనె యానని సమ్మతింపఁ బం
చాననమెన్నఁడేన్ మదగ । జంబును గాంచివధింపకోర్చునే?
ఏను రిపు ప్రతాపము స । హింతునె, భానుడు నేఁడు పశ్చిమాం
భోనిధిలోనఁ గ్రుంకకయ । మున్న వధించెదఁ గాక రావణున్.

ఆ. వె. రాఘవుల జయింప । రావణుఁడే తెంచెఁ
గోపమున మహాగ్ని । రూపమునను;
ఉరము శిరము నొక్క । శరముతో ఖండింతుఁ
బలుకు లేలఁ బెక్కు । ములుకు లేల?.

శా. వీఁడే రాముఁడు? సంహరింతునని దై । త్యేశుండుజృంభించి పో
రాడన్ వచ్చిన యప్పుడేను వెనుదీ । యన్ కాలనేమైన నా
నేఁడో రేపో యెదుర్పకుండ నగునే । నేఁడే రిపుంజంపి నా
వాడిన్ జూపెద రాచపాడి విడువన్ । భావ్యంబు గాదెన్నఁడున్.

ఆ. వె. "రావణుని వధించి । రాజ్యంబు నీకిత్తు"
నని విభీషణునకు । నభయ మొసఁగి
చాలకాల మయ్యె । శాత్రవు నీనాడు
చంపుఁగొండె లేక । చచ్చుఁగొండె.

ఆ. వె. వీర వరులు విసిఁగి । వేసారి రీసారి
దనుజుఁ దునుమకుండ । ధనువు విడువ;
శౌర్యమునఁ దెగించి । సంగరంబు ముగించి
విజయలక్ష్మిఁ గొందు । వినుమ హనుమ."

చం. అని తన నిర్ణయంబు సమ । యంబు విశిష్టుల చిత్తవృత్తితో
ఇనకులభూషణుండు వచి । యించిన యంత నమస్కరించి య
య్యనిలసుతుండు పల్కెఁ "దిగ్గు । ణాత్మక దేవ మహానుభావ నీ
వనుకొనినట్టి కార్యమెపు । డైన ఫలింపకయున్నె యెట్టిదేన్.

గీ. హనుమ సమ్మతింపఁగ వీరు । లనుగమింప
రథమధిష్ఠించె నిష్ఠతో । రఘువరుండు;
తేరు సమరంబునకు బయల్ । దేరు నసఁగ
ఇనకులుఁడు విభీషణుఁ జూచి । యిట్టులనియె.

ఉ. అన్న విభీషణా! యభయ । హస్త మొసంగితి నీకు, నేఁడు నీ
యన్నను సంహరించి యలి । కాక్షుని సాక్షిగ నిన్ను రాజ్య సం
పన్నునిఁ జేతు, దైత్యకుల । వర్యుఁడు దానవమాయలెన్ని యేన్
బన్నినఁ బన్నుఁ గాక, యన । పాయగతిన్ వధియింతు వేల్మిడిన్.

గీ. అని గుణధ్వని యొనరించి । యనికిఁ జనిన
అనిల పుత్త్రుండు శీఘ్రంబ । యనుసరించె;
లస్త్రశస్త్ర హస్తుఁడై । లక్ష్మణుండు
సమరరంగంబు నన్ నిల్చె । సమరు లలర.

ఉ. శ్రీరఘు రామచంద్రుఁడత । సీసుమగాత్రుఁడు కాలభైరవా
కారము మీఱి యాహవ ము । ఖంబున నిల్వఁగఁ గాలమేఘ గం
భీరరవానుకూల గతి । వేల్పుల సంగరరంగ దుందుభుల్
బోరున దిక్తటంబులను । మ్రోగి జగంబులు సంచ లింపఁగన్.

ఉ. ధారుణి డిగ్గిరందిరిగెఁ । దారలుదుల్లె దిశల్ చలించెఁ గూ
పారము లేకమై జగతి । పైఁబడి నట్టుల ఘూర్ణిలెన్ మహా
భైరవ రావముల్ దనుజ । వల్లభు నుల్లము తల్లడిల్ల టం
కారమొనర్చి రాముఁడు ము । ఖాముఖి విల్చియెదిర్చె నంతనే.

చం. తనకు విపత్తుచేకుఱు వి । ధంబునఁ దోఁచిన దుర్నిమిత్తముల్
గనుఁగొని దుర్నిమిత్తములఁ । గాంచి భయంపడ నేటికంచు వే
దనుజులనెల్ల వానరులఁ । దార్కొనఁగన్ బురికొల్పి తీవిమై
ఇనకులవర్యుఁగాంచి, దను । జేశ్వరుఁడాగ్రహ విగ్రహోగ్రుఁడై

ఉ. కాలము చెల్లె నీకసుర । కాంతువధించెద వేమి? మత్తశుం
డాలముఁ జంపనోపునె బి । డాలము? నిన్నువధింపకుండ నే
జాలముసైపఁ జాల నిఁకఁ । జచ్చితి వంచు నరాతి సంచయా
భీలము శూలమున్ విసరె । బింకమునన్ గడు హుంకరించుచున్.

చం. పకపక నవ్వి భానుకుల । వర్యుఁడు శూలముఁజూచి యొక్కయం
బకమునఁ ద్రుంచినన్ దనుజ । వర్యుఁడు భీకర భిండివాలమున్
వికలిత చిత్తుఁడై విడిచె । వెంటనె రాముఁడు త్రుంచె; నీ గతిన్
శకలములయ్యెఁ బో సకల । శస్త్రములున్ తృటిలోఁ దృణంబులై.

గీ. అఖిల వీరులఁ దునిమి పే । ర్ఖ్యాతిఁ గొన్న
శస్త్రములు నేఁడు నిష్ప్రయో । జనములయ్యెఁ
దైవబలము దుర్బలమైన । తరుణమునను
అక్కఱకురావు ప్రభువుల । కాయుధములు.

చ. తలఁకి యమోఘశస్త్రసము । దాయము వ్యర్థము గాగ ఖిన్నుఁడై
వెల వెలఁబోయి, వైరి శర । విద్యమహామహిమాన్వితంబుగా
దలఁచి, మహాస్త్రముల్ విడిచి । దాశరథిన్ వధియింతునంచుని
శ్చలమతి నిశ్చయించి వడి । స్యందనమున్ నడపించి యుగ్రుఁడై.

ఉ." అక్షయ బాహువీర్యమహి । మాన్వితుఁ డమ్మహాశస్త్రవిద్యక
ధ్యక్షుఁడు వీఁడసాధ్యుఁడని । కాక్షుని నైన జయించు నంచు వే
రాక్షస వీరులన్ సమర । రంగమునన్ బురికొల్పి యార్చుచున్
రాక్షసవైరిపై విడిచె । రాక్షస నాథుఁడు రాక్షసాస్త్రమున్.

గీ. ఉగ్రతర రాక్షసాస్త్ర ప్ర । యోగమునను
నిర్జరుల నైన నిర్జించె । నిర్జరారి;
రాక్షసాంతకుఁ డీ వీర । రాఘవుండు
జయముఁ బడయు నె రాక్షసా । స్త్రంబువలన.

గీ. రాక్షసాస్త్రంబ మోఘంబు । రాఘవునకు
మంటలు జనించె నాపాద । మస్తకమున
నిదియ తఱియంచు రావణుం । డేపుఁ జూపి
పెక్కు శరముల విడిచె వి । ల్లెక్కు వెట్టి.

గీ. రామ చంద్రుండు రాక్షసా । స్త్రంబువలన
నించుక చలించి బాధ స । హించి నిల్చి
యొక్కమొగ్గి వచ్చి పైఁ బడు । చున్న వాలుఁ
దూపులకుఁ జిక్కి యెంతయుఁ । దొట్రువడియె.

"గీ. కుంభకర్ణునిఁ గూల్చి సం । రంభమునను
హరి విరోధిని జంపించి । యతిశయించి
రావణు వధింప వచ్చితే । రాజపుత్త్రి
రావణుఁ డెవండు? లోకవి । ద్రావణుండు.

గీ. పిఱికితనమున వెన్నిచ్చి । వెడలకుండ
నిల్చి పోరాడుమా యొక్క । నిమిషమునను
నీ పొగరణంగు నేటితో । నృప తనూజ"
అనిన విని వైరి కిట్లనె । నిసకులుండు.

ఉ. మంటలు నిన్ను గ్రమ్మకొనః । మాడ్చెదఁ గారులఁగొన్ని పేలినన్
తుంటరివాడు గాక వనుఁ । దాటిలఁ జేసిన యంత్క్షమాత్రినే
ఒంటరి వాడవేమి? నిశి । తోగ్రశరంబుల కోర్చి యాజిలో
దంట విధంబునన్ నిలుమ । దానవ నాయక! వ్యర్థ సాయకా

ఉ. బంటు విధంబునన్ జెలఁగి । ప్రజ్ఞలఁ బల్కకుమా వనంబులో
నొంటరి పాటునన్ మెలఁగు । నొక్కసతీమణి దొంగిలించు వాఁ
డొంటరియౌనొ పందయగు । నో ఖలుషాత్మక నేను పీనుఁగుఁ
బొంటల లోన నీ తనువు । మెక్కకయుండునె కాకగృధ్రముల్.

మ. మునులన్ సాధుజనంబులన్ విబుధులన్ । పూబోణులన్ లోకపా
వనమార్గంబున సంచరించు ఘనులన్ । బాధించి సాధించి చే
సిన పాపంబులకున్ రణంబునను నిన్ । శిక్షింపఁగా వచ్చితిన్
వినుమా ధర్మ విరుద్ధ జీవన జగ । ద్విద్రావణా రావణా.

కం. చూపోపమి నన్యుల నే
లా పీడించితివి ధర్మ । మరయక యకటా
నీ పాండిత్యముఁ గాల్పనె
పాపాత్మక క్రూరచిత్త । భ్రాతృద్రోహీ.

కం. క్రూరుండవు ధీరుండవె
దూరీకృత ధర్మమార్గ । దోషాచర, హం
వీరుండవె చోరుండవు
జారుండవు నేడు నిన్నుఁ । జంపక విడువన్.

కం. నిను మించిన బలవంతుని
వనచరవరు వాలిఁ దొల్త । వధియించితిఁ జో
విని మతిమంతుఁడ వయ్యెద
వని యూర్చితి నింత దనుక । యసురకులేంద్రా.

కం. శూలముఁ దెచ్చిన వడిఁగర
వాలముఁ గైకొన్న ఖండి । వాలములున్నన్
కాలము వచ్చెను నీకీ
యాలమునన్ చావు తప్ప । దమర విరోధీ.

మ. నరకద్వారకవాటముల్ దెఱచి యు । న్నాఁడల్లదే కాలుఁడో
నరమాంసాశన, నీమహాస్త్రములు నా । నా శస్త్రముల్ వ్యర్థముల్
దరపిల్లన్ దగదిక ద్వేషమున నన్ । దూషించినన్ జెల్లునా
దురహంకార మణంచికొమ్ము తులువా । దోషాచరాగ్రేసరా

ఉ. నీతియు జాతిలేని యతి । నీచతముండవు, నిన్నుఁ జంపినన్
నీ తనుమాంసమున్ మెసఁగ । నీచమృగంబులకేని యక్కటా
రోత జనింపకున్నె? నినుఁ । ద్రుంపక తప్పదు నీ శరీరమున్
భూతములున్ పిశాచములు । ముట్టిన ముట్టక యున్న రావణా.

ఉ. ఏడ్చినవార లెవ్వ రసు । రేంద్రుఁడు చచ్చిన వాని భూమిలోఁ
బూడ్చిన వార లెవ్వరని । బుద్ధిఁ దలంపక యెట్టులేని నిన్
మాడ్చిన సాధుకోటికిఁ బ్ర । మాదము బుట్టక యుండు; నాకుఁ గే
ల్మోడ్చిన వారలెల్లరుఁ బ్ర । మోదముఁ బొందెద రింత యేటికిన్

ఉ. నిన్ను వధించి లోభి నయి । నీదు ధరిత్రి హరింతు నంచు లో
నెన్నకుమా, విభీషణుఁడ । హీ[illegible]ణాఢ్యుఁడు దైత్యులందున
భ్యున్నతిఁ బొందఁగాఁ దగిన । యుత్తముఁ డాతఁడు, దైత్యరాజ్యసం
పన్నుఁడు కాఁగలండనుచుఁ । బల్కితిఁ బల్కిన యట్లొనర్పెదన్.

మ. ఇనుఁ డస్తాంబుధి నస్తమించుటకు ము । న్నే నేడు యుద్ధంబునన్
నిను నిర్జించి భవత్సహోదరునకున్ । నీరాజ్య మర్పించెదన్
దనుజాధీశ్వర! యీశ్వరున్ దలఁచెదో । ధ్యానించెదో పద్మజున్
అనుమానింపక సంస్మరించుకొనుమా । వ్యామోహ మింకేటికిన్

గీ. అసమహాగ్రహుఁడై శ్రీరాముఁ । డాశుగంబ
నిర్జరవిరోధి నెదిరించి । నిలువరించి
పెక్కు తూపుల నేసిన । లెక్కఁ గొనక
రాముని తృణీకరించె నా । రావణుండు.

గీ. రామచంద్రుండు కోపించి । రాక్షసవిభు
శిరము ద్రుంచిన వేఱొక । శిరము మొలిచె
భుజముఁ దునిమిన కొండొక । భుజము పొలిచె
రావణు వధించు టెట్టు లా । రాఘవుండు.

గీ. చెలఁగి తూపుల నేసి త్రుం । చిన కొలంది
భుజములు శిరంబులున్ మొల్చి । పొల్చె నపుడ;
విషయసౌఖ్యాను రక్తి సే । వించు కొలఁది
వాంఛ లభివృద్ధిఁ బొందిన । వరుసఁ దోఁప.

ఉ. భీతిలకుండఁ జూచి రఘు । వీరుఁడు రావణు నుత్తమాంగమున్
శాతశరంబునన్ దునిమి । చయ్యన నొక్క మొగిన్ మహాశుగ
వ్రాతము నేసి తక్కిన శి । రంబులఁ ద్రుంపఁగ నద్భుతంబుగా
నాతల లట్టివ్రేయచట । నప్పుడ మొల్చె నమోఘవైఖరిన్

గీ. ఈ విచిత్రంబుఁ బరికించి । మనుకులుండు
ఉల్లమునఁ దల్లడిల్లుచుఁ । దెల్లఁ బోయె
అట్టహాసంబుఁ గావించి । యతిశయించి
బింకమున దైత్యనాథుండు । హుంకరించె.

"ఉ. వాలినిఁ జంపినాడ నొక । బాణమునన్ ఖరదూషణాదులన్
కూలిచినాడ నొక్కరుఁడ । క్రూరులఁ బెక్కర నొక్కతూపునన్
వాలి వధించినాడ నని । వార్యబలాఢ్యుఁడు రాముఁడంచు నన్
వేలుపు లెల్లరున్ బొగడ । వీని వధింప నుపాయ మున్నదే?

ఉ. చెట్ట ఘటిల్లు నేమొ యని । చింతిలకుండఁ బ్రతిజ్ఞఁ గొంటి నే
నిట్టి యసాధ్య కార్యమిపు । డెట్లొనరించెద నేమిసేయుదున్?
ఎట్టి తపంబుజేసి జని । యించెనొ వీఁడు విచిత్ర వీరుఁ డీ
దిట్టరిఁబోలఁ జాలు రణ । ధీరులు లేరు ధరాతలంబునన్.

ఉ. కోటి శరంబులన్ విడిచి । కోటి శిరంబులఁ ద్రుంచినాడ ని
ష్ఫోటనమిన్న కెన్ని శిర । ముల్ గలవో! యిల వీర కోటిలో
మేటి విధంబునన్ వెలఁగి । మీఁదు దలంపక యే ప్రగల్భ వా
గ్ధాటిఁ బ్రతిజ్ఞలన్ బలికి । గ్రక్కున వచ్చితి సంహరింపఁగన్

ఉ. వేళ యతిక్రమించె నర । విందసఖుండును పశ్చిమాబ్ధికిన్
జాల మొనర్పకుండఁ జనుఁ । జయ్యన వీని వధింపకున్నచో
మేలొన గూడ దాజి విర । మించియొకింత యుపాయమారయన్
కాలము చాల దెక్కరణిఁ । గైకొని నట్టి ప్రతిజ్ఞ నిల్పుదున్

కం. తలపోయినఁ దలమొలచుట
తలపోయఁగ జిత్ర మిట్టి । తతి నేఁ జేయం
గల కార్యమేమి? దనుజుని
బలమంతయు నణఁగకున్న । బ్రహ్మాస్త్రమునన్.

గీ. దనుజనాథుండు బ్రహ్మాస్త్ర । మునను గాని
చావఁ డా యస్త్ర ధారణ । సాయకమునకిఁ
తిరుగ యత్నించి చూచెద । దిరుగులేని
మార్గణమునఁ ద్రుంచెద ముఖ్య । మస్తకంబు.

ఉ. అంగద కేమి యున్నదని । యాత్మఁదలంచుచు వజ్రి భూమిభృ
చ్ఛృంగముఁ ద్రుంచినట్లు రఘు । శేఖరుఁ డుగ్రశరంబునన్ పృథా
నాఁగము ద్రుంపఁగని దిరుగ । నట్టి శిరంబు జనించె నాత్మ ను
ప్పొంగుచు నవ్వుచున్ దనుజ । ముఖ్యుఁడు హుమ్మని హుంకరించుచున్

గీ. తనువధింపఁగఁ జాలఁడీ । మనుజుఁడనుచు
దాశరథి తాళుమా యనుచు । దారుణముగ
బాణవర్షంబుఁ గురిపించెఁ । భానుకులుఁడు
జలదసంఛన్న భానుని । సరణిఁ దోఁచె.

గీ. ఇన కుల వరుండు బ్రహ్మాస్త్ర । మెఱుఁగఁడనుచు
దనుజ నాథుండు దర్పించి । యనుపమాన
మహిమఁగల రామచంద్రుని । మ్మానవేంద్రు
నొక్క మొగిఁ బెక్కు తూపుల । ధిక్కరించె.

గీ. ఒక్క తూపునఁ బెక్కుర । నుక్కణఁచి
ధరణి దైత్యాంత కఖ్యాతిఁ । దనరినాఁడ
నితఁడనఁగనెంత బ్రహ్మాస్త్ర । మేటి కనుచు
నింతదనుకును పెనఁగెన । య్యినకులుండు.

ఉ. రావణు బాణసంచయము । రామునిఁ గప్పిన యంతనే కపుల్
భావములన్ గలంగి రఘు । వర్యునిఁ బ్రోవఁగ నేగుచుండ బా
ణావళిఁ ద్రుంచి రాముఁడు ర । యంబున నీవల కేగుదెంచి మే
ఘావరణంబుఁ దప్పుకొని । నట్టి యహస్కరు పోల్కి భాసిలెన్.

ఉ. రాచతికంబుఁ జూపుచు వి । రాజిలు రాముని సుప్రతాపమున్
జూచి సహింపఁ జాలక య । సూయత దృక్కులయందుఁ గ్రుక్కుచున్
లోఁచి వధించెదన్ రఘుకు । లప్రవరా నిలు మంచు నుగ్రుఁడై
ఏచి పరాక్రమించె దను । జేశ్వరుఁడున్ వివిధాస్త్రఘాటితో.

గీ. దనుజ విభుఁడు శస్త్రముల న । స్త్రముల వరుసఁ
గోపమునఁ బ్రయోగించి ప్ర । తాపమెసఁగ
ధైర్య గాంభీర్య సాహస । శౌర్యములను
సరభసంబునఁ జూపె నా । శ్చర్య మొదవ.

ఉ. రాముఁడు రావణుండును ప । రస్పర నిర్మథనాభిలాష ను
ద్దామబలప్రతాపమునఁ । దార్కొని యస్త్రము లేయుచుండ సం
గ్రామము భాసిలెన్ ప్రళయ । కాలము కైవడి; భీతిఁ గోడ సు
త్రాముఁడు చూచుచుండ రఘు । రాముని యుద్ధము సంశయాత్ముఁడై

ఉ. అప్రతిమాన శౌర్యనిధు । లైరఘురాముఁడు రావణుండుఁ జా
పప్రవిముక్త సాయక వి । తానము విప్లవ మేయుచుండ బా
ణప్రతిబాణ ఘర్షణము । నన్ జనితానల కీల లెల్లెడన్
క్షిప్రగతిన్ జ్వలించెఁ బరి । కింపఁగ శక్యమె యెట్టివానికేన్

ఉ. దెబ్బకు నిబ్బరంబుడిగి । దిక్కులు ఘూర్ణిల బొబ్బరించు పెన్
బొబ్బ మెకంబు చందమున । భూమి నణంకఁగ హుంకరించె నా
గర్వమగండు రావణుఁడు । క శములన్ దునుమాడుచున్ జగం
బబ్బురమొందునట్లినకు । లాధ్యుఁడు యుద్ధమొనర్చుచుండగన్

ఉ. పర్వత శృంగతుల్య సుర । వైరిశిరంబులు దైత్యరక్త సి
క్తోర్వి గుభాల్ గుభాలుమని । యుగ్రగతిన్ పడిరాలుచుండ నా
క్పూర్వముగాఁ జూచి "దశ । కంఠుఁడు చావక నిల్చె నేని దో
గ్గర్వమణంగకున్నదని । గాసిలుచుండిరి సుపర్వులెల్లరున్.

ఉ. ఉన్మూలికఁబుతోడ దను । జోత్తముఁ డత్తఱి దత్త జిల్ల భ
ల్లమ్ముల నేయుచున్ భుజము । లన్ వరుసన్ నిశితార్ధచంద్రబా
ణమ్ములచే శిరంబులఁ ద్రు । ణమ్ములకైవడిఁ ద్రుంపఁగన్ వినో
దమ్ముగఁ జూచి వాసరులు । దాశరథిన్ ప్రణుతించిరెంతయున్

ఉ. భల్లము లేమిమన రఘు । వల్లభునింగని మర్త్యమాంస భు
గ్వల్లభుఁడా గ్రహించి, యని । వార్యజవంబున విల్లువంచి జ్యా
వల్లి ధ్వనింపఁగన్ నిశిత । బాణసమూహము లెన్నియేసినో
జల్లెడఁబోలె నయ్యెమర । సారథి దేహము మానినీమణీ.

ఉ. పంటవలంతికిన్ వ్రణము । నాటిఖిలుండు దశాననుండు నె
న్నంటి వధించు నెంతటి బ । లాఢ్యునినేన్ వెఱదీయకుండ! న
య్యెంటరిఁ జంపఁబుట్టిన ర । ఘూద్వహుఁడక్కట గాసిలంగఁ బెన్
మంటలు బుట్టె దేహమున । మార్గణకోటి సముద్భవాగ్నికిన్.

కం. సీతా పతి హేలాగతి
శాతాశుగ కోటి నసుర । సారథిఁ గూల్చెన్
భీతిల్లె దైత్యనాయకుఁ
డే తీరునఁ బోరవచ్చు । నిత్తఱి ననుచున్.

గీ. అంత మఱి యొక్క రక్కసి । యరుగుదెంచి
రావణుఁడు మెచ్చుకొనఁగ సా । రథ్యమూనె;
రామచంద్రుండు రావణు । రథ్యములను
జంప యత్నించె నిప్ప్రియో । జనము యయ్యొ.

ఉ. సారథి ధీ విశారధుఁడు । స్యందనమున్ నడపించుచుండఁగన్
వారువముల్ రఘూద్వహుని । బాణములన్ వడిఁదప్పుకొంచును
ర్వారగతిన్ చరింప నసు । రప్రభు వెంతయు నుల్లసిల్లి దో
స్సారముఁజూప నయ్యెమర । సారథి రాముని తోడ నిట్లనెన్.

గీ. తాడి తాంగుడనైతిఁ బ్రి । త్వేదనముల
నెట్టు లోర్వంగ వచ్చు నీ । వెంత కాల
మిట్లు పోరాడఁ దలఁచి తో । మొఱుఁగరాదు;
దనుజ నాథుని శీఘ్రంబ । దునుమ వలయు.

ఉ. బాణములెన్ని యేన్ విడిచెఁ । బాతము కోనను ఁ గూల్పఁ, మత్తను
త్రాణముఁ జించె మేనుబహు । రంధ్రసమన్వితమయ్యెఁ; బొందెలో
ప్రాణము లెట్టు లున్నవని । యూశ్మఁగమంగను సంశయింతుఁ గా
సాణమువంటి రావణుఁడు । చావఁడు నీ శరకోటి కక్కటా.

ఉ. ముచ్చటఁ దీర్చికొమ్ము సుర । పుంగవుతో రణరంగ కేళిలో
నొచ్చె శరీరమంతయుఁ గ । నుంగొనుమా బహురంధ్రజాలకం
బిచ్చకు వచ్చినట్లు వచి । యించిన వాఁడును గాను; రాఘవా
అచ్చెరుపాటు నొందిరి వి । యచ్చరు లెల్లరు నా యవస్థకున్.

ఉ. దానవులన్ వధించి వర । ధన్వియుసంగరహించినట్టి భూ
జాని శిరో విభూషణుని । సారథికీ దురవస్థ రాజు పెం
డ్లానికి ముష్టివాత యను । లాగున నున్నది; దివ్యబాణ సం
ధాన విధానమున్ మఱచి । నావవె దాశరథీ వచింపుమా.

మ. దనుజేశుండు వరప్రసాద మహిమన్ । దర్పించి యున్నాఁడు; వీ
నిని సాధారణ దైత్యవీరుల వలెన్ । నిర్జింపఁగా శక్యమే?
జననిన్ జానకిఁ జూడఁగోరినఁ బ్రతి । జ్ఞన్ నిల్పభావించినన్
అనఘా! రాఘవరామచంద్రవడి బ్ర । హ్మాస్త్రంబుసంధింపుమా

మ. ఇనుఁడస్త్రాదికి నేగుచుండెఁ గనుమా; । యీరీతి నెన్నాళ్ళుఁ బో
రిన సాధారణ సాయకంబులను ని । ర్జింపంగ శక్యంబు గా
దని నిర్ధారణఁ జేసికొమ్మనఘ; బ్ర । హ్మాస్త్రంబువంగాని యి
ద్దనుజాధీశుఁడు చావఁడింతయును త । థ్యంబంచు నూహింపుమా

ఉ. వధ్యుఁడు వీఁడసాధ్యుఁడు ధ్రు । వంబుగ రుద్రునకేని; నాదు సా
రథ్యము వమ్ము నర్పుగ శ । రంబుల నాపయి నేసె, నిర్జరా
రాధ్యుఁడ వైన నీవ యసు । రప్రభువున్ వధియింపఁ గావలెన్
తథ్యము మొఱ్ఱుంగఁ జేసితిని । దాశరథీ! సురథీ! సుధీ నిధీ.

చం. ఎఱుఁగనివాడవే రఘుకు । లేశ్వర! నీమహిమంబ మోహము
చెఱిఁగియె నిశ్చయంబుగ సు । రేంద్రుఁడు తోడ్పడఁ గోరి పంపె న
న్నరదముతోడ; దైత్యవిభుఁ । డా కినుకన్ ననుఁజావఁగొట్టె; నే
డైల నసురన్ వధింప వెను । దీసినఁ దాళఁగఁజాల నింతయున్

చం. అనవిని రాఘవుండు దర । హాసము మోమున నంకురింప ని
ట్లని యెను, "రావణుండను భ । యంబున స్థైర్యము దక్కి నీవు నె
మ్మనమున సంచలించుటఁ బ్రి । మాద మొకించుక సంభవించె; స్వాం
దనమును దోలుమా క్రమముఁ । దప్పక నిశ్చల చిత్తవృత్తితో.

ఉ. ముప్పది ఘటిల్లునంచుఁ దల । పోసెదవేమి మహాహవంబులన్
గొప్పయసంబుఁ గొన్న రణ । కోవిద! తప్పుల దిద్ది నీకు నేఁ
జెప్పెడి పాటివాఁడనె? వి । శేష బలాఢ్యుని దానవేంద్రు నే
నిప్పుడ సంహరింతు నొక । యించుక యోర్చినఁ జాలు మాతలీ.

ఉ. గండు మగండు రావణుఁడు । కాలువిక్రైవడి నున్నవాఁడు బ్ర
హ్మాండము మ్రింగు నేమొయను । నంతటి కోపభరంబు తోడ ను
గ్రుండయి యేగుదెంచె నది । గో; రథమున్ నడపింపు మక్కటా
నిండు మగంటిమిన్ విడిచి । నెమ్మది జంకెదవేమి యిత్తఱిన్.

ఉ. పావక తప్పదింక నప । సవ్య గతిన్ చనుదెంచెఁ బో యహం
భావ వశంబునన్ దనుజ । వర్యుఁడు; నిశ్చల చిత్తవృత్తితో
నీవు శతాంగమున్ నడుపు । మించుక నేరుపుఁ జూపి, లోక వి
ద్రావణుఁడైన రావణునిఁ । దప్పక యిప్పుడ సంహరించెదన్.

ఉ. పంతముఁ బూనినాఁడఁ గద । వైరివధింపక తప్ప దిత్తఱిన్
స్వాంతమునన్ చలింపకుము । పగ్గములన్ సడలంగ నీకు మా
వంతయు హానియుండదని । యాత్మఁగడుంగడు విశ్వసించి వి
భ్రాంతిఁ బరిత్యజించి వెస । రథ్యములన్ నడపింపు మేపుమై.

కం. పది తూపు లొక్క సారిగ
పదితలలన్ దాకి నపుడె । బ్రహ్మాస్త్రంబున్
హృదిఁ దాకు నట్లు విడిచెద
పది తల లిలరాలు నసుర । వసుధన్ గూలున్.

ఉ. మానవమాతృఁడన్ వినుము । మాతలిలోపములుండ వచ్చుఁ బం
చానన విక్రముండగు ద । శాననుఁ డల్పుఁడె యుద్ధరంగ పం
చాననుఁ డండ్రు; దేవవిభు । సారథి వయ్యెనెఱుంగ కుంటివే
పూనికతో శతాంగమును । మున్ నడపింపుము నిర్భయంబుగన్.

గీ. అనుభవజ్ఞాన శూన్యుండ । నాహవముల
నాఱితేఱిన దిట్టరి । యసుర వరుఁడు;
తలఁప వ్యత్యాస ముండక । తప్పదనుము;
అంతమాత్రాన వెనుదీయ । నగునె మనకు.

ఉ. సవ్యగతిన్ దొలంగి యప । సవ్యగతిన్ చనుదెంచు చున్న వాఁ
డవ్యయ దోర్బ లాఢ్యుఁడ సు । రాధిపుఁ డెంతయు గర్వితాత్ముఁడై
దివ్యరథంబు సక్రమ గ । తిన్ నడపింపుము రావణుండు హం
తవ్యుఁడు గాక యేమగు? న । దన్ దలపోయుమ ధీ పయోనిధీ.

ఉ. వేధయు వచ్చి నన్నపుడు । వేఁడ్కొనినన్ విడనాడఁ జూచె; గో
సాధుజనంబుఁ గూలిచి మె । సంగిన ద్వేషికి ఘోరపాపి న
బ్బాధ ఘటించి చంపుట నె । భావ్యముగాఁ దలపోసి మర్త్యభు
జ్నాధునితోఁ బెనంగితిని । కంఠములన్ దునుమాడు వేడుకన్.

ఆ. వె. అడలి పగ్గములను । నడల నీయకు మయ్య
బెదరఁ బోకు దృష్టి । చెదర నీకు;
చూచుచుండు మింక । సుస్థిరాత్ముండవై
అసుర విభుని తోడి । యాహవంబు.

శా. శీర్షంబుల్ పదినేల రాలు ననుచున్ । శ్రీరామచంద్రుండు జ్యా
కర్షానాదము మాఱు మ్రోగఁ గదిశల్ । కంపింప కాండంబులన్
వర్షించెన్; రఘురామచంద్రుని శర । వ్రాతంబు ఖండించుచున్
ధర్షించెన్ దశకంధరుం డఖిల దై । త్యశ్రేణి హర్షింపఁగన్.

ఉ. దెబ్బకు దెబ్బఁ గొట్టి వెను । దీయక రాముని యుబ్బణంచెదన్
నిబ్బర మున్న మేటి రజ । నీచర శేఖరుఁ డెట్టి వీరుఁ డో
అబ్బుర మందఁ గాకజగ । మంతయు నంచు నహంకృతిన్ మదిన్
ప్రబ్బిన కిన్కతోఁ జెలఁగి । రమ్మనిహుమ్మని హుంకరించుచున్

గీ. భుజము దునిమిన వేఱొండు । భుజము బుట్టు
శిరముఁ ద్రుంచిన మఱి యొండు । శిరము మొలుచు
నిర్భయంబుగ నెదిరించి । నిలువరించి
రాముని జయింతు ననిమొనా । రావణుండు.

గీ. ఆకసంబున కుపమాన । మాకసంబ
సాగరంబునకున్ సాటి । సాగరంబ
రామ రావణ భీమ సం । గ్రామమునకు
సాటి యెయ్యది వర్ణింప । శక్యమగునె.

ఉ. ధీరులు మృత్యువన్న వెను । దీయని వీరులు వీరలిర్వురున్
వైరుల సంహరింప నని । వార్యులు వీరికి వీరె సాటి యీ
ఘోర రణంబు మున్నుగను । గొంటిమె వింటిమె చూడుడంచు లో
వైరములన్ త్యజించి యిరు । వాగులవారును నిల్చిరత్తఱిన్

గీ. దైత్యనాథుని నొప్పించి । ధ్వజముఁ ద్రుంచి
రథ్యములఁ దున్మి చెలఁగి సా । రథి వధించి
స్యందనముఁ గూల్చె దశరథ । నందనుండు;
కడల వ్యాపించె దానవా । క్రందనములు.

శా. రోషావేశ విభీషణాస్యుఁడగుచున్ । క్రోధాకృతిన్ రుద్రుఁడై
ఈషాదండముఁ బూనిదైత్యవిభుఁడున్ । జృంభించె ద్వేషించి సం
తోషించెన్ దనుజోత్కరం బసురరా । డ్దోర్దర్పముం జూచి యు
ద్ఘోషించెన్ కపిసంచయంబు సురులా । క్రోశించి రొక్కుమ్మడిన్.

గీ. ఇనకులుఁడు సుస్థిరాత్ముఁడై । యెల్లకపులు
ప్రస్తుతింపఁగ లస్తక । న్యస్తహస్తుఁ
డై ప్రయోగించె బాణంబు । లక్ష్యభేదముగ
నసుర నాయకు నుదేశ్రిక । మణఁగునట్లు.

గీ. పరిఘ తోమర ముద్గర । ప్రాసఖడ్గ
పట్టిస కుఠార సాధన । వ్రాతమునను
అసుర నాయకుఁ డలిగి పో । రాడుచుండ
రథముతో వచ్చె దనుజ సా । రథియొకండు.

గీ. స్యందనం బెక్కి నూతనో । త్సాహమునను
దశరథసుతులఁ జేఁ బూని । దశముఖుండు
ప్రళయ మార్తాండ బింబము । పగిదిఁ గ్రాలి
తన ప్రతాపంబుఁ జూపె న । త్తరుణమునను.

శా. సంధిన్ గోరక సాధుమార్గమున దు । శ్చారిత్రుఁడై క్రూరుఁడై
రంధిన్ బెట్టిన రావణున్ దునిమి ధ । ర్మంబున్ ప్రతిష్ఠింపఁగా
సంధించెన్ రఘురామచంద్రుఁడు జగత్సంత్రాణమున్ బాణమున్
కంధిప్రావృత మేదినీ వలయ భ । క్తవ్రాత కళ్యాణమున్.

గీ. అట్లు సంధించి నట్టి సా । యకముఁ జూచి
అతిభయంకర బ్రహ్మాస్త్ర । మాత్మఁదలఁచి
రౌద్రరసమును వర్షించి । రాఘవుండు
రావణున్ జూచెఁ భీతిల్లె । రావణుండు.

ఉ. ద్వాదశభాస్కరుల్ నయన । పద్మయుగంబున భాసిలంగ నే
కాదశరుద్రు లాస్యమునఁ । గ్రాలఁ "లయాంతకు రీతినుండె నా
రా దశవేషిగాక రఘు । రాముఁడు మర్త్యుఁడె యంచు భీతితో
నా దశకంధరుండిన కు । లాత్మజుఁ జూచెఁ బ్రకంపితాత్ముఁడై

మ. హనుమజ్జాంబవదాది వానరులు బ్ర । హ్మానందమున్ జొందఁగా
ఘనుఁడస్త్రాద్రికి నెగుచున్న సమయం । బీక్షించి లోకావనుం
డన ఘంటా రఘురాముఁ డుగ్రగతి బ్ర । హ్మాస్త్రంబు సంధించి ని
ల్చిన క్రోవింగని తల్లడిల్లె దనుజ । శ్రేష్ఠుండు నిశ్చేష్టుఁడై.

గీ. రామచంద్రుని దివ్య వి । గ్రహముఁ గాంచి
మంత్రముగ్ధ సర్పంబుల । మాడ్కి నుభయ
సైన్యముల వారు స్తంభింప । సమరభువిని
అద్భుతంబుగ నిశ్శబ్ద । మావహిల్లె.

ఉ "దైత్యకులాధిపుండ నను । దర్పమొకింత తొలంగ నెమ్మదిన్
సత్యమెఱుంగఁ జాలితిని । జానకి మానవిఁగాఁ దలంచి యా
దిత్యకులోత్తమున్ జడమ । తిన్ నరమాత్రునిగా దలంచి యీ
మృత్యువుఁ దెచ్చికొంటినిపు । డెట్టి యుపాయము దోపదక్కటా

గీ. అని ప్రతిక్రియ నూహించి । యసుర విభుఁడు
దారుణాస్త్రంబు సంధించు । తరుణమునను
అర్కకులవర్యు బ్రహ్మాస్త్ర । మర్ధచంద్ర
బాణ దశకంబుతోడ రా । వణునిఁ గవిసె.

కం. పదిబాణము లొక్కుమ్మడిఁ
బడి తలలన్ దాకినపుడ । బ్రహ్మాస్త్రంబున్
హృదిఁ దాకినట్లు విడువఁగఁ
బడి తల లిల రాలె నసుర । వసుధం గూలెన్.

గీ. అంబరము నుండి పుష్ప వ । ర్షంబు గురిసె
దేవతా కోటి దుందుభుల్ । దిశల మ్రోగె
మంగళము మంగళము జయ । మంగళమని
విజయ రాఘవు వినుతించె । విబుధ విభుఁడు.

గీ. భూధరమొ లేక యున్నత । భూరుహంబొ
పుడమి తడఁ బడు వడువునఁ । బడిన యట్లు
నిర్జరారాతి కాయంబు । నేలఁ గూలె
నాదిశేషుని శీర్షంబు । లణఁగి మణఁగ.

గీ. అప్పుడె పతంగుఁ డస్త్రాద్రి । నస్తమించె
నంతటఁ బతంగ కుల రవం । బలము కొనియె;
అసుర నాయక భాస్కరుం । డస్తమించె
క్రందుకొనె సర్వ దానవా । క్రందనంబు.

ఉ. చచ్చిన తేనికై వగచి । చచ్చిన లాభము లేదు, పోరినన్
మెచ్చిన నాథుఁ డెవ్వఁడు? స । మీకమునం బడి చావ నేటికిన్
హెచ్చిన దుఃఖమున్ నిలిపి । యిచ్చట నిల్చిన నిల్వనీయరం
చచ్చటి నుండి పాఱిరి భ । యంపడి దానవ సైన్యనాయకుల్.

చం. అసుర విభుండు చచ్చెనని । యార్తికిఁ జిక్కి ప్రకంపితాంగులై
అసురులు "వెంబడించి కపు । లందఱుఁ బైఁబడవత్తు రెట్టులేన్
ఉసురులనిల్పుకొంద"మని । యొక్క మొగిన్ భయవిహ్వలాత్ములై
పసచెడి లంకకున్ బరువు । వాఱిరి వేల్పులు చూచి నవ్వగన్.

కం. గర్వాంధకార కలనన్
సర్వేశ్వరు జ్ఞానము నెఱుఁగఁ । జాలక యకటా
యుర్విం బడెఁ రావణుఁడు సు
పర్వుల కనలేని నేత్ర । పర్వముగాగన్.

కం. చచ్చెన్ రావణుఁడను నుడి
చిచ్చువలెన్ దిశలఁ బ్రాకెఁ । జిత్తము లలరన్;
అచ్చరలయాట పాటలు
మెచ్చుకొనందగిన యట్లు । మింటఁ జెలంగెన్.

ఉ. ఉల్లము లుల్లసిల్ల నక । లోర్విఁ జరించెడు జీవకోటికిన్
సల్లలిత ప్రసూనముల । సౌరభముల్ వహియించి యెల్లెడన్
చల్లని గాలి వీవఁగఁ బ్ర । సన్నతఁ బొందె నభంబు మానసభు
గ్వల్లభుఁడే ల్గె నంచమర । వల్లభుఁ డాతయు సంతసింపఁగన్.

సీ. విజయ రాఘవ నీకు । విజయంబు చేకూరె
సకల జీవులకుఁ । గళ్యాణమొదవె
లోకేశ శ్రీరామ । లోకకంటకుఁ డీల్గ
లోకంబులకునెల్ల । శోకమణఁగె.
అఖిలమానవులకు । సత్యామృతంబైన
కార్యంబు గావించి । ఘనతఁ గొన్న
నిత్య సత్యవ్రతా । దైత్యాంత కఖ్యాతి
అఖిలదేశంబుల । నాక్రమించె

గీ. ధర్మకర్మాను కూల వ । ర్తనము వలన
జయము చేకూరు ననెడు వి । శ్వాస మవని
జనులకు జనింప వెలఁగిన । జనవరేణ్య
ఆశ్రిత శరణ్య సర్వలో । కాగ్రగణ్య.

ఉ. వందనమార్యహృత్కమల । భాస్కర, యాశ్రితచందనా! దశ
స్యందన నందనా సకల । సద్గుణ ధామ పవిత్రనామ సం
క్రందన ముఖ్యదిక్పతులు । రంజిల నేటికిఁ గ్రూరదానవా
క్రందన మాలకించితిమి । కర్ణ పుటంబుల కింపు నింపఁగన్.

ఉ. ఎందఱో యేడ్చు నట్టులను । రేంద్రున కెల్లవరంబు లిచ్చితిన్
కొందలమందె డొందమని । కుంది కృశించిన యట్టి యా శతా
నందుఁడు సంతసించెఁ దన । నామము సార్థక మయ్యెనంచు సం
క్రందన చిత్తరంజన ని । రంజన దానవ లోక భంజనా.

గీ. సద్గుణా రామ శ్రీరామ । జయము జయము
అని బృహస్పతి వినుతించు । నంతలోన
ఒక్కమొగినెల్ల దిక్కులఁ । బిక్కటిల్లె
రాక్షసాంతఃపురాంగనా । క్రందనములు.

గీ. రోదసిన్ మాఱు మ్రోఁగఁగ । రోదనంబు
వినత వదనలై సవతులు । వెంబడింప
పృథ్వి శోకంబు మూర్తి భ । వించి నట్లు
భండనస్థలి కేతెంచెఁ । బట్టమహిషి.

ఉ. సోదరి వాక్కులన్ విని కృ । శోదరి జానకి లక్ష్మి యన్న నన్
గాదని యాదరింపక యః । కారణ వైరముఁ బెట్టుకొంటి వీ
వే దరి కేగినావొ హృద । యేశ్వర యేనును వత్తునంచు మం
దోదరి యేగుదెంచెఁ గను । దోయిని నశ్రులు జాలువాఱఁగన్

గీ. త్రెళ్ళిన శిరంబులెల్ల శ । రీరమునకుఁ
గూర్చి భండనస్థలిఁ బండు । కొన్నయట్టు
లున్న రావణుఁ జూపించి । యోధవరులు
బోరుమని యేడ్చి రప్పుడం । భోరుహాక్షి.

గీ. అవనిఁ బడియున్న రావణు । నాక్రమించి
చుట్టు సవతులు గూర్చుండఁ । బట్టమహిషి
శీర్షదశకంబుఁ దనబాష్ప । వర్షధారఁ
గడిగి విలపించి కరఁగించె । గండశిలల.

సీ. మదన శాస్త్రమునకు । సదనంబు లన నొప్పు
వదనంబు లే యివ్వి । ప్రాణనాథ
సామ్రాజ్య లక్ష్మికి । సంస్థాన మనఁ గ్రాలు
వక్షంబె యియ్యది । ప్రాణనాథ
ఆలింగనమునన్న । న్నలరించి యలరిన
బాహువులే యివ్వి । ప్రాణనాథ
నడచిన పుడమిని । గడగడ వడకించు
నడుగుఁదమ్ములె యివ్వి । ప్రాణనాథ.

గీ. సంహరించెన నరుఁడు నిన్ । సింహమధ్య
నగము చచ్చిన నాకింక । జగము మిథ్య
దాన వాధీశ! నీతోడి । దానవేను
బ్రదికి యెట్లోర్తు నీబాధ । ప్రాణనాథ.

ఉ. భావ్యముగాదు రాఘవుని । భార్యను దెచ్చితి వంచుఁ జీదు బాం
ధవ్యము రోసి శీఘ్రగతి । దాశరథిన్ బురికొల్పి మాకు వై
ధవ్యముఁ గూర్చె నీయనుఁగుఁ । దమ్ముఁడు దానవనాథ యింక క
ర్తవ్యము దోఁప కిట్లు బహు । ధా విలపించుచు నుంటి మిచ్చటన్.

గీ. దుర్జయుల సంహరించిన । దోర్బలాఢ్య
అడవి మనుజులకుం జిక్కి । మడసినావె;
ఏడు సంద్రంబులను దాటి । యింటిముందు
కాల్వలోఁ బడి చచ్చిన । కరణి నకట.

కం. సుర దైత్య మర్త్య వీరులఁ
బరి మార్చిన సాటిలేని । బలుఁడవు నరవా
నరులా నినుఁ బరి మార్చిరి
నరమాత్రుఁడా రాఘవుండు । నారాయణుఁడో.

"సీ. పరమపావన మైన । బ్రహ్మవంశంబున
నిరుపమానముగ జ । న్మించినావు
అనుపమాన బలాఢ్యు । లనుజులుసేవింప
బహుతపంబు లొనర్చి । ప్రబలినావు
సుత్రామ జిష్ణుముఖ్య । శూరవరేణ్యులఁ
గొడుకులఁ గనుపారఁ । బడసినావు
దశముఖంబుల తోడ । దశదిశానాథుల
గడగడ లాడించి । యడచినావు,

గీ. పెక్కు వీరాధి వీరుల । యుక్కణంచి
ద్రొక్కు లంగొన్న నీవిట్లు । దిక్కులేక
ఒక్క మనుజుచే మడసితే । యక్కటకట
సమర సమవర్తి దానవ । చక్రవర్తి.

సీ. రాముండు శంకరా । రాధ్యుండసాధ్యుండు
వైరంబు వలదంటిఁ । బ్రాణనాథ
రాముండు నిర్జిత । రాముండు వినత సు
త్రాముండు వినుమంటి । బ్రాణనాథ
రాముండు దుర్వార । రాక్షస కరిరాజ
హర్యక్ష మని యంటిఁ । బ్రాణనాథ
రాముండు లోకాభి । రాముండు రణభీముఁ
డాలింపు మంటినో । ప్రాణనాథ

గీ. ఎంత బ్రతిమాలి చెప్పిన । సుంతయైన
వినక లోకసమ్మత మార్గ । మునను జనక
జనక జందెచ్చి శ్రీరాముఁ । జెనకఁ బోయి
ప్రాణములఁ బాసితే నీవు । ప్రాణనాథ.

కం. నినుఁ బట్టి కారఁ బెట్టిన
జననాథునిఁ గార్తవీర్యు । సమయించిన రా
ముని నోడించిన రాముఁడు
మనుజుఁడె వినుమని నిను బ్రీతి । మాలితి నాథా.

కం. పరకాంతా చోరుని నినుఁ
బరి మార్పఁగ సీత నట్టు । వనమున విడిచెన్
పరికింపుము శ్రీరాముఁడు
నరుఁ డంచు భ్రమింప వలదు । నాథా" యంటిన్.

కం. ఖర దూషణాది రాక్షస
వరులను రాముండొకండ । ఖండన సీమన్
పరిమార్చె నపుడ పలికితి
నరుఁడంచు భ్రమింప వలదు । నాథా యనుచున్.

కం. కర మరుదుగ నొక శరమునఁ
బరి పూర్ణ బలాఢ్యుఁడైన । వాలిం గూల్చెన్
పరమాత్ముఁడు శ్రీరాముఁడు
నరుఁడంచు భ్రమింప వలదు । నాథా యంటిన్

కం. కరువలి కొడు కుద్ధతి నీ
పురిలో జొరబడిన యపుడ । బోధించితి వా
నరులన్ గూడిన రాముఁడు
నరుఁడంచు భ్రమింప వలదు । నాథా యనుచున్.

సీ. నాకారి పేర్విన్న । పాకారి భీతిల్లు
నని దైత్యులెవ్వని । నభినుతింతు
రాక్ష సాధ్యక్షుండు । యక్షేశునకుఁ బిక్క
బల్లె మం చెవ్వనిఁ । బ్రస్తుతింతు

సంగ్రామ సమవర్తి । సమవర్తి నోడించె
నని మెచ్చని జగంబు । లాదరించు
దశకంఠుఁ డేతెంచె । దశదిక్కులల్లాడె
నని వైరు లెవ్వని । కణఁగి యుండు?

ఆ. వె. కిందు కంబు కరణిఁ । గైలాస కుధరంబు
నెవని కరము లాడు । నిరవు కొసఁగె
అట్టి పోటరీఁడు । ఖ్యాతికెక్కిన ఱేఁడు
దిక్కు లేక నేఁడు । తెగిన వాఁడు.

మ. అకలంకుండగుఁగాక దివ్యచరితుం । డౌఁగాక యమ్మర్త్య బా
లకుఁ డుత్తుంగ తరంగ సంఘపరిఖా । లంకాపురింజొచ్చి, నిన్
సకల ద్వీప పరీత భూతల మహా । సామ్రాజ్య ధౌరేయునిన్
అకటా మెల్లవధించె? మర్త్యుఁడక నా । ధ్యంబెద్ది ప్రాణేశ్వరా

గీ. మనుజ మాత్రుండు బలహీనుఁ? డనఁగరాదు
అఖిల జీవులయందు నే । నలరు చుందు;
అలుపు లెవరంచుఁ దెలుపనిన్ । బిలుకుమార్చు
మనుజుఁ డనిపించు కొన్నయ । మ్మాధవుండు.

మ. అతిసర్వత్రి విసర్జయేత్తనెడి న్యా । య్యంబున్ విసర్జించి దు
ర్మతినై యన్యసతీ కరగ్రహణ దు । ర్వ్యాపార పాపాగ్ని కా
హుతిఁ గావించితి వున్నతాన్వయవనం । బూహింపఁగా నిట్టిదు
స్థితికిన్ మృత్యువుఁ దెచ్చికొంటి వకటా । సీతాపదేశంబునన్

ఉ. చెప్పితి నీకు శూర్పణఖ । చెప్పిన యట్లొనరింపఁ బోకుమా
గొప్ప యుపద్రవంబు సమ । కూడక పోదని, లోకధర్మమున్.
దప్పి బలుండనంచు భుజ । దర్పమునన్ జని సీతఁదెచ్చితే
ముప్పు ఘటిల్లునంచుఁ దల । పోయక దానవ లోకనాయకా

గీ. శూర్పణఖ నిన్నుఁబురికొల్పె । సుదతి కొఱకు
సీతుల వచించి తమ్ముండు । నిన్ను విడిచి
వైరులంగూడె నంశంబు । ధ్వంస మయ్యె;
నకట నీ వారె నీ వైరు । లరయ వైతి.

ఉ. మాయలుమంత్రముల్ సకల।మారణయంత్రములున్ కుతంత్రముల్
ఆయుధముల్ విమానములు । నస్త్రములున్ గలవిన్నియుండియున్
తోయధి మధ్య భాగమున । దుర్గమునన్ గల దైత్య సింహా! నీ
కాయువు ముూడె;ధర్మరహి । తాత్ముల కెయ్యెడ క్షేమముండునే

గీ. ఉదధి మధ్యస్థ దుర్గమం । దున్ననిన్ను
మానవుఁ డొకండు పరిమార్చె । దానవేంద్ర!
గిరి గుహాంతర సుప్త కే । సరినిఁ గూల్చె
హరిణ శాబక మన్నట్టు । లరి కృతాంత.

ఉ. శర్వుని నిత్యమున్ గొలిచి । శాత్రవులన్ బరిమార్చిపేర్చి యి
య్యుర్వి నజేయుఁడైన దను । జోత్తమునిన్ పతిగాగ్రహించి దో
ర్గర్వమునన్ జగన్నుతులఁ । గాంచిన యిందజిఁగంటి; నామనో
గర్వము సర్వమున్ తొలఁగె । గా నర మాత్రులవిక్రమంబునన్.

సీ. నడయాడ నేర్చిన । నగముఁ బోలిన వాఁడు
జృంభించి పోరాడు । కుంభకర్ణుఁ
డమరేంద్రు నోడించి । యమరుల నేడ్పించి
యేపుఁ జూపిన వీరుఁ । డింద్రజిత్తు
పాతాళ లంకేశ । ప్రఖ్యాతి కెక్కిన
రణజీవనుండహి । రావణుండు
దుర్వార దోర్బల । గర్వారి భూవర
ప్రాణాంత కుండు న । రాంతకుండు

గీ. రావణుఁడ వీవు లోకవి । ద్రావణుఁడవు
ఎల్లరు నశించి రమ్మర్త్యు । లెట్టి వారో?
కాకములు గృధ్రములు నీదు । కంఠములను
మెసఁగు చున్నవి ప్రాణేశ । మేదినీశ.

కం. మృత్యుంజయునకు నిక్కపు
భృత్యుండవు మృత్యువెట్లు । మ్రింగెన్ నిన్నున్
దైత్యేశ్వర! మనుజునిచే
సత్యంబుగఁ గూలినావె । స్వప్నంబేమో.

సీ. నినుఁదక్క మఱియొక్క । వనితను వాంఛింప
నని బాస చేసితి । వసుర నాథ!
మన్నింపుమా నన్ను । నిన్నాదరించెద
నిది నిక్క మంటివి । హృదయనాథ
అలరింపుమా నిన్ను । వలచితి మనసార
దయఁ జూడు మంటివి । దనుజనాథ
నిను రాజ్ఞిఁ గావించి । నీయాజ్ఞ నిరతంబుఁ
పాలింతు నంటివి । ప్రాణనాథ

గీ. ఇట్లు వచియించి వలపించి । యేలు కొనుచు
దినమునకు నొక్కసతిఁ గూడి । తనివిసనక
జనక జుదెచ్చినా విట్లు । చచ్చినావు;
వారునకేన్ దప్పు నొక్కొ క । ర్మానుభవము.

కం. మతిమాలి యితర సతులను
రతికేళిన్ గూడఁ గోర । రాదని నిన్నున్
బ్రతిమాలితి నా పతివని
క్షితిఁ గూలితివి విట్టు లొక్క । సీతాపతిచే.

ఉ. చక్కని చుక్కలైన నెఱ । జాణల మించిన యందకత్తెలన్
పెక్కురఁ దెచ్చికూడితివి । వేల్పుల సానులలోన సొంపు పెం
పెక్కిన రంభఁ గూడితి వా । కించుక యైనను తృప్తి లేక నీ
వక్కట సీతఁ దెచ్చి తఱు । లాసుర కోటి కకాలమృత్యువున్.

ఉ. ఓర్పిక యింత లేక స్వబ । లోన్నతి కుబ్బిన యట్టి భూపుఁడేన్
నేర్పరియై భువిన్ బొరక । నేర్పని యెల్లర గెల్చునీవు కం
దర్పు జయింపఁ జాలని క । తంబున వ్యర్థమ యయ్యె నీను దో
ర్దర్పము కామిని హృదయ । తస్కర దానవ లోకభాస్కరా.

చ. చదివితి వెల్ల శాస్త్రముల । సాధ్యుఁడు రావణుఁడంచు నెన్నఁగన్
చదివిన దానికిన్ ఫలము । చక్కఁగఁ జేసితె, నొక్క కాంతకై
హృదయము నిల్ప లేక కుల । మెల్ల నశింపఁగఁ జేసి తీవు కో
విదుఁడవె పండితుండవె వి । వేకివె చెప్పుము దానవేశ్వరా

గీ. జలధిపై నన్ను తంబుగ । శిలలఁ దేల్చి
సేతువుం గట్టి వానర । సేన నడపి
రామచంద్రుండు లంకా పు । రంబుఁ జొచ్చి
నప్పుడే చెప్పితిని నీకు । నసుర నాథ.

ఉ. సీత మహాపతివ్రత వి । శిష్టజన ప్రణుతాదిశక్తి యి
భ్భూతల మందుఁ బుట్టెఁ దల । పోయఁగ మానవిగాదు, మానవా
తీతుఁడు రాఘవేశ్వరుఁడు । దేవ హితార్థము దానవాంతక
ఖ్యాతికిఁ బుట్టినట్టి హరి । యంచు వచించితి నాలకించితే.

ఉ. బంగరు బొమ్మఁ గోరి, రఘు । వర్యుని దవ్వుగఁ బంప నెంచి మేల్
బంగరు లేడిఁ బంపితివి, । బంగరు బొమ్మను జూపి, నిన్ వధిం
పంగఁ దలంచినట్టి రఘు । వర్యు నభీష్టమ మోఘమై ఫలిం
చెంగద నీ వెఱుంగక న । శించితి వుగ్ర రణాంగణంబునన్.

చం. ఎఱుఁగనిమూఢుఁడేరవికు । లేంద్రుఁడుబంగరులేడి యుండదం
చెఱిఁగియె యేగెఁ గామివగు । నీవు సతీమణి దొంగిలింప; నీ
వెఱుఁగనివాఁడవేరఘుకు । లేంద్రుఁడవార్యమహాబలాఢ్యుఁడం
చెఱిఁగియె దొంగిలించి తిటు । లెల్లరు దుర్మరణంబు బొందగన్.

గీ. గౌతముని భార్యఁ బాకారి । గవిసి వచ్చె
నమర గురు భార్యఁ గోకారి । యపహరించె;
సమరమున వారి నెవ్వాఁడు । సంహరించె
సోదరులు లేక బ్రదికిరా । చోరవరులు.

మ. పరకాంతా పరవిత్త హారులెపుడేన్ । పాపాత్ములేనైన, ని
ద్ధరలో నెందఱు లేరు వారినెవరేన్ । ధ్వంసంబుఁ గావించిరే?
తరుణిన్ దెచ్చితివంచునిన్ విడిచెనా । తమ్ముండు నీకొంప సం
గరరంగంబునఁ గూల్చె నీను కలిమిన్ । కాంక్షించి దైత్యేశ్వరా.

గీ. వనిత లెందఱు నీబాహు । పంజరమున
నీ బలాత్కారమునను బం । ధింపఁ బడరు?
నీదు సోదరుఁడే నాఁడు । నిన్ను విడిచెఁ?
గోరి రాజ్యార్థియై రాముఁ । గూడెఁగాక.

చం. బవరమునందు బంధుపరి । వారముతో సుతసంచయంబుతో
నెవఁడు నశించెనన్న దను । జేశుఁడు రావణుఁడొక్కఁడంచు మా
నవులుప్రమోదమొందఁగ ర । ణంబునఁ గూలితివెంత యేడ్చినన్
సవతులు నేనునగ్నిఁ బడి । చావక తప్పదు దానవేశ్వరా”

ఉ. రోదన మాలకించిన వి । రోధుల కన్నులుఁ జెమ్మగిల్ల నా
వేదన నోర్వలేక పృథి । వింబడి నెత్తిని మొత్తుకొంచు మం
దోదరి యేడ్చి యేడ్చి పటు । దుఃఖపయోధి మునింగినంత నే
రోదసి మాఱుమ్రోగె నవ । రోధజనంబుల యార్తనాదముల్.

సీ. లాలించి ననుఁగూర్మిఁ । బాలించు పతివంచు
దుఃఖించె నపు డొక్క । తోయజాక్షి
పద్మినీ మానస । పద్మభాస్కర యంచు
శోకించె నపు డొక్క । సుందరాంగి
హానాథ ననుఁ బాసి । యరిగితే నీ వంచు
విలపించె నపు డొక్క । వెలఁదిమిన్న
ప్రాణముల్ నిలుచునా । ప్రాణేశ్వరా యంచు
మూర్ఛిల్లె నపు డొక్క । పువ్వుఁబోణి.

గీ. అమిత సంతాప తప్త బా । ష్పముల విడిచె
రావణుని వక్షమున నొక్క । రాజవదన
రామ శర వినిర్దళిత శీ । ర్షములఁ జూచి
ఘోరమని యేడ్చె నొక్కయం । భోరుహాక్షి.

గీ. క్షోభమును బొంది యేడ్చిన । లాభ మేమి?
దాల్మిఁ జూనుఁడు ననుఁ గన్న । తల్లులార
అనుచు దైత్యాంగనలఁ జూచి । యినకులుండు
కంటఁ దడిఁ బెట్టి యోదార్చెఁ । గనికరించి.

గీ. రాక్షసాంతః పురాంగనా । క్రందనంబు
దిశల వ్యాపించెనో లేదొ । తెల్లవారె;
దహన సంస్కార దర్శనో । త్సాహి యగుచుఁ
కర్మసాక్షియుఁ దోచెఁ బ్రా । క్తటము నందు.

గీ. అంతి పురికాంతలం జూచి । యన్నఁ జూచి
తుదకు వినశించెఁ గుల మంచు । దుఃఖభార
వినత వదనుఁడై యున్న వి । భీషణుఁగని
ఎలమి శ్రీరాముఁ డోదార్చి । యిట్టులనియె.

సీ. అమరులు వినుతింప । నజుని వేదములకు
భాష్యంబు పలికిన । పండితుండు
శర్వుని వినుతించి । సర్వమంగళఁ గొల్చి
మహిమంబుఁ జూపిన । మంత్రవేత్త
శాస్త్రముల్ శోధించి । శస్త్రాస్త్ర సంతతిఁ
గూర్చి పేర్చిన రణ । కోవిదుండు
అడిగిన యంతనే । యాశ్రిత కోటికి
ధనమొసంగిన మహా । త్యాగమూర్తి.

ఆ. వె. నిక్కమంబు వినుము । నీకును నాకును
తండ్రి వంటి వాఁడు । దనుజ విభుఁడు;
అన్న ఋణముఁ దీర్చి । యతని సింహాసన
మాక్రమింప వలయు । నసురవర్య.

గీ. బాష్పములఁ దిలోదకముల । బంధు తతికి
విడుచుటకు నీవమిగిలితి । ప్పుడమి యందు
శ్రద్ధఁ గైకొని దహన సం । స్కార విధులఁ
కుత్సహింపుము దానవ । యోధ వర్య.

చం. సహగమనం బొనర్చుటకు । సాహసముంగల వీరకాంతలన్
గృహముల కేగునట్టు లొన । రింపుము; భర్తృవిహీన లెల్ల దు
స్సహమగు దుఃఖభారమునఁ । జావఁ దెగింతురు; మిన్నకుంట బం
ధుహితము గాదు సర్వజన । దూషితమయ్యది దానవోత్తమా

చం. అనవిని జానకీ వరుని । యానతి నౌదలఁ దాల్చి లేచి య
ద్దనుజకులావతంసుఁడు య । థావిధి సర్వమొనర్ప నెంచి చం
దనచితిఁ బేర్చి యద్దనుజ । నాథుని నందుఁ బరుండఁ బెట్టి య
గ్నిని తగిలించి యేడ్చెఁ దన । నేత్రములన్ జలధార లూరఁగన్

ఉ. భర్గుని మెప్పులన్ బడసి । బ్రహ్మను గొల్చి వరప్రసాదివై
స్వర్గము సొచలింప రిపు । వర్గము గెల్చిన నీకు నేటి కీ
దుర్గతి సంభవించె విధి । దుస్తర మౌచు విభీషణుండు నై
సర్గిక దుఃఖమున్ నిలుపఁ । జాలక యేడ్చె ననేక భంగులన్.

కం. చి తిపై జ్వాలల నడుమన్
పతి దేహముఁ గాంచి దుఃఖ । భారము కలనన్
మతిఁ గోలుపోయి మూర్ఛిలి
సతి మండోదరి సహింపఁ । జాలక యేడ్చెన్.

ఉ. " పూజ్యుని నిన్నుఁ బాసి రఘు । ముఖ్యుని గొల్చి విభీషణుండు సా
మ్రాజ్యమునీఁ దికాంక్షఁ బర । మానిని దొంగిలి తెచ్చి నాఁడవన్
వ్యాజ్యముఁ జూపి నిన్నణఁచె; । భర్తృవిహీనల కెల్ల దేహముల్
త్యాజ్యము లౌటఁ బ్రాణముల । నాహుతిఁ జేసెద నగ్నికీలలన్.

మ. " అనురోధింపకుఁడీ విభున్ గలయఁగన్ । ప్రాణంబు లర్పించి యీ
తనువుం బాసెదఁ గాక దుర్భర మన । స్తాపాగ్ని చల్లారఁ గా"
నని మండోదరి యగ్నిలో దుముకగన్ । యత్నించి మూర్ఛిల్లి నం
తనె యా పెంగొని యేగి రంతిపురికిన్ । దైత్యాంగనల్ కుందుచున్

గీ. అగ్రజన్మునకుఁ దిలోద । కాదు లొసఁగి
దానధర్మంబు లొనరించి । దనుజు లలర
ధనము వెదఁ జల్లి యెల్లరఁ । దనియఁ జేసి
స్నానముం జేసి నూత్న వ । స్త్రములఁ దాల్చె.

గీ. ఆశ్రితులఁ జూచి యాప్తుల । నాదరించి
హితుల నలరించి సచివుల । నేర్పరించి
వెడలి వచ్చెద ననుచు వి । భీషణుండు
ఇన కులోత్తము వీక్షింప । నేగుదెంచె.

మ. అహితారణ్యమహాదవానలుని స్వ । త్రాంఖ్యాసురున్ గూల్చి ప్ర
త్రిహఁ ముత్సాహమునన్ విరాజిలినచం । దానన్ ప్రకాశించుచున్
సహసైన్యుండయినాయునందనునితో । సౌమిత్రితోడన్ రఘూ
ద్వహుఁడుండెన్ తిలకించి భక్తిమెయిన । ద్దైత్యోత్తముండిట్లనెన్.

ఉ. దానవులెల్లరున్ బొగడ । దానవ భర్తకు శ్రద్ధతోడ నీ
వానతి యిచ్చినట్లుఁ శ్రియ । లంచిత రీతి నొసర్చి శుద్ధికై
స్నానముఁ జేసి సూత్నవస । నంబులఁ దాలిచి యేఁగుదెంచితిన్
మానవ రూపముఁగొనిన । మా హృదయేశ్వర జానకీ వరా

చం. అనవిని రాఘవుండు దర । హాసము మోమున నంకురింప న
ద్దనుజ కులావతంసుఁ గని । తద్దయు రమ్మని యాసనంబుఁ గై
కొనుమని గౌరవించి కపి । కోటిని గాంచి బహూకరించి నె
మ్మనమున సంత సంబొదవ । మాతలిఁ జూచి వచించె నీగతిన్

గీ. స్యందనము తోడ హరికి నా । వందనముల
నందఁ జేయుము, డెందమా । నంద మొంద
విజయము లభించె; విజయంబు । విబుధ విభుని
దని వచింపుము మాతలీ! । యరిగిరమ్ము.

గీ. అమర సారథిఁ బంపి యు । త్యాదరమున
హనుమ దంగద ప్రముఖ వీ । రాధివీర
వర్యు లాలించునట్లుఁ జో । దరునిఁ జూచి
ఇన కులోత్తముఁ డనురక్తి । నిట్టు లనియె.

"ఉ. దానవ వంశభూషణుఁడు । ధర్మపరుండు విభీషణుండు స
న్మానముఁబొందఁగాఁదగిన । మాన్యుఁడు;మానవులందు వైరమున్
మానిన సాధువర్తనుఁడ । మాయికుఁ డంచు నొసంగి పట్టి వా
గ్దానముఁ బూర్తి చేయవలెఁ । దమ్ముఁడ! యింకవిళంబమేటికిన్.

ఉ. అన్న యధర్మవర్తనుఁడ । యంచుఁ దలంచి పరిత్యజించి యా
పన్నత నున్న నన్ గొలువ । వచ్చినవాఁడని యెంచి నన్ను సం
పన్నునిఁ జేయువాఁడనని । పల్కితి నన్ను భజించు భక్తుల
భ్యున్నతిఁ బొందగావలయు । నున్నత భాగ్యరమా ధురీణులై.

గీ. అఖిలము పరిత్యజించి, న । న్నాశ్రయించు
భక్తవర్యులఁ గాపాడ । వలయు నేను;
శీఘ్రముగఁ బొమ్ము పట్టాభి । షిక్తుఁ జేయు
మీ విభీషణు నాలస్య । మేటి కింక.

గీ. అనిన విని యన్న యానతి । నవధరించి
అర్కపుత్రాది కపి వీరు । లనుసరింప
సైన్య సహితుఁడై విభీ । షణుని తోడ
లక్ష్మణుండు నిరాతంక । లంకఁ జొచ్చి.

గీ. పట్టముంగట్టవలె నంచుఁ । బౌర వరుల
సభకుఁ బిలిపించి శ్రీరామ । చంద్రునాజ్ఞ
నెల్లర కెఱుంగఁ జేయుచు । నుల్లమలర
న విభీషణు రత్న సిం । హాసనమున.

గీ. శుభ ముహూర్తంబునందుఁ గూ । ర్చుండఁ బెట్టి
రాజ్య తిలకంబుఁ బెట్టించి । రావణుని కి
రీటమున్ శీర్షమునను సం । ప్రీతిఁ బెట్టి
శ్రీ విరాజిల్లఁ బట్టాభి । షిక్తుఁ జేసె.

గీ. ధ్వజములం బూని మంగళ । ధ్వను లొనర్చి
యసురు లెల్లరు నుత్సాహ । మతిశయిల్ల
సంచరించిరి; శ్రీరామ । చంద్రుఁ డపుడు
వాయుపుత్రునిఁ బరికించి । పలికె నిట్లు.

కం. వినుము విభీషణుఁ డిప్పుడు
దనుజేశ్వరుఁ డయ్యె నతని । దర్శింపుము; యా
తని యనుమతిఁ గొని వనమున
జనకజఁ గని దెలుప వలయు । సమర జయంబున్.

మ. రణవృత్తాంత మెఱుంగఁజేసీ సతికిన్; । రక్షోవిభుం గాంచి "రా
వణుఁ డన్యాయగతిన్ మెలంగి మడసెన్; । భావింపఁ గా నీవు స
ద్గుణవంతుండవు లోకులెల్లరును సం । తోషింపఁ గాంతా శిరో
మణి నర్పింపుము సత్వరంబ"యని ర । మ్మా జానకీదేవితోన్.

గీ. అనిన విని రాముభద్రుని । యానతిఁ గొని
వాయుపుత్త్రుండు శీఘ్రంబ । బయలు వెడలి
అసుర విభుఁ గాంచి శ్రీరాము । నాజ్ఞఁ దెలిపి
జనకజం గాంచి యెఱింగించె । సమర సరణి.

మ. హనుమన్ వేయివిధంబులన్ బొగడి బ్ర । హ్మానందమున్ బొందుచున్
కనులన్ బాష్పకణంబులన్ విడుచుచున్ । తన్మైప్రీతి భాసిల్లె; "నో
జననీ! జానకియమ్మ! బ్రోవు"మనుచున్ । స్నానంబుఁ జేయించి నూ
తన వస్త్రాభరణోత్కరంబొసఁగియ । ద్దైత్యేంద్రుఁ డత్యాదృతిన్

గీ. పుష్పక విమానమున దివ్య । పుష్పములను
ఫలముల ననర్ఘ నవరత్న । ములను పసుపుఁ
కుంకుమున్ కుంకుమము స్వర్ణ । కుంభములను
విల్వగల వల్వలం బెట్టి । వినతుఁ డగుచు.

మ. అనిశంబున్ విమలాంతరంగమున నిన్ । ధ్యానించి పూజించి, ప్రా
ర్థనఁ గావించుచు నుందు నీకృపను మ । త్సంకల్ప మీడేఱు నం
చనుమానింపక యీవిమానమున ర । మ్మా పద్మ పద్మాలయా
జననీ క్షీరసముద్రరాజ తనయా । సద్భక్త భాగ్యోదయా.

ఉ. దుర్గయువాణియున్ శివుఁడుఁ । దోయజగర్భుఁడు నీకటాక్షసం
సర్గమునంగదా సకల । సంపదలన్ దుల తూగు చుందు రో
భార్గవి నీమనోహరుని । భక్తుఁడ నన్ గురుణింపు మాశ్రిత
స్వర్గవి మా రమా విబుధ । వందిత! యిందిర! పద్మమందిరా

గీ. భక్తులకు నిత్యమును గల్గు । వల్లి నీవు
ధరణిఁ బుట్టిన దేవి వు । తల్లినీవు
ధ్యానముం జేతు ననుఁ గన్న । తల్లివనుచు
సన్నుతించెద నీవాది । శక్తివనుచు.

ఉ. దానవులెల్ల నీకుఁ బడిఁ । దాపముఁ గూర్చిరి క్రూరచిత్తులై
మానవ రూపముం గొనిన । మంగళ దేవత వీవు నాదు స
న్మానము గొమ్ముపుష్పకవి । మానముపై దయసేయుమమ్మ న
వ్వానన సీమఁ గ్రాల నమ్మ । తాంధపులెల్లరు నుల్లసిల్లగన్

చ. జనని సమస్త జీవులకు । జానకి సృష్టికి నాదిశక్తి యం
చనఘులు సన్మునీశ్వరు ల । హర్నిశమున్ వినుతించుచుందు ర
జ్జనక మహాక్షితిన్ జనక । శబ్దము సార్థక మయ్యెఁగాదె నిన్
జెనుచుటఁ జేసి దైత్యులవి । వేకులెఱుంగరు మానినీ మణీ

మ. హనుమ జ్జాంబవదంగదాది కపివ । ర్యశ్రేణి హర్షింపఁగన్
జననాథోత్తముఁ డైననీదు విభుఁడా । జ్ఞాపించె వే జానకిన్
గొనిరండంచు;విమానయానముననిన్ । గొంపోదు; శ్రీరామభ
ద్రుని వీక్షింపఁగవచ్చు శీఘ్రగతి; సం । తోషించు ముల్లోకముల్.

గీ. అనుచు వినుతించి మంగళ । ధ్వనులతోడ
పుష్పకారూఢ ధారుణీ । పుత్త్రితోడ
బయలు వెడలె దానవకుల । ప్రభు వరుండు;
అంబరమునుండి పుష్పవ । ర్షంబు గురిసె.

గీ. పుష్పక విమానమును డిగ్గి । భూతనూజ
సరసకేతెంచినన్ రామ । చంద్రుఁడపుడు
విముఖత నటించి నిలిచిన । వీరవరుల
నెల్లరం జూచి సతిఁజూచి । యిట్టులనియె.

"ఉ. ఏటికిఁ గూల్చినాఁడ దను । జేశుని? జెప్పెద నాలకింపు డీ
బోటికిఁ గాదు; లోకులు ప్రి । మోదముఁ బొందఁగ లోకకంటకున్
హాటక గర్భుచే వరము । లంది మదించిన దుర్మదాంధునిన్
పోటరి మిన్నులన్ దునిమి । పోల్చిన రావణు సంహరించితిన్.

గీ. అని సతిన్ జూచి వైముఖ్య । మభినయించి
గడగడ వడంకి భీతితోఁ । గన్నులు నిలువ
కాంటఁదడి బెట్టి దనుజుల । క్కటికమొంద
ఇనకుల వరుండు శ్రీరాముఁ । డిట్టులనియె.

"శా. ఏరూపంబున నుండ నిన్నుఁ గొనెనై । త్యేశుఁడ రణ్యంబునం
దా రూపంబుననున్న నిన్ గొనను; మా । యామోహితాత్ముండనై
సారాసారవిచార హీనమతితో । సంసార వాంఛారతిన్
శ్రీరాముండు సతిన్ గ్రహించుననుచున్ । చింతించితే మానినీ

కం. అనుమానము మానవులకుఁ
బెనుభూతంబండ్రు దాని । విడువగవలయున్;
మనమునఁ గల యనుమానం
బనలమువలెఁ గాల్చు సంశ । యాత్ముని సతమున్.

ఉ. లగ్నమునాఁడు నిన్ను గృహ । లక్ష్మిగఁ గొంటిని యగ్నిముందు; ని
న్నగ్ని పరీక్షఁ జేసిన య । నంతర మేను పరిగ్రహింతు; ను
ద్విగ్నమనంబుతోడ వెత । దీయకుమా; యనుమానపంక ని
ర్మగ్నుఁడ మానవుండ నను । మానముఁ బాపుమ మానినీమణీ

కం. దనుజేశు నింట నుంటివొ
వనమున నుంటివొ? యెవండు । పరికించె నినున్;
అనల ప్రవేశమున నే
అనుమానము తొలఁగు సంశ । యాత్ముల కలివా!

ఉ. పాపమొ పుణ్యమో వినుము । పల్కెదనామ మనోవికారమే
రూపముఁగోడనుండ నినుఁ । గ్రూరుడు దైత్యుఁడు దొంగిలించెనా
రూపము రోత నాకతివ । రో యనలంబున వేల్చినన్ మన
స్తాపము దీఱు లోకులకు । సంశయ ముండదొకించుకంతయేన్.

చం. అనవిని సంశయాత్ముఁడగు । ప్రాణవిభున్ బరికించి నవ్వుచున్
జనక తనూజ యిట్లనియె । సంశయచిత్తుల నెల్లలోకులన్
దనుపఁగ శక్యమానె యల । ధాతకునైన భయంకరంబుగన్
అనలముఁ జొచ్చినన్ మఱియు । నద్భుతకార్యములెన్ని చేసినన్

సీ. దనుజ తతి సాక్షి, పంచ భూ । తములు సాక్షి
భాస్కరుండుసాక్షి దేవతా । ప్రతతిసాక్షి
అనిలజుండుసాక్షి నియంత । రాత్మసాక్షి
సాక్షులున్నారు తీఱునే । సంశయంబు?

చం. భవనమునన్ వసించితినొ । ఫాలమునన్ కరమూఁది దిక్కులే
ని వనమునన్ వసించితినొ । నీవు కనుంగొనఁ బంపినట్టి య
ప్పవనసుతుం డెఱుంగు; ననుఁ । బాయక బాధలఁ బెట్టినట్టి దా
నవసతు లున్న వారడిగి । నన్ గల నిక్క మెఱుంగకుందువే.

ఉ. ఈవొకమానవుండవయి । యిబ్భువిఁ బుట్టినవాడ వయ్యు నా
ధానము నీకొసంగి యన । వద్యగతిన్ భవదీయ పాద రా
జీవములన్ భజించి నివ । సించితి ఘోరవనంబునందు; నా
జీవిత మిట్లు వ్యర్థముగఁ । జేయఁదలంచితె జీవితేశ్వరా.

ఉ. చిన్నతనాటనుండి నిను । జెందిలియాడినదాని నన్నుని
వ్వెన్నడు గొవ్వనాడవిటు । లేటికి నీగతి సంశయించి తీ
వ్వెన్నగనైతి వాహ్యదము । నెట్టిదొ దైవము వంచు నెమ్మనిన్
నిమ్ముగ దలంచి గొల్చితిని । నిత్యము నీపద నీరజద్వయిన్.

మ. ఫలమూలాంబులఁ గొంటినో యనుట పు । ష్పశ్రేణికిన్ గంటినో
జలపిణ్ గోరలక నాయుధపుణము న । శ్రాంతంబుఁ గావించి ని
ల్చెల విస్త్రంబున వృక్షమూలమున నా । శాపాశ బద్ధాత్ముడనై
చలికిన్ వానకు నెండ కోర్చితి భవత్ । సందర్శనాపేక్షతో.

గీ. పాణిపీడనుఁ డెప్పు డేయాజ్ఞ । నవధరించి
పరిహసించ బోదు చెప్పిన గంభీర । వాక్కుఁ బలెడు
నిపుణుఁ గోరెద నెరుకేమ్ము । విబుధవినుత
జనలము రసుల్ప సదుజన । శాంతిమూర్తి.

మ. గరిసించా నెద నగ్నిలో నుఱికెదన్ । కాలాహిచేఁ జేపట్టెదన్
కరవాలంబును బూని, నా గళమున్ । ఖండింతు గాకేమి నీ
చరణాంభోజ మరందపాననిరత । స్వాంతన్ యథార్థంబుగా
మరణంబున్నె? ప్రమాదమున్నె? చెపుమా । బ్రహ్మాండలాఖండలా

... ...

శా. విన్నావన్న వచించినట్టి పలుకుల్; । భీతిల్లితే ధైర్యసం
పన్నా లక్ష్మణ! యగ్నిహోత్రిముఁ రగు । ల్పంజేయుమా జ్వాలలా
మిన్నుందాకునుగాక; నే దుముకెదన్ । మేన్ శాతకుంభాకృతిన్
విన్నాణంబునఁ గ్రాలునో కటకటా । విధ్వంసమున్ బొందునో"

గీ, అనిన లక్ష్మణుఁడప్పుల్కు । లాలకించి
ఇరువురున్ దృఢ సంకల్పు । లింకతప్ప
దనుచు జనకజ యానతి । నవధరించి
సిద్ధమొనరించె ననలంబు । శీఘ్రగతిని.

గీ. అతి భయంకర మృత్యు జి । హ్వలను బోలు
మంట లొక్కుమ్మడిన్ లేచి । మింటికెగయఁ
కాంతి వెదఁ జల్లు విస్ఫులిం । గముల తోడ
ధగ ధగద్భీక రాగ్ని హో । త్రము జ్వలించె.

గీ. ప్రాణనాథుని వలఁ గొని । భక్తితోడ
ననల మానకుఁ బ్రదక్షిణ । మాచరించి
చేతులన్ మోడ్చి సుస్థిర । చిత్తమునను
అనలమున్ గాంచి యిట్లనె । జనకపుత్రి.

"ఉ. నిత్యము సత్యమార్గమున । నేను మెలంగినదాననేని యా
దిత్యకులావతంసుని మ । తిన్ రఘురాముని సంస్మరింతు నేన్
అత్యనుకంపఁ జూపి భవ । దగ్నికణంబులు పుష్పరాశిగాన్
శైత్యగుణంబు దాల్పుము య । సత్యవినాశన యోహుతాశనా.

చం. త్రికరణ శుద్ధిగాఁ బతి మ । తిన్ విరతంబు స్మరింతునేని, నే
నకలుష చిత్తనేని, నన్ను । గాంధసులున్ నరవానరాసుర
పవిత్రము నాదు శీలమతి । పావనమంచుఁ దలంతురేని నన్
సకరుణ నాదరింపుము య । సత్యవినాశన యో హుతాశనా.

చం. నగమున నున్న ఘోరవిపి । నంబుననున్నను వహ్నిఁ జొచ్చినన్
అగణిత సద్గుణాఢ్యులకు । హాని ఘటిల్ల దొకించుకంతయున్
జగముగ్రహించుఁగాక యని । సత్యముఁ జూపగ నిన్నుఁ జొచ్చెదన్
ధగధగ మండుచున్న నిను । ధ్యానముఁ జేయుచు హవ్యవాహనా.

చం. ఘనతర సంపదన్ తృణము । గా నిరసించితి నేని, నాథుతో
వనమున సంచరించుటది । స్వర్గసమంబని యెంచియుంటి నేన్
మనమున వాక్కునన్ క్రియల । మామక నాథునతిక్రమింప నేన్
జనకుని భంగి నన్ గొనుము । చల్లని చూపున హవ్యవాహనా.

గీ. సాధు పథమున వర్తించు । సాత్త్వికులకు
చందనముఁ బోలు నినుఁ జొచ్చి । కుందనంబుఁ
బోలు నెమ్మేనితో వత్తుఁ । బురుషుఁడలర
అఖిల భువనత్రియ పవిత్రి । యగ్నిహోత్రి.

గీ. అని నిశ్చల చిత్తయై । యవని పుత్రి
పతి హుతాశుని వినుతించి । విభునిఁ దలఁచి
ధగ ధగద్భీకరాగ్ని హో । త్రంబుఁ జొచ్చెఁ
పొలఁతి పుట్టింటి కేగిన । పోలుపు దోప.

గీ. రావణుఁడు రాక పూర్వ మ । రణ్యమునను
తన స్వరూపంబు నగ్నిలో । దాచుకొనియె
ఆ స్వరూపంబుఁ గైకొన । నగ్నిఁజొచ్చె
జనని మాయా స్వరూపిణి । జనక తనయ.

గీ. భూమి కంపించెఁ దారలు । భువిని డుల్లె
గాలి స్తంభించెఁ దీవ్రాంశు । మాలిమాసె
అఖిల దిశల హాహా రవం । బాక్రమించె
తరుణి తరళాగ్నిఁ జొచ్చిన । తరుణమునను.

చం. కలవర మొందె వానరని । కాయము, కాయము సంచలింపగా
అలజడిచే విభీషణుఁడు । హాయనెఁ, గన్నులు చెమ్మగిల్లఁగా
వెల వెలఁ బోయె రాఘవుఁడు । వేకువజామునఁ జంద్రుకైవడిన్;
వలవలయేడ్చె లక్ష్మణుఁడు । వాయుతనూజుఁడు నిల్చె నవ్వుచున్.

గీ. అమర కిన్నర గంధర్వ । యక్షకోటి
యాకసమునుండి వీక్షించి । యభినుతింపఁ
బ్రజ్వరిల్లిన యగ్నిహో । త్రంబు నడుమ
కొమ్మ శోభిల్లెఁ బుత్తడి । బొమ్మపోల్కి.

ఆ. సద్గుణవ్రాత సీత భూ । జాత లోక
మాత, నాగర్భమున్ జొచ్చె । మహితచరిత;
అబ్ధివలె నేను ధన్యుండ । నైతి ననుచు
జాతవేదుండు శీతలుం । డై తనర్చె.

మ. చలికిన్ జంకక శ్రీహిరణ్మయుండు శుచియై । స్నానంబుఁ గావింపగా
జలమున్ జొచ్చిన భంగి జానకి జ్వల । జ్జ్వాలా కరాళాగ్నిలో
నెలమిన్ జొచ్చి నిజప్రభావము గొనెన్ । బృందారకుల్ చూచి పు
ష్పలవానన్ గురిపించి రంత మొరసెన్ । వ్యోమంబునన్ దుందుభుల్

గీ. అగ్నిసంతప్త కనక మ । ట్లతిశయించి
తల్లియే తెంచె నగ్నిలో । తరంబునుండి
కడలిలోనుండి హరిఁజూడ । వెడలినట్టి
క్షీరసాగర కన్యక । చెలువు దోప.

గీ. నిప్పునాక్రమిఁ బైకొని । సీతసూనోత్తుఁ
జనక పుత్త్రిక వెంబడి । నరుగుదెంచి
రామభద్రుని భక్తిమైఁ । బ్రస్తుతించె
సభము ఘూర్ణిల్ల దేవదుం । దుభులు మ్రోఁగె.

"శా. ఆకన్ క్షీరసముద్రమున్ డిందిరను నీ । కర్పించె ధన్యాత్ముఁడై
క్ష్మాదేవీసుత నీకొసంగె జనక । క్ష్మాభర్త ప్రఖ్యాతి సం
పాదింపంగఁ దలంచి తెచ్చితిని రా । మా రత్నమున్ గొమ్ము నీ
పాదాబ్జంబుల నిమ్మ నేఁగడిగెదన్ । భద్రాశ్రితత్రాణకా రాఘవా.

ఆ. అవధరింపుము శ్రీరామ । రఘువిరామ
ఇప్పుడీ జగన్మాత వ । హ్నిప్రభూత
జలధి సంభూతగాదు క్ష్మా । జాతగాదు
మెలఁకువ వహించి వర్తింప । వలయు నీవు.

గీ. అన్యులేమను కొనువారొ । యనితలంచి
మగఁడు మగువను శోధింపఁ । దగునె చెప్పుము
క్ష్మాతనూజాత వహ్ని ప్ర । భూతయగుట
శాంతము వహింపఁజాలదు । సచ్చరిత్ర.

చ. అనలపరీక్షకున్ నిలిచి । నట్టి పతివ్రత యీపె నెట్టు లే
ల్కొనవలెనో యెఱుంగుము; ఖ । లుండెవఁడో మతిమాలి మూఢుఁడై
అనుచితమాడుఁగాక యుప । హాసముఁ జేయుచు; మాటిమాటికిన్
వనితఁ బరీక్షసేయుటది । భర్తకు భావ్యముగాదు రాఘవా.

ఉ. హాటకగర్భుచే వరము । బొందియుదించిన వైరిఁ గూల్పు నీ
నాటకమాడితీవు లల । నామణియున్నెడ; నాటకాంతమం
దేటికి నీపరీక్షఘటి । యించితివో! దోషివి నీవ యోజగ
న్నాటకసూత్రధార రఘు । నందన యాశ్రిత బృందచందనా.

గీ. అనుచు వచియించి శ్రీరాము । నభినుతించి
వెలఁది నప్పించి వెడలె న । వ్విప్రవరుఁడు
అవని సుతఁజూచి యెల్లరు । నాలకింప
నిన కులుడు సోదరుని గాంచి । నిట్టులనియె

"మ. అనిశంబున్ ప్రజమెచ్చగానపయశో । యద్యస్తి కిం మృత్యునా
యని భావించుచు రాజదంపతులు లో । కారాధ్యులై లోక పా
వనమార్గంబున సంచరింపవలె; లో । పంబున్న భూపాలునిన్
గని లోకంబు తృణీకరించు నిది ని । క్కంబంచు నూహింపరో.

చ. పరపతితో లతాంగియును । పైసతితోఁ బురుషుండు స్వేచ్ఛగా
దిరిగిన లోకధర్మము గ । తిన్ దలపోయిడి యెట్టులుండునో
పరగృహవాసమున్న యొక । భామిని వృత్తమెఱుంగకుండ నే
పురుషుఁడు సమ్మతించినను । పొల్తుక భర్త నతిక్రమింపదే.

ఉ. నాతిపరాభవంబునకు । న్యాయ్యముఁ జేసె నియగ్నిసాక్షిగా
నాతిఁ బరిగ్రహించుఁగద । నాథుఁడు; నాథునిచిత్తవృత్తికిన్
నీతికి దూరమై మెలఁగు । నే సతి? భర్తయు జాఱఁ దక్క యా
రీతిని సంచరించిన ధ । రిత్రిఁ గులంబులు సంకరంబు లౌ.

గీ. పతులఁ బురుషుల స్వైరంబు । సమ్మతించు
మార్గ్నపుజాతి రాజదం । పతులయందు
పావనత లేకయుండిన । నేవగించు
నదిని నంగీకరించు నా । ర్యజాతి.

చం. జనకతనూజ యెట్టిగుణ । సంపదఁ గల్గినదో యెఱుంగుదున్
మనమున సీతఁ గూర్చి మును । మానముఁ బొందితినంచు నెంచితే
జనము గ్రహించునే జనక । జాత పవిత్రచరిత్రయంచు? ని
ద్న్యాయల పరీక్షఁ జేసితి య । థార్థము లోక మెఱుంగ లక్ష్మణా.

గీ. పరపురుషదోషములు గల । తరుణి శోభిత
సింహపీఠి నధిష్ఠించినఁ । జెల్లదంచు
సింహపీఠిక నే నధి । ష్ఠించకున్న
భరతుఁ డంగీకరించునే । పట్టాఁ బడఁడె?.

గీ. అవనిపుత్రిక సుచరిత్ర । యైన నేమి?
ఉవిద లెల్లరు సీతలే । యుర్వియందు;
పరగృహంబునఁ గొన్నాళ్ళు । తరుణి మెలఁగి
వచ్చిన విధంబు సైరింప । వలెనె చెప్పుమ.

గీ. అగ్నిముఖమున శుచియయ్యె । నవనిపుత్రి
అపయశముఁ బాసె నికసంది । యంబు లేదు
జనము జనకజన్ జననిగ । సమ్మతించుఁ;
తరుణులకు నెల్ల సీత యా । దర్శమయ్యె.

గీ. రాజకాంతలు సచ్చరి । త్రంబుఁగలిగి
ప్రజకు నాదర్శముగనుండ । వలయునందుఁ
బ్రజను రక్షింపవలసిన । ప్రభువరుండు
నిష్కళంక చరిత్రుఁడై । నెగడవలయు.

ఉ. ఈతరుణీశిరోమణిని । యేను గ్రహించితి నిప్పుడంచు భూ
జాతఁ బరిగ్రహించె రఘు । సత్తముఁ డంతట సర్వదేవతా
వ్రాతముతోడ నచ్చటికి । వచ్చె సురేంద్రుఁడు సన్నుతింప న
బ్జాత భవుండు వచ్చె ముని । సంఘముతోఁ బటువేదఘోషతో.

గీ. సీతతోఁ లక్ష్మణునితోడఁ । జెలువు మీఱు
సద్యశస్సాంద్రు శ్రీరామ । చంద్రుఁ జూచి
స్వార్థపరులయి తమ పర । మార్థమునకు
అమరు లెల్లరు వినుతించి । రతిప్రవృత్తి.

గీ. రవి కులాన్వయ సంభూత । రత్నదీప
అప్రతిహత ప్రతాప లో । కైక భూప
అఖిలగుణధామ! రఘురామ! । యఘ విరామ
ఆశ్రితావనకామ! లో । కాభిరామ.

గీ. కఠిన చిత్తుండఖిల లోక । కంటకుండు
రావణుఁడు కాముకుండు దు । ర్మార్గచరుఁడు
పాపమార్జించి తనకుఁదా । ధ్వంసమయ్యె
దీన జన బంధు ముని నుత । జ్ఞానసింధు.

గీ. ఈ విశాల విశ్వంబు నం । దెల్లయెడల
ననిశమున్ తేజరిల్లెదు । నచ్యుతుఁడవు
నిర్వికారుండ వూహింప । నిర్గుణుఁడవు
శాత్రవ వినాశ! యీశ! వి । శ్వప్రకాశ.

సీ. అవ్యక్తరూపమ్మునం । దవినాశనుండవు
కర్తవు భర్తవు । హర్తవీవ
సత్త్వంబునకు హాని । సంభవించిన యప్పు
డాకృతిం గైకొని । యవతరించి
దుష్టశిక్షణమును । శిష్టరక్షణమును
గావింతు వఖిల యు । గంబులందు;
మత్స్య కూర్మ వరాహ । మానవరూపంబు
లొందిన యద్వితీ । యుండవీవు

గీ. అసురుల వధించి దీవించు । బలుల ఖలుల
మదమణంపంగ నెట్టి జ । న్మమునకైన
సిద్ధమగుదువు లోకైక । సిద్ధపురుష
నీదు మహిమంబ మోఘంబు । నిరుపమాన."

కం. అమరులు వినుతింపఁగ విని
అమరేంద్రుండాద మఱచి । యావేశమునన్
"కమలాప్త వంశభూషణ
కమలాక్ష కమలనాభ । కమలానాథా!"

గీ. అనుచు నయనంబులను మోడ్చి । యభినుతించి
కరకమలముల మోడ్చి కిం । కరుఁడ నన్నుఁ
గరుణఁ గనుమంచు శ్రీరామ । చరణ కమల
ములకుఁ బ్రణతుఁడై భక్తిమై । మ్రొక్కి నిల్చె.

గీ. "మునులు త్రిగుణాత్మకుని నిన్నుఁ । బొగడుచుండ
హృదయమున సంశయించితి । నించుకంత;
రావణుని సంహరింపఁగ । రామభద్ర
విశ్వసించితి నీవాది । విష్ణు వనుచు.

చం. జయ జయ పద్మనేత్ర, రిపు । సంచయకానన వీతిహోత్ర, దు
ర్జయ సురవైరి భంజన ని । రంజన సన్ముని లోకరంజనా
జయజయ రామభద్ర సుర । సన్నుతసంగర రంగరుద్ర నీ
జయము నుతించు భక్తజన । జన్మము సార్థకమంచు నెంచెదన్.

ఉ. తూణము దాల్చి ఖడ్గయుగ । హస్తుల వోహలుఁ గూల్పగా ధను
ర్బాణములన్ ధరించి నర । పాలక బాలకమూర్తివై జగ
త్త్రాణపరాయణుండవయి । ధర్మము నిల్పితి వీవు లోక క
ల్యాణగుణాఢ్య రామపర । మాత్మ! గ్రహింపుము మన్నమస్కృతుల్.

ఉ. భీకర మత్స్యమూర్తి వయి । వేధకు వేదము లిచ్చినాడ వో
సూకర రూపముం గొని వ । సుంధరఁ బ్రోచితొ యేమి చేసితో
లోకులు సన్నుతింపఁగ త్రి । లోక రమాధిపనీ పదాపగా
శీకర సంచయంబు విన । శింపఁగఁ జేయును తాపవహ్నులన్.

ఉ. రాముని పాదపద్మమక । రందఝురిన్ సిరితోడఁ బుట్టు వా
సోమునితో సమానముగ । శూలి శిరంబునఁ దాల్చెనంచు నా
నాముని సంఘమే విమల । నాముని సంస్మరియించు నా పరం
ధాముని నిన్ నుతించి నిర । తంబు భజించెద నాత్మశుద్ధికిన్.

ఉ. మాన్యుఁడనే నయంచు నభి । మానవశంబున నెంచి నీ వసా
మాన్యుఁడవం చెఱింగి యభి । మానము సర్వముఁ బాపుకొంటి; దా
ర్జన్య విధానముం గొని ప్ర । జా పరిపాలకులైన దుష్ట రా
జన్యుల సంహరించుటకు । జన్మముఁ గైకొనుచుందు విభ్భువిన్.

గీ. నిగమ సముదాయ మవ్యక్త । ముగరహించు
నిర్గుణబ్రహ్మ మని యెంచి । నిన్నుఁ బొగడు;
సగుణ రూపంబున రహించు । సుగుణ వంతు
నిన్ను ధ్యానింతు నిరతంబు । నీరజాక్ష.

కం. శరణాగతు శుద్ధాంతః
కరణంబునఁ బ్రోతుపేవు। కరుణాకర నీ
చరణాబ్జసేవ భువి సం
సరణాంబుధి నావ భక్త। సంకట హరణా.

ఉ. పావన పాదపద్మముం గొల్చిన। మాధవ! నీచరణప్రభూత గం
గావని సౌదలన్ గడిఁ। కంతుఁడు గూర్చె యెల్లవేళలన్
స్నానమొనర్చి నీ యతుల। నామ సుధారస మాని నిశ్చల
ధ్యానరతిన్ మతిన్ వినుప। తంబుగ్గ్రహించుచునుండు భార్యతో.

గీ. అనుచు వినుతించి ధ్యానించి। యమర విభుఁడు
అమృత వర్షంబు గురిపించి। యాతుణంబ
విగత జీవుల వానర। వీర వరుల
నెలమి బ్రతికించి యరిగెం చె। విన కుతేంద్రి.

గీ. ఇన కులుండిరాముని జూచి। యిట్టులనియె
నాకొఱకు యుద్ధమునను పాపి। ణముల విడిచి
నట్టి యాప్తుల బ్రదికించి। తమృతమునను;
నీకు నేను కృతజ్ఞుండ। నిర్జరేంద్ర.

చ. అనిన విరించనుండు దర। హాసముఁ జేయుచు రాముఁజూచి యి
ట్లనెఁ బరమాత్మ మానవుని। యట్లు వచించెద వీవెవండవో
సనకసనందనాదిముని। సంఘము మెఱుంగు శివుండెఱుంగు నీ
తనయుఁడ నేనెఱుంగుదును। తక్కిన వార లెఱుంగ నేర్తురే.

—దండకము—

శ్రీరామ, మార్తాండవంశాబ్ధిసోమా, గుణగ్రామ సంగ్రామ భీమా, పరంధామనామా నమద్భీమ సుత్రామ సర్వామరస్తోమ, నిష్కామ, శ్రీకంఠ సంసేవితాకుంఠ వైకుంఠ లీలా జగత్కల్పనాకల్ప

సంకల్ప శేషాహి పర్యంక, నిశ్శంక క్షేమంకరా శత్రునాశంకరా, సర్వ సర్వంసహా నాయకా శాశ్వతానంద సంధాయకా శిష్టులన్ జూచి రక్షింప దక్షుండవై, దుష్టులంజూచి శిక్షింప దక్షుండవై సృష్టికి కర్తవై భర్తవై హర్తవై, యార్తులన్ బ్రోవగా ధూర్తులన్ జంపగాఁ గీర్తిఁ గైకొన్న కళ్యాణమూర్తీ సదా వేదమార్గానువర్తీ, భవద్దివ్య పదాబ్జ సంసేవ సంసార వారాశికిన్ నావ, మోక్షంబు సాధింపఁగాఁ ద్రోవ దేవా మహాభావ, నీభావమున్ దత్త్వమున్ లోన నూహింప మోహింపగాఁ జేయు; క్షుద్రుండవో శేష రుద్రుండవో వీరభద్రుండవో రామభద్రుండవో ధీసముద్రుండవో నీదు ప్రఖ్యాతి నీ సత్కీర్తి నేరీతి వర్ణింప శక్తుండ? నే నీ చరిత్రాను రక్తుండ నీపాద భక్తుండ; విజ్ఞానపాథోధి మధ్యస్థ వేదాంతసాధాగ్ర భాగంబునన్ మోక్షలక్ష్మీ పరిష్వంగ సౌఖ్యంబు ముఖ్యంబుగా నెంచి వాంఛించి యశ్రాంతమున్ నిన్ను ప్రార్థించు ప్రజ్ఞానిధుల్ ప్రాజ్ఞులో యజ్ఞులో మోహసందేహ గాఢాంధకారాంధు లేనాటికేన్ నిర్ణయింపంగ శక్యంబె? నీదివ్య మాయామహాబ్ధిన్ దరింపంగ శక్యంబె యెవ్వారికేన్ వారిజాతాక్ష దేవారి లోకంబు లోకంబునన్ గానరాకుండ ఖండింప దండింపగా దక్షుఁ డెవ్వండు? నానామునిస్తోమ సంస్తుత్య మానాదరానూన మీనాకృతిన్ దాల్పవో వేద మర్యాదఁ గాపాడవో యెల్లరుం గాంచి వాంఛింప వంచింపవో దివ్యశృంగార శోభా కళా వాహినీ మోహినీ రూపమున్ జూపవో రామ సత్సార్వభౌమా కళాధామ! యీ ధారుణీదేవి కాధార మే నంచు ధర్మావనోదార భూదార రూపంబు నుం బొందవో దివ్యపాదారవింద ద్వయా యద్వయానంద గోవింద! ప్రహ్లాదు నాహ్లాదుఁ గావింపవే దైత్య రాట్సింహ సంహార రంహా, నృసింహా నృసింహాస్తుతాకార! ఓ నిర్వికారా! సురల్ చూచి వర్ణింపఁగా వర్ణివై యేగి వైరోచనుం జూచి యాచించి పాదత్రయిన్ సర్వలోకత్రయిన్ నిండి వ్యాపించి చూపింపవే విక్రమం బెల్ల నిర్వక్ర దోర్వక్రమా విక్రమా! యద్భుతాశ్చర్య కార్య క్రమా బ్రహ్మచర్య ప్రభావంబుఁ జూపింపఁగా బ్రహ్మవర్చస్సు దీపింపగా బ్రాహ్మణ ద్వేష భూపాల లోకంబు

కంపింపఁగా శత్రురాష్ట్రజయున్ కాన్త విగ్రాహ్యజయున్ గాంచి గర్జించి
తర్జించి శాంతంబు వర్జించి భర్జించి యార్జింపవే సర్వభూచక్రమున్
చక్రధారీ మురారీ సురారీశ వంశాటవీ ఝాట వైశ్వానరా, వానరానీక
సేనాసమానుండవై మానవుంబోలి మానావమానంబులంగోరి
సైరించి, కాంతార సంచారివై, యన్యకాంతా రతిన్ సాధు హింసా
రతిన్ జీవులన్ గోవులన్ ధారుణీ దేవులంబట్టి బాధించు పాపాత్మునిన్
కామ మోహాద్యహంకార మనస్వాంతునిన్ దుర్గుణాక్రాంతునిన్ మాం
సభుక్కాంతునిన్ ఘోర కల్పాంత వేళా మహాభీల కాలాబ్దగర్జాను
కారోగ్రసంగ్రామ ఘోర ఘణం ఘాణ ఘాణా ఘణారావ భీతాన్య భూ
కాంతకాంతామణీ గర్భవిశ్రావణున్ లోకవిద్రావణున్ రావణున్
గూల్చి, లోకైక కోదండపాండిత్యమున్ జూపితే రాజవేదండ; సం
సారదారిద్ర్య భారాపనోదా మహామేయ మాయావినోదా, జగజ్జీ
వమున్ బ్రోవుమోంకార నాదప్రమోదా జగత్పావనా భక్తలోకా
వనా నీవు సోముండవై యోషధీశుండవై యోషధిస్తోమమున్
బెంచి పోషించుచున్నావు; తీవ్రాంశుధాముండవై నీవె జగద్భాసక
ఖ్యాతి భాసిల్లుచున్నావు; కాముండవై జీవసంతాన సంధానముం జేసి
యుత్పత్తికిన్ హేతుభూతుండవై భూతధాత్రిన్ బ్రమోదించు
చున్నావు; రాముండవై సర్వజీవంబులం దాత్మవై విష్ణు విఖ్యాతి
వ్యాపించుచున్నావ సాధ్యుండ వీవంచు వేదాంతవేద్యుండ వీవంచు
నాద్యుండ వీవంచు భావింతు జీవంబులన్ భిన్నరూపంబులన్ భిన్న
భావంబులన్ దోఁచి భాసిల్లు లోకైక శోభస్కరా చిత్కళా భాస్క
రా, మాని వ్యాప్తస్వరానాసమ స్వారముంగొమ్ము—నిత్యుండవో భక్త
భృత్యుండవో శిక్షితాశేష దైత్యుండవో సత్యమార్గంబునందచుర
బ్రహ్మరూపంబుతో సృష్టికిన్ మున్ను భాసిల్లు దీపంబ వీవంచు
భావించి సేవించి ప్రార్థించుచున్నాఁడ; నెవ్వాండవో నిక్కమూ
హించి భాషింప శక్యంబు గాదెల్ల వేదంబులున్ నీవ, వాదంబులున్
నీవ, శాస్త్రంబులున్ నీవ శస్త్రంబులున్ నీవ, యస్త్రంబులున్ నీవ
తంత్రంబులున్ నీవ యంత్రంబులున్ నీవ మంత్రంబులున్ నీవ

సర్వస్వతంత్రుండవున్ నీవ యజ్ఞంబులున్ నీవ యాగంబులున్ నీవ సర్వాగ్నులున్ నీవ స్వాహా వషట్కారముల్ నీవ, స్తోత్రస్వీకర్త్రైల నారాశికాంతార సంతాన సంయుక్త సర్వంసహాచక్రసంహారివిన్ నీవ; దేవా యెవం "జ్ఞాత్వా వశ్యస్వభూతాని" యన్ భావముంగర్గి వర్తించి నీనామమున్ నిన్నుఁ గీర్తించి నీవి చు వాఁడే నరేణ్యుండు పుణ్యుండు లోకాగ్రగణ్యుండు విద్యాంధ కారాంధులై బ్రహ్మవిద్యా ప్రభావంబు భావింపఁగా లేక యూశా పిశాచ ప్రభావంబునన్ కూటకై బోటిక్కై హీనులై దీనులైనీచ విద్యాసముల్లాసులై వృత్తి ధర్మంబు యంచెంచి వంచించి నీతిన్ విసర్జించి విత్తంబు నార్జించి హింసించి మాంసంబు భక్షించుచున్ మద్యమున్ గ్రోలుచున్ సోలుచున్ భోగసంపూర్ణులై రోగసంకీర్ణులై యాధికిన్ వ్యాధికిన్ సిక్కి వర్ణాశ్రమాచారధర్మంబులన్ మాని లోకుల్ దురాచారులై చోరులై జారులై క్రూరులై యన్యధర్మాను కూలాత్ములై తుచ్ఛులై మేచ్ఛులై వాచనోద్దండులై పాప భూయిష్ఠ పామందులై మందులై దేశమున్ నాశముంజేయు దుర్మార్గులై షడ్గుణాధీన చేతస్కులై యుండ సన్మార్గముంజూపి తత్త్వంబు బోధించి వాదిం సాధించి స్వాధీనులంజేసి సంప్రీతితో నుద్ధరింపంగ నేవేళ సిద్ధంబు గానుందు వెంచెందు వీక్షింప సందంద్రుఁ గన్పట్టుఁబో యేక మే వా ద్వితీయంబునాఁ గ్రాలు నీదివ్య తేజంబు భూదేవికిన్ దీప రాజంబు భక్తాళికిన్ కల్పభూజంబు నీమంద హాసంబు సుశ్రీనివాసంబు; నక్షత్రముల్ నీకు నేత్రంబులై యుండ నీకన్నులంగప్పి కార్యంబు లంజేయ నెవ్వానికేన్ శక్యమే? బూట కంబీ జగన్నాటకంబాడుచున్నావు విభ్రాంతిఁ గల్పించి నీచిత్త సంకల్పమారా యనల్పంబు, నాశక్తి యత్యల్ప మేరీతి వర్ణింపఁగా నేర్తు?నారాయణీస్తోత్ర పాత్రైకరామావ తారంబు వీక్షించి మోక్షం బుఁగాంక్షించి ధన్యుండనైతిన్ పరంధామ శ్రీరామ భూపా! పవిత్ర స్వరూపా మహాపాపవల్లీలవిత్రా స్ఫురన్నీలగాత్రా సితాంభోజ నేత్రా త్రిలోకైక జైత్రా నమద్రాజచూడామణీ రాజచూడామణీ యార్త్రరక్షామణీ భక్తచింతామణీ దేవతాగ్రామణీ సద్గుణీ నిర్గుణీ

భక్తసంత్రాణ పారీణ నారాయణా నిత్యకళ్యాణ! దుర్వార గర్వాతి రేకాసురానీక మందమూక కాకోదరా! సర్వ లోకోదరా! శాంభవీ సోదరా దేవ దామోదరా శ్రీధరా యాదరింపంగదే భక్త మందార! వందారు బృందారకస్తోమ,విజ్ఞానకందా! ముకుందా చిదానంద సామ్రాజ్య సింహాసనాసీన తేజో నిధానా పరేశా నరేశా నిరాశా ప్రిభూ శాశ్వతైశ్వర్య పట్టాభిరామా! రమానాధ! రామా! నమస్తే నమస్తే నమః

సీ. నినుఁగన్న వ్యామోహ । మునఁదల్లిదండ్రులు
నందనుండనుచు నా । నంద మొంద
అనురాగ వశమున । ననుజులు సేవించి
యగ్రజుండనుచు ని । న్ననుసరింప
మానవ శ్రేష్ఠుండౌ । మానవా తీతుండౌ
యని మానవులు నిన్ను । నభి నుతింప
అఖిల బాంధవకోటి । కత్యాప్తుఁడీ తఁడంచు
బంధు వర్గంబు నిన్ । బ్రస్తుతింప.

గీ. ఎల్ల భంగుల నెల్లరి । యుల్లములను
మెలఁగు నీవెవ్వఁడవో నాకుఁ । దెలియకున్న
మేదకుని లీల మెలఁగి భ్రి । మింపఁజేయఁ
దలఁపకును రామ శుద్ధ చై । తన్యధామ.

గీ. పౌృఢుఁడవో మూఢుఁడవో నీ స్వ । భావసరణి
నెఱుంగును నేమియు । నెఱుఁగ నట్టి
బాలకుని లిల మెలఁగి వి । భ్రాంతిఁ గొలుపఁ
దలఁపకుమ రామ శుద్ధ చై । తన్యధామ.

కం. దశరథుఁడు పుత్త్రుఁడనుచున్
దశకంఠుఁడు శత్రుఁడనుచుఁ । దనువులు విడువన్
విశదముగ మెలఁగి శాశ్వత
యశమొందితి వవనియందు । నసదృశ చరితా!

మ. పరిపూర్ణుండవు దోషహీనుఁడవు స । ర్వవ్యాపివై యుందువో
పరమాత్మా వివిధ స్వరూపములతో । భాసిల్లి రూపారూపముల్
చరియింపంగ నోపర్చువాఁడవు పరే । శా సర్వభూతాంత రా
త్మారమానాయక రామచంద్ర గుణసాం । ద్రా విశ్వసంరక్షకా"

గీ, అజుఁడు శ్రీరాము నీరీతి । నభినుతించి
నిశ్చలధ్యాన నిరతిని । నిలిచియుండ;
దశరథుఁడు చూచి రాముండు । తనయుఁడనెడి
భావమందక్క మోక్షంబుఁ । బడసె నపుడు

గీ. ఇఁతదనుకను దశరథ । నృపవరుండు
రాముమహిమంబుఁ దెలియక । బ్రహ్మమనుచు
నెఱుఁగఁజాలక మోక్షంబు । నెనయలేక
అద్రిజా యిప్పు డుద్బోధి । తాత్ముఁడయ్యె

గీ. ఎవ్వఁడుద్బోధి తాత్ముఁడై । యెఱుకఁగలిగి
భక్తి వైరాగ్య భావాను । రక్తితోడ
రాము ధ్యానించునో పర । బ్రహ్మమనుచు
అపుడు మోక్షంబు బడయు వాఁ । డప్పుఁడగును.

"ఉ. నీదయ యున్నఁజాలునని । నిత్యము నీల గళుండు నిన్నుఁ బ్రౌ
ప్లోషుని భంగి నెమ్మదిఁ ద । లంచి నుతించి తపించు; సర్వలో
కాదరమూర్తి వీవు; । భవ । దద్భుత దివ్యకథా సుధా రసా
స్వాదన మెట్లులబ్బు? భవ । పాప విమోచన పద్మలోచనా.

సీ. వ్యామోహ జలధర । వ్రాతంబు విదళింపఁ
బవనంబు నీ పదా । బ్జద్వయంబు
నిగమాంబునిధి సంజ । నిత మోక్ష లక్ష్మికి
భవనంబు నీ పదా । బ్జద్వయంబు

మునితరసందిగ్ధ । వని దగ్ధమొనరింప
జ్వలనంబు నీ పదా । బ్జద్వయంబు
కామాది దుర్గుణ । ఖలుషిత జగతికిఁ
బ్రోతయంబు నీపదా । బ్జద్వయంబు.

గీ. భూరి సంసార సాగర । మును మథించి
అమృతమును గ్రహింపఁగ మంథ । రాచలంబు
సకల జనులకు నీ పదా । బ్జద్వయంబు.
అభయ నిషంగ మంగళ । శ్యామలాంగ.

చం అనివినుతించి మ్రొక్కిదర । హాసము మోమునఁ దొంగలింప న
వ్వనరుహసంభవుండు ముని । వర్యులతోఁబటు వేదఘోషతోఁ
జనిన యనంతరంబ సుర । సంతతితోడ నమస్కరించి తా
ననుమతిఁబొంది యేగె నమ । రాధిపుఁడున్ నిజరాజధానికిన్.

ఉ అంత విభీషణుండు, కపు । లందఱు మేలని సంతసింప వా
క్కాంతుని వైఖరిన్ బొగడి । కన్నులమోడ్చి స్మరించి రామ నా
స్వాంతమునన్ వసింపు మని । శంభుఁ దరించెద నంచు జానకీ
కాంతునిఁ గాంచి తచ్చరణ । కంజములంబడి మ్రొక్కియిట్లనున్.

గీ." అసుర వరులతోఁ బోరాడి । యలసి సొలసి
వెంటనే రాజధానికి । వెడల వలెనె?
భరతుఁడున్నాఁడు గద రాజ్య । భారమునకు;
రమ్ము నాపూజలం గొమ్ము । రామచంద్ర.

గీ. అనుజ వరునితో సీతతో । నరుగు దెంచి
నా సపర్యలఁ గైకొమ్ము । నరవరేణ్య!
రాజశేఖర పూజిత । రాఘవునకుఁ
కాపురంబగుఁ గాక లం । కాపురంబు.

గీ. అసుర సామ్రాజ్య రత్నసిం । హాసనమున
నీవు రాజిల్లినం జాలు । నీరజాక్ష!
తాపము లణంచు నీనామ । రూపములను
అనిశము స్మరింపఁ బూజింప । నగును నాకు.

గీ. పుష్పక విమానముం గొమ్ము । పురుషసింహ!
రమ్ము నా పురమ్మునకు వి । శ్రాంతిఁ గొమ్ము
అనిన సుందర దరహాస । మంకురింప
దనుజ పతిఁ జూచి యిట్లనె । నిన కులుండు.

"చం. అలఘు చరిత్ర నీవొసఁగు । నట్టి సపర్యలఁ గొంటి, లిప్తమేన్
నిలువఁగ రాదు పోవలయు । నిర్ణయ వేళను; నిశ్చలుఁడు ని
ష్ఠులుఁడు దృఢవ్రతుండు భర । తుండు సహింపఁడు వేళ దప్పినన్
దలఁపక వహ్నిలోఁ బడును । ధ్వంసము గన్ రవివంశ మిప్పుడిన్.

గీ. అఖిల కష్టంబుల సహించి । యాహవమున
నాకుఁ దోడ్పడి నట్టి వా । నరుల నీవు
తనియఁ జేసినఁ జాలు నన్ । దనిపినట్లు
సంతసించెద దానవ । క్ష్మాతలేంద్ర.

చం. ఫలములఁ దెత్తువో మధుర । భక్ష్యములన్ దనివోవ నిత్తువో
వలువల, విల్వయింతయని । వా కొనరాని యనర్ఘరత్న రా
శులఁ గొనుఁ డంచొసంగెదవొ । చూచెద నేఁ గనుదోయి విందుగా
నలరెద నే మొసంగెదవొ । యాశ్రితకోటికి దానవేశ్వరా.

గీ. అనిన విని హస్తముల మోడ్చి । దనుజ విభుఁడు
ఇన కులునిఁ జూచి నవ్వుచు । నిట్టు లనియె;
"నీవు కోరిన దొనరింతు । నీ ఋణంబ
ఆశ్రితావన కామ లో । కాభిరామ.

చం. ఫలములఁ దిచ్చెదన్ మధుర । భక్ష్యములన్ దనివోవనిచ్చెదన్
వలువలు విల్వ యింత యని । వాకొన రాని యనర్ఘరత్నరా
శులు గురిపించెదన్ వినుము । చోద్యముగా వడగండ్లరీతి; నీ
వలచిన నే మొసంగుటకు । నైనను జాలమునే రఘూద్వహా.

గీ. అంబరమునుండి యాడంబ । రంబుమీఱ
అంబరంబుల స్వర్ణ ర । త్నాభరణము
లఖిలవానర వితతికి । హర్షమొదవఁ
గ్రుమ్మరించెద శ్యామల । కోమలాంగ.

గీ. అనఘ శ్రీరామ నీయాజ్ఞ । నాదలఁగొని
ఎట్టిపనికైన వెనుదీయ । నిది ధ్రువంబు;
ఒక్క త్రుటిలోన సర్వంబుఁ । జక్కఁజేతు
నని విభీషణుఁ డసురుల । కానతిచ్చె.

"చం. మధుర పదార్థకోటి నస । మాన ఫలంబులఁ బుష్పరాశులన్
మధురస భాండకోటిని వి । మానముపైపడిఁ బంపు డాపయిన్
రథముల తోడఁ దెండు బహు । రత్నమయాభరణాదులన్ మనో
రథములు దీఱెనంచు రఘు । రామునితోఁ గపు లుల్లసిల్లగన్.

ఉ. ఇప్పుడ సర్వవస్తుచయ । మెల్లవిధంబుల సంగ్రహింపఁగా
నొప్పును మీకు మార్పులుక । నోపరు పౌరులు; నాదునానతిన్
దప్పిన రాము నానతిని । దప్పిన యట్ల వినుండు నేర్పుమైఁ
జెప్పిన యట్లొనర్చ యతి । శీఘ్రగతిన్ జనుదెందు పొండికన్.

చం. అనవిని దానవోత్తముని । యానతి నాదలఁ దాల్చి రామభ
ద్రునకు నమస్కరించి యని । రుద్ధగతిన్ పురి కేగి, సర్వ వ
స్తు నిచయమున్ గ్రహించిదను । జల్ చనుదెంచి యొసంగినంత నే
కనుఁగొని సంతసించి రఘు । కాంతుఁడు మెచ్చుకొనెన్ విభీషణున్.

"చం. వినుము విభీషణా దనుజ । వీరులు పౌరులు సన్నుతింప వ
ర్తనమునఁ గట్టినాఁ డవిది । తథ్యము గానియెడన్ క్షణంబులో
దనుజులు సర్వవస్తుసము । దాయముఁ దెచ్చి యొసంగువారె? నా
మనమున నేఁ బుట్టినట్టి యది । మానవు డన్ విడనాడె నేటికిన్."

చం. క్షితిపతిఁ జేసితిన్ దనుజ । శేఖరు తమ్ముని మిత్రరత్న మం
చితుఁడు ప్రజానురాగియగు । నీయని యించుకయంత సంశయిం
చితి; ననుకూలభావముఁ । జేకురు జీవులకెల్ల సౌఖ్యముల్
హితమతి నీవు రాజ్యరమ । నేలఁగఁ జాలెదు సంతసించితిన్.

గీ. అనిన విని విభీషణుఁ డిట్టు । లనియె నవఘ
నీదు సంకల్ప మూహింప । నిరుపమాన
మనుకొనినయట్ల కార్యంబు । లగును గాక
నీదు కార్యం బమోఘమ్ము । నెగడుఁ గాక.

ఉ. శ్రీదయితా యథార్థము వ । చించెద నీపదసేవకుండు లో
కాదర వర్తనంబుఁ గల । యట్టి ఘనుండగు నెల్లవేళలన్
నీదయయున్నఁ జాలు రజ । నీచరులెల్లరు నాకు భృత్యులై
కాదనకుండఁ జేయుదురు । కార్యములన్ కనుఱెప్పపాటునన్.

గీ. అని విభీషణుఁ డెల్లర । నాదరించి
ఆసన మొసంగి మధుర భ । క్ష్యములఁ బెట్టి
వివిధ ఫలముల నిచ్చి సం । ప్రీతితోడ
పుష్పకంబెక్కి యంబర । మునకు నెగసి.

గీ. "వివిధ వస్త్రాద్యలంకార । వితతిఁ గొనుఁడు
గైకొనుఁడు రత్నరాశులఁ । గాంచుఁడీట"
అనుచు వర్షించి యెల్లరఁ । దనియఁ జేసెఁ;
జూచి హర్షించి రినకుల । శూరవరులు;

చం. సకలచరాచరంబులకు । శాశ్వత సౌఖ్యవిధాయకుండు సూ
ర్యకుల విభూషణుండు తన । తమ్మునితో జగదేకమాతతో
సకసకనవ్వుచున్ నిలిచె, । వానరకోటి యొనర్చు నట్టి వే
షకలు వికారచేష్టలుఁ గ । నుంగనుఁ జూడ ముదావహంబుగాన్

ఆ. జాంబవంతుఁడు వీక్షించి । సంతసించె
భానుపుత్త్రుండు పరికించి । ప్రస్తుతించె
అంగదుఁడు మేలు మేలని । యభినుతించె
హనుమ దీపించె నిశ్చల । ధ్యానమునను.

శా. ఆవేశన్ దనుజావతంసుఁడు విమా । నారూఢుఁడై రామ భ
క్త్యావేశంబున దేహమున్ మఱచి తా । స్వశ్రేణి హర్షించి సం
భావింపంగ సమస్త రత్నకర కా । వ్రాతంబు మేఘాకృతిన్
వే వర్షించె సమోఘవైఖరిని వృ । ష్టివ్యాజ మల్లాడఁగన్.

ఉ. మానవు లర్హకంబు నిగ । మంబుల నెల్లఁ బఠించి యెవ్వనిన్
ధ్యానమొనర్తు రంబుజభ । వాద్యమరేశ్వర ముఖ్యులెవ్వనిన్
గానమొనర్తు రట్టి త్రిజ । గన్నుత సచ్చరితుండు రాముఁడ
వ్వానరకోటితోడ నని । వార్యగతిన్ విహరించె నవ్వుచున్.

ఉ. నూతనవస్త్రసంతతి మ । నోహర వైఖరిఁ దాల్చి వర్ణనా
తీత సువర్ణరత్న వి । తతిన్ దనివోవఁ బరిగ్రహించి సం
ప్రీతమనస్కులై కపులు । వేయి విధంబుల సన్నుతించి య
జ్ఞాత హితాన్వయాంబునిధి । చంద్రునిఁ గాంచి నమస్కరింపఁగన్

మ. రమణీయాంబర కాంచనాభరణముల్ । రాజిల్లఁగా మందహా
సముఖాంభోజములన్ పరిపూర్ణమగుచున్ । సంతోషముప్పొంగ శ్రీ
రమణీధాముఁడు రామచంద్రుఁడు కపి । వ్రాతంబు వీక్షించి లో
నమితానందముఁ బొంది మెచ్చుకొనదై । త్యాధీశునిన్ దైత్యులన్.

గీ. హనుమ దంగద ప్రముఖ వీ । రాధివీరు
లమిత భక్తితో శ్రద్ధతో । నాలకింప;
నఖిల వానరవీరుల । నాదరించి
మృదుతరోక్తుల నిట్లనె । నినకులుండు.

గీ. అఖిల కష్టంబులకునోర్చి । యాహవమున
ననుఁ గృతార్థుని జేసిన । ఘనులు మీరు;
మీఋణముఁ దీర్ప శక్యంబె । మిత్రులార
కరుణఁ గైకొందు నానమ । స్కారములను.

చం. ఒకనికిఁ గీడుమూడినపు । డోపికతో నుపకారబుద్ధి నిం
కొకఁడు తొలంగఁజేయు టది । యుత్తమధర్మము; ధర్మబుద్ధితో
త్రికరణశుద్ధితో ననుఁ ద । రింపఁగఁజేసిన మీ పవిత్ర పా
ద కమలధూళి నౌదలను । దాల్చి కృతజ్ఞత వెల్లడించెదన్.

గీ॥ నీరసములయ్యు గుణములన్ । విస్తరిల్లి
యన్నమానావనంబున । నఖిలకష్ట
ములకు నోర్చిన కార్పాస । ఫలములట్టు
లలరు నలఘుల ననిశంబు । నభినుతింతు.

గీ॥ మీరలు వనాటులయ్యు సం । ప్రీతితోడ
నరుని నన్ను సంరక్షింప । నరుగుదెంచి
సంకటంబుల సైరించి । జయమొసంగి
రనిశమున్ మిమ్ము వినుతింతు । నాప్తులార.

ఉ. పెండ్లికి వచ్చినట్లు కపి । వీరులు వచ్చి పెనంగి రాజిలో;
బండ్లకొలంది దైత్యకుల । వర్యుఁడొసంగిన రత్నరాశులన్
పండ్ల మనోజ్ఞవస్త్రముల । భక్ష్యములన్ దనివోవఁ గైకొనం
డిండ్లకుఁబోయి యింకసుఖ । యింపుడు హాయిగ నెల్లకాలమున్.

ఉ. వానరులార; మీబలము । పెంపున సర్వ జగద్భయంకరున్
దానవవీర మల్లుని । దాకి వధించి జయంబుఁగొంటి స
న్మానములన్ గ్రహించి పవ । మానజవంబున నిండ్ల కేగుఁడీ
నేను విమానయానమున । నేగవలెన్ నిజరాజధానికిన్.

ఉ. గాసిలి వేచివేచి చిర । కాలమునుండి తపించుచుండ్రి మీ
కోసము చూచుచుంద రది । గో యిదిగోయని బంధువర్గము
ల్లాసవికాసముల్ ముఖము । లన్ దళుకొత్తగ నేగి యోగ మ
భ్యాసము సేయుచున్ గృహము । లందుసుఖింపుడుసఖ్యులాత్మలై.

గీ. కలసిమెలసితిమి ప్రవాహ । కాష్టముల వి
ధానఁ గొంతకాలముదాక; । తిఱి ఘటిల్లె
నిప్పుడు వియోగముం బొందఁ । దప్పదింక
మఱవకుఁడు నన్నుఁ గపులార । మాన్యులార.

గీ. కలుసుకొంటిమి మనయొక్క । కార్యమునకు
కష్టముఫలించె దైవంబు । కరుణ కలన
నన్ను మఱవకుఁడభి వందన । ములఁగొనుఁడు
సెలవొసంగుఁడు వెడలుఁడు । నెలవులకును.

గీ. అనిన విని యెల్లకపులు రా । మునకు మ్రొక్కి
బహువిధంబులఁ బ్రణుతించి । ప్రణతులగుచు
"పుష్పక విమానమునను నీ । పొలుపుఁ గాంచి
హర్షమిగుకొత్త నరిగెద । మఘ విరామ."

గీ. అనిన నవ్వుచు వినకులుం । డినసుతాది
హనుమదంగద ప్రముఖులఁ । గనినయంత
"అనుమతింపుము మేము ని । న్ననుసరింతు"
మనిన వారల నెల్లర । నాదరించి.

చ. దనుజవిభున్ విభీషణునిఁ । దప్పక రావలె నంచుఁబల్కి తా
జనకతనూజతోడ నను । జన్మునితోడ విమాన మెక్కినం
తనె హనుమంతుఁడున్ దనుజ । నాథుఁడు భానుసుతాదివీరులున్
మనములసంతసించుచు వి । మానము నెక్కిరి సక్రమంబుగన్.

ఉ. దివ్యవిమాన ముత్తరపు । దిక్కునకుంజని నిల్చినంత నే
నవ్యవిభూతి నెమ్మొగము । నన్ దళుకొత్తఁగఁగ్రాలు రామునిన్
దవ్యముఁగన్న పేదల వి । ధంబునఁ గన్గొని యెల్లదేవతల్
శ్రావ్యముగా నుతించిరి ది । శావలయంబు ప్రతిధ్వనింపగన్.

ఉ. మించినవేడ్కతోడ విర । మింపక యత్తఱి వేల్పులెల్ల మ్రో
గించిరి దేవదుందుభులఁ । గేల్గవమోడిచి యాడి పాడి వ
ర్షించిరి పుష్పవర్షము శ । చీపతి ముఖ్యదిగీశులెల్ల హ
ర్షించిరి సర్వలోకముల । జీవులకున్ ప్రమదంబు నిండఁగన్.

శా. సీతా లక్ష్మణవాయునందనులు సం । సేవింప సుగ్రీవుఁడున్
చేతో మోదముతో విభీషణుఁడు భా । షింపంగ లోకైక వి
ఖ్యాతిన్ శోభిలు రాముఁబుష్పక విమా । నారూఢు వీక్షించి సం
ప్రీతిన్ మ్రొక్కిరి భూతలస్థ కపులు । ద్వేల ప్రమోదంబునన్

వానరకృత శ్రీరామస్తవము.

శ్రీమద్భక్తవశీకర రామ
బ్రహ్మజ్ఞాన విరాజిత రామ
భర్గబ్రహ్మ భ్యర్చిత రామ
దుర్గాపూజిత దుర్జయ రామ
బుద్ధిజ్ఞాన ప్రబోధిత రామ
సనక సనందన సన్నుత రామ

సర్వజగన్నుత సద్గుణ రామ
బృందామానస విహారణ రామ
బృందారక కుల విభుహితరామ
దశరథ వంశోద్ధారక రామ
జననీ జన మత శైశవ రామ
మార్తాండాన్వయ మండన రామ
మాయామోహిత మానవ రామ
విశ్వామిత్రా విష్కృత రామ
మునిలబ్ధాస్త్ర ప్రమోదిత రామ
ఆసుగ సంక్షిప్త ఘురరామ
తాటకమర్దన దశరథరామ
మునిసతి శాపవిమోచనరామ
ప్రాణప్రద వరపదనఖరామ
గౌతమ మునిసుఖ కారణరామ
మునిసుత పాదాంభోరుహరామ
గారీశ ధనుష్ఖండనరామ
దూరీకృత నృపదోర్బలరామ
జనకమనోరథ సార్థకరామ
క్షోణీతనయా శోభితరామ
వాణీశాముగ వందితరామ
భార్గవ దోర్బల భంజనరామ
ప్రణతాశ్రిత జనరంజనరామ
పరిపాలిత పితృ వరయుగరామ
పరివర్జిత నృప వైభవరామ
కానన విహరణ కౌతుకరామ
భార్యాసోదర పరిచరరామ
బుధనుతగుహ సంపూజితరామ
ప్రక్షాళిత పదపంకజరామ

తాపస వేషోద్భాసితరామ
భరత ప్రార్థిత పాదుకరామ
మునినుత రవికుల భూషణరామ
దారుణదైత్య విదారణ రామ
సంరక్షిత మునిసంచయ రామ
పంచవటీ తట భాసురరామ
సుమశర సన్నుత సుందరరామ
శూర్పణఖాముఖ శోణితరామ
ఖరదూషణ బలఘస్మరరామ
కాంచన హరిణాకర్షితరామ
మారీచాంతక మానవరామ
సుదతీదూషిత సోదరరామ
పరహృత మాయా వనిసుతరామ
రమణీవంచిత రావణరామ
లలనాన్వేషణ లాలసరామ
ప్రకటిత విధురా భావణరామ
కుహనానాటక కోవిదరామ
సందర్శిత ఖగ సత్తమరామ
శబరీ ఫలరస సహృదయరామ
మారుతసుత సంభావిత రామ
భాస్కరనందన పరిచయరామ
శరనిహత వనేచరవర రామ
అభిషిక్తాజిహి తాత్మజరామ
వానరసేనా వందితరామ
ప్రేషిత హనుమద్విక్రమ రామ
భస్మీకృత రిపుపట్టణరామ
వరచూడామణి ప్రముదితరామ
వారిధివేలా వాసకరామ

శరణాగతరిపు సహృదయరామ
శయనీకృత కుశ సంచయరామ
జలధిస్మయ హృచ్ఛరధరరామ
శివప్రికేశవ సమ శేముషిరామ
హృసు సైకత లింగేశ్వర రామ
శరనిధిబంధన సాహసరామ
ప్రచలిత లంకాపట్టణరామ
శార్వర దానవ ఖండనరామ
ఖండిత దుర్భర కర్బురరామ
దండితదుర్జయ దానవరామ
దానవమర్దన తాండవరామ
అభ్రంకష రక్తార్ణవ రామ
ఘటకర్ణాసుర గజహరిరామ
సంచలితాసుర సత్త్వమరామ
దానవమాయా ధర్షితరామ
ఇంద్రజి శర బద్ధేంద్రియ రామ
సురరాడ్జిత్ సంక్షోభితరామ
అనుజవినిర్జిత హరిజిత్ రామ
అసురేశ్వర పుత్రాంతక రామ
నిస్సాణ రవోన్నిద్రిత రామ
రాద్రోత్రైజిత రావణరామ
రావణకంఠీరవ రణరామ
దశకంధర శరతాడితరామ
శరఖండిత రిపుసాధనరామ
ఊహాతీత బలోన్నతరామ
అతిమహిమాన్విత యతివరరామ
పిలయోగాగ్రిగ్రహ విగ్రహరామ

భీకరదశగళ విదళనరామ
బ్రహ్మాస్త్రహత రావణరామ
సంతృప్త విభీషణ నుతరామ
నవదానవ ధవ నందితరామ
సంతర్పిత కపిసంచయరామ
పరిపోషిత వరవానరరామ
మహిమాన్వితవై మానికరామ
పరిపాలిత నరవానరరామ
నరసింహస్తుత నామారామ
శ్రీమదయోధ్యా సీతారామ
అఖిల జగజ్జీవాత్మారామ
భక్తజనావన పావనరామ
పాపవిమోచన భాస్కరరామ
వైరాగ్యప్రద వర్తనరామ
అతుల స్వార్థత్యాగీరామ
సుజ్ఞానప్రద సుచరితరామ
యోగీశ్వరనుత యోగీరామ
మాయామానుష మాధవరామ
నిగమాంత చరన్నిర్గుణరామ
త్రిభువన సన్నుత నృపవరరామ
గౌరీశివనుత గౌరవరామ
ఆమయ హరనామామృత రామ
సద్భక్తాశ్రిత చందనరామ
బ్రహ్మార్పిత శతవందనరామ
జయజయ జననుత జగదభిరామ
జయజయ జలద శ్యామారామ
జయజయ లక్ష్మీస్థావర రామ

జయజయ మునినుత సాత్త్వికరామ
శుద్ధజ్ఞాన సుశోభితరామ
భర్గబ్రహ్మాద్యభ్యర్చిత రామ
రామారామ నిరంజనరామ
రామారామ పరాత్పరరామ

కం. రామారామా జగదభి
రామారామా శ్రితజన । రంజనరామా
రామారామా సీతా
రామా విడనాడఁదగునె । రాఘవరామా.

గీ. అఖిల గుణధామ శ్రీరామ । రఘువిరామ
ఆశ్రితావనకామ ప । ట్టాభిరామ
రుద్రనుతనామ పుణ్యశా । రూఢరామ
వందనము నీకు శతకోటి । వందనములు.

గీ. రామభక్తికి సాటిసా । మ్రాజ్యమెద్ది
రామనామంబుఁబోలుమం । త్రంబులెవ్వి
మంగళము కోమలశ్యామ । లాంగమునకు
వందనము రామపాదార । విందములకు

గీ. అనుచువానరులతిభక్తి । నాడిపాడి
రాసవము గ్రోలినట్టుల । నాదమఱచి
రామపాదార విందమ । రందపాన
మత్తచిత్తుల కేటికి । మద్యరసము.

గీ. బాణవేగంబుఁ ద్రుటిలోనఁ । బరిహసించి
వాయువేగంబు నాముందు । వ్యర్థమనుచు

వడి మనోవేగము జయింప । బయలువెడలె
పుష్పకవిమాన రాజము । భోజనయన.

గీ. పుష్పకము తొల్త మెల్లఁగఁబోవుతఱిని
అవనిజంబులు నడచిన । యట్టులుండె;
తమకుఁదోఁబుట్టు వవనిజ । తరలెననుచు
ననుసరించిన వేమొ యు । సార్యతనయ.

గీ. పుష్పకవిమాన మధ్యస్థ । భూరిరత్న
సింహపీఠికా సీనుఁడై । చెలువుమీఱు
రాఘవునితోడ జానకి । రాణమీఱె
స్వర్ణగిరి శృంగజలధర । చపలఁబోలి.

ఉ. శీతలవాతపోత మతి । శీఘ్రగతిన్ చనుదెంచి పుష్పసం
ఘాతమనోజ్ఞ వాసనలఁ । గైకొనియెల్లెడఁ జల్లనల్లరున్
చేతములన్ సుఖింప రఘు । శేఖరుఁడంతట నుల్లసిల్లుచున్
సీతకుఁజూపె నుగ్రరణ । సీమ విమానము బోవుచుండఁగన్.

సీ, జానకీచూచితే । సంగ్రామరంగఁబు
నతిభయంకరశోణి । తార్ణవంబు
హనుమదంగదవీరు । లసురులనెదిరించి
సంహరించినయట్టి । స్థానమిద్ది
కుంభకర్ణునెదిర్చి । కూల్చినస్థలమిద్ది
రావణికుంభిలా । రణ్యమిద్ది
పతిఁ గూడ సతిచితిన్ । బడినట్టితావిద్ది
రావణుఁబోరిగొన్న । రంగమిద్ది.

గీ. అది విభీషణుఁగలసిన । యట్టిస్థలము
ఇదిగో సేతువు వీక్షింపు । మిందువదన

ఇదిగో నేఁబ్రతిష్ఠించితి । నెల్లమునుల
యనుమతిన్ రామలింగేశు । వరయుమబల.

గీ. ఇట్లు క్రమముగఁ జూపించి । యినకులుండు
అవనిపుత్రిక నలరించి । యలరుచుండ
గగనమునఁ బుష్పక విమాన । గమనవేగ
మంత్యకంతకు హెచ్చె న । త్యద్భుతముగ.

సీ. సౌందర్యవతినీమధ్య । శబరాలయశ్రేణు
లిచటనచ్చట బొమ్మ । రిండ్లఁ బోల
బహుభీకరాజాను । బాహువనాటులు
సంచరచ్ఛిశువుల । సరణిఁ దోప
అత్యున్నతములైన । యవనీధరంబులు
బొంగరంబు లవంగఁ । బొలుపునింప
పర్వతంబులనుండి । ప్రవహించునదులెల్ల
పరుగిడుపాముల । పగిదినొప్ప.

గీ, ఎంతయున్ వింతగాఁ జూచి । స్వాంతమలర
సంబుజాక్షునకుంజూపె । నవనిపుత్రి
పవనవేగోపమాన పు । ష్పక విమాన
మతులగతి నాకసంబున । నరుగువేళ.

గీ. దిశల దీపించు నద్భుత । దృశ్యములను
జానకీరామభద్రులు । సంభ్రమమున
నరసఁ బరికించుచుండఁ బు । ష్పకవిమాన
రాజమేతెంచె దండకా । రణ్యమునకు.

గీ. ఎప్పుడు విమానమెక్కితి । మెట్టులవ్వె
దండకారణ్య భాగమ్ము । దర్శనంబు

ఒక్కత్రుటిలోన ననుచు న । య్యుర్వీపుత్రి
స్వప్నము విధానఁదలఁచెనా । శ్చర్యమునను.

ఉ. పుణ్యుఁడు రాఘవుండు హత । పుణ్యజనుండు వనాగ్రిగణ్యతా
రుణ్యము సత్త్రపోజిత వి । రోధ మృగాన్విత సాంద్రదండకా
రణ్యము సన్మునీశ్వర శ । రణ్యము సత్ఫల పుష్పవృక్ష లా
వణ్యముఁ గాంచిడిగ్గెఁ బరి । వారముతోడ విమానరాజమున్

ఉ. సత్యపరాక్రముండసుర । సంఘముఁగూల్చిన నాటినుండి దౌ
ర్గత్యముఁబాసి భాసిలె న । రణ్యమనేక మునీంద్రబృంద సాం
గత్యమునన్ సతంబుఁగ్రతు । కర్మపరాయణులైన మౌను లా
దిత్యులఁదన్ని నిర్భయగ । తిన్ విహరించుచునుండిరచ్చటన్.

గీ. పుష్పకము పొంతను నగస్త్య । మునివరుండు
చని రఘూద్వహులంజూచి । సంతసించి
ఎలమిఁబరివార వర్గంబుఁ । బలుకరించి
ఆశ్రమమునకుఁ దోడ్కొని । యరుగుదెంచె.

ఉ. రావణకుంభకర్ణముఖ । రాక్షసకోటిని సంహరించి ధ
ర్మావన జీవనుండినకు । లాఢ్యుఁడు రాముఁడు వచ్చె నాజగ
త్పావనమూర్తి దర్శనము । పాపవినాశనమంచు శ్రద్ధతో
నావనసీమనున్న మును । లందఱువచ్చిరి సత్వరంబుగన్.

ఉ. ఇందిరకుద్దిష్టమైన వన । జేక్షణకున్ విభుఁడైన యా జగ
త్సుందరు రామచంద్రుముని । పోములుచూచి ప్రమోదితాత్ములై
అందఱు నొక్కసారి విన । యానతులై వినుతించి యోదశ
స్యందన నందనాయని సు । మాక్షతలన్ వెదజల్లిరాదలన్.

గీ. అంత శ్రీరాముఁడెల్లర । నాదరించి
చేతులనుమోడ్చి వినుతించి । క్షేమమడిగి

మీ కరుణ కేనుపాత్రుఁడ । మేఁదకుఁడను
ఎలమి నన్నేలుకొనుఁడు ము । నీంద్రులార.

గీ. తనను సహధర్మచారిణిం । గొనిన పరుని
సంహరించుట మనుజనై । జంబకాదె
ఇంక లోకుల కుపకార । మేమికలదు
ప్రోలికుపకారమా యాలి । నేలికొనుట.

గీ. సన్మునుల తపోబలమను । చాపమూని
వారిశాపములనెడిరో । పములఁదొడిగి
అసురసంఘంబుఁ గూల్చితి । ననఘులార
కరుణఁగైకొండు నా నమ । స్కారములను.

గీ. ఘనులు లోకసన్నుత పుణ్య । ఖనులుమునులు
వారలొసఁగిన యట్టి దీ । వనలవలన
విజయలక్ష్మిని గృహలక్ష్మి । వేగ్రహించి
విపులసామ్రాజ్య లక్ష్మికై । వెడలుచుంటి.

గీ. ఆర్యవరులార? మీయాజ్ఞ । నవధరించి
చేయవలసినకార్యముల్ । చేసినాఁడ
సేవకుఁడనేను నన్ను నా । శీర్వదింప
శీఘ్రముగరండు పట్టాభి । షేకమునకు.

చ. ఘనులు పవిత్రచిత్తులు జ । గన్నుతదివ్య తపోబలాఢ్యు ల
వ్వనజభవాదిదేవతల । ప్రస్తుతికెక్కిన సాధువర్తనుల్
మునులు మహానుభావులతి । పూజ్యులు వారలొసంగునట్టి దీ
వనలకు నాదుజీవనము । పావనమౌఁగద యెల్లభంగులన్.

గీ. అనుమతి నొసంగి ననుఁబంపుఁ । డనఘులార
సూనృతవ్రతుభరతునిఁ । జూడవలయు

పను తపసిత్తి నేని స । హింపఁడతఁడు
చాల కఠినుఁడు వ్రతపరి । పాలనమున.

గీ. అనిన విని బాగుబాగని । యభినుతించి
సామగానంబొనర్చి పు । ష్పములతోడ
నక్షతలఁజల్లి యాశీస్సు । లందఁజేసి
భక్తి దైవార మును లెల్లఁ । బలికిరిట్లు.

గీ. "శోకములణంచినట్టిసు । శ్లోకచరిత
సింహపీఠిక నిన్నువీ । క్షింపవలయు
లోకసన్నుత పట్టాభి । షేకమునకు
రాకయుఁదుమె రణరుద్ర । రామభద్ర."

మ. వధియించెన్ విధివంశ సంభవుని భూ । భారంబువారించె మా
వ్యథలంబాపిన యాదివిష్ణువని సం । భావించి మౌనీంద్రులి
త్యధికామోదమునన్ నుతింప వినతుం । డై మ్రొక్కి సీతాధవుం
డధిరోహించె విమానరాజము నయో । ధ్యాదర్శనోత్సాహియై.

చ. ఖగసముదాయమందొక ఖ । గంబువిధాన విమానమొప్ప శౌ
రిగరుడవాహనుండయి చ । రించినయట్లురఘూద్వహుండు వే
నగములదాటి ఘోరవిపి । నంబులనెల్ల నతిక్రమించుచున్
గగనతలంబునన్ జనియెఁ । గన్నులకున్ మిఱుమిట్లు గొల్పుచున్.

సీ. నీలమేఘమ్ముడాలు । నిరసించి ప్రవహించు
యమునానదిం జూడు । మంబుజాక్షి.
వజ్రంపుఁదళుకులఁ । బ్రభవింపఁగాఁజేయు
గంగానదిం జూడు । కమలపాణి
సకలపాపంబుల । సంహరించెడి త్రివే
ణీసంగమముఁ జూడు । నీలవేణి

అత్యంతపావన । మైన ప్రయాగంబు
క్షేత్రరాజముఁజూడు । కీరవాణి.

క. కేతనాస్వత్తోత్తుంగని । కేతనాది
సార్వస్వ సముదాయసముపేత । మదె యయోధ్య;
జన్మభూమినిఁ జూచితి । జననిఁజూడఁ
జిత్త ముప్పొంగు చున్నది । చిగురుబోణి.

ఆ. వె. భోగలాలసుండు । పురుషాధముఁ డెవాఁడు
జన్మభూమియందు । జననియందు
శ్రద్ధ భక్తి లేక । సంచరించునో వాఁడు
కుక్షి గాదె నరక । కూపమునను,”

గీ. అనుచు రాముండు పలుకుచు । న్నంతలోన
అవ్విమానంబు పురి దక్షి । కరుగ దెంచె
అమర నది దాటినంతనె । యవనిజఁగని
ఇట్టులనియెను నవ్వుచు । నినకులుండు.

గీ. “రాఘవులతోడ నేను సు । రక్షితముగ
మగిడివచ్చిన యపుడునిన్ । మఱవకుండ
మ్రొక్కులర్పింతు నని నాడు । మ్రొక్కుకొంటి
నమర నదిఁగాంచి; మఱచితే । యవనిపుత్రి.”

గీ. అనినవిని జానకీదేవి । దనుజవిభునిఁ
గనినయంతనె యాతఁడు । జనకపుత్రి
ఇంగిత మెఱింగి మెల్లగ । గంగదరిని
భువికి నవతరింపఁగఁజేసెఁ । బుష్పకమును.
గీ. భర్త వచియించినట్లు స । ద్భక్తితోడ
ఉత్తమతరంగ కలితభ । గ్గోతమాంగ

గంగఁదిలకించి విమలాంత । రంగమునను
మొక్కి కల్పించి యుప్పొంగె । భూతనూజ.

ఉ. తోయముఁజూచినన్ సకల । దోషములన్ హరియింపఁజేయుగం
గాయమునా సరస్వతులఁ । గాంచి నమస్కృతులిచ్చి రాముఁడా
ప్యాయము నెక్కొనంగఁబరి । వారసమేతముగా మునింగి వా
లాయముగా నొసంగె విపు । లంబుగ విప్రులకెల్ల దానముల్.

ఉ. పిదప రాముండు నిట్టూర్పు । విడిచి యెలమి
బురవరముఁజూచి దేహంబు । పులకరింప
కనులఁగన్నీరు మున్నీరు । గాఁద్రవించి
ఎల్లరంజూచి సతిఁజూచి । యిట్టులనియె.

ఉ దుర్గపరీతము గ్రితర । దోర్బలనిర్జితసర్వశత్రురా
డ్వర్గము సన్నునింద్రిబుధ । వర్గధరామరబృందభూతల
స్వర్గము జన్మభూమిఁగని । జన్మము సార్థకమయ్యె నంచు నై
సర్గికతోషమున్ బడయఁ । జాలితి జానకి యిన్ని నాళ్ళకున్.

గీ. అనిహనుమఁగనిరమ్మని । యభినయించి
పురవరంబునకుంజని । భరతుఁజూచి
ఆగమనవార్త యెఱిఁగింపు । మనినసతఁడు
బ్రహ్మవర్చస్సుదీపింప । బయలువెడలె.

శా. కారుణ్యాంబుధి యేగుదెంచెననుచున్ । తమ్మాదేవులగ్గింపఁగా
శ్రీరాముండు ప్రమోదితాత్ముఁడయిదా । త్రీపుత్రితోడన్ నిరా
కారుండచ్యుతుఁడాశ్రయించినప్రియా । గక్షేత్రరాజంబునన్
ఘోరామిన్ దోలఁగించు పావనపదాం । భోజున్ భరద్వాజునిన్.

ఉ. గాంచి నుతించి దీవనలఁ । గైకొని యిట్లనె దైత్యకోటి సా
ధించితిలోకకంటకుల । ధించితి మానులచింతఁదీర్చి యే

తెంచితిరాజ్యభారముద్ధృతిన్ గ్రహియింపఁగ నిశ్చయించితిన్
ముంచిమహార్తి మేర్పడఁజేసి । మున్ననలన్ గయికొందు మ్రొక్కెదన్.

సీ. అడవులఁ జరించి క్లేశంబు । లనుభవించి
కపులతోఁ గూడి నాభార్య " నపహరించె
నను నెపంబునఁ గూల్చితి । నసురవిభుని
స్వార్థమునకో లోకోపకా । రార్థమునకో.

గీ. మానినవశిష్ఠుముహూర్త । మహిమవలన
సద్వ్రతముఁ గొంటి ఘోరాట్వ । న్నిస్త్రియమున
మీముహూర్తంబుకంటెంత । మేలుగలదో
అనుచు నాశించి వచ్చితి నార్యవర్య.

చ. భరతుఁడు నాకు నెనోసఁగు । పాదుకలం గొనియేగుదెంచి భూ
భరము భరించి రాజ్యపరి । పాలనమొక్కొయొనర్చె నాతఁడీ
ధరణి గ్రహింప నొల్లఁడిక । తథ్యము నేను పరిగ్రహింపఁగన్
దరుణము దాపరించె నని । నన్ విని సన్మునివర్యుఁ డిట్లనున్.

గీ. నూతనుఁడవయ్యె నీవు స । నాతనుఁడవు
నీకుఁ గావలె నెముహూర్త । నిర్ణయంబు?
నిరుపమానంబు నీమనో । నిర్ణయంబు
హృదిఁ దలంచిన యట్లువ । ర్తింతు నీవు.

గీ. ఆత్మ నను కొన్న యట్లు కా । ర్యములొనర్చు
ప్రభువరుండవు నీవు; స । ర్వజ్ఞమూర్తి
నీదు సంకల్పమునకు నీ । నియమమునకు
సమయమిదియంచు వచియింప । శక్యమగునె.

గీ. అఖిల లోకేశ్వరుండు ధ । ర్మాసనమున
నిత్యము మెలంగు శాశ్వత । సత్యమూర్తి

రత్నసింహాసనంబునఁ । గ్రాలుచుండఁ
గాంచెదంగాక కన్నుల । కఱవుదీఱ."

చ. అనవుడు రామభద్రుఁడన । ఘా మునినాయక మత్పురంబు పా
వనము గాఁగాక నీపద । పద్మరజంబున నాలసింపఁగాఁ
జనక వియోగదుఃఖమునఁ । జాలకృశించి తపించుచుండ్రిమా
యనుజులుఁ దల్లులున్ మఱియు । నాదఱుఁ బోవలెసత్వరంబుగన్.

గీ. అనిన విని రాముని గని । మునివరుండు
చంద్రునింగన్న సంద్రంబు । సరణి నలరి
ఇపుడయే తెంతు నీతోడ । నివను లేదని
అనిబయలు దేరె; శ్రీరాముఁ । డాత్మనలరె.

గీ. అసురులవధించి శ్రీరాముఁ । డరుగుదెంచె
ననెడుశుభవార్తయెల్లెడ । నాక్రమించె;
పడవతోడమహోత్సాహ భరితుఁడగుచు
వినయమిగురొత్తఁగ, గుహుండు । వేచియుండె.

కం. పరివారసమేతుండయి
పరికీర్తితవర్తనుండు । పంకజనేత్రుం
డరుదెంచుచుండఁగనుఁగొని
చరణంబులవ్రాలి గుహుఁడు । సంరంభమునన్.

"శా. ఓలక్ష్మీశ్వర, యోకృపాజలనిధీ, । యోభక్తమందార యో
ఫాలాక్షస్తుత! బ్రహ్మపూజితపదా । బ్జద్వంద్వ! యద్వంద్వ! యో
లీలామానుషవిగ్రహా, జనమనః । క్లేశంబువారించు భూ
పాలాగ్రేసర మోక్షదాయక ననున్ । పాలింపుభద్రాత్మకా."

కం. అనిభక్త్యావేశమునన్
కనుఁగవ నానంద బాష్ప । కణములుదొఱలన్

వినుతింప భక్తవరునిన్
గని సద్వి రఘూద్వహుండు । కౌఁగిటఁజేర్చెన్.

గీ. గుహుఁడు ధనికుండె? యతినీచ । కులభవుండు
సోదరునిమాడ్కి శ్రీరాముఁ । డాదరించె
న్యాయ్యమార్గైకచరులు, మ । హాత్ములెపుడుఁ
దలఁపరన్యంబు సత్ప్రవ । ర్తనముఁదక్క.

గీ. ఎంతధనమున్నవాల్లభ్య । మెంతయున్న
నెంతచదువున్నవిజ్ఞాన । మెంతయున్న
జనమువినుతించుసత్ప్రవ । ర్తనములేని
వానిజన్మంబువ్యర్థంబు । వసుధయందు

గీ. సంతతముభక్తియుండునా । సక్తితక్క
గుహునకుఁదలంపనింకొక్క । గుణములేదు
ఒక్కసుగుణంబుమాత్రాన । నొక్కొకండు
గౌరవముఁబొందనోపును । ఘనులవలన.

గీ. చంద్రుఁడుకళంకితుఁడునిశా । చరుఁడునయ్యు
నమృతకరుఁడంచుసర్వజ్ఞుఁ । డాదరించె
ఒక్కసుగుణంబు లోపంబు । లున్ననణఁచి
ఒక్కొకనికున్నతస్థాన । మొసగుచుండు.

చ. అలఘుగుణప్రసక్తినొకఁ । డార్యవరుండగుమల్లెపూవుచే
జలముసువాసితంబయిన । చందమునన్ గుహుఁడొక్కభక్తి చే
నిలనుమహానుభావులకు । నేని లభింపఁగరాని గౌరవా
తులితవికాసముంబడసె । దుర్భరదుర్భవతాపమారఁగన్.
గీ. భక్తి భావంబున జనించు । పాపభయము
పాపభయమున జ్ఞానంబుఁ । బడయనోపు

జ్ఞానమునను వైరాగ్యంబు । సంభవించు
నజ్ఞుఁడున్ మోక్షముంబొంద । నర్హుఁడగును.

ఉ. నాగరికప్రపంచమున । నవ్యవిలాసములన్ మరంగి సం
భోగసుఖాభిలాషులయి । బుద్ధిగ్రహింపరు భక్తి మార్గమున్;
జాగొనరింపకుండ నని । శంబును రాము జగద్గురున్ కృపా
సాగరుసంస్మరించి, భవ । సాగరమున్ తరియింపరాదొకో.

ఉ కాలముసర్వజీవులకుఁ । గన్నముఁగల్గిన కుండలోని నీ
రాలనపాలనంబెరిగి । నట్టి శరీరము బుద్బుదంబు; యే
వేళకోయంతరించునని । వేకమునన్ గనుగానరక్కటా
కాలునివ్రేటులన్ బడక । కాచుకొనందగు రామభక్తి చే.

శా. ఓరీమందమతీ యెఱుంగవపురా । యున్మాదివో ఘోరసం
సారాంభోనిధిలో మునింగితివోయ । జ్ఞానాంధకారంబునన్
శ్రీరామున్ త్రిగుణాభిరాము మదిసం । సేవింపభావింపవో?
ఈరీతిన్ భవమోహపంకమున నీ । వెన్నాళ్లుజీవింతువో?

గీ. ప్రభువరు పవిత్ర సుచరిత్ర । పఠనమునను
ఆత్మనెన లేసి యనురాగ । మంకురించు;
జ్ఞానముదయించు; జ్ఞానతే । జంబుకలన
కామమోహాది గాఢాంధ । కారమణఁగు.

మ. కులగోత్రంబుల హెచ్చుజూడఁడుమహా । క్షోణీశులున్ స్వల్పజీ
వులకున్ తుల్యులఁజేయుధర్మపరులన్ । బోషించుదుర్మార్గులన్
బలులన్ బట్టి వధించుచుండును పర । బ్రహ్మంబురాముండు భ
క్తులఁజూచున్ కరుణాకటాక్షమున వా । క్కుల్ పెక్కులింకేటికిన్

గీ. బ్రహ్మవంశోద్భవున్ దైత్య । పతినిగూల్చె
వినయ మిగురొత్త మునులకు । వినతుఁడయ్యె

అధమకులుఁడయ్యును నిషాదు । నాదరించె
సర్వసహావర్తిలోకైక । చక్రవర్తి.

గీ. అట్టులాలింగనంబున । నలరఁజేసి
గుహునినను రాగమునఁజూచి । కుశలమడిగి
రాజధానికి రమ్మని । రాఘవుండు
నిజపురాభిముఖుండయి । నిర్గమించె.

గీ, పుష్పకవిమానమున రామ । భూమిభుఁడు
వచ్చుచున్నవాఁడనువార్త । వాయుసుతుఁడు
పురవరంబునఁబ్రకటించి । త్వరితగతిని
భరతునకుఁ దెల్పవలెనంచుఁ । బరువువాఱె.

గీ. కుసుమవాసనలెల్లెడ । గుబులుకొనిన
త్రైవడి విమానగమను నా । గమనవార్త
ఒక్కత్రుటిలోన పురమునఁ । బిక్కటిల్లెఁ
బుష్పమువిధాన వికసించెఁ । బురవరంబు.

సీ. మనసారఁగావలె । ననికోరుచుండిన
పెన్నిధానముఁగన్న । పేదలట్లు
బహులంఘనములకు । జ్వరబాధతొలఁగంగ
పథ్యంబుఁబడసిన । జ్వరితులట్లు
గోలుపోయినదృష్టి । నేలీలనోపొంది
బంధువర్గముఁగన్న । యంధులట్లు
పోవునప్రాణంబు । నేయుపాయముననో
బడసి జీవించిన । ప్రాణులట్లు.

గీ. అంతకంతకుఁబరితాప । మధికమైన
తఱిని మేఘంబుఁగన్నచా । తకములట్లు

ఇనకులుఁడు వచ్చుచున్నవాఁ । డనినయంత
పౌరులెల్లరు నానంద । భరితులైరి

గీ. పురవరంబెల్ల పురపురఁ । బొక్కి వెక్కి
రామునివియోగమను సాగ । రమునమునిఁగి
చావ సిద్ధంబుగానున్న । సమయమునకు
పడవకైవడి రక్షింప । వచ్చెవార్త.

చం. కలకలలాడె నంతిపురి । కాంతలనెమ్మొగముల్ వినూత్న సం
చలనముఁ బొందెఁ బత్తనము । సౌధములన్ భవనంబులన్ గృహం
బుల శుభసూచకంబుగఁ బ్ర। మోదము తాండవమాడుచుండ స
ల్లలితపతాక దివ్యకళ । లన్ బురలక్ష్మి రహించె నత్తరిన్.

చ. బహుళవియోగదుఃఖముల । భావములన్ తొలఁగించుచున్ రఘూ
ద్వహుఁడరుదెంచు నన్న శుభ । వార్తకునెల్లరు నుల్లసిల్లుచున్
మహము శుభంబుదీటుకొన । మానసముల్ వికసింపనెల్లెడన్
గృహము లలంకరించిరి పు । రేందిరశోభ వచింప శక్యమే.

గీ. వరుఁడు సముహూర్తమునకు రాన్ । బయలుదేరె
నెప్పుడేతెంచునోయని । యెదురుచూచు
శోభనపుఁ బెండ్లికూతురు । శోభతోడ
పురవరేందిరాదేవి యా । తురతఁ జూపె.

"కం. సకరుణఁ బాదుక లిచ్చుచు
నకళంకుఁడు "రామభద్రుఁ । డరుదెంతు ననెన్
ఒకదినమవశేషంబుగఁ;
బ్రకటించితి నట్లు పుర వ । రంబున నకటా!
గీ. రేపటికిఁ బూర్తియగును ని । ర్ణీతసమయ
మిప్పటికి నాగమనవార్త । నెఱుఁగనైతి

మాటఁదప్పునె యినకుల । మండనుఁ డుండు ?
అధికమగుచుండెఁ బరితాప । మరయుఁ గొలఁది.

ఉ. "ఈమహితరాజ్యభారము వ్య । థాస్పదమే బహుపాపహేతువై
శ్రీయును రాజ్యమేటికి? వి । శృంఖలవృత్తి వనాంతరంబులన్
హాయిగ సంచరించి సుఖ । మందక సంసరణానుబంధమున్
బాయక" యంచు సర్వమును । వంద్యుఁడు రాముఁడు లోఁదలంచెనో

గీ. ఈ పరిబాదాస్యవృత్తి నా । కేటికనుచు
చిత్తమున నెంచి నన్నుపే । క్షించెనో కొ
తరుణమిడియంచు దాస్యంబుఁ । దప్పుకొనెనో
ఏమి సేయుదు సంశయం । బెట్లుదీఱు ?

చం. ఇనకులసంభవుండు వచి । యించిన వాక్యము దప్పునో కొ? నా
మనము చలించెఁ గాక యను । మానవశంబున రామభద్రుఁడే
వనచరునైనఁ బంపి తన । వార్త యొకింత యెఱుంగఁ జేయఁడే?
అనుజుని నగ్నిహోత్రమున । నాహుతిఁ జేయునె నన్నెఱుంగఁడే

కం. అని యిట్లు నెమ్మనంబున
ననుమానముఁ బొంది భరతుఁ । డనుకొనుచుండన్
చనుదెంచె వాయుపుత్త్రుఁడు
కనుఁగవ నానందబాష్ప । కణములు జాఱన్.

సీ. కనుఁగవ ముకుళించి । యనుజవర్యుఁ దలంచి
వేఁడి నిట్టూర్పుల । విడుచువాని
ఈ వియోగం బెట్టు । లెంతకాలంబుందు
నో యంచుఁ జింతించు । చున్నవాని
అనుకొన్న వేళకు । నన్న రాకుండిన
నస్తమింపఁడు సూర్యుఁ । డనెడువాని

తల్లి యెంతయొనర్చె । దరుణుల నమ్మరా
దంచు శాప్పముల ద్య । జించువాని

గీ. జ్ఞానవైరాగ్య సద్భక్తి । సద్గుణంబు
లిచట నెలకొన్న విన్నట్టు । లెసఁగువాని
సంతతము రామనామ స । స్మరణ నిరతు
భరతునింజూచి హర్షించెఁ । బవనసుతుఁడు.

సీ. భోగానుభవకాంక్ష । బుద్ధిఁజొప్పడుగాక
యనుభవించుటకు భో । గ్యములు లేవె
నిష్కామయోగియై । నెగడనెంచెనుగాక
యనురక్తిఁ బొంద కా । మ్యములు లేవె
యతిబోలి యతిదృఢ । వ్రతముఁబూనెనుగాక
యధికారముంజూప । వ్యవధి లేదె
వైరాగ్యమున నార । బట్టఁ గట్టెనుగాక
వలిపెంపు జలతారు । వలువ లేదె ?

గీ. అనుచు భరతునిఁబరికించి । యభినుతించి
సంతతము రామనామ సం । స్మరణమందు
హృదయమానంద మొందినఁ । దృణసమంబు
లైహికములంచు నూహించె । ననిలసుతుఁడు.

గీ. అతివిచారంబుతోడ ద । ర్భాసనమునఁ
గన్నులన్ మోడ్చి చింతించు । చున్నవాని
ఉగ్ర పరితాప వహ్నిలో । నున్నవాని
భరతునింజూచి హర్షించి । పవనసుతుఁడు.

౹౹గీ. జయము శ్రీరామభద్రాను । జా జయంబు
వచ్చుచున్నాఁడు శ్రీరామ । భద్రుఁడిపుడు

అనుపమాన విమాన మ । య్యంబరమున
పవనగతికి సమానమై । బయలు వెడలు."

గీ. అనిన విని త్రుళ్ళిపడి లేచి । హనుమజూచి
బ్రాహ్మణుండంచు నెంచి న । మస్కరించి
స్వప్న మంచెంచి కాదంచు । సంభ్రమించి
ఎవ్వఁడైయుండు ననియెంచి । యిట్టులనియె.

గీ. జలధిలోఁబడి చానున్న । సమయమునకు
పడవవలెనన్ను రక్షింప । వచ్చినట్టి
శివుఁడవో చెప్పుమా యెవం । డవుమహాత్మ
వచ్చుచున్నాఁడె శ్రీరామ । భద్రుఁ డిపుడు.

గీ. అనిన రామానుజుని సంశ । యంబుదీర్ప
ననిలపుత్త్రుండు వినయాన । తాంగుఁడగుచు
ముఖము సుందర దరహాస । మునరహింప
నెలమిఁగరయుగంబును మోడ్చి । యిట్టులనియె

సీ. ఎవ్వాని నామంబు । హృదయంబున శివుండు
సంస్మరించుచు నుండు । సంతతంబు
ఎవ్వాని సేవింతు । రింద్రాది దిక్పాలు
రతిభక్తి తోడ న । హర్నిశంబు
ఎవ్వాని చరితంబు । నెల్లమునీశ్వరుల్
వినుతించి విరచింతు । రనుదినంబు
ఎవ్వాని సద్యశం । బీరేడు జగముల
కమృతాంశు మండలం । బనవరతము

గీ. ఎవని పాదాంబుజధ్యాన । మెల్లవేళ
నఖల సంకటములకు ది । వ్యౌషధంబు

అట్టి శ్రీరాముఁడనఘు నీ । యగ్రజుండు
ఉన్నత విమానమున వచ్చి । యున్నవాఁడు.

గీ. ఒక్క సతి యొక్క భాషణ । మొక్క బాణ
మనని నెవనికి నద్వితీ । యగతిఁ జెల్లు
అట్టి శ్రీరాము నిశ్వాస । యముగ నీవు
సూర్యుఁ డస్తమింపకమున్నె । చూడఁగలవు

గీ. వరదుఁడు రహస్యముగ నన్నుఁ । బంపునప్పు
డానతిచ్చినవాక్యంబు । నవధరింపు
"భరతుఁడతి సమర్థుఁడు ప్రజా । పాలనంబు
నిచ్చగించినఁ బాలింప । వచ్చునని మఱి

గీ. శ్రీరఘూద్వహు పాదాబ్జ । సేవకుండ
పవనసుతుఁడ దానవవన । పావకుండ
భక్తకోటికి ననుకూల । బాంధవుండ
నార్యవర్యులు హనుమంతుఁ । డందురన్ను"

గీ. అనినఁ దలయూఁచి భరతుండు । హనుమఁ జూచి
నయవినయభార ముకుళిత । నయనుఁడగుచుఁ
గరయుగము మోడ్చి ఫాలభా । గంబుఁ జేర్చి
భావగతి రామునిం జూచి । పలికె నిట్లు.

"శా. వ్యామోహంబున భోగభాగ్యములనే । నాసించి యంధుండనై
సామాన్యక్షితినాథు లట్టుల దురా । శాపాశ బద్ధుండనై
ఏమాత్రంబు భరింపఁజాలనుజుమీ । యీరాజ్యభారంబు; శ్రీ
రామా, నీచరణారవిందముల న । శ్రాంతంబు ధ్యానించెదన్"

గీ. అనివచించిన భరతుని । యాత్మశుద్ధి
కతులవైరాగ్యమునకు న । య్యనిలపుత్రుఁ

డక్కఁ జముఁబొంది వినతుఁడై । మ్రొక్కినంత
నతనిఁ గౌఁగిటఁజేర్చి రా । మానుజుండు.

ఉ. నీవుభవర్తమానమున । నిల్చితిఁగాక, విరక్తితోడఁ బ్రా
ణాళిఁ బరిత్యజించు సమ । యంబున కేగతివచ్చినాడవో
కేశవరేణ్య! నిన్నుఁదిల । కించితి, భాస్కరవంశ రాజ్యల
క్ష్మీశుఁడు వచ్చునంచు వచి । యించితి వెంతయుసంతసించితిన్,

గీ. భువనపావనుఁడః నొప్పు । పవనదేవు
పుత్త్రుఁడవు మిత్త్రుఁడవుమాకు । పుణ్యమూర్తి
జ్ఞాన తేజో నిధాన స । న్మానవులకు
మాన నీయుండ వీవొక । వానరుఁడవె ?

శా. నందిగ్రామ మహోత్సవంబునకు స । న్నాహంబుగావించి యా
నందాంభోనిధిలోన శేషశయనున్ । నారాయణున్ శౌరి గో
విందున్ దివ్యపదారవిందునభవున్ । విష్ణున్ ముకుందున్ హరిన్
కందున్ రాముగుణాభిరాముఁ ద్రిజగ । త్కల్యాణసంధాయకున్.

గీ. ఉభయులము సత్వరంబ యా । యోధ్య కేగి
ఈ శుభోదంత మెల్లర । కెఱుకపఱచి
సంబరముతోడ గోధూళి । సమయమునను
ప్రభువరేణ్యుని వీక్షింప । వలయుమనము.

గీ. అనితొలుత నందిలోఁగల । యఖిలజనుల
కద్భుతమహోత్సవ మొనర్ప । నానతిచ్చి
అనిలపుత్త్రునితోడ రా । మానుజుండ
యోధ్య కేతెంచి సంధించె । నుత్సవంబు.

గీ. ఆదివిష్ణుని వాహన । మనితలంచి
జనమువినుతింప పవమాన । జవముతోడఁ

పుష్పకవిమానమే తెంచెఁ । బురసమీప
మునకుఁ; బురిఁ జూచియుప్పొంగె । జనకపుత్రి.

"మ. చలదుత్తుంగ తరంగ సంఘములనన్ । సౌధంబు లభ్రంకషం
బులు శోభిల్ల, ననంతభోగయుతమై । పొల్పొందె యెవ్వేళ శ్రీ
నిలయంబై విలసిల్లి నిత్యముద్విజా । నీకంబుఁ బోషించుచున్
అలరెన్ క్షీరపయోధికైవడి నయో । ధ్యన్ జూచితే జానకీ"

గీ. అనుచు శ్రీరాముఁ డుత్సాహ । మావహిల్ల
జనకసుతకును పరివార । మునకు నెలమి
పురవరంబునుఁ జూపించి । భువికి డిగ్గ
గరుడగమనుని దీవిని । గిరితనూజ.

గీ. విశ్వపాలకుఁ డైన ల । క్ష్మీశ్వరుండు
గరుడిపై వచ్చె నని యెంచి । పురవరంబు
కదలి యేతెంచెనేమొ స్వా । గతమొసంగ
నుత్సహించుచు వచ్చె మ । హోత్సవంబు.

సీ. జగదేక రణశూరు । నిగమాంత సంచారుఁ
కృతయుగాలంకారు । హితవిచారు
అఖిల లోకాధారు । నాశ్రిత మందారు
నీలాంబుదాకారు । నిర్వికారు
వారాశి గంభీరు । వరజటాజినధారు
నర్కవంశోద్ధారు । నరి విదారు
ధారుణీధరధీరు । ధర్మావనోదారు
భక్తచిత్త విహారు । ఁబాపదూరుఁ

గీ. జూచి హర్షించె వర్షించె । సుమచయంబు
సరస సంగీత ముఖరితో । త్సవమొనర్చె;

గతము మఱపించు గతిని స్వ । గతమొసంగె
అఖిల రిపుకోటికి నసాధ్య । యగు నయోధ్య.

సీ. భరత శత్రుఘ్నులు । పాదంబులకు మ్రొక్కి
యుభయ పార్శ్వంబుల । నొదిగినిలువ
సచివులు మంత్రులు । చరణద్వయి స్పృశించి
యాజ్ఞకై వేచి యు । న్నట్లునిలువ
ఆప్తులు నాత్మీయు । లనురాగమునఁజూపి
దరహాసవదనులై । సరసనిలువ
హితులుఁ బురోహితుల్ । హితకీర్తి వర్తించి
ప్రమదంబునను సమీ । పముననిలువ

గీ. వేద ముఖరిత వదనులై । విప్రవరులు
అక్షతలఁజల్లి యాశీస్సు । లందఁజేయ
జానకీ రామభద్రులు । సంతసించి
పలుకరించిరి దేహముల్ । పులకరింప.

గీ. దాశరథి సతితోడ సో । దరుల తోడ
గురువునకు మ్రొక్కి తల్లుల । చరణములకుఁ
బ్రణతు లర్పించి చతురంగ । బలసమేత
పుర జన మహోత్సవముఁజూచె । గిరితనూజ.

గీ. ఉత్సవముఁజూచి శ్రీరాముఁ । డుల్లసిల్ల
ప్రజ మహోత్సాహముంబొంది । రాముఁజూచి
జయజయారావములఁజేసి । సన్నుతించి
భరతునానతిఁబురిలోని । కరుగఁజొచ్చె.

సీ. సరయూ నదీతీర । పురవరంబు నయోధ్య
భూలోక వైకుంఠ । ముగఁదలంతు

ఇచ్చోట నేఁబుట్టి । యిచ్చోటఁ బెరిగితిఁ
　　　　గలనైన నెట్టి దుః । ఖములనెఱుఁగ
స్వర్గంబునన్ లేని । సంతసం బొదవించు
　　　　జననితో సమముగ । జన్మభూమి
జననిని మనసార । జన్మభూమి నెవండు
　　　　ప్రేమించి సతము సే । వింపకుండు

గీ. వాని జన్మంబు వ్యర్థంబు । వసుధయందుఁ;
ఇన్నదిన్ స్నానముంజేసి । యిప్పురంబుఁ
గాంచి భక్తితో నన్నునస్మ । రించునట్టి
యలఘుచరితుండు నాలోన । నైక్యమొందు.

గీ. అనుచు రామభద్రుండయో । ధ్యాపురంబు
నాప్తులకుఁ జూపి యలరించి । యలరుచుండ
అద్భుత వినోదములతోడ । నతిశయించి
ఉదధి చందాన నుప్పొంగె । నుత్సవంబు.

రగడ:— ప్రేలెన్ మింటన్ వేయి ఫిరంగులు
శోభిలె "తారాజువ్వల" రంగులు
వినబడె వీధుల వివిధభవనముల
మన మలరించెడి మధురస్వనములు
భూరి రవంబులు మ్రోగెన్ నింగిన్
జన ముప్పొంగెను సంద్రము భంగిన్
ధ్వజములతో సౌధంబులు గ్రాలెను
భుజగేంద్రుండు విని పొగడం జాలెను.
నవ రత్నాన్విత నవ తోరణములు
శోభిలె గృహముల శుభకారణములు
ప్రకటించెను సురపాలుఁడు హర్షము

కురిపించిరి నాకులు సుమవర్షము
ఆకర్షింపఁగ నందనము చందము
పౌరులు పొందిరి బ్రహ్మానందము
సరస కవీంద్రులు చదివిరి శ్లోకము
హోహో యని జను లుడిగిరి శోకము;
అంతట నెలకొనె నధికామోదము
వేల్పులుఁ బౌరులు విడిచిరి ఖేదము
వీరుల రణ జయ వృత్తాంతంబుల
గోడల వ్రాసిరి కోటి విధంబుల;

వానర వీరుల నైఖరిఁ గాంచిరి
పౌరులు సీతానను వినుతించిరి
వెలిగెన్ విధుసమ విద్యుద్దీపము
లణఁగెన్ బౌరుల కంతాస్తాపము;
ఆట వెలందుక లాటల నాడిరి
పాటల గంధులు పాటలఁ బాడిరి
నరభాగ్యోధి యను నాటక మాడిరి
కని విని యెల్లరుఁ గడుఁగొనియాడిరి
ప్రజ హృదయంబునఁ బాసెను దైన్యము
నయనోత్సవముగ నడచెను సైన్యము
జెండాలంగల శుండాలంబులు
అత్యున్నత సిత హయ రాజంబులు
వెడలెను నానా విధముల రధములు
చెలువార ఫలించె మనోరథములు;
మునులు మహర్షులు భూసురచంద్రులు
హితులుఁ బురోహితు లతి ధీ సాంద్రులు
సచివులు మంత్రులు జ్ఞాన సముద్రులు
సద్భట ముఖ్యులు సంగర రుద్రులు
స్త్రీలుం బురుషులు వృద్ధులు బాలుర

జననుతిఁ బడసిన సద్గుణ శీలురు
సవ సద్జ్ఞానులు సజ్జన లోలురు
భయ వినయానత పర భూపాలురు
పరి వేష్టింపఁగ భరతుని తోడన్
అలరె మహోత్సవ మందముఁ జూడన్.

గీ. ఇట్లు లుత్సవ ముత్సాహ । మినుమడింప
నడచు చుండంగ నద్భుతా । నందమునను
రామభద్రుండు నందియన్ । గ్రామమునకు
వచ్చినంతనె భరతుండు । పలికె నిట్లు.

గీ. నందియన్ గ్రామ మియ్యది । నలిననేత్ర
ఆశ్రమంబున నిఁచుక । విశ్రమించి
గైకొనందగు రాజ్యాధి । కారముద్రి
స్వర్ణ సింహాస నాసీన । పాదుకలను.

గీ. అనిన విని తల్లు లెల్లరు । ననుమతింప
ఎల్ల మానులు నాప్తులు । హెచ్చరింప
భరతుఁ గౌఁగిటఁ జేరిచి । పాదుకలను
ముద్రియుంగొనె నినకుల । పుంగవుండు.

చం. భరతుని యాశ్రమంబుఁగని । పావనవర్తను ధర్మ జీవనున్
భరతునిఁ గౌఁగిటంబొదివి । బాష్ప పయోనిధి లోనఁదోగి సుం
దరదరహాసకాంతి వద । నంబునఁ గౌముది సొంపునింప శ్రీ
వరుఁడు వచించె నిట్లు ముని । వర్యులుఁబౌరులు నుల్లసిల్లఁగన్

చం. పుర మభివృద్ధిఁబొందెఁగదుఁ । బూర్వముకంటె ననేకభంగులన్
సిరులకుఁగాణయాచి యనఁ । జెల్లు భవత్పరిపాలనంబు; రా

జ్వరమ విచారమున్ విడిచి । సౌఖ్యములన్ బడసెన్ భవద్భుజాం
తరమునఁ దమ్ముఁడా ప్రజకు । దైవము దైవతి యథార్థమారయన్

ఉ. నీ పరిపాలనంబు నృప । నీతికి లక్ష్యము గాగ శాత్రవ
క్ష్మాపతి కోటికిన్ హృదయ । శల్యముగాగ ప్రజాళికాయ సం
తాపమణంచి ధీచతుర । తా గరిమంబున ఖ్యాతికెక్కె, నే
లోపము లేని సర్వగుణ । లోలుఁడ వీవు నృపాలకోటిలో.

ఉ ఈవొక సోదరుండవని । యెంచి నుతించుటగాదు తమ్ముఁడా
భూవరు లెల్ల నీకు సరి । పోలరు నైరి నరాధిపేన వనీ
పావకుఁడై వెలుఁగు పరి । పాలకు లెల్లవిధంబులన్ ప్రజా
సేవకుఁ డన్నధర్మమును । జెప్పితి నుత్తమ మార్గదర్శివై."

గీ. అని రఘూద్వహుండు మునీంద్రు । లనుమతింప
వడి జటాజిన భారంబు । విడిచి వనిత
జనని సుతయును సోదరు । లట్లొనర్చ
స్నానములఁ జేసి రా రామ । చంద్రుతోడ.

ఉ. అంబరవీథి నిర్మలిన । మై ముకురంబువిధానఁ బొప్పె, సం
ద్రింబులు నిశ్చలస్థితిఁ ద । నర్చె సరిత్తులు నిర్మలాంబు పూ
రంబులతో రహించె రఘు । రాముఁడు తమ్ములతోడఁ గూడి స్నా
నంబొనరించి నూత్నవస । నంబులఁ దాల్చిన వేళఁ బార్వతీ

చం. అనిలతనూజుఁ డర్కసుతుఁ । డంగదుఁడున్ దనుజేశ్వరుఁడు స
న్మనులు హితుల్ పురోహితులు । భూసురముఖ్యులు వెంబడింపన
య్యినకులభూషణుండు చనె । నెంతయు వేడుకతో నయోధ్యకున్
జనకుని మందిరంబునకు । జానకితో ననుజత్రయంబుతో

గీ. మునుల యానతిఁ గైకొని । హనుమదాది
వీర వానరపుంగవుల్ । వెడలి రవుడు

వారులకు క్షేత్రములకు సరి । వంతులకును
స్వర్ణకలశంబుల జలంబు । సంగ్రహింప.

చం. పరివిమలచిత్తులైన ముని । వర్యులుఁబౌరవరుల్ ధరామర
ప్రవరులు బంధుమిత్రపరి । వారముమంత్రులు గొల్చియుండఁగా
భవనమునన్ రఘూద్వహుఁడు । భాసిలెఁ; రాత్రిమహోత్సవంబునన్
వివిధవినోదముల్ చెలఁగె । వేకువదాక ననేకభంగులన్.

మ. అదె దోషాచరుఁడస్తమించె నదెసం । ధ్యాశోభ దీపించె న
ల్లదిగో వేగురుఁజుక్క దోచె నదిగో । యత్యంతశీఘ్రంబుగా
నుదయించెన్ రవి యుత్సవంబుగనగా । నుత్సాహిమైయుంచుఁదూ
ర్పు దెసన్ జూచి నిశాంతవేళఁ బ్రజయా । మోదించెకొక్కుమ్మడిన్

మ. తన తేజంబునుగాంచి తమ్ములుప్రమో । దంబొంద,సత్సంతతిన్
తనతో నైక్యముఁబొందఁజేసికొని స । న్మార్గంబునం గ్రాలి పా
వనుఁడున్ మిత్రుఁడులోకబాంధవుఁ డునై । ప్రాక్శైలసింహాసనం
బున దీపించెనినుండు సన్మునివరుల్ । భూమీసురుల్ మ్రొక్కగన్.

ఉ, భానుఁడు వంశకర్త యని । భానునిఁగాంచినమస్కరించి,న
వ్వాననసీమఁదోప సఖు । లాశ్రితవర్గముసన్నుతింప స
న్మానులతోడ భూసురులు । మంత్రములన్ పఠియింపమంగళ
స్నానమొనర్చె రాఘవుఁడు । జానకితో ననుజత్రయంబుతో

గీ. నలిననేత్రుని మంగళ । స్నానవేళ
స్నానములఁజేసి యెల్లరు । సంభ్రమమున
వివిధ వస్త్రాద్యలంకార । వేషములను
గైకొనిరి రామపట్టాభి । షేకమునకు.

గీ మౌనివర్యుల యానతిన్ । మంత్రివరులు
పంకజదళాక్షుని లలాట । ఫలకమునను

పట్టముంగట్టి దశరథు । భవనమునను
అమరఁ జేసిరి రత్నసిం । హాసనంబు.

కం. సభలో సింహాసనమున
ప్రభువర్యుఁడు భార్యతోడ । భాసిలినంతన్
శుభమస్తని మునివల్లభు
లభిషేకంబాచరింప । నగిరి వేడ్కన్.

సీ. విప్రవర్యులతోడ । విజయు భారద్వాజ
కాత్యాయన వసిష్ఠ । గౌతమాది
మునివల్లభులు వేద । ముఖరితవదనులై
పుష్పాక్షతలఁజల్లి । భూతలస్థ
నదనదీజలధుల । యుదకంబులు గలట్టి
స్వర్ణపాత్రలఁబూని । సంభ్రమమున
అభిషేక మొనరించి । యాశీర్వదింపంగ
మంగళారవములు । మహితగతిని,

గీ. భూనభోంతరాళంబుల । బోరుమనఁగ
అంబరమునుండి పుష్పవ । ర్షంబుగురిసె;
నభము ఘూర్ణిల్ల దేవదుం । దుభులుమ్రోగె
అఖిలజీవుల కామోద । మావహిల్లె.

సీ. సూర్యాన్వయ నృపాల । మర్యాద దీపింప
మణి విరాజిత రాజ । మందిరమున
జనులెల్లరు నుతింప । సన్మునుల్ దీవింప
సామంత భూపులు । సంతసింప
విప్రవరేణ్యులు । వేదంబులు పఠింప
జననులు మువ్వురు ।ననుమతింప

హనుమ యామోదింప । ననుజులు సేవింప
జనకభూవరు పుత్రి । యనుసరింప

గీ. రత్నసింహాసనంబున । రాణమీఱి
సకలజనసమ్మతముగ వై । శాఖబహుళ
సప్తమిని రామభద్రుండు । సర్వలోక
భర్త లలరంగఁ బట్టాభి । షిక్తుఁ డయ్యె.

సీ. చాంచల్య ముడిగిన । శంపాలతంబోలి
జనకజ వామాంక । మున రహింప
సింహాసనము చెంత । శ్వేతాతపత్రంబుఁ
జేఁబూని భరతుండు । చెలువుమీఱ
ధనువూని చామరం । బును బూని లక్ష్మణ
శత్రుఘ్ను లుభయపా । ర్శ్వముల నిలువ
పాదుకల స్పృశించి । పవమానపుత్రుండు
పాదాంబురుహ సమీ । పమునఁ గొలువ

గీ. కాంచనానర్ఘ నవరత్న । కాంతికలన
దంబుమీఱిన ఘనకిరీ । టంబుతోడ
రామభద్రుండు త్రిభువన । రక్షకుండు
భర్త లలరంగఁ బట్టాభి । షిక్తుఁ డయ్యె.

సీ. భంగముల్ గలయింటఁ । బ్రభవింపఁదగదంచు
భంగముల్ లేని యి । వ్వసుధఁ బొడమె
పంకజాతంబున । వసియింప రాదంచు
రాజర్షి గృహమున । రాణమీఱె
పతి యురం బెక్కిన । పాపంబుఁ దొలఁగింపఁ
జతిని చిత్తమున సం । తతము నిలిపె

చాంచల్యముఁ ద్యజించి । స్థైర్యమ్మున రహింప
భక్తుల చిత్తమే । ర్పఱచుకొనియె

సీ. అనుజుండు నిశాచరుండని । యాగ్రహించి
కొడుకు శివవైరి యని యెంచి । కోపగించి
అఖిలక్ష్మ భూపుత్రియై । యవతరించి
అతుల గతిఁ గ్రాలె రత్నసిం । హాసనమున.

సీ. బ్రాహ్మణులకును కవులకు । పండితులకు
యాచకులకు సేవకులకు । సాత్త్వికులకు
ధన కనక వస్తువాహన । దానములను
శ్రీరఘూద్వహుఁ డొసఁగి సం । తృప్తిపఱచె.

గీ. శ్రీరఘూద్వహు పట్టాభి । షేక వేళఁ
గన్నవారును భక్తితో । విన్నవారు
అనని యిపుడు "రాజ్యశ్రీ" । యనుయోనను దు
ఔదలల వంచి మ్రొక్కెద । ర్యావసరమున.

ల. గా. మ్రొక్కె సురనాయకుండు । మ్రొక్కె నరవాహనుండు
మ్రొక్కెఁ గమలాసనుండు । మ్రొక్కె శమనుండున్
మ్రొక్కె గణనాయకుండు । మ్రొక్కె ఫణినాయకుండు
మ్రొక్కె గరుడాధిపుండు । మ్రొక్కె వరుణుండున్
మ్రొక్కె నహిభూషణుండు । మ్రొక్కెను విభీషణుండు
మ్రొక్కెఁ బవనాత్మజుండు । మ్రొక్కెఁ బవనుండున్
మ్రొక్కెఁ గపినాయకుండు । మ్రొక్కె నృపమండలము
మ్రొక్కె మునిమండలము । మ్రొక్కె నఖిలంబున్.

గీ. అవనిభారంబు వారింప । నవతరించి
నఖిల కష్టంబుల సహించి । యబ్ధిదాటి

అసురవర్యుని వధియించి । యవని నేలు
ధర్మపరునకు మ్రొక్కని । ధన్యుఁడెవఁడు.

గీ. ధర్మదేవతఁగాపాడ । ధరణియందు
నవతరించిన శ్రీరాము । నఘ విరాము
సర్వ సమభావ సామ్రాజ్య । సార్వభౌము
వేదములు నాల్గు వినుతించె । వివిధగతుల.

ఉ. ఖేదము మాన్చి లోకపతి । కీర్తిత ధర్మము శాసకొల్పి మ
ర్యాద నతిక్రమించుఖలు । పాత్ముల నెల్లెడ సంహరించి, యా
స్థానము సంఘటించు ఘను । లన్ వినుతింపఁగ యుండు రే చతు
ర్వేదములున్ నుతించె నర । విందదళాక్షుని రామభద్రునిన్.

సీ. నవరత్న సింహాస । నంబున శోభిల్లు
జానకీ రాముల । సన్నుతించి
రావణు మణిహార । రాజంబుఁగానుకఁగా
పృథ్వీజ కొసఁగె వి । భీషణుండు
ఆరత్నహారమున్ । హనుమంతున కొసంగి,
యుర్వీతనూజ బ । హూకరించె
తద్రత్న సముదాయ । తరళ దీప్తిఁగాంచి
పక పక నవ్వుచుఁ । బవనసుతుఁడు

గీ. రమ్యతర రామనామామృ । తములు లేని
వ్యర్థ మణిమాల నాకేల । యనుచుఁ బిడిమి
మణుల ఖండించి పరికించి, । మానసమున
జానకీరాములం జూపె । సరభసమున.

చం. తనహృదయాబ్జ మధ్యమున । దారకనాముని రామభద్రునిన్
జనకజఁ జూపి, భక్తిమెయి । సన్మనులున్ గలసభ్యు లెల్లరున్

గనుఁగొని సమ్మానింపఁబుల । కల్జనియించుఁబ్రమోదితాత్ముఁడై
అనుపమ భక్తిభావమున । నయ్యనిలాత్మజుఁ డిట్లనున్.

గీ. భక్తహృదయాబ్జ కర్ణికా । భాగమునను
భాసిలి యహర్నిశంబు నా । పదలఁ బాపు
జానకీ రామభద్రుల । సంస్మరించి
పలుకు చున్నాఁడ వినుఁడు నా । వాక్యములను.

సీ. శ్రీయుతాఖిల జగ । త్సింహాసనాసీనుఁ
డౌకయూరఁబీఠిక । నుండెనేడు
గగనాత పత్రంబుఁ । గలిగి శోభిలు వాఁడు
స్వల్పాతపత్రంబుఁ । బడసెనేడు
అఖిల జీవములందు । నలరు చుండెడు వాఁడు
తానొక జీవియై । తనరెనేడు
నిగమంబులఁ జరించు । నిర్గుణంబులవాఁడు
మనుజాకృతిం దాల్చి । మలసెనేడు

గీ. అజ మహాదేవ సేవల । కలరువాఁడు
మనుజులకు సేవసేయఁగ । మరఁగెనేడు
ధర్మసంస్థాప నోత్కృష్ట । కర్మములకు
రాముఁడా దర్శపురుషుఁడై । గాంచెనేడు.

సీ, మనుజ మాతృండయ్యు । వనజోద్భవుఁడు మెచ్చ
నవనిసై వేద మ । ర్యాదనిలిపె
సామాన్యమర్త్యుండ । సామాన్య సగుణిని
సకల రాజన్యసం । చయము గెలిచె
ధరణీసుఁడై పుట్టి । ధర్మరక్షణమున
ధారుణీదేవికా । ధారమయ్యె.

జగమున నొకఁడయ్యె । సద్యస్స్ఫూర్తిచే
నఖిల లోకంబుల । నాక్రమించె

గీ. మానవాధీశమాత్రుండె । మాధవుండు
మాధవుండు సంపూజితో । మాధవుండు;
ఎఱుఁగఁజాలిన ధీమంతు । లెఱుఁగఁగలరు
అనుచు శ్రీరాము వినుతింతు । రార్యవరులు.

సీ. శ్రీరామ సుచరిత్ర । చింతనంబునఁ గాని
సౌఖ్యంబు లేదు సం । సారమునను
పంచాక్షరీ మంత్ర । పఠనంబునం గాని
పాపాగ్నులణఁగ వీ । భవము నందు
రామనామాక్షర । ప్రార్థనంబునఁ గాని
జ్ఞానంబు గలుగదీ । జన్మమునను
పంచాక్షరీ మంత్ర । భావనంబునఁ గాని
బాధలు తొలఁగ వీ । వసుధయందు

గీ. రమ్యతర రామ నామ మం । త్రంబువలన
మహిత పంచాక్షరీ దివ్య । మంత్రమునను,
అవని సాధింపఁబడని కా । ర్యములుఁగలవె;
అనుచు భావింపుఁడనిశంబు । నార్యవరులు.

చం. అలఘుమునీంద్రులార మను । జాకృతిఁ గైకొని నట్టిరామునిన్
దలఁపుడు, రామనామమును । తారక మంత్రముగా నుతింపుఁడీ
తొలుత నమశ్శివాయ యని । తోడనె రాముని సంస్మరింపఁగా
వలయు ననేక జన్మకృత । పాపములన్ వినశింపఁజేయఁగన్.

సీ. భూ భారమున్ బాప । భూరిబాణాగ్నిచే
దనుజ మృగంబుల । దర్పమణఁచె

క్ష్మాపాలతిలకుఁడై । క్ష్మామండ లాఖండ
లఖ్యాతి భూమి న । లంకరించె
ధర్మంబుఁగాపాడ । ధర్మవుఁబూని లో
కైక ధనుర్ధర । ఖ్యాతిఁబడసె
అనుపమ సుప్రతా । పార్క తేజంబున
ఖలుల దోర్గర్వాంధ । కారమణఁచె

గీ. విషమ శరములఁ బూని దు । ర్విషయలోల
మనుజమృగముల వేటాడు । మరుని గెలిచె
వ్రతనిరూఢిని; జానకీ । ప్రాణవిభుఁడు
రాజమాత్రుండె త్రిభువన । రక్షకుండు.

సీ. విషయాటవీ మధ్య । వీధిఁజిక్కి తపించు
తతిఁ బ్రోచు సన్మార్గ । దర్శకుండు
రోగ భోగ వియోగ । రా గాదిబాధలఁ
బాపి సంరక్షించు । వైద్యవరుఁడు
మోహాంబునిధిలోన । మునిఁగి తేలుచు నున్న
జీవులఁగాపాడు । నావికుండు
ద్వంద్వబాధలఁ జిక్కి । దారిఁగానని దుఃఖ
భాగుల నోదార్చు । ప్రాణసఖుఁడు

గీ. సాధుసాంగత్య నిరతులై । సంత తంబు
తనదు పాదాంబుజధ్యాన । మున రహించు
భక్త వర్యులఁబోషించు । ప్రభువరుండు
రాజమాత్రుండె జానకీ । ప్రాణవిభుఁడు.

ఉ. నిర్మలినాంత రంగమున । నిత్యము రాముని సన్మరించి దు
ష్కర్మములన్ త్యజించి నిర । తంబు పరోపకృతిన్ రహించి స

ధర్మ పథప్రవర్తనముఁ । దప్పనివారికి మోక్షమబ్బు నీ
మర్మమెఱుంగు ధీవరులు । మాన్యులు, ధన్యులు గాక, యన్యులే?

సీ. అరిషట్కము జయింప । నానందమున్ బొంద
ద్వంద్వ బాధలనెల్ల । దప్పఁ గోరఁగ
నీదుభక్తులు యోగ । నియమంబులఁ ద్యజించి
నిర్మల బుద్ధితో । నిను స్మరించి
నిర్లిప్త చిత్తులై । నీ పాదములఁ గొల్చి
సంసార నామక । జలధి దాటి
తనువుఁ బడగనె మోక్ష । మును బొంద నర్హులై
ప్రజ్ఞా ధురీణులై । వఱలు చుందుర్;

గీ. మానసమున నీపాదప । ద్మద్వయంబు
నిలిపి, నీ నామముఁ దలంచి । నిను భజింతు
నన్ను దయఁజూడు మా పరం । ధామరామ
ఆశ్రితా వనకామ ప । ట్టాభిరామ.

మ. సరయూ ద్వీపవతీ పవిత్రసలిల । స్నానంబుఁ గావించి సుం
దరు భూపాల పురందరున్ రఘువరున్ । దర్శించి ధ్యానించి శ్రీ
హరి వైకుంఠముఁ బోలి భాసిలు నయో । ధ్యంజూచినంజాలు దు
స్తర సంసార సముద్ర సంభవమన । స్తాపాగ్ని చల్లారదే ?

సీ. అనిశంబు నాక్షేమ । మరయుమా యంభోజ
నయన క్షీరాంభోధి । శయన యనుచు
ఆశ్రితుండను నన్ను । నాదరింపుమ మంగ
ళాంగ భక్త హృదబ్జ । భృంగయనుచు,
నిను నమ్మికొని యుంటి । నెనరుంచుమా రిపు
జైత్ర పాప లతా ల । విత్రయనుచు

దాసుండ నంటినేనన్ । దయఁజూడుమా దయా
హృదయ శ్రీరఘు కులా। భ్యుదయ యనుచు

గీ. ఎవఁడు నీనామ రూపంబు । లెదఁ దలంచి
నిన్ను ధ్యానించునో వాఁడు । నిరుప మాన
మోక్ష సామ్రాజ్య లక్ష్మితోఁ । బొదలుఁ గాక
ఆశ్రితావన కామ, ప । ట్టాభిరామ.

కం. శ్రీరామ ! రామయనుచును
నీరూపము లోఁ దలంచి । నిను వినుతింపన్
ఘోరాతి ఘోరతరమగు
పోరామి తొలంగునెట్టి । మూర్ఖులకైనన్.

కం. హీనాతి హీనుఁడైనను
శ్రీనాథా ! మౌని వినుత । సీతానాథా!
నీ నామ ముచ్చరించిన
జ్ఞానాధికుఁ డగును వాఁడు । సజ్జనకోటిన్.

కం. రామాయణ మామ్నాయము
నే మా నవుఁడైన నేమి । యెలమిన్ వినినన్
తా మానసమునఁ దలఁచినఁ
గామాదుల సంహరింపఁ । గలుగున్ తృటిలో.

సీ. సంసారసంభూత । సంకటంబు లణంగ
కష్టనష్టముల దుః । ఖముఃతొలంగ
జన్మసంచితపాప । సంచయంబు దహింప
నాయు రారోగ్యంబు । లనుభవింప
అజ్ఞాన తిమిరంబు । నాత్మలోఁ దొలఁగింప
నాధియు వ్యాధియు । నంతరింప

సదసద్విచక్షణ । జ్ఞానంబు లభియింప
తాపత్రయాగ్ని బా । ధలు నశింప

గీ. వినుఁడు రామాయణామ్నాయ । మును సతంబు
చదువుఁడీ రామ చరితంబు । సంతతంబు
వ్రాయుఁడీ రామనామంబు । పామరులకుఁ
జెప్పుడీ రామపట్టాభి । షేక మహిమ.

గీ. విషయ సంతుష్టిఁబడయుఁబో । విషయభోగి
అధిక వైరాగ్యమున జ్ఞాని । యగు విరాగి
మోక్షమార్గంబునఁజరింపఁ । బోవుయోగి
శాశ్వతారోగ్యమును బొందఁ । జాలు రోగి.

సీ. కామ్యార్థమైన ని । ష్కామ్యంబుగానైన
శ్రద్ధతో భక్తితోఁ । జదివి రేని
కాలంబు గడుపగ । గానముంజేసిన
నుబుసుపోకకు వ్రాయ । నోపి రేని
ఆపదల్ తొలఁగింప । నాలకించిరయేని
సంపదల్ సౌఖ్యముల్ । సంఘటిల్లు;

గీ. అఖిలభోగంబు లమరు ల । ట్లనుభవించి
అంతమున రామ సాయుజ్య । మంద గలరు;
ఆత్మ సంకల్ప సిద్ధికి । నాలవాల
మతుల రామాయణంబు ని । రామయంబు.

గీ. అధిక విషయ భోగాసక్తి । యంతరింప
భక్తి యుదయింప జ్ఞానియై । ముక్తిఁబడయ
బుద్ధి వికసింప సంకల్ప । సిద్ధిఁబడయ
రామ చరితంబు మించు మం । త్రంబు లేదు.

చం. అనుపమ ధర్మకర్మ మహి । మాన్వితరాముని సచ్చరిత్రమున్
వినినఁ బఠింప నేర్చినఁ బ । విత్రగతిన్ విరచింపఁజాలినన్
జనులు ధృతిన్ పరాపహృత । సంపదఁ గైకొన నోపి కార్యసా
ధనమున బుద్ధిమంతులయి । దాస్యముఁ దక్కి సుఖింతు రిబ్భువిన్

చం. పురుషవరుండు రాఘవుఁడు । మూలవిరాట్టు నృపాలకోటికిన్
ధరణితనూజ సర్వవని । తామణి కోటికి నాదిశక్తి; యీ
చరితము భక్తితో వినిన । సజ్జనకోటి పదాబ్జధూళి నా
శిరమునఁ దాల్చి భక్తిమెయి । చేతులమోడ్చి నుతింతు నిచ్చలున్

ఉ. శ్రీహరి రాముఁడై యవత । రించి మునీంద్రులఁ బ్రోచి దైత్య సం
దోహము సంహరించె సుజ । నుల్ వినుతింపఁగ నంచు మ్రొక్కి వ్యా
మోహము నుజ్జగించిన ప్ర । బుద్ధుల పాదసరోజ ధూళి సం
దేహముఁ దక్కి శీర్షమున । నిత్యముఁ దాల్తు జగద్ధితార్థినై.

చం. అనియని లాత్మజుఁడు విన । యంబునఁ బల్కినయట్టివాక్యముల్
వినిన హితుల్ పురోహితులు । విప్రులు భూపులు మంత్రిశేఖరుల్
మునితిలకుల్ మహర్షులు చ । మూపతులాప్తులు పౌరులెల్లరున్
అనుపమ భక్తితోడఁ గొని । యాడిరి రాముని దివ్యరామునిన్.

గీ. యటఁ విభుఁడు బుష్పకం । బాదఁ జేసి
దనుజ పతికెల్ల వానర । తల్లజులకు
విలువఁగల కానుకల నిచ్చి । వీడుకొలిపె;
నర్కకుల వర్యుఁ డెల్లరు । నభినుతింప.

గీ. వాయుపుత్త్రుండు రామునిఁ । బాయకుండె
కంటికిన్ రెప్ప కైవడిఁ । గమల నయన;
రామ పాదార విందమ । రందపాన
మునను దీపించు ననిశంబు । ననిలసుతుఁడు.

క. మనుజులు తనతోఁ బుట్టిన
యనుజుల యనియెంచి మాన । వాళినులగున
ద్దనుజులఁ గూలిచి ప్రజ తన
తనుజుల యని రాఘవుండు । ధరఁ బాలించెన్.

ఉ. ప్రాణసమానుఁడై ప్రజకు । భానుకులేంద్రుఁడు రాజ్యచక్రమున్
పాణితలంబు సంగొని కృ । పామతిఁ బౌరులఁ బ్రోచి, ధర్మసం
త్రాణధురీణుఁడై వెలసె; । రాముని పాలనమందు నిత్య క
ళ్యాణముఁ బచ్చతోరణము । నై విలసిల్లె నయోధ్య యిబ్భువిన్

మ. స్థిరమార్గంబున ధర్మపద్ధతిఁ బ్రజన్ । శిక్షించి రక్షించుచున్
కరుణాంభోనిధి రామచంద్రుఁడు త్రిలో । కఖ్యాతి శోభిల్లగన్
ధరణీపాలన మాచరించెఁ ద్రిజగ । ద్ధర్మాసనాసీనుఁడై
పరభూపాలశిరఃకిరీట మణులన్ । పాదాబ్జముల్ భాసిలన్.

గీ. రామరాజ్యంబు ప్రఖ్యాతిఁ । బ్రస్తుతింప
శక్యమా బ్రహ్మకైనఁ బ్ర । జానికాయ
మైకమత్యంబున సుఖించె । నేకరీతి;
ఉచిత ధర్మప్రదాత య । య్యుర్వినేత.

సీ. తాపత్రయంబులు । దారిద్ర్య దుఃఖంబు
లాకాశ కుసుమంబు । లాశ్రితులకు
భవరోగబాధలు । భయ సంకటంబులు
స్వప్న వృత్తాంతముల్ । పౌరకోటి
కన్యోన్యవైరంబు । లన్యాయ్యకార్యముల్
శశ విషాణంబులు । సకలజనుల
కన్యార్థ హరణంబు । లపసవ్య మరణంబు
లెండమావుల జలం । బెల్లప్రజకు

గీ. అందఱకు నవి నీతి వం । ఛ్యా ప్రసూతి;
ఎల్ల విధముల నెల్లరు । నేకరీతి
సౌఖ్యములఁబొందు చుండిరి; ని । స్సంశయముగ
పతిత పావన నాముని । పాలనమున.

ఉ. ఎల్లరు ధర్మకర్మరతు । లెల్లరు నిత్యపరోప కారకుల్
ఎల్లరు సత్యవాక్యరతు । లెల్లరు న్యాయ్యపథ ప్రవర్తకుల్
ఎల్లరు జ్ఞానమార్గచరు । లెల్లరు నిష్కపటుల్ గుణాధికుల్
ఎల్లరు నుత్తముల్ రఘుకు । లేంద్రుని పాలనమందు పార్వతీ.

గీ. దుఃఖ భాగులు దుష్టులు । దుర్మదాంధు
లన్యభాగ్యోపజీవు ల । న్యాయ చరులు
జ్ఞానహీనులుఁ గనుఁగొనఁ । గానరారు
రామభద్రుఁడు పాలించు । రాజ్యమునను.

కం సరసులు చతురులు నిరతము
పరతత్త్వము లోనెఱుంగ । భావింతురు, స్త్రీ
పురుషులు స్వలాభ కాంక్షను
పరహింసకుఁ బాలుపడరు । స్వప్నంబుననేన్.

గీ. పతిత పావన నాముని । పాలనమున
అనుపమానందమునుబొంది । రఖిల జనులు;
రాజ వరులెల్లరును రామ । రాజ్య మనుచు
సన్నుతించిరి సకల భూ । చక్రము నను.

సీ. ఫలపుష్పములతోడ । భాసిల్లి వృక్షముల్
కల్ప వృక్షంబుల । ఖ్యాతిఁబడయ
బహుభాండములు నిండఁ । బాలిచ్చి ధేనువుల్
కామధేనువు లన్న । ఘనతఁదనర

నిజనులా చారంబు । నియతి దప్పక విప్రు
లనని దేవులనంగ । నతిశయింప
ప్రజలఁ గాపాడి భూ । భారంబు భరియించి
రాజు లహీనులై । రాణమీఱ

గీ. రాజ్య చక్రంబుఁ బాలించి । రామభద్రుఁ
డవని పతులకా దర్శకుం । డైరహించె
సర్వసమ భావ సామ్రాజ్య । సార్వభౌముఁ
డనుచు రాముని వినుతించి । రఖిలజనులు.

సీ. కుటిలత కామినీ । కుంతలంబుల యంద
లేమి భామల మధ్య । సీమలంద
మాంద్యంబు మరువల । మంద యానము లంద
నిగ్రహంబరయ ని । ద్రియములంద
అన్యుల వంచించు । టైంద్రజాలికు లంద
సంకటంబులు వైద్య । శాస్త్రమంద
భేదంబు పరరాజ । వీరబృందమునంద
దండంబు యతిభుజా । దండమంద

గీ. సామ దానముల్ పాలిత । జనులయంద
గాననగుఁ గాని మఱియెందుఁ । గానరాదు
రామ! నిర్వక్ర విక్రమ । క్రమ నిరూఢి
రామభద్రుండు పాలించు । రాజ్యమునను,

గీ. ప్రజ పరస్పర వైరభా । వముఁ ద్యజించి
సంచరించె ననంగ నా । శ్చర్యమగునె?
అఖిల పక్షులు మృగము ల । న్యోన్య వైర
భావములఁ బాసె రాముని । పాలనమున.

సీ. సకల పుష్పములందు । మకరందముం గ్రోలి
మధుప సంతానంబు । మధువొసంగె
ప్రజలు సమ్మోదింప । ఫల పుష్పముల నిచ్చె
లతలు వృక్షము లెల్ల । ఋతువు లందు
సమయానుకూల వ । ర్షములకు భాసిల్లె
సస్య భారంబుతో । క్ష్మాతలంబు
సకల లోహంబులు । సకల రత్నంబులు
జనులకుఁ గన్పట్టె । ఖనుల యందు

గీ. అఖిల గోమహిషంబు ల । హర్నిశంబు
పొదుగులం బాలు పెల్లుగ । బిదుకనిచ్చె
పావనాంబువులం గ్రాలె । జీవనదులు
పతిత పావన నాముని । పాలనమున.

సీ. ప్రజలను శాసింప । రచ్చకొట్టంబులు
పెరిఁగిన దోషాభి । వృద్ధిఁ దెలుపు
క్షితి వైద్యశాలలు । మితిమీఱి నెలకొన్న
బహుసంకటంబుల । వ్యాప్తి దెలుపు
పౌరుల బాధించి । పన్నులం బడసిన
ధరణిపు ధనతృష్ణ । సరణిఁ దెలుపు
ఆయుధాన్విత సైన్య । మభివృద్ధిఁ బొందిన
ప్రభువుల రణపర । త్వంబుఁ దెలుపు

గీ. కారలెల్లెడ సంఖ్యాతి । గంబులైన
జారచోరుల యుద్వృత్తి । మేరఁ దెలుపు
ఇట్టివేవియుఁ గానరా । వినకులేంద్రు
పాలనంబున పర్వత । ప్రభుతనూజ.

మ. జలయంత్రంబుల నిర్మలోదకముల । శ్రాంతంబు దీపించు వా
నలు కాలానుగుణంబుగాఁ గురియు నా। నావస్తు సంభారముల్
గలవెచ్చోటికి నేగినన్ ప్రజలకున్ । క్షామంబు లేదీతిబా
ధలు గన్పట్టవు చండశాసనుఁడు శ్రీ। ధాముండు రాముఁడిలన్.

సీ. సరయూ నదికి నేగి । యరుణోదయమునకే
స్నానసంధ్యాధ్యాను । ష్ఠాన విధులఁ
జక్కఁగా నెఱవేర్చి । సభలోనికే తెంచి
సింహాసనంబునఁ । జెలువు మీఱి
న్యాయాధిపతి నిర్ణ । యంబుల శోధించి
ధర్మానుకూల ప । ద్ధతులఁ గూర్చి
పరభూమిపాలుర । వార్తల నాలించి
క్రమముగ రాజకా । ర్యముల నరసి

గీ. ప్రౌఢపండిత గోష్ఠిలోఁ । బ్రతిభఁ జూపి
సర్వశాస్త్రార్థ సారంబు । సంగ్రహించు;
సర్వజన సమ్మతము లోక । సన్నుతంబు
రామభద్రుని నిత్య కా । ర్య క్రమంబు.

ఉ. స్నానము సేయుచుందురని । శంబుఁ బ్రజల్ సరయూస్రవంతిలో
ధ్యానము సేయుచుంద్రు నిర । తంబుచు రాముని నిష్ఠతో మహా
ద్యాన వనస్థ మందిరము । లందు వసించుచు నుందురెన్నఁడున్
మానసమందు చింత యను । మాట యెఱుంగరు మానినీమణీ

ఉ. జారులుఁ జోరులున్ ఖలులు । సజ్జనదూరులు లోకవంచకుల్
క్రూరులుఁ గానరారు జన । కోటికి; సాగరవాహినీ సర
స్తీరములందు సంతతము । ధీరసమీర విహారధీరులై
పౌరులు సంచరింతురన । పాయముగన్ గృహిణీ సమేతులై.

గీ. రామచంద్రు రాజ్యంబున । రాత్రులందు
పెక్కు రూపుల రేరాజు । వెలుఁగు నేమొ?
నిఖిల గృహముల వీధుల । నిరుపమాన
తైల హీనదీపంబులు । గ్రాలుచుండు.

ఉ. మార్గము లెల్లెడన్ సకల । మానవకోటికిఁ బుష్పశయ్యలే
దుర్గముఁ జూచినన్ భటుల । తోఁ విలసిల్లుచు నుండు, శత్రురా
డ్వర్గము సంచలించు రఘు । వర్యుని నామము విన్న, నూతన
స్వర్గము రామరాజ్యమని । పౌరులు వాకొనుచుండ్రు పార్వతీ.

గీ. వాపులన్ తటాకంబులఁ । గూపములను
నిర్మలోదక మెవ్వేళ । నిండియుండు;
రామభద్రుని దివ్యసా । మ్రాజ్యమునను
తుచ్ఛశీకియుఁ గోల్పుఁబో । స్వచ్ఛజలము.

కం. పురి కుత్తర దిక్తటమున
సరయూనది పారుచుండు । సతతముఁ; దీరో
పరిభాగంబతిరమ్యము
పరికింపఁగ నొప్పు నేత్ర । పర్వముగాఁగన్.

మ. సరయూ జీవనదీ తటాంచలమునన్ । సౌధావళుల్ దివ్యమం
దిరముల్ నందనతుల్య పుష్పవనముల్ । దేవాలయంబుల్ మనో
హరమున్యాశ్రమముల్ రహించుఁ; బ్రజనా । హ్వానించుచున్నట్లుప
క్షిరవంబుల్ వినవచ్చుచుండు; నది భా । సిల్లున్ రమావాసమై

మ. సరయూద్వీప వతీతటాంచలమునన్ । సన్న్యాసులెవ్వేళ భూ
వరభూమీసుర సేవితాంఘ్రియుగళుల్ । వైరాగ్యసంపన్నులై
పరతత్త్వంబును జ్ఞానమార్గ సరణిన్ । భాషించి బోధించుచుం
దురు; శ్రీరాముని పాలనంబునఁ బ్రజల్ । దూరీకృతాఘోత్కరుల్

సీ. చూడసొంపుగ శిలా । సోపానముల తోడఁ
బెక్కు రేవులు నదిన్ । వెలయుచుండు
నియమాను సరణిని । నిఖిల జాతుల వారు
స్నానపానాదు లో । నర్ప వలయుఁ
దోఁగుటకొక రేవు । త్రాగుట కొక రేవు
తక్కిన పనులకు । నొక్క రేవు
హరులకు నొక రేవు । కరులకు నొక రేవు
తక్కిన జీవుల । కొక్క రేవు

గీ. వరద వచ్చిన యప్పుడైన । బురదయుండ
దతి వినిర్మల జలముతో । నతిశయించు
నఖిల జీవుల కాధార । మై రహించు
నన్నదీ శోభ వర్ణింప । నలవి యగునె ?

ఉ. జీవనదీమతల్లి రఘు । శేఖరపాలిత జీవ కోటికిన్
జీవనమై పవిత్ర తుల । సీ వన శోభిత తీరమై జగ
త్పావనమై ఫలప్రసవ । భార వినమ్ర లతానికుంజభూ
జావన మైన యన్నదివి । యన్నది యన్న యథార్థమే యగున్

గీ. అన్నదీ తీరమున నయో । ధ్యాపురంబు
రాజిలునే రామ భద్రుని । రాజధాని;
ఋషివరేణ్యులు పురమున । కేగుదెంచి
రామచంద్రుని దర్శించి । ప్రస్తుతింత్రు.

ఉ. క్షామమనంగ నెట్టిదో ప్ర । జా సముదాయమెఱుంగదెల్లెడన్
క్షేమము సర్వజీవులకుఁ । జేకురెఁ బౌరుల యందు సద్గుణ
స్తోమము వృద్ధిఁబొందె గుణ । దోషవిచారమునన్ ఘనుండు శ్రీ
రాముఁడుఁ జండశాసనుఁడ । రాజక నాశనుఁ డెల్లవేళలన్

కం "సత్యం వద ధర్మంచర"
నిత్యమ్మును వేదవాక్య । నియమముఁ గలనేన్
భృత్యుండును దప్పడు; దా
ర్త్యముఁగనరాదు రామ । రాజ్యము నందున్.

కం. సాధ్యుఁడు సద్భక్తులకు న
సాధ్యుఁడు పరరాజవీర । సైన్యంబున కా
రాధ్యుఁడు మునీంద్ర రాజికి
బాధ్యుఁడు భువిఁ బ్రోవ; రామ । భద్రుఁడు నరుఁడే.?

శా. మాయామేయగుణాభిరాముఁడుజగ । న్మాన్యుండు సామాన్యుఁడే
మాయా మానుషచర్యలందు ఘనుఁడై । క్ష్మామండలాఖండలుం
డై యాగంబులఁ జేసి రాఘవుఁడు రా । జ్యంబేలె రా జాననా
న్యాయాన్యాయవిచారదక్షుఁడనుచున్ । న్యాయాధిపుల్ మెచ్చఁగన్

ఉ. అంబరచుంబితాంబర జ । య ధ్వజ బద్ధహయంబు దేశ దే
శంబుల సంచరింప ముని । సంచయ మానన నశ్వమేధయా
గంబులఁ జేసి రాముఁడు జ । గంబున ఖ్యాతిని బాదుకొల్పె స
ప్తాంబుధి వేష్టితావని జ । నాధిపులెల్లరు సన్నుతింపఁగన్.

మ. పతిశుశ్రూషకు లోప మించుకయినన్ । వాటిల్లకుండన్ పతి
వ్రతసాధ్వీమణి సీతయంచు విబుధ । వ్రాతంబు కీర్తింప సం
తతమున్ రాముని పాదపద్మయుగళిన్ । ధ్యానించి సేవించె శ్రీ
సతి పృథ్వీసుత సాటి బోటి గలదే । క్ష్మామండలిన్ పార్వతీ

గీ. దాసదాసీ జనవ్రాత । భాసురంబు
రాజ గృహమంచు నే మహా । రాజ్ఞిననుచు
అతిశయంబున మెలఁగక । యవని పుత్రి
నిత్యమున్ జేయుఁబో గృహ । కృత్యములను.

కం. అత్తల కనురాగంబిగు
రొత్తఁగ మఱఁదులకు భక్తి । యుల్లంబులరే
కెత్తగ బాంధవ కోటికిఁ
జిత్తంబులు పల్లవింప । సీత మెలంగెన్.

గీ. నృపవరుఁడు రాముఁడేక ప । త్నీ వ్రతుండు
జానకి మహా పతివ్రత । సచ్చరిత్ర
పుత్త్రులన్ గాంచిరుర్వరఁ । బుణ్యఘనులఁ
గోటి మన్మథా కారులఁ । గుశలవులను.

కం. క్షితి నేలుచు సజ్జన నుత
సతి నేలుచు సన్మునీంద్ర । సంపోషితులన్
సుతులన్ బడసి రఘూద్వహుఁ
డతులిత గతిఁగ్రాలె లోకు । లామోదింపన్.

మం. గుణవంతుల్ మతిమంతులుత్తములు లో।కుల్ మెచ్చఁగన్ సర్వల
క్షణసంపన్నులు శౌర్యధైర్యనిలయుల్ । గంభీర భావాధికుల్
రణధీరుల్ వివిధా యుధాస్త్ర నిపుణుల్ । రాజీవ పత్రేక్షణుల్
ప్రణుతింగాంచిన రామభద్రుని సుతుల్ । భావింపసామాన్యులే.

గీ. భరతునకుఁ దక్షుఁడు పుష్క । లుఁడనంగ
అంగదుఁడు చిత్రకేతువ । నంగ లక్ష్మ
ణునకు శ్రుతి సేనుఁడు సుబాహు । వనఁగఁ దనరు
సుతులు శత్రుఘ్ను నకుఁ బుట్టి । రతుల బలులు.

గీ. జ్యేష్ఠుఁడనుచు భాస్కరకుల । శ్రేష్ఠుఁడనుచుఁ
దమ్ము లనుఁగుఁదమ్ముల నిరం । తరముఁ గొలువ
ప్రజలు హర్షింపఁ బాలించె । రమ్యగతిని
అద్వితీయుండు శ్రీరాము । డద్రి తనయ.

కం. పదొకండు వేల వర్షము
లుదయార్కుని లీలఁగాల్చి । యుక్తవిధజ్ఞుఁడై
సనయుఁడు రాముఁడు ప్రజక
భ్యుదయముగా రాజ్యమేలె । నుత్తమసరణిన్.

కం. జగదాది శక్తి జానకి
ముగురమ్మల మూల కంద । ము; యథార్థముగన్
జగదీశుని శ్రీరాముని
భగవంతునిఁ బాయులేక । వసుధ జనించెన్.

కం మంగలియో చాకలియో
వెంగలి యో యొక ఖలుఁడవి । వేకమునన్ పు
ణ్యాంగనలను దూషింపఁగ
నంగదఁ జేకూర్ప లోన । నాసక్తిఁ గొనున్.

గీ. ఉత్తమోత్తములైన లో । కోత్తరులను
చెలఁగి లోపంబు లెంచి దూ । షించుటకును
ప్రతియుగంబునఁ గొందఱు । పాపులుంద్రు
కలియుగంబున నత్యధి । కముగనుంద్రు,

గీ. శుక్ల పక్షద్వయంబున । శోభిలంగ
అఖిల దిక్కుల కరుగంగ । నర్హతఁగల
నన్ను మీఱఁజాలునె నిశా । నాథుఁడనుచు
బకము చంద్రునిఁ బరికించి । పరిహసించు.

గీ. అల్పుఁడగు మూఢుఁడార్యుల । యందు లేని
లోపములఁ గొన్ని చూపించి । లోకమునను
అర్హుఁడై యుండుఁబో పరి । హాసమునకు
మూఢచిత్తుని వాక్యంబు । రూఢిఁగనునె.

మ. ఖలులన్ ధర్మవిరుద్ధవర్తనుల లో । కద్రోహు లంగూల్చిభూ
వలయోద్ధారకులై నయుత్తముల "దే। వానాంప్రియుల్" కొంద ఱ
య్యలు నిందింపఁగ లోపముల్ వెదకి రం। ధ్రాన్వేషణ ప్రజ్ఞ మె
ప్పులకై చూపిన యంతమాత్రమున నా। మోదించు వారుందు రే

కం. తనజనని జలధి యగుటను
వనితా మణులెల్ల నట్టి । వారను మతితో
జనకజ చరితముఁ దెగడెఁగ
వెనుదీయని లంజ కొడుకు । వెంగలి గాఁడే ?

గీ. రాఘవుని మోసపుచ్చంగ । రావణుండు
కపట వైఖరిఁ బంపించెఁ । గనకమృగము
రావణుని మోసపుచ్చంగ । రాఘవుండు
అడవిలో మాయ సీతను । విడిచి చనియె.

గీ. విష్ణుమాయకు లోఁబడి । వెంగలీఁడు
రావణుఁడు మాయ గొంపోయె । రమణి యనుచు
దైత్యనాధాపహృతమైన। తరుణియెవతె
సీతయా లేక మాయయా । చెప్పు మిప్పుడు.

గీ. మూఢులెల్లరుఁ గలిలోనఁ । ప్రౌఢులగుచు
వ్యర్థవాగ్ధాటిఁ బ్రకటించి । ప్రబలుచుండ్రు;
లోకమునకెల్ల నొక్కఁసు । శ్లోకుఁడున్న
లోపములఁజూపి నిందింత్రు । పాపమతులు.

గీ. దైవ విశ్వాస హీను ల। ధర్మపరులు
అన్య భాగ్యోప జీవు ల। న్యోన్యవిముఖు
లన్య కాంతాను రక్తు ల। న్యాయచరులు
కలియుగంబున నత్యధి। కముగనుండ్రు.

కం. పరదారాసక్తులకున్
పరహింసకుఁ జాలుపడిన । పాపాత్ములకున్
పరధర్మకర్మ పరులకు
పరనిందారతులకు సిరి । వర్ధిలుఁ గలిలో.

గీ. సాధుజనులకు ఘనులకు । జ్ఞానులకును
కలియుగంబున నిలువఁగ । స్థలము లేదు;
సిరి దూరులకున్ ద్రాగు । బోతులకును
కలియుగంబునఁ జేకూరు । గౌరవంబు.

గీ. ఆకట పణ్యాంగనలకుఁ బు । ణ్యాంగనలకు
క్షేమమించుకయున్ గాన । రాదు కలిని
త్రాగుబోతులు బోధింత్రు । ధర్మములను
పణ్యలు చెలంగి వినిపింత్రు । పుణ్యకథలు.

ఉ. వేదవిరుద్ధవర్తనము । విప్రులు గైకొని యాత్మవిద్యలం
దాదర భావమున్ విడిచి । యన్యుల పాదములాశ్రయించి, భా
గ్యోదయకాంక్షులై దవిలి । యుత్తమ నీతిఁ బరిత్యజింత్రు శి
శ్నోదరపోషణంబునకు । నుర్వి జనించిన యట్టులెంచుచున్.

గీ. కలియుగంబున విప్రులి । క్కరణి నుండ
నన్యులం గూర్చి భాషింప । నలవియగునె ?
పతితపాషండ కుటిలప్ర । భావులకును
నిలయమై యుండు నిరతంబు । కలియుగంబు.

గీ. మానముల విక్రయింతురు । మానవతులు
వేదముల విక్రయింతురు । విప్రవరులు
ధర్మముల విక్రయింతురు । ధర్మవిదులు
కలియుగంబెల్లఁ గడచు వి । క్రయము తోడ.

మ. నరపాలాన్వయముల్ క్రమ క్రమముగన్ । నామావశిష్టంబులౌఁ
పరదేశీయ మతప్రభావమున న । బ్రాహ్మణ్య మేపారెడిన్
పరమార్థంబుఁదలంచి సత్పురుషుఁడై । వ్వండేని వర్తించినన్
భరమై తోఁచుఁగుటుంబరక్షణము సం। భావింపఁగా దుష్కలిన్

కం కోపాటోపోద్ధత దు
రాగ్రహరులు లోకాపకారు । లత్యాచారుల్
తాపత్రయ పరితప్తులు
పాపాత్ములు పాపభవులు । పామరులు కలిన్.

సీ. నాస్తిక వాదులు । న్యాయవాదుల మించు
న న్యాయమున్ న్యాయ । మనివచింత్రు
పరవేషభాషల । బ్రకటించి ప్రజలను
వంచించి వైద్యులు । వఱలుచుండు
రాజ భక్తుల మించు । రాజ సేవకు లెల్ల
పేదల హింసించి । వెలయుచుండ్రు
ప్రజల మందుల జేసి । పాషండ పాలకుల్
బాధించి సాధించి । ప్రబలుచుండ్రు

గీ. పెద్దలఁ దిరస్కరింతురు । పిన్న లెల్ల
తల్లిదండ్రుల దండింత్రు । తనయు లకట
బాలురు గతింత్రు వృద్ధులు । బ్రతికియుంద్రు
కలుష నిలయంబు భావింపఁ । గలియుగంబు.

కం. శిష్టులఁగనిదూషించెదు
దుష్టులఁ గొనియాడు నట్టి । దుర్మతులకు ధీ
భ్రష్టులకు నిక్కష్టుల కతి
కష్టులకున్ కన్నతల్లి । కలియుగమకటా!

కం. వైరాగ్యము వినశించును
ఆరోగ్యము సన్నగిల్లు । నాయువు తఱుఁగున్
దారాసుతపోషణ మతి
భారంబుగనుండుఁ గలిని । ప్రజలకు గిరిజా.

కం. కుల ధర్మముఁ బాటింపరు
కుల వృత్తులనేవగింతురు । కులపతు లకటా
కుల బలను గౌరవింతురు
కలికాలమునఁదలఁప రాకు । కలలోనైనన్.

కం. కామాంధులు పరకాంతా
ప్రేమాంధులు కలియుగమున । విహరింత్రు పటు
వ్యామోహాంబున నెఱుఁగరు
రామాయణ నామ కావ్య । రత్నము గిరిజా

ఉ. ఓషధు లందు నెట్టి గుణ । ముండదు, రోగికివైద్యుఁడెట్టి సీ
ద్ధౌషధ మిచ్చినన్ తుదకు । వ్యర్థమగున్; పవనోద కంబులున్
దోషమయంబులై ప్రజల । దుర్బల దేహులఁజేయు; నంతటన్
ద్వేషము నిండియుండు; నిగ । డింపఁగరాదు కలిప్రభావమున్.

సీ. ధర్మంబు ప్రవ్రజి । తంబగు (బ్రచలిత
మగును దపంబు, స । త్యము నశించు
వసుధా తలంబెల్ల । ఫల శూన్య మైయుండు
బ్రాహ్మణు లందు గౌరవము తొలఁగు
సకల సంపదలును । శాత్రోర్జితములగు
నధిపతు లధికాశ । నవయుచుండ్రు
స్వోదర పోషణం । బుత్తమోత్తమమగు
సోదర భావంబు । శూన్యమగును;

గీ. సాధుబాధయు నోహింప । సతము నుండు
గోచరములైన భూము ల । గోచరంబు
లగును ధనకాంక్ష యత్యంత । మధికమగును
ఏమి చెప్పఁగఁ గలియుగం । బిట్టులుండు.

గీ. విటులు నటులును వేశ్యాది । వేశములను
భటుల కైవడి నుందురు । పట్టపగలు
కుల సతుల యిండ్ల కేతెంతు్రి । కులటలకట
గానమును నేర్పు నెపమునఁ । గలియుగమున.

కం. పురుషుల నాకర్షింతురు
తరుణులు శృంగార వేష । ధారణ కలనన్
తరుణుల నాకర్షింతురు
పురుషులును వికార వేష । ముల మూలమునన్.

శా. ఆర్యుల్ దుర్బలులై వివాదపరులై । యన్యోన్య విద్వేషులై
ధైర్యస్థైర్య విహీనులై పరులకున్ । దాసత్వమున్ జేసి దు
ష్కార్యాసక్తిఁ జరింతు్రి దుర్వ్యసనసం । సర్గంబునన్; దుష్కలిన్
ఆర్యావర్తము సారహీనమయి య । న్యాక్రాంతదేశంబగున్.

కం. కలిలో భగవన్నామముఁ
దలఁచిన మోక్షార్హులగుట । తథ్యము; యన్నా
ర్తులు కామార్తులు రామునిఁ
దలఁపఁగ నవకాశమేది? । తరుణీ చెపుమా.

ఉ. పావనవేషధారులయి । వంచకు లెల్లరు సంచరింతు్రి దే
శావనకార్య దీక్షఁగొని । నట్టి మహాత్ముల భంగి స్వార్థచిం
తావిలచిత్తులైన కుటి । లాత్ములు లోకమునన్ వినాశకా
లే విపరీతబుద్ధి యను । లీలఁ జరించి నశింతు్రి దుష్కలిన్.

గీ. గతయుగంబుల మడసిన । ఖలుల నెల్ల
కలియుగంబునఁ బుట్టించుఁ । గమల భవుఁడు;
దేశమున కెల్ల ధర్మోప । దేశ కర్త
అక్కడక్కడ లెక్క కొ । క్కొక్కఁడుండు.

గీ. కలియుగంబున జను లుప । కారమునకుఁ
బాలుపడ రెంచు నిష్కామ । భావమునను;
స్వార్థచింతా పరత్వ సా । ధాంతరమునఁ
జగవు కొనినట్టి పెద్దలు । సంచరింత్రు.

కం. కలి దోషముఁ దొలఁగింపఁగ
కలికాలము నందు ధర్మ । కర్మము లెలమిన్
వెలయించి కలిమిఁబడయఁగఁ
పలువురు రామాయణంబుఁ । బఠియింప వలెన్.

గీ. కుజన సాంగత్యము ద్యజించి । సుజనుఁ గూడి
ధర్మమార్గంబునఁ జరించి । దైవ మెఱిఁగి
పరమ పావన మైన జీ । వనముఁ బడయ
ననిశము బఠింప వలయు రా । మాయణంబు.

ఉ. దేశము నుద్ధరింపఁగ గ । తించిన సంపద సంగ్రహింప ను
ద్రేకముఁగల్గి రాఘవుని । దివ్యకథన్ పఠియించు సజ్జనుం
డాశయముల్ ఫలింపఁగ మ । హాత్ముఁడనంగయశంబుగాంచి ల
క్ష్మీకృపన్ రహించు విజ । యేందిర తోడ జగన్నుతంబుగన్.

ఉ. పాయని శ్రద్ధతోడ రిపు । వర్గము లోఁగొన నెంచియాడి నా
రాయణుఁడంచు రాముని ని । రంతరమున్ హృదిఁబాదుకొల్పి, పా
రాయణ యోగ్యమైన దని । యాత్మ గడుంగడు విశ్వసించి రా
మాయణమున్ పఠించిన మ । హాత్ముఁడు రాముని యంతవాఁడగున్

ఉ. దారుణ రోగ వహ్నిపరి । తప్తులు శ్రద్ధవహించి రామునిన్
కారణ జన్మునిన్ గొలిచి । కారుణికోత్తముఁడంచుఁ దత్కథా
సారము భక్తితోఁ జదువఁ । జాలిన రోగ విముక్తిఁ గాంతు రె
వ్వారయినన్; యథార్థమిది । ప్రాజ్ఞుల వాక్యము రిత్తవోవునే?

మ. అరయన్ చంద్రుఁడోషధీశుఁడను ప్ర । ఖ్యాతిన్ ప్రకాశించు; భా
స్కరుఁడారోగ్యమొసంగు దేవత యనం । గా భాసిలున్; వీరలి
ద్దరు నేత్రంబులు రామభద్రునకు; నా । రోగ్యంబు చేకూరుఁ ద
చ్చరితాంబోనిధి లోనఁ దోఁగి జను లా । శ్రాంతంబు భావించినన్

కం. సదయుని రాముని చరితముఁ
జదివిన వ్రాసిన వినినను । శ్రద్ధా సక్తిన్
హృదయంబున భావించిన
సదసద్జ్ఞానం బొదవును । జనులకుఁ గలిలో

కం. భూత ప్రేత పిశాచ
వ్రాతంబుల బాధ తొలఁగు । రామాయణమున్
ప్రీతిన్ జదివిన వినినన్
ఖ్యాతిన్ వ్రాసిన జనులకుఁ । గలి కాలమునన్.

కం. వైరాగ్యము సౌభాగ్యము
ఆరోగ్యము వృద్ధిఁ బొందు । నాయువు హెచ్చున్
శ్రీరాముని చరితంబున
సారాంశము సంగ్రహించు । సజ్జన తతికిన్.

గీ. భవ్య రామాయణా మ్నాయ । పఠనమునను
మాన వతులకు సతుల సం । తానవృద్ధి
చిత్త సంకల్ప సిద్ధి సు । శ్రీసమృద్ధి
పురుషవరులకు చేకూరుఁ । బూవు బోణి.

ఆ. వె. రమ్యమైనదెద్ది । రామాయణము కంటె
రామభద్రుఁబోలు । ప్రభువెవండు?
పాత్ర రోత యనెడి । ప్రానుడి చెల్లదు
రామ చరితమునకు । రాజ వదన.

కం. నూతనుఁడీ రాముఁడతి స
నాతనుఁడగుఁగాక కవుల । నారతమున్ ప్ర
ఖ్యాతిఁగొన సంప్రీతిని
ఆకని కథ పల్కుచుందు । రావేశమునన్.

ఆ. వె మత్స్య మాంస మద్య । మైథున లాలసుల్
పరులమోసపుచ్చి । సిరులఁబడసి
సుర్మదాంధులైన । దుష్కర్మనిరతులు
మనుజులెల్ల దనుజు । లనిఁదప్పె?

సీ. ఒక్కమొగినట్టి దనుజుల । ఁజక్కఁజేసి
ధర్మ మార్గంబుఁగాపాడు । ధర్మ పురుషుఁ
డన్నియుగముల లోన రా । మాయ ణంబు
మహిని దీపించు శ్రీరాము । మహిమ వలన.

చం. సనకసనందనాది ముని । సత్తమ సన్నుత సత్కథా సుధా
వననిధి లోనఁదోగి భువిఁ । బండిత పామరులైన వారు పా
వనులయిపాప పంక భవ । వార్ధిఁదరించి సుఖింప రామ భ
ద్రుని చరితంబు భక్తిమెయి । రాఘిగఁబల్కుతి శైలరాట్సుతా.

మ. ఇదిరామాయణమాదికావ్యమని బ్రహ్మేంద్రాది దిక్పాలకుల్
త్రిదశుల్ మానులు బ్రాహ్మణుల్ కవులు కీర్తింపంగనానాటిక
భ్యుదయంబొందెఁగథా సుధాలహరితో । నొప్పారుచున్ సర్వకా
మదమై పావనమైరహించెఁబరమా । మ్నాయంబు చందంబునన్.

ఉ. శీర్షము వంచి మ్రొక్కి రఘు। శేఖరు నిత్యము సంస్మరింపఁగా
హర్షమునన్ జగన్నుత మ।హామహిమాన్విత సత్కథా సుధా
వర్షము నీపయిన్ గురియఁ।బల్కితి శాశ్వత కావ్య రత్నమున్
ఆర్షము సర్వవీరవిను। తాద్భుత వీరరసప్రకర్షమున్.

గీ. వర్ణనీయ రామాయణా। కర్ణనమున
ఆర్య వర్యులు వినుతింప। నార్యవైతి
సందియముఁ బాసి డెందమా। నంద మొంద
సంస్మరింపుము శ్రీరాము। సార్వభౌము.

గీ. సగుణ రాముని వినుతింప। శక్యమగునె
అతని సుగుణంబులన్ సహ। స్రాంశ మేని
దెలిపితివా లేదొ నీవు సం। దేహమున్న
నడుగుమా యన్న శివున కి। ట్లనియె గౌరి.

కం. సరసుఁడు చతురుఁడు రాముని
చరితము వర్ణించి తనియఁ। జాలఁడు, శివశం
కర శబ్దంబులు సార్థక
బిరుదంబులు నీకు రామ। భృత్యుఁడ వగుటన్

గీ. అనుపమానంద కందళి। తాంతరంగ
నైతి రామాయణంబు నే। నాలకించి;
తనివిదీఱక యున్నది। వినిన కొలఁది;
రామునిన్ నిన్ను నిరతంబుఁ। బ్రస్తుతింతు.

కం. శక్తి కొలందిని యత్యను
రక్తిన్ సుకవి ప్రణీత। రామాయణమున్
భక్తులు వినినన్ జీవ
న్ముక్తులు గాకేమి సుజన। పూజిత చరణా.

కం. శ్రీవణా నందంబుగ రా
ఘవు చరితము (బలికితివి జ । గన్నుతశైలిన్;
భవవార్ధి దాటి మోక్షం
బవలీలంబడయ వచ్చు । నాలించి జనుల్.

కం. లాలించి నన్నుఁ బ్రేముడిఁ
బాలించి వచించినట్టి । వరగుని చరితం
బాలించి నెమ్మనంబునఁ
దూలించితి దోషరాశిఁ । దూలములీలని

శా. నాథా ! నీకరుణా విశేషమున సు। జ్ఞానాంబుధిన్ గ్రుంకితిన్
వ్యాధుల్ సంసరణవ్యథల్ తొలఁగ బ్ర। హ్మానంద ముప్పొంగఁగా
బాధల్ తీఱగ మోక్షరాజ్య పదవిన్ । భాసిల్ల గాఁ బ్రాజ్ఞు లా
రాధింపందగు భక్తితో నిరతమున్ । రామాయణామ్నాయమున్

గీ. సద్యశస్స్ఫూర్తి లోకైక । చక్రవర్తి
సచ్చిదానంద మూర్తి మ । త్స్వాంతమునను
సంతతము నిల్చి యుండంగ । సచ్చరిత్ర
మాలకించితి నే ధన్య । రాలనైతి.

శా. మాత్సర్యంబుమదప్రభూతమగు ధీ। మాంద్యంబువిభ్రాంతియున్
సత్సాంగత్యమునన్ తొలంగు నపుడే । జ్ఞానప్రబోధాత్ములై
యుత్సాహంబున రాముఁ గొల్చెదరు; భ। క్త్యుత్సాహ వర్ధిష్ణులన్
వాత్సల్యంబునఁ జూచు శ్రీవరుఁడు జీ। వన్ముక్తులం జేయఁగన్"

చం. అనవిని శంకరుండు దర । హాసము మోమునఁ దోప శైలరా
ట్తనయనుగౌఁగిలించె; గుణ। ధాముని రాముని సన్నుతించుచున్
దనియక రామనామ సుధ । ధ్యానసమాధినిఁ గ్రోలి సోలి పా
వనులయి రాది దంపతులు । బ్రహ్మ సురేంద్ర నరేంద్ర కోటికిన్.

గీ. వేద శాస్త్ర పురాణాది । విద్య లేల?
ఒక్క రామాయణము చాలు । నుత్తములకు;
పార్వతీ పరమేశ్వరుల్ । వరమునీంద్రు
లీ చరిత్రంబుఁ బఠియింతు । రెల్లవేళ.

ఉ. సారవిచారధీరులగు । సజ్జను లున్ జనులున్ భ్రమించి సం
సారము సారవంతమని । స్వాంతములన్ దలపోయకుండ సీ
తారఘురాము దివ్యచరి । తంబుఁ బఠించి నుతించిరేని దు
ర్వారవిపత్పరంపరలఁ । బాసి సుఖాంతు ప్రబోధితాత్ములై

మ. వరదుండాద్యుఁడు శంకరుండు కవిరా । డ్వంద్యుండు శ్రీరామ స
చ్చరితంబున్ నిగదించె శైలసుత కున్ । స ద్భక్తి తో నంచు దు
స్తరసంసార పయోధిదాఁటఁ,దులసీ । దాసుండు శ్రీరామరా
ట్చరణాంభోరుహ దాసుఁడైనుడివె బా । షాబద్ధ సత్కావ్యమున్

శా. వ్యామోహాపహమై మహాకలిమల । ప్రధ్వంసనై కామధం
బై మోదప్రదమై సదా శివకరం । బై స్వచ్ఛమై నిర్మల
ప్రేమాంబః పరిపూర్ణమై భవరుజా । తృష్ణానిదాఘఘ్నమై
శ్రీమద్రామచరిత్రమానసము భా । సిల్లున్ రమావాసమై

మ. పరభూపాల పరాక్రమ క్షుభిత భూ । భారావ నోదార్థమై
సురసంప్రార్థితుఁడైన రేంద్రసుతుఁడై । సూర్యాన్వయోద్భూతుఁడై
పరులన్ ద్రుంచి యథాప్రకారముపర । బ్రహ్మత్వమున్ బొంది సు
స్థిరకీర్తి ధ్వజుఁడైన చిన్మయు హరిన్ । శ్రీరాము ధ్యానించెదన్.

కం అని తులసీ దాస మహా
ముని వర్యుఁడు, శంకరుండు । భూధరసుతకున్
వినిపించినట్లు నుడివెన్
జననుత రామాయణంబు । సంపూర్ణముగన్.

కం. భువిఁదులసీదాస మహా
కవి వర్యుఁడు నుడివి నట్టి । కావ్యంబు సదా
శివసన్నుత చరితము భా
గవతుల నరసింహ శర్మ । కవి తెనిఁగించెన్.

మ. తులసీదాసుఁడు ఖ్యాతిఁగొన్న కవిచం।ద్రుండో ఋషీంద్రుండొ తా ని
స్తుల రామాయణ కావ్య రాజమును ని।ర్దుష్టంబుగాఁబల్కి భ
క్తుల నానందపయోధిఁదేల్చి తనవా।క్కుల్ బుక్కులంబోల నీ
తులధర్మంబులఁదెల్పె భూపులుకవీం।ద్రుల్ పండితుల్ మ్రొక్కఁగన్

కం. తులసీ రామాయణమును
పలికితి శ్రీరామ మూర్తి । పలికింపఁగనేఁ
బలికిన దొప్పో తప్పో
తలపోయుఁడు బుద్ధికొలఁదిఁ। దత్త్వజ్ఞులిలన్.

మ. పదునాల్గేండ్లకుఁ బూర్తిఁజేసితిని నా । పాండిత్య మేపాటిదో
సదసద్జ్ఞాన మదెట్టిదో సుకవి తా।సామర్థ్య మేరతిదో
హృదినొక్కించుకయున్ దలంపక ధృతిన్ । శ్రీరామనామాంబు న
మ్మదిధ్యానించుచుఁబూనుకొంటిఁగృతిని।ర్మాణంబుఁగావింపగన్

కం. కష్టంబని యోచింపక
నష్టంబులు సంభవించి । నన్ జంకక ధీ
భ్రష్టుండ నయ్యు నెట్లో
స్పష్టంబుగ వ్రాసినాడ । సత్కావ్యంబున్.

ఉ. నారచనా విధానము జ। న ప్రకర ప్రమద ప్రధానమై
సూరుల కింపునింపు; పర। సుల్ నెఱసుల్ కవితన్ గణింపఁగా
బోరని నేనెఱుంగుదును; । పుణ్యకథాసుధఁగ్రోలు సద్గుణో
దారులు రామభద్రు చరితంబని యైన సమాదరింపరే.

ఉ. పాడినపాటఁ బాడితివి । ప్రీతి పఠింపఁగ రోతయించు నో
నాడుట పాడిగాదు సుకృ । తాత్మ లొకించుక లోఁదలంచి మా
టాడుఁడు; రాముఁబోలిన మ । హామహిమాన్వితుఁడైన నాయకుం
డేడి ? మఱొక్కరుండు జని । యించునె శాశ్వతకావ్యసృష్టికిన్

ఉ. ఏతదమోఘకావ్యము మ । హిన్ విలసిల్లుచు నుండు నెన్నఁడున్
ప్రాతదనంగరా దతిపు । రాతన వృత్తమ యయ్యు నిత్యమున్
నూతనమై రహించును, మ । నోహరమై యెసఁగున్ యథార్థమై
ఖ్యాతికి నెక్కు రామచరి । తామృతమున్ నిరసింపఁ డెవ్వఁడున్

చ. ప్రతిదిన మన్నమున్ దినిన । వానికి రోత జనించు నొక్కొ? య
ప్రతిహత సుప్రసిద్ధరఘు । రాముని దివ్య చరిత్ర మాత్మకున్
ప్రతిదిన మన్నమై యెసఁగు । భక్తులెఱుంగుదు రీ రహస్యమున్
మతి గతి దప్పినట్టి పులు । మానిసి కెట్టులెఱుంగ నయ్యెడిన్

ఉ. భూపులు లేరె నేఁడు పువు । బోఁడులఁబట్టి బలాత్కరింపఁగా
పాపులు లేరె సాధుజన । వంచకులై సిరులన్ హరింపఁగా
ద్వీపులు లేరె దుర్బలుల । దేశము నాశముఁ జేయ; లోకసం
తాపము నాఁప రామచరి । తంబుఁ బఠించు మహాత్ముఁ డెవ్వఁడేన్

ఉ. రాముని వర్తనంబు రఘు । రాముని యుత్తమ రాజనీతి శ్రీ
రాముని కార్యదీక్ష రఘు । రాముని యింద్రియ నిగ్రహంబు శ్రీ
రాముని వాక్యశుద్ధి రఘు । రాముని నిశ్చల చిత్త వృత్తి సు
స్థేమమునన్ గ్రహింప వలె । శిష్టుల దుష్టులఁ జక్కఁజేయఁగన్

ఉ. ధీమహిమాఢ్యుఁడై తనదు । దేశము లోకము నుద్ధరింప శ్రీ
రామచరిత్రమున్ జదివి । రాముని వర్తనమున్ గ్రహించి సు
క్షేమము పాదుకొల్పి పరి । కీర్తిత ధర్మము నిల్పి సజ్జన
స్తోమము సన్నుతింబడసి । శోభిలఁడే మహనీయుఁ డొక్కఁడేన్.

ఉ. అక్షర ధర్మకర్మ మహి । మాధ్యు చరిత్రము నన్య భాష నా
ల్గక్షరముల్ పఠించిన జ । డాత్ములెఱుంగరు గాక ధర్మ సం
రక్షణ దక్షుఁడైన రఘు । రాము చరిత్రము దేశనాయకా
ధ్యక్షుఁడు కర్మచంద్రుఁడు మ । హాత్ముఁడెఱుంగుఁ బఠించు నిత్యమున్

గీ. తమగృహాచరిత్రంబుఁ । దలఁప కుండ
నన్యులచరిత్రముఁ బఠించి । ధన్యులమని
ఉదర సంపోషణార్థ మై । యుర్విమెలఁగు
బానిసలకు రామాయణ । పఠనమేల?.

కం. దైవమని విశ్వసింపుఁడు
భావింపుఁడెదని మహాను । భావుండని సం
సేవింపుఁడుత్తముండని
శ్రీవరు శ్రీరామభద్రు । సీతానాథున్.

మ, అనఘుల్ ప్రాజ్ఞులు పల్కరో "సుకవితా । యద్యస్తి రాజ్యేన కి
మ్మ"ని; యయ్యుక్తికి నర్థంబడయ న । త్యాసక్తి దీపింపనే
ర్చిన యట్టీ కృతిరత్నమున్ బలికితిన్ । శ్రీరామనామాంకితం
బనిమైనన్ జను లాదరింతురు గదా । యాంధ్రావనీమండలిన్

గీ. గంగలోఁదోగి విశ్వేశు । కరుణఁబడసి
ఉత్తమక్షేత్రమైన య । యోధ్యకేగి
రత్న సింహాసనాసీను । రాముఁగొలిచి
కృతిసమర్పించితిన్ నమ । స్కృతులతోడ.

ఉ. తోయముఁజూచినన్ సకల । దోషములన్ హరియింపఁజేయు గం
గా యమునా సరస్వతులఁ । గాంచి నమస్కృతులిచ్చి మున్నె యా
ప్యాయముతోడ మాధవుప । దాంబురుహద్వయమున్ భజించి రా
మాయణమిచ్చితిన్ రఘుకు । లాంబుధిచంద్రునకయ్యయోధ్యలో

శా. లోకా లోక పరీతభూతలమునన్ లోకుల్ ప్రశంసింప శు
శ్లోకంబైన భవచ్చరిత్రమును ప్రాజ్ఞుల్ పండితుల్ పామరుల్
ఆకర్ణింపఁబఱింప నాంధ్ర కవితా వ్యాపారమే పారఁగన్
నీకారుణ్యము ప్రాపునన్ బలికితిన్ శ్రీరామ, భక్తావనా.

శా. ఆరంభించినదాది కష్టములతో నాటంకముల్ వచ్చినన్
దారిద్ర్యంబు ఘటిల్లినన్ సతము సంతాపాగ్ని బాధించినన్
ఆరోగ్యంబు తొలంగినన్ మదినిన్నశ్రాంతమున్ గొల్చుచున్
శ్రీరామా యెటులో రచించితిఁ గృపన్ జేకొమ్ము నీ గ్రంథమున్

చం॥ సరళపదాన్వితన్ సుజన సన్నుతవృత్త, సువర్ణ విగ్రహాన్
సరసగుణాలవాలఁగవి సంచయ లక్షిత లక్షణాఢ్య, సుం
దరగజయానఁ జారుతర నర్తన, భూషిత చంపకోత్పలో
త్కరఁ గృతి కన్యకన్ కరుణఁ గల్గి గ్రహింపుము జానకీపతీ.

కం. అవధారు దేవ రామా,
కవి సన్నుతమైన నీదు కావ్యంబు సదా
శివ నుతమగు నీచరితం
బవనిన్ విలసిల్లుఁగాక యారాధితమై.

కం. సర్వాత్మక సర్వేశ్వర
సర్వాంతర్యామి సర్వ జగదాధారా!
శర్వాను రేంద్ర సన్నుత
సర్వజ్ఞా ! రామభద్ర జ్ఞాన సముద్రా.

కం. లోకైక ధీ విశాలా
శ్రీకంఠ ప్రణుతశీల రిపు లయకాలా
వైకుంఠ లోకపాలా
కేకీ కంఠాభనీల క్షితిజా లోలా!

చ. సనకసనందనాది మునిచంద్రనిషేవిత సత్కథాసుధా
వనధిజ సద్యశః కుముదబాంధు కరామృతధౌత సర్వది
గ్జనపదపత్తనస్థ జన సన్నుతజీవన ! సర్వలోక పా
వన! సుజనావనా! యఖిల పాప విమోచన! పద్మలోచనా!

—మంగళమహా శ్రీవృత్తము—

చిత్తజవిరోధివిధిజిష్ణుసురసన్నుత విశేషగుణరత్నగణపేటీ
మత్తరిపుదైత్యకులమారణకళాకలితమంజులయశస్తురగధాటీ
కృత్తశివచాపరనకృష్ణకృశకర్ణయుగకృచ్ఛ్రియుతభార్గవ
జయశ్రీ, చిత్తనువిలాసమునిసేవిత పదాంబుజ! విశిష్టజన
మంగళమహాశ్రీ.

—గద్యము—

ఇది శ్రీరామ పరంధామ కరుణాకటాక్ష సంప్రాప్త సహజ
కవితా ప్రాభవ–ఆంధ్ర ద్రావిడ సంఘ సముద్భవ
భాగవతుల సూరమాంబా సూర్యనారాయణ తనూభవ
శ్రీరామ భక్తి వైభవ భక్తజనవిధేయ నరసింహా
శర్మనామధేయ ప్రణీత శ్రీమదాంధ్ర తులసీ
రామాయణనామాన్వయ నిర్వచనమహాకావ్య
లంకాకాండంబు నందు సర్వము
సంపూర్ణము.

శ్రీ రామ చంద్ర పర బ్రహ్మ ణే న మః.
శ్రీరామచంద్ర పరబ్రహ్మార్పణమస్తు.
శ్రీరామస్సత్యపరాక్రమః.
సీతాయాశ్చరితం మహత్.
ఓం తత్సత్.